



- COMPILED BY
- Y.SUDARSHAN REDDY
- ysreddy94hyd@gmail.com
- http://telugudevotionalswaranjali.blogspot.com/
- http://gitamakarandam.blogspot.com/







ఓం నమో భగవతే వాసుదేవాయ

✓* భగవన్నామము నందు అనంత శక్తియు, అఖండ మహిమయు, అపూర్వ సామర్థ్యమును కలవు. హృదయ మాలిన్యము నంతటిని కడిగివైచి భగవద్దర్శన మొసంగ సమర్థమయినది భగవన్నామము.

ఆ పురుషోత్తముని దివ్య నామము ఒక సామాన్య శబ్దమని ఎన్నటికిని భావింపరాదు. అఖండ మహిమాతిశయములతో, అనంత శక్తి సామర్థ్యములతో, అమృతమయ దివ్య అనుభూతులతో, మహోత్తర తేజః పుంజములతో గూడి అద్భుతముగా హృదయ సంచలనము కలిగించు బలిష్ఠమైన శబ్ద తరంగములతో, ఉత్కృష్టమైన ఆధ్యాత్మిక వాయువీచికలతో చిక్కుడు గ్రంథిని అమాంతముగ ఛేదించు జ్ఞానరూప మారణా యంత్రములతో కూడినది భగవానుని పవిత్ర నామము.

భగవానుని పూర్ణముగ నెవ్వరును వర్ణింపజాలరు. అయినను ప్రతివారును తమ శక్తిని బట్టి పరమాత్మని గుణకీర్తనము చేయుచుండవలెను. అట్టి గుణానురూపములు 'భగవత్కథనము' సాటిలేనిదని సర్వశాస్త్రములు చెప్పును.

* సృష్టిలో మానవజన్మ అత్యుత్తమమైనది. పశుపక్ష్యాదుల కంటె మానవునకు విశిష్టతను ఒనగూర్చునది అతని బుద్ధియే! ఈ బుద్ధిని సరిగా వినియోగించి జ్ఞానము సాధించుటయే మానవుని ముఖ్య కర్తవ్యము. జాతిని మరచి ఆహార, నిద్రా, మైథునములందే కాలము గడుపుతూ జ్ఞానోపార్జన చేయక అధముంగా జీవించుచున్నాడు.

* ఈ సృష్టి కంతటికు ప్రభువు ఈశ్వరుడే! ఆయన సర్వవ్యాపి. అందరి మానవుల హృదయములలో కూడ నున్నాడు. ఆయన స్వరూపమే ధర్మము. ఆయన పేరే సత్యము. ధర్మమే సత్యము. ధర్మము కన్న గొప్పది లేనే లేదు.

* ధర్మము పక్షము నవలంబించిన వాడెట్టి బలహీనుడైనను, అధర్మ ప్రవర్తన గల గొప్ప బలవంతుని ఓడించగలడు. ధర్మపక్షమున పోరాడువానికి జయము తప్పదు. ఇది ఈశ్వర శాసనము.

** ధర్మం ఎక్కడ ఉంటే అక్కడ ~~[illegible]~~ విజయం లభిస్తుంది.

భగవంతుడు ముక్తి నిస్తాడు గాని భక్తి ఇవ్వడానికి ఆలోచిస్తాడు. ఎందుకంటే భక్తి నిస్తే ఆ భక్తునికి వశం కావలసి వస్తుందట. భగవంతుడు భక్తపరాధీనుడు కనుక.

వ్యసనముల లభించు సౌఖ్యము, ఆనందము అనుభవించుటలో వారు దైవమునకు దూరమగుదురు. చేసిన పుణ్యము చెడి పదార్థము. అన్నదానము లేకుంటే మిన్నయైనది జ్ఞానదానము చేయవలెను. ప్రార్థన గాక అరంగమును ప్రచారము చేయవలెను.

* యథాపూర్వకముగా ఈ జీవితము పవిత్రమంటముగ నొనర్చుకొనవలయును. పార్థివము రాక పూర్వమే, ఇంద్రియ పటుత్వము తగ్గకముందే, సుస్థిరముగా నున్నపుడే మోక్షప్రాప్తికై మహాప్రయత్నము గావింపవలయును.

* బ్రహ్మ ముహూర్తములో నిద్రలేచువారికి బ్రహ్మజ్ఞానము గూడ అందుకొనుటకు అవకాశమున్నది. సాధకులు సాధ్యమైనంతవరకు ఈ విషయములో గట్టి కృషి చేయవలయును.

* - మనుష్యులకు ఇతరులు ఏ ప్రకారము చూడవలెనని అభిలషింతురో ఆ ప్రకారము మీరు ఇతరులకు చూపుడి. ఆరోగ్య నియమము కావాలంటే ఆహార నియమము అవలంబించాలి. నిశ్చలమైన ధ్యానం కావాలంటే నిర్మలమైన భక్తి ఉండాలి. అగాధమైన నిశ్శబ్దములో ప్రవేశించాలంటే అఖండమైన జ్ఞానం ఉండాలి.

✓ - భగవంతుని యందు రాయి లాంటి విశ్వాసము. జ్వాల లాంటి ప్రేమా కలిగి యుండుము. ప్రపంచములో నిస్సంకోచంగా జీవించుము. దైవమునకు ప్రేమా, స్వార్థము తలంపునకు ఎంత మాత్రము ఉండరాదు. స్వచ్ఛ కారక ప్రేమా, అన్వేషణము మానవుల ప్రత్యేక లక్షణములు. జయమునకు కష్టముల సన్నిధిని భగవంతుని పూర్తిగా విశ్వసింపుము. ఆ దరిని పరిష్కరించును. భక్తి లేక జ్ఞానం కలుగదు. జ్ఞానం లేక భక్తి నిలువదు. నిద్రలేవగానే దైవ ప్రార్థన చేయుము. పరుండుటకు ముందుగా దైవ ప్రార్థన చేయవలయును. దైవభావముతో రోజంతయు గడుపుము. జీవితమంతయు సార్థకం పొందుటకు ఇదియే చక్కని మార్గము. నియమ బద్ధముగా గడపవలయునను సంకల్పము గలిగి నప్పుడే మానవత్వం సార్థకమగును.

✓ * భగవన్నామము నందు అనంత శక్తియు, అఖండ మహిమయు, అపూర్వ సామర్థ్యమును కలవు. హృదయ మాలిన్యము నంతటిని కడిగివైచి భగవద్దర్శన మొసంగ సమర్థమయినది భగవన్నామము.

ఆ పురుషోత్తముని దివ్య నామము ఒక సామాన్య శబ్దముగ ఎన్నటికిని భావింపరాదు. అఖండ మహిమాతిశయములతో, అనంత శక్తి సామర్థ్యములతో, అమృతమయ దివ్య అనుభూతులతో, మహోత్తర తేజః పుంజముతో గూడి అద్భుతముగా హృదయ సంచలనము కలిగించు బలిష్ఠమైన శబ్దతరంగములతో, ఉత్కృష్టమైన ఆధ్యాత్మిక వాయువీచికలతో చిక్కుడుగ్రంథిని అమాంతముగ ఛేదించు జ్ఞానరూప మారణాయుధములతో గూడినది భగవానుని పవిత్ర నామము.

భగవానుని పూర్ణముగ నెవ్వరును వర్ణింపజాలరు. అయినను ప్రతివారును తమ శక్తిని బట్టి పరమాత్ముని గుణకీర్తనము చేయుచుండవలెను. అట్టి గుణానురూపములు 'భగవత్కథనము' సాటిలేనిదని సర్వశాస్త్రములు చెప్పును.

* సృష్టిలో మానవజన్మ అత్యున్నతమైనది. పశుపక్ష్యాదులకంటె మానవునకు విశిష్టతను ఒనగూర్చునది అతని బుద్ధియే! ఈ బుద్ధిని సరిగా వినియోగించి జ్ఞానము సార్జించుటే మానవుని ముఖ్య కర్తవ్యము. జీవిని మరచి ఆహార, నిద్రా, మైథునము లందే కాలము గడుపుతూ జ్ఞానోపార్జన చేయక అధమంగా జీవించుచున్నాడు.

* ఈ సృష్టి కంతటికి ప్రభువు ఈశ్వరుడే! ఆయన సర్వవ్యాపి. అందరి మానవుల హృదయములలో కూడ నున్నాడు. ఆయన స్వరూపమే ధర్మము. ఆయన పేరే సత్యము. ధర్మమే సత్యము. ధర్మము కన్న గొప్పది లేదు లేదు.

* ధర్మము పక్షము నవలంబించిన వాడెట్టి బలహీనుడైనను, అధర్మ ప్రవర్తన గల గొప్ప బలవంతుని ఓడించగలడు. ధర్మపక్షము పోరాడు వానికి జయము తప్పదు. ఇది ఈశ్వర శాసనము.

** ధర్మం ఎక్కడ ఉంటే అక్కడ ~~[illegible]~~ విజయం లభిస్తుంది.

భగవంతుడు ముక్తి నిస్తాడు గాని భక్తి ఇవ్వడానికి ఆలోచిస్తాడు. ఎందుకంటే భక్తి వస్తే ఆ భక్తునికి వశం కావలసి వస్తుందట. భగవంతుడు భక్త పరాధీనుడు కదా. త్యాగముల లభించు శాంతి, ఆనందము అనుభవించని వాడు దైవమునకు దూరమగును. చేసిన పుణ్యము చెడని పదార్థము. అజ్ఞానము లకంటె మిన్నయైనది జ్ఞానదానము చేయవలెను. ప్రార్థన గాక ఆరంభమును ప్రారంభము చేయవలెను.

* యథాపూర్వకముగా ఈ జీవితము పవిత్రముగ నొనర్చుకొనవలయును. ప్రార్థనము లేక పూర్వమే, ఇంద్రియ పటుత్వము తగ్గకముందే, సుస్థిరముగా నున్నపుడే మోక్షప్రాప్తికై మహాప్రయత్నము కావింపవలయును.

* బ్రహ్మ ముహూర్తములో నిద్రలేచువారికి బ్రహ్మజ్ఞానానికి సాధనలు గూడ అందుకొనుటకు అవకాశమున్నది. సాధకులు సాధ్యమైనంతవరకు ఈ విషయములో గట్టి కృషి చేయవలయును.

* - మనుష్యులకు ఇతరులు ఏ ప్రకారము చూడవలెనని కోరుకొంటున్నారో ఆ ప్రకారము మీరు ఇతరులకు చూడుడు. ఆరోగ్యం కావాలంటే ఆహార నియమము పాటించాలి. నిశ్చలమైన ధ్యానం కావాలంటే నిర్మలమైన భక్తి ఉండాలి. అగాధమైన నిష్ఠలో ప్రవేశించాలంటే అఖండమైన జ్ఞానం ఉండాలి.

✓ - భగవంతుని యందు రాయి లాంటి విశ్వాసము. జ్వాల లాంటి ప్రేమ కలిగి యుండుము. ప్రపంచములో నిర్మోహియై గడుపుము. దైవముపై ప్రేమ, స్వార్థమును తలంపునకే రానంత మాత్రము ఉండనీయుము. స్వేచ్ఛా కాంక్ష ప్రేమ, అన్వేషణము మానవుని ప్రత్యేక లక్షణములు. భగవంతుని పూర్తిగా విశ్వసింపుము. ఆయన నీ కష్టముల నన్నిటిని పరిష్కరించును. భక్తి లేక జ్ఞానం కలుగదు. జ్ఞానం లేక భక్తి నిలువదు. నిద్ర లేవగానే దైవ ప్రార్థన చేయుము. పడుకునేటపుడు దైవ ప్రార్థన చేయవలయును. దైవ భావములో కాలంబును గడుపుము. పాత్రుని పొందుటకు ఇదియే చక్కని మార్గము. జీవిత మంతయు నియమ బద్ధముగా గడపవలయును. ఆనందము సంతతము గలిగినప్పుడే మానవత్వం సార్థకమగును.

భక్తులకే కష్టములు మెండు అనెదరు. ఏ కష్టములు పరీక్షలు లేని యెడల అందరూ భక్తులుగనే ఉందురు. ఎన్ని అవస్థలు, పరీక్షలు కలిగినను, దైవ పరిభావనలో నిండియున్నవారే నిజమైన భక్తులు.

జన్మలన్నింటిలో మానవ జన్మయే ఉత్కృష్టమైనదని చెప్పబడినది. దుర్లభమైన ఈ మానవ జన్మ దైవమును పొందుటకే ఇయ్యబడినది కూడ మహనీయుల బోధలు, మత గ్రంథముల బోధలు వక్కాణించబడెను.

కాని దైవసంభూతుడైన మానవుడు దైవమును పొందుటకై ఉత్తమమైన మానవ జన్మను పొందియు, దైవ పరిభావనలో నిండియుండక తన జన్మకు ఆధారమైన దైవమును తెలుసుకొనుటకు బదులు ఒక్క దైవమును తప్ప అనూహ్యమైన వాటినన్నింటిని తెలుసుకొనుటకై తన జీవితము నంతటిని అర్పించి పోతుండెను.

భగవన్నామము ఆధ్యాత్మిక కల్పవృక్షము. అది మూలాధారముల విశదంపినది. అది పరమ శాంతిని, శాశ్వతానందమును, అనంత జ్ఞానమును ప్రసాదించును. స్మరణ చేయువారి హృదయములలో నిత్య ప్రేమను ప్రజ్వలింపజేయును. అది సమస్త ఆనందములకు మూలము. అట్టి ప్రసాదియగు ఆ నామము మా భయములన్నింటిని పోగొట్టి సర్వులకును ఉపశమనము, పరమ సంతోషము కలుగ జేయుగాక!

రాగయుక్తమైన సంకీర్తనము అపూర్వ శక్తివంతము. ఈ మాటకు సమన్వయము ఈ చుట్టుప్రక్కల ప్రదేశాన్ని ఆహ్లాద మధురమైనదిగాను, అనిర్వచనీయమైన ఆనందము కలిగించునదిగాను భక్తులను మైమరపించేదిగాను తయారుచేయును.

మనకష్టములను చింతలను, కష్టాలను ఇచ్చిన భగవంతుడు వాటిని భరించే శక్తిని కూడ మనకు ఇచ్చాడు. అంతే కాక వాటిని పోగొట్టుకొనే "మనస్సు" అనే మార్గ ద్వారా అవకాశం కూడా ఇచ్చాడు. ఆ మార్గమును ఉపయోగించి కొని చింతలను మరచి భవిష్యత్తును గురించి చూడటం మన కర్తవ్యం.

పూర్వకాలంలో మహాయోగులు సంకీర్తన చేసేవారంటే వారు శ్రమ బద్ధంగా చేసేవారు. ఉదాహరణ ఇలాగ నారద మహర్షి, ఆంజనేయుడు, ప్రహ్లాదుల వారిగా ఇలా సంకీర్తన చేసి, తద్వారా భగవదనుగ్రహం పొందినవారే. అయితే ఆ మహాత్ములు వెంటనే ఫలం పొందిన కారణం? వారు సర్వస్వమూ - అంటే మనస్సు, బుద్ధి సర్వం భగవంతుని యందు లయమొనర్చి చేసినవారు. అంత త్యాగం మన కది సాధ్యం కాదు. కాని మానవులకు అసాధ్యమైనది లేదు కదా.

'సంకీర్తన' అంటే పూర్తిగా ప్రాపంచిక విషయాల గురించి ఆలోచించక కేవలం శ్రీమన్నారాయణుని యందు మనస్సు లగ్నం చేయుట అని అర్థం.

మనకు కష్టం వచ్చినపుడు ఆ కష్టంలోనే దైవాన్ని చూడాలి. అలా కాక కష్టాన్ని తప్పించుకొని దూరంగా చూస్తే ఫలితముండదు. కష్టంలోనే దైవాన్ని తేలికగా చూచినచో మనకు ఆ కష్టం చెదిరి పోతుంది.

ఒక మంచి పని మొదలుపెడితే చుట్టూ ఉన్నవాళ్ళు సలహాలను, సన్మానాలను చేస్తుంటే అది మనకు మాయవుతుంది. మనమని భావించి పొంగిపోతే అది మనలను మామూలు మనిషిని చేస్తుంది. అవి అన్నీ దైవము వల్లనే వస్తున్నాయని, సేవల ఫలితంగా వల్లనే వస్తున్నాయని భావించి ఇంకా ఎక్కువగా ఆ కార్యక్రమాన్ని కొనసాగించాలి. సమయస్ఫూర్తిని ఎవరూ కారణం చెప్తే అవతల వద్దకే చేరలేము.

కర్మలు ఆచరించాలి కాని అవి మనకు అంటకూడదు. కర్మలు ఆచరించవలసిన విధం తెలుసుకొని ఆచరించే కర్మ ఆచరించవలసిన విధం ఆచరించాలి. భగవత్ప్రీతికై సంగము లేకుండా ఆచరించాలి. నీకు వ్యతిరేకంగా ఉన్నవాటిని వదిలేసి నీకు అనుకూలంగా ఉండే వాటిని ఆచరించు. మానవ జీవన గమనము ధర్మ చరణము తోనే సాగాలి.

కావున లౌకిక జీవనము తో పాటు పారమార్థిక ~~జీవనమును~~ విజ్ఞానమును కూడ అభివృద్ధి పరచుకొనవలయును.

మన పూర్వీకులగు మహర్షుల యొక్క పవిత్ర రక్తము మనలో ప్రవహించుచున్నది. ఈ సత్యమును మనం ఎన్నటికిని మరువకూడదు, మరియు మనము మహర్షుల యొక్క సంతానము అను విషయమును ఎన్నడును విస్మరించకూడదు.

- దేనిని గుడ్డిగ అనుకరించ కూడదు. అది యుక్తమా, అయుక్తమా అని వివేకముతో ఆలోచించవలెను.
- జీవితకార్యములను, దైనందిన వ్యవహారములను భగవంతునకు ప్రథమ స్థానమొసంగవలెను.
- దృష్టిని పవిత్ర మొనర్చుకొనవలెను. దైవదృష్టి, ఆత్మదృష్టి విశాలభావము కలిగియుండవలెను.
- మానవుని స్వభావము ఉపకారము గాని, అపకారము కాదు. కావున చేతనైనంతవరకు పరోపకారిగ మానవుడు ఉపకారము చేయుచుండవలెను.
- భక్తితో నొసగిన వస్తువునకు విలువ పెరుగును.
- ఒకటే సాధనయైనను విడువకుండ ప్రతి నిత్యము ఆచరించుచుండినచో జీవుడు లక్ష్యమును చేరగల్గును. నిరుత్సాహము పనికిరాదు.
- కొంత కష్టమైనను తెగించియైనను ఇంద్రియార్థముల వలన గలుగు అల్పసుఖములు ఎట్టివైనను త్యాగమొనర్చినచో ఇంద్రియముల నరికట్టి సంయమనము చేసినచో ఆత్మానందమను మహోత్తర ఫలంబును లభింపగలదు.
- పరమార్థము సుఖము చేయుటకే కలదు మనస్సును నిగ్రహించి ... అట్టి సుఖమును జీవుడు, నిత్యుల మొనర్చి, ఆరాధ్యులు చేసి ... మొనర్చుకొనవలెను.

- ప్రాపంచిక వైభవములు, అశాశ్వతములు, వాటిని చూసి మురిసిపోరాదు. తాము చేసిన ప్రయత్నమే, తాము పొందిన అనుభవమే ఆత్మజ్ఞానము రక్షించును.
- చెడ్డపని మరల మరల ఆచరించుచుండినచో అది ఘన వాసనగా పరిణమించును. కావున సత్కర్మల ద్వారా వాటిని అరికట్టి, బాల్యమునుండి, మంచి అలవాట్లను కలిగియుండుటకు అభ్యసించవలయును.
- జీవిత కాలమంతయు దైవభావన కలిగియుండినచో అంత్యకాలమున అట్టి పవిత్ర భావమే కలిగియుండెదరు.
- భగవంతుడు సర్వవ్యాపకుడు - అను విశ్వాసము కలిగి పాపకార్యము లెన్నడైన చేయక నిర్మల బుద్ధి, సదాచారము కలిగి యుండవలయును.
- ప్రతివారు తమ మనస్సును బాగుగా పరిశోధించి దుర్వాసనలను, దుర్గుణములను పోగొట్టుకొని, సద్వాసనలను, సద్గుణములను పెంపొందించుకొనవలెను.
- ప్రాపంచిక వైభవము క్షణికములు వాటిని నమ్మరాదు శాశ్వత పరమాత్మ కొలువై యున్నాడు, తనలో ఆత్మను భావించి బతుకవలెను.
- జీవితమును నడిపెట్టి ఆత్మయే తాను భావించి ముందుకు పోయి పవిత్ర జీవితమును గడుపవలెను.
- సాధారణముగ జన్మాంతర సుకృత ఫలములచే జనులకు అనుకూల పరిస్థితులును, దుష్కృత ఫలముచే రోగాది ప్రతికూల పరిస్థితులును ఏర్పడుచుండును.

అశాశ్వత పదార్థములకై జీవితమును ధారపోయక శాశ్వత పరమాత్మ ప్రాప్తికై యత్నించి జీవితమును సార్థక మొనర్చుకొనవలెను.

- జీవించియున్న మానవుడు అనుభవించు భోగభాగ్యములు గాని, ప్రాపంచిక భోగ~~ములు గాని~~ విలాసములు గాని, ఐశ్వర్యములు గాని గొప్పవి కావు. మరణించిన వెనుక ఆతడెట్టి స్థితి నొందునో, తన యొక్క స్వరూపము వాస్తవముగ ఎట్టిదో, దానిని తెలిసికొనుటయే గొప్ప విషయము. తాను మరణించు వాడు కాదనియు, భౌతిక స్వరూపముతో గాని నామరూపాత్మకమగు దృశ్యముతో గాని తన కెలాంటి సంబంధము లేదనియు, తాను నిత్య శుద్ధ బుద్ధ ముక్తమగు ఆత్మస్వరూపుడని యెరుగుటయే మానవుని మానవత్వమై యున్నది. మానవుడు జీవించునది ఇట్టి ఆత్మ విజ్ఞానము తెలిసికొనుటకొరకే అయియున్నది.

తాను నాశరహితుడను ఆత్మనని ఏ క్షణమున మానవుడు తెలిసికొనునో, ఆ క్షణముననే తన జన్మ సార్థకమైనదని తలంపవలెను.

భక్తులారా! ప్రపంచమున లోని ప్రతి జీవి సుఖమును కోరుకొనుట సహజము. అందులోనూ బుద్ధి జ్ఞానములు గల మానవుడు సుఖ ప్రాప్తిని కాంక్షించుటలో ఆశ్చర్యము లేదు. కాని ఎరుగలేకున్నా సంభవించుచున్న కష్టములు, సమస్యలు మానవుని సుఖాపేక్షకు, సుఖ ప్రాప్తికి అడ్డు వచ్చుచున్నవి. అట్టి కష్ట నివారణకు మహాత్ములు ఈశ్వరానుగ్రహము ఉపకరణమని చెప్పుచున్నారు. కావున ప్రతి ఒక్కరూ దైవానుగ్రహమునకై నిరంతరము ప్రయత్నించవలెను. జపము, స్తోత్ర పఠనము, అర్చన, సంకీర్తన, ఇట్టివి మనసును దైవపరముగా చేసి దైవానుగ్రహమును ప్రాప్తింపజేయు సాధనలు.

కావుననే ఆస్తికులగు మానవులు ఎల్లరు వారి వారి సంప్రదాయముల ననుసరించి జప, ధ్యాన, స్తోత్ర పఠనాదులు చేసి దైవకృప పొందుట ఆచారమైనది.

- శ్రీరామ మంత్రము సకల వేదసారము. ముక్తి సాధనకు సోపానము. భక్తుల సమస్త కోరికలను సిద్ధింపజేయును. శాంతిని, ఐశ్వర్యాన్ని, భగవద్దర్శనాన్ని ప్రసాదించును.

- 'ఎవరైనా ఏ స్థలంలో అయినా, ఏ విధంగా నయినా, ఏ వేళలో నయినా రామ మంత్రాన్ని జపించవచ్చు, ధ్యానించవచ్చు, ఈ మంత్రం పాపములను నాశనము చేసి ముక్తిని ప్రసాదిస్తుంది.

- ముముక్షువులు (భక్తులు) శ్రద్ధా పూర్వకముగ భగవన్నామమును, మంత్రమును, జపించుచు, ఆవర్తనము మననము చేయుచు, సచ్చిదానంద స్వరూపులగు శ్రీరాముని యెడల, శ్రీకృష్ణమూర్తి యెడల అనన్య భక్తి కలవారై భగవత్కృపకు పాత్రులై తరింతురుగాక!

- భక్తుడు భగవంతుని పై ఎనలేని అపరిమితమైన, అచంచలమైన ప్రేమ చూపును. భగవంతుని ప్రేమించుట అనగా ఇతరులను ద్వేషించుట కాదు. సర్వ జీవులను భగవంతుని స్వరూపంగా ధ్యానము చేయుట వలనను, భగవద్గుణ కీర్తనముల వలనను, మననము చేయుట వలనను, ఆ గుణములలో కొన్ని అయినను మానవులలో అలవరచుకొనుట, మన శాంతి, మనో వైశాల్యము, ఆనందము కలుగుటకు దోహదపడును.

జన్మలన్నింటిలో మానవ జన్మయే ఉత్కృష్టమైనదని చెప్పబడినది. దుర్లభమైన ఈ మానవ జన్మ దైవమును పొందుటకే ఇవ్వబడినదని మహా మహర్షులు, మత గ్రంథములు చేసిన ఉపదేశము ఉన్నది.

కాని దైవసంభూతుడైన మానవుడు దైవమును పొందుటకై ఉత్కృష్టమైన మానవ జన్మను పొందియు, దైవపర ఆలోచన లేక నిరాదరించి ఈ జన్మను, ఆధారమైన దైవమును మరచి ఉండుటకు బదులు, ఒకే దైవమును తప్ప అనూల్యమైన వాటి నన్నింటిని విడిచి తానుగానే ఈ జీవితము నంతటినీ అర్పించి పొందవలెను.

- భగవన్నామము నందు అనంత శక్తియు, అఖండ మహిమయు, అపూర్వ సామర్థ్యము కలవు. హృదయ మాలిన్యము నంతటినీ కడిగివేయు భగవద్భక్తిని మొలకింప సమర్థము ఐనది భగవన్నామము.

- ఆ పురుషోత్తముని దివ్యనామము ఒక సామాన్య శబ్దముగ భావింపరాదు. అఖండ మహత్ మహిమలతో, అనంత శక్తి సామర్థ్యములతో, అనుపమ దివ్య గుణ విభూతులతో, మహాత్ముల తేజ పుంజములతో గూడి అత్యద్భుతముగా హృదయ సంస్కారములను కలిగించు బలిష్టమైన శబ్ద తరంగములతో, ఉత్కృష్టమైన ఆధ్యాత్మిక ప్రాయము కలిగిన చక్కటి గ్రంథిని అమూల్యముగ భేదించు జ్ఞానరూప మార్గదర్శకములతో గూడినది భగవానుని సుమధుర నామము.

- భగవన్నామము ఆధ్యాత్మిక కల్పవృక్షము. అది సకల మంగళదాయిని. అది పరమ శాంతిని, శాశ్వతానందమును, అనంత జ్ఞానమును ప్రసాదించును. స్మరణ చేయువారి హృదయములలో నామము దివ్య ప్రేమను కురిపించును. అది సమస్త ఆనందములకు మూలము. అద్భుత ప్రసాదిని యగు భగవన్నామము భయము లన్నింటిని పోగొట్టి, సద్బుద్ధినిచ్చును, జీవనమునకు, పరమ సంతోషమును కలుగ జేయును.

- రాగ, భావ యుక్తమైన సంకీర్తనము అపూర్వ శక్తి సంపన్నము. ఈ మాటలు సన్నిధానము లో భక్తి ప్రవక్తల ప్రకటనల్ని అత్యంత మధురమైనది గాను, అనిర్వచనీయ ఆనందమును కలిగించునది గాను, భక్తులను మైమరపించునది గాను, తరింప జేయును.

- భగవన్నామ జపం వల్ల పూర్వ జన్మ పాప వాసనలు పూర్తిగా తొలగిపోతాయి. హృదయము నిర్మలమై ప్రకాశవంతమవుతుంది.

- భగవానుని పూర్ణముగ తెలుసుకొను శక్తి లేని వారు. ఇయ్యది భక్తి ప్రధానముగ ఎనుకొన్న ఇట్టి పరమాత్ముని గుణకీర్తనము చేయుచుండవలెను. అట్టి గుణానురూపమును 'భగవద్భజనము' సాధనలని సకల శాస్త్రములు చెప్పుచున్నవి.

- పూర్వకాలంలో మహా యోగులు సంకీర్తన చేసేవారంటే వారు క్రమ పద్ధతిగా చేసినారు. అనాదిగా ఇలాగ నారద మహర్షి, ఆంజనేయుడూ, భక్తులు వారూ ఇలా సంకీర్తన చేసి, తరించారు భగవదనుగ్రహం పొందినవారే. అయితే ఆ మహాత్ములు వెంటనే ఫలం పొందిన కారణం? ఆ మహానీయులు వెంటనే ఫలం పొందిన కారణం? వారు సర్వస్వమూ — అంటే మనస్సు, ఆత్మ, సర్వం భగవంతుని యందు లయమొనర్చి చేసిన వారు. అందుకే అక్షరాలా మన కాదు. మానవులకు అసాధ్యమైనది ఏదీ లేదు కదా!

- సంకీర్తన అంటే పూర్తిగా ప్రాపంచిక విషయాలు గురించి ఆలోచించక నిరంతరము నారాయణుని యందు మనస్సు లగ్నం చేయుట అని అర్థం.

జపం దాని ఆవశ్యకత



— స్వామి ఆదీశ్వరానందజీ

అనువాదం: శశికాంతానందస్వామి

పవిత్రమయిన భగవన్నామాన్ని నిరంతరమూ స్మరించడమే జపం. మననం చేసే ఈ పవిత్ర నామాన్ని మంత్రం అనికూడా అంటారు. ఇది ప్రార్థనారూపంగా ఒకటి లేక కొన్ని పదాల కలయికతో ఏర్పడుతుంది. విక్షేపమందిన మనస్సును భగవద్భక్తిలో ఏకాగ్రం చేయుటయే జపము యొక్క ప్రయోజనం. భగవంతుని తెలుసుకోవడానికి ఈ జపమనే ప్రక్రియ బహు ప్రాచీనకాలం నుండే ఆచరణలో ఉంది. మనసును శుద్ధపరచి, చైతన్యవంతం చేయగలశక్తి భగవన్నామ స్మరణకుందని అన్ని మతాలూ అంగీకరిస్తాయి. ప్రతి మతంలోనూ పవిత్రమయిన భగవన్నామాలున్నాయి. ఆయామతంలోని సాధుసజ్జనులు ఆయాపవిత్ర భగవన్నామాలను నిరంతరమూ జపించి ఆధ్యాత్మిక ఉన్నతిని పొందడమేకాక ఆ నామాలకు అపరిమితమైన ఆధ్యాత్మిక చైతన్యాన్ని ఆపాదించారు. పరంపరాగతంగా వస్తున్న ఈ పవిత్ర మంత్రాలను చిత్తశుద్ధితో నిరంతరమూ జపించుటవలన ఆధ్యాత్మిక శక్తినొంది సాధకుని మనసు చైతన్యవంతమై భక్తిప్రపత్తులతో నిండి, తాదాత్మ్యత నొందుటకు అవకాశం కల్గుతుంది. ఇతరేతర సాధనలకన్నా నిరంతర భగవదనుభూతి నందుటకు జపము బహు ప్రయోజనకారి. ధ్యాన పూజాదులొనర్చుటకు దృఢ సంకల్పం, ఆసనసిద్ధి, విశ్వాసం, కృషి అత్యంత ఆవశ్యకాలు. కాని జప మాచరించుటకు ఒక్క కృషి మాత్రమే చాలు. యాంత్రికంగా చేసిన జపం వల్ల కూడా మనసుపై సత్ప్రభావముంటుంది. 'ఏవరిశ్వాస సంబంధంచేసేటప్పుడో తెలియదు కనుక ప్రతిశ్వాసలోనూ భగవన్నామాన్ని జపించు' అని భక్తకబీరు ఒకచోట అంటారు. జపం సర్వకాల సర్వావస్థలయందూ చేయవచ్చునని, జపమాచరించడానికి ఎటువంటి నియమ నిబంధనలూ లేవన్నది దీని అర్థం.

వివిధ సాంప్రదాయాల్లో జపం

జపవిధానాన్ని భగవద్భక్తి సాధనగా అన్ని మత సాంప్రదాయాలు గుర్తించాయి. భాషలు, విధానాలు, మంత్రాలు ప్రతి సాంప్రదాయంలో వేరయినప్పటికీ వాటి మూలసూత్రం ఒకటే. క్రైస్తవ, యూదు, బౌద్ధ, ఇస్లాం, సూఫీ సాంప్రదాయాలు ఈ పవిత్ర నామోచ్చారణను భక్తి మార్గంగా ఆమోదించాయి.

'యే యథామాం ప్రపద్యంతే తాన్స్తథైవ భజామ్యహం' (గీత 7:21) 'భక్తులు నన్ను ఏ రూపంలో సేవిస్తే ఆ రూపంలోనే వారిని అనుగ్రహిస్తాను' అని భగవంతుని భరోసా. భక్తులను అనుగ్రహింప నిర్గుణ బ్రహ్మం సగుణ బ్రహ్మగా నామరూపాలలో అవతరిస్తాడు. కనుక భగవత్తత్త్వ మొకటేయయినా దానికి నామ రూపములనేకములని హిందూ సంప్రదాయం. ఈ పద్ధతి ద్వారా వారి వారి ఇష్టదైవాలను 'ఓం నమఃశివాయ; ఓం శ్రీరాం జయరాం జయజయ రాం...' హరేరామ... హరేకృష్ణ... కృష్ణకృష్ణ హరేహరే మొ॥ ఆయా మంత్రాల ద్వారా జపించు భక్తులు సిద్ధిని పొందవచ్చును. నిర్గుణ తత్వాన్ని సూచించే నాల్గుమహావాక్యాలు ఓంకారం, గాయత్రీ మొ॥ వేదమంత్రాలూ ఆచరణలో ఉన్నాయి. ఈ సంప్రదాయాల్లో ధ్యానానికి తరువాతి స్థానం జపానికే ఇవ్వబడింది.

యోగ, వేదాంత, తంత్రాలలో జపానికి గలస్థానం

పారమార్థిక పురోగతికి, ధ్యానానికి, జపసాధన ముఖ్యాంశంగా పరిగణిస్తాయి యోగ, వేదాంత, తాంత్రిక సంప్రదాయాలు.* జపం శుద్ధిని సిద్ధిని కలుగజేస్తుందని వేరే వొక్కి చెప్పనక్కరలేదు. అవాఙ్మానస గోచరమగు పరబ్రహ్మతత్త్వాన్ని గుర్తించడానికి సాధకుని మనసు శుద్ధినొంది, పరిపక్వతనందాలి. మనసు శుద్ధి పరిపక్వత నందుటకు సాధకుడు అంచెలంచెలుగా ముందుకు సాగాలి. వాటిలో మొదటిది పరమాత్మకు ప్రతీక, ప్రతిమార్చన. దీనినే బాహ్యపూజ అంటారు. తరువాతది జపం. జపానికి పైమెట్టు ధ్యానం. 'సోఽహం' జీవ బ్రహ్మైక్యతనంది అనుభూతినందుట ఉత్తమదశ. దృఢము, అచంచలమయిన బ్రహ్మభావాన్ని మనసా, వాచా, కర్మణా కలిగినపుడే అద్వైత సిద్ధి. ఈ ఉన్నస్థితిలో నిలువలేని వారికి ఇద్దులోపాసన చెప్పబడింది. ఉపాసన కూడ కష్టసాధ్యమయిన వారికి జపసాధన సూచింపబడింది. జపంలో కూడా మనసు నిలువలేని వారికి బాహ్యపూజా పునస్కారాలు నిర్దేశింపబడ్డాయి.

జపించే పవిత్రనామాన్ని మంత్రం అంటారు. 'మననాత్ త్రాయతే ఇతి మంత్రం' 'మననం చేయుట వలన రక్షిస్తుంది' గనుక మంత్రం. మంత్రం శబ్దబ్రహ్మకు సూచకం. ప్రతీక, ప్రతిమలు మంత్రగతమైన భగవత్తత్వానికి బాహ్యరూపాలు. నామము, నామి అభేదములు. మంత్రమంటే ఒట్టి అక్షరాల పోగుకాదు. అన్ని పదములు మంత్రములు కానేరవు అని తంత్ర శాస్త్రం. మంత్రం పవిత్రము, శక్తివంతమయినది. యుగ యుగాలుగా యోగులు, ఋషులు ఉచ్చరించిన ఈ మంత్రాలలో అనంతమయిన శక్తి, పవిత్రత అంతర్గూఢమై ఉన్నాయి. మంత్రం నివురుగప్పిన నిప్పు లాంటిది. భక్తి విశ్వాసాలతో నిరంతరమూ జపిస్తే మంత్రంలో ఉన్న శక్తి మనకవగతమౌంది. వివిధ మంత్రనామాలలో వివిధ భగవత్స్వరూపాలను సూచిస్తాయి. కొన్ని సగుణ బ్రహ్మకు సంకేతాలయితే మరికొన్ని నిర్గుణ బ్రహ్మకు సంకేతాలు. ప్రతి మంత్రానికి ఆయాదేవతను సూచించే బీజమంత్ర ముంటుంది. మంత్ర సిద్ధినందిన గురువు శిష్యునికి ఈ మంత్రోపదేశం చేస్తారు. మంత్రంలోని పదజాలంకన్నా మననం రక్షించేది అందుండే ఆధ్యాత్మిక చైతన్యమే. ఈ ప్రక్రియను 'మంత్ర చైతన్య' మంటారు. మహావృక్షం చిన్న విత్తులో ఇమిడి ఉంటుంది. లౌకికంగా ఈ విషయాన్ని విశ్వసించలేం. ఆ విత్తును నాటి సంరక్షిస్తే మహావృక్షంగా మారినపుడే మనలో విశ్వాసం కల్గుతుంది. అదేవిధంగా ప్రథమదశలో బీజమంత్రం యొక్క మహాత్మ్యాన్ని విశ్వసించలేకపోయినప్పటికీ గురూపదేశమునందు శ్రద్ధావిశ్వాసము లుంచి మంత్ర జపం నిరంతరమూ చేసినట్లయితే ఆ మంత్రగతమయిన చైతన్యం మనకు అనుభవవేద్యమవుతుంది. మంత్రం మంత్ర చైతన్యాన్ని గూర్చి పల్కుతూ 'గురుశిష్య పరంపరగా ఈ మంత్రాలు మనకు అందించబడ్డాయి. కనుక వాటినుచ్చరించిన మాత్రానే వాటి శక్తి అనుభూతమవుతుందని మంత్ర ద్రష్టల విశ్వాసం' అని శ్రీ వివేకానందస్వామి సెలవిచ్చారు. 'ఏ విధమయిన ఆటంకాలు లేకుండా మంత్రాన్ని సుదీర్ఘకాలం జపించగలగడం మనసు త్వరితగతిని ధ్యానమగ్నమవడం' మంత్రంమహాత్మ్యాన్ని సాధకుని ప్రగతిని సూచించే కొలబద్దలు.

* సదా పవిత్ర నామాన్ని మననం చేసేవాడే ముని. అదే మౌనం.

> ఓంకారం అఖండ సచ్చిదానంద బ్రహ్మాన్ని, మిగతావి (బీజమంత్రాలు) సాకార సగుణ బ్రహ్మాన్ని సూచిస్తాయి. ఇవన్నీ దైవ ధ్యానానికి, జ్ఞాన సముపార్జనకు దోహదపడతాయి."
>
> — శ్రీ వివేకానందస్వామి



> "భోగాలయందు మోహం గలవారు ద్వైతభావాన్నవలంబించి నారద పంచరాత్రంలో చెప్పబడినట్లుగా బిగ్గరగా భగవన్నామసంకీర్తన చేయుటమే ఉత్తమమైన సాధన."

"మొదట ఆత్మలాభాన్ని పొంది, తర్వాత ధనాన్ని సంపాదించు. ఈ వరుసను తల క్రిందులు చేయడానికి ప్రయత్నించవద్దు. పరమార్థాన్ని పొందిన తర్వాత సంసారంలో మెలగినా నీ మనశ్శాంతికి భంగం కలుగ పోదు." — శ్రీ రామకృష్ణులు

జపతత్త్వం

సచ్చిదానందం సర్వవ్యాప్తి. పరబ్రహ్మన్ని నిర్గుణ సగుణ బ్రహ్మమని రెండుగా పిలుస్తారు. దానివి సమస్త ప్రపంచమూ సగుణ బ్రహ్మం నుండి ఉద్భవించిందని, శబ్దతరంగాలలో సృష్ట్యారంభమయిందని, మొదటి శబ్దం ఓంకారమనిన్నీ వేదాంతసిద్ధాంతం. ఓంకారం నిర్గుణ సగుణాలకు ప్రతీక. అన్ని శబ్దములకూ ఓంకారమే మూలం. 'వేదముల గమ్యం, తపస్సుల, బ్రహ్మచారుల లక్ష్యం ఓంకారమేనని, ఈ ఓంకారమే బ్రహ్మమని పరమోత్కృష్టమయిన దనిన్నీ దీని స్వరూపాన్నెరిగిన వారు సమస్తమూ పొందగలరనిన్నీ' కఠోపనిషత్తు ఘోషిస్తుంది. పతంజలి యోగశాస్త్రం ఈశ్వరుని అంగీకరిస్తూ - ఆ ఈశ్వరుని వాచకమే ప్రణవమని చెప్పింది. కనుక ఓంకారోచ్చారణ ద్వారా ఈశ్వరుని చేరుకోవచ్చు. ఓంకారం ఉపాయం - ఈశ్వరుడు ఉపేయుడు.

జపం - మానసిక పరిణామం

ఉదయా రేడియో, టి.వి.లలో అనేక వాణిజ్య ప్రకటనలు వెలువడడం మనం చూస్తుంటాం. మనకు తెలియకుండానే మన మనస్సులో విపరీత పరిణామాలను కల్గిస్తాయి ఈ ప్రకటనలు.

తరచు చూడటం వలన ప్రకటనలలో చూసే వస్తువు మన మనస్సులో నాటుకుని బీజరూపంలో ఉంటుంది. ఆ వస్తువు అవసరమయినప్పుడో, మనకు ఎదుట పడినప్పుడో ఈ బీజరూపంలో ఉండే వస్తువు స్ఫురణకు వచ్చి దానిని పొందాలనే కోరిక కలుగుతుంది. మనం చేసే ప్రతిపని, ప్రతి ఆలోచన, మన మనో ఫలకంపై ముద్రలు వేసి అభిరుచులు, సంస్కారాలుగా పేరుకుపోతాయి. సరైన సమయం ఆసన్నమయినప్పుడు అవి మనలో తలెత్తుతాయి. ఆధ్యాత్మిక పురోగతికి అవరోధం కల్గించే దుష్టభావాలు ఎక్కడినుంచో ఆకాశం మీద నుండి ఊడిపడవు. ఈ భావాలకు మూలం మన మనోంతరాళాల్లో పేరుకుపోయిన కుసంస్కారాలే కారణమని తెలుసుకోవాలి. అనేక జన్మలలో చేసిన పుణ్యపాపకర్మల ఫలం సంస్కార రూపంలో పేరుకు పెట్టిపోయింది. ఈ సంస్కారాలను శుద్ధి చేయడానికి, సంస్కార రహితమయిన మనస్సు పొందడానికి జపం అత్యంత కీలక పాత్ర పోషిస్తుంది. పవిత్ర భావనాన్ని జపించడం వలన భగవత్పూరితమయిన భావాలు మన మనస్సులో ముద్రలేయడమే కాకుండా ఇతరములయిన చెడు తలపులను రానీయకుండా చేసి మనస్సును పవిత్రంగా ఉంచుతాయి. ఇది నిరంతర నామ స్మరణలో ఉండే రహస్యం. పవిత్రత పొందిన మనసు ధ్యానానికి అనుకూలం అని వేరే చెప్పనక్కరలేదు.

'యోగస్య ప్రథమ ద్వారం వాఙ్నిరోధః పరిగ్రహః' యోగానికి ప్రథమ ద్వారం వాఙ్నిరోధం - అంటే మౌనం. మౌన సిద్ధి పొందాలంటే జపసాధన అత్యంతావశ్యకం. మౌనం అంటే మాట్లాడకుండా ఉండటమేకాదు. 'మన నాత్ మునిః' అనుటకు మౌనంగా ఉన్నట్లు కనిపించినా లోన రణగొణధ్వనులు చెలరేగుతూనే ఉంటాయి. పైటిమండి గూడ మనస్సును శాంతింపజేసే అంతర్మౌనానికి దోహదకారి అవుతుంది ఈ జపం. ధ్యానానికి బలం చేకూరుస్తుంది జపం. ధ్యానమగ్నుండవడం కష్టతరమయినది. ఆ స్థితిని పొందడానికి పరిపక్వము, అచంచలము ఏకాగ్రమయిన మనస్సు అవసరం - ఇవన్నీ జపంద్వారా సిద్ధిస్తాయి. జపం ధ్యానానికి దారితీస్తుంది. నిరంతర జపమే ధ్యానం. జపసిద్ధి ద్వారానే ధ్యానసిద్ధి కల్గుతుంది. (శేషం)

"జపించుటలో నెమ్మదిగా ఎన్ని ఉత్సాహం లేకుండినా భావావేశమునూరా ఎవర్ని ఇస్తాయి. వారి ఎప్పుడూ మనస్ ఆ మనస్సును కేంద్రీకరించుట జపించుటలో ఆత్మీయతలేని నిజంగా ధన్యులు."



దివ్య మంత్ర జపం

శ్రీ ఆదీశ్వరానందస్వామి



పలు జప విధానములు

జపయోగమునందే విధానాలు అనేకం. అవి ఉపాసించు వ్యక్తి రుచికి ఛేదాయించవచ్చు. సాంప్రదాయికంగా మనకు లభించే జప విధానాలు 1) వాచిక జపము, 2) ఉపాంశు జపము, 3) మానస జపము, 4) లిఖిత జపము, 5) అఖండ జపము, 6) అజపాజపము, 7) ప్రదక్షిణజపము అంటే జపము, 8) పురశ్చరణము అని ఎనిమిది విధములు.

1) వాచిక జపము: మంత్రాన్ని ఇతరులకు వినబడునట్లు ఉచ్చరించుట.

2) ఉపాంశు జపము: మంత్రాన్ని ఇతరులకు వినీ వినబడనట్లు ఉచ్చరించుట.

3) మానస జపము: నాలుక, పెదవులు కదల్చక మానసికంగా జపించుట. 'ఉపాంశుర్వాచికస్యాద్ వాచిక జపం పదిరెట్లు అధికం. వాచిక జపంకన్నా ఉపాంశు జపం పదిరెట్లు శ్రేష్ఠం. ఉపాంశు జపంకన్నా మానసిక జపం పది రెట్లు అధికం', అని మనుసంహిత వివరిస్తుంది. మానసిక జపం శ్రేష్ఠమయినప్పటికీ కుశాగ్రబుద్ధి లేనివారికి ఈ విధానాన్ని శాస్త్రాలు చెప్పలేదు. అట్టివారిని మొదటి రెండు విధానాలు సరియయినవని చెప్పబడ్డాయి.

4) లిఖిత జపము: వాచిక, మానసిక జపము ద్వారాకాక, మంత్రాన్ని వ్రాయడం ద్వారా జపించే విధానమిది.

5) అఖండ జపము: నిర్విరామంగా మంత్రాన్ని అనుక్షణం పదుగురు, అనేకమంది జపం చెయ్యడం అఖండ జపం. బ్రహ్మస్థలిలో, సామూహికంగా ఈ జపం జరుపుతుంటారు.

6) అజపాజపము: మానసికంగా రోజుకి పది కొండుసార్లు ప్రతిశ్వాసలోనూ మంత్రాన్ని జపించుటనే అజపాజపం అంటారు.

7) ప్రదక్షిణజపము: ప్రదక్షిణ మంత్రం ఏదేని ఒక స్థానమునందు మనసు లగ్నంచేసి జపమాచరించడం. మూలాధారం, స్వాధిష్ఠానం, మణిపూరం, అనాహతం, విశుద్ధ, ఆజ్ఞాచక్రం అన్ని అరు వట్స్థానములు తెలిసి ఇవిండి ఉన్నవి.

8) పురశ్చరణం: గురూపదేశాన్ని అనుసరించి ఒకా కోక సాధన ఫలాన్ని పొందడానికి ఒక నిర్దిష్టపద్ధతిలో జపము చేయుటనే పురశ్చరణం. ఈ విధానంలో సాధ కుడు జప సంఖ్యను క్రమంగా ప్రతిదినమూ పెంచు కుంటూ లేదా తగ్గించుకుంటూ వస్తాడు. ఉదాహరణకు అమావాస్యనాడు 1000 సంఖ్యతో ప్రారంభించి దినము

శ్రద్ధాశీల సంపన్నుడు, కీర్తి గల మనిషి ఏఏ ప్రదేశాలకు వెళ్లినా, అక్కడ పూజింపబడుతాడు. (దేశ మేదైనా సర్వత్రా అతడు పూజింప బడతాడు).

— శ్రీ బుద్ధుడు

నకు 1000 చొప్పున పెంచుకుంటూపోతే పౌర్ణమినాటికి జపసంఖ్య 15000 కి చేరుకుంటుంది. అప్పటినుండి దినానికి జపసంఖ్య 1000కి తగ్గించుకుంటూవస్తే అమావాస్యనాటికి తిరిగి 1000 కి చేరుకుంటుంది. ఈ రకంగా సాధకుడు గురూపదేశాన్ననుసరించి ఒకటి, రెండు, మూడు సంవత్సరాలవరకూ చేయవచ్చు. పురశ్చరణంలో అంతర్భాగంగా అన్నదానం మొ॥ పుణ్యకర్మలు నిర్దేశింపబడ్డాయి. వాటికి బదులుగా అదనంగా జపమాచరించనూ వచ్చు.

యోగినీ హృదయ తంత్రాన్ననుసరించి పురశ్చరణాది విధులకు నదీతీరం, పర్వతగుహ, సాగర సంగమం, బిల్వ, ఉసిరి, అశ్వత్థ వృక్షాలక్రింద లేక తులసిమొక్క సమీపాన, అరణ్యము, దేవాలయము, మందిరము, స్వగృహము అనుకూలములు. ఈ విధి నభ్యసించు సమయంలో సాధకుడు కుశాసనాన్నే కూర్చోడానికి ఆసనంగా వాడాలి, సంగీతాదులు వినకూడదు, వేడినీటితో స్నానము నిషేధం, ఇష్టదేవతార్చన తప్ప ఇతర దేవతార్చన నిషిద్ధము. పురశ్చరణం ఆచరించడానికి తంత్రశాస్త్రం ఆరు రకములయిన సూచనలు చేస్తుంది. పూజాది అగ్నిహోత్రములతోపాటు, మూడు సంధ్యలలో ప్రతి దినమూ జపసంఖ్య పెంచుకుంటూ చేసేది పురశ్చరణ'మని కులార్ణవ తంత్రం చెపుతుంది.

నిర్దిష్టమయిన సమయపరిధిలో నిరంతరమూ జపసంఖ్య మార్చకుండా చేయుట 'పురశ్చరణ'మని ముండమాల తంత్రం చెపుతుంది. మూడవదయిన వేరొక తంత్రం 'సూర్యచంద్రగ్రహణ సమయాల్లో మొల లోతు నీటిలో నిలబడి, ఉపవాసవ్రత మాచరిస్తూ పవిత్ర స్థలంలో చేసే జపం పురశ్చరణమ'ని చెపుతుంది. 'సూర్యోదయమునుండి సూర్యాస్తమయం వరకూ కొంతిరోజులు నిరంతరమూ చేయు జపము లేక కృష్ణపక్షపు అష్టమినుండి మరు కృష్ణపక్షపు అష్టమివరకూ రోజుకు 1000 చొప్పున జపము చేయుట పురశ్చరణమ'ని నాల్గవ తంత్రపు అభిప్రాయం. శారద తిలకమనే వేరొక తంత్రాన్ననుసరించి 12 లక్షల జపము చేయుట పురశ్చరణమనిన్నీ. ఇంకొక ఆర్షవ అభిప్రాయము ప్రకారం - 'మంత్రాన్ననుసరించి జపసంఖ్య నిర్ధారింపబడుతుందని. భువనేశ్వరి మంత్రోచ్చారణ అగ్నిహోత్ర సహితంగా ముప్పదిరెండు లక్షలు గావించాలి. రోజుకు పదివేలు చొప్పున 320 రోజులు జపించినట్లయితే ఒక పురశ్చరణం పూర్తయినట్లు లెక్క. ఈ వివిధ అభిప్రాయముల సారాంశమేమంటే 'నిరంతరమూ,' అధిక సంఖ్యలో శ్రద్ధాభక్తులతో పవిత్రనామాన్ని జపించడమే పురశ్చరణమని అర్థం.

జపాభ్యాసం

జపాచరణకు ప్రత్యేక ఏర్పాట్లు ఏమీ అవసరం లేదు. ఎక్కడైనా, ఎల్లవేళలా జపమాచరించవచ్చు. అలా అని జపాచరణ యాంత్రికం కాకూడదు. భావప్రదమై ఉండాలి. జప విధానం, జపసంఖ్య జపసిద్ధికి కారణాలు కావు. భక్తిశ్రద్ధలతో ఒనర్చినవాడే జపసిద్ధి ప్రాప్తమవుతుంది. త్రికరణశుద్ధియే భక్తిశ్రద్ధలు. వాటిద్వారా సహజంగా ఏకాగ్రత కల్గుతుంది. ఏకాగ్రతవల్లనే తాదాత్మ్యత. జపం క్రమంగా ధ్యానంలో లయమవుతుంది. ప్రాథమిక దశలో భక్తి పెరిగి స్థిరపడడానికి శాస్త్రోక్తమయిన విధులు పాటించడం అత్యవసరం. ఆధ్యాత్మిక జిజ్ఞాస రగుల్కొల్పడం, సాధనకు తీవ్రతను చేకూర్చడం జపసాధనవలన కల్గు ప్రయోజనాలు. ఆధ్యాత్మిక తపనలేని వారికి జపం యాంత్రికంగా మారి రుచించదు. తీవ్రత లేని జపము బాహ్యాచారంగానూ, చులకనగానూ మారుతుంది. శాస్త్రోక్తమయిన బాహ్యాచారాలను నొక్కిచెబుతూ 'హరి, రామ నామాలు విన్నంతనే శరీరం పులకరించి, రోమాంచనము గల్గి, ఆనంద బాష్పాలు రాలువానికి

మనం ధర్మాన్ని చంపితే ధర్మం మనల్ని చంపుతుంది. ధర్మాన్ని మనం రక్షిస్తే, ధర్మం మనల్ని రక్షిస్తుంది. అందుచేత, ధర్మాన్ని హతమొనర్చకూడదు. మనం ధర్మాన్ని హతమొనర్చకుండుము గాక! ధర్మం మనల్ని హతమొనర్చకుండును గాక!

— మనుస్మృతి

సంధ్యాది నిత్యకర్మల అవసరము ఇక ఉండదు. అపుడే నిత్యకర్మత్యాగము చేయునర్హత గల్గును - బాహ్యకర్మలు వాటంతటవే మరలిపోతాయి. అప్పుడు ఒక్క భగవన్నామాన్నే లేక ఓంకారాన్నే ఉచ్చరిస్తే చాలు' అని శ్రీరామకృష్ణులు అంటారు.

విశేష జపసాధనకు వేదాంత, తంత్ర, యోగ శాస్త్రాలు నిర్దిష్టమయిన ఉపాయాలు మనకు సూచిస్తాయి. అవి 1) అనుకూల స్థితి 2) శారీరక, మానసిక స్థితి 3) స్థలము 4) సమయము 5) ఉచ్చారణావిధం 6) లెక్కింపు 7) ఆసనం 8) ఉచ్చారణా వేగం 9) మనో జాగరూకత 10) మంత్రార్థంపై చింతన 11) మంత్ర నిష్ఠ 12) సాధనలో మనస్సును ఎల్లప్పుడు ఒకేస్థానంలో ఏకాగ్రం చేయుట.

1) అనుకూల స్థితి: జపం ఏకాంత ప్రదేశంలో చేయాలి. 'గుప్తదానం, దంభరహిత జ్ఞానం, రహస్యంగా చేసిన జపం బహుశక్తివంతములయినవి.' గురూపదేశ మంత్రం శిష్యునికి స్వంతం. వేరెవరికీ తెలియచేయకూడదు. పవిత్రం గనుక గుహ్యంగా ఉంచాలి. ఇతరులకు చెప్పినందువలన నష్టమేమీ లేకపోయినా, సాధకునిలో చులకనభావం రాకుండా మంత్రార్థం నరనరాల్లో జీర్ణించుకుపోవడానికి రహస్యంగా ఉంచడం అవసరం.

2) శారీరక మానసిక స్థితి: పద్మాసీనులై నిటారుగా కూర్చోవడం అనువైన స్థితి. ఆసనం గూర్చి వివిధ గ్రంథాలు ఏం చెప్పుతున్నాయో చూద్దాం. 'జపధ్యానాదులకు ముందు ఉదరం (పొట్ట) తేలికగా ఉండి, మంచి నిద్ర చేసినవారై ఉండాలి. పరిశుభ్రమయిన స్థలంలో, ఉచితాసనంపై కళ్ళుమూసుకుని, పూర్వాభిముఖుడై కూర్చోవాలి. అరచేతులు తొడపై నిడుకొని నిటారుగా కూర్చొని, మనసు ఇంద్రియములు అప్రమత్తులై ప్రశాంతులై అభిన్న అఖండుని భావించి జపధ్యానాదులు చేయాలి. తల ఊపడం, దంతములు చూపడం మొ॥ చపల చేష్టలు చేయక నామజపమును చక్కగా ఉచ్చరించాలి'' అని ప్రపంచ సారం చెపుతుంది. 'ఉమ్మడం, ఆవలింతలు, కోపం, ఆకలి, కునుకుపాట్లు, దుష్టుల, అధముల సందర్శనం జపానికి అవరోధాలు' అని భారద్వాజుడు; బృహస్పతులవారు 'జపసమయంలో నడవడం, నవ్వడం, ఇతరులవైపు చూడడం, గోడకు చేరబడడం, తలను కప్పుకోడం, కాలుమీద కాలు, చేయి పైన చేయి వేయడం, మనసును ఇష్టానికి తిరగనివ్వడం, పలువురికి వినబడేట్లు మంత్రోచ్చారణ చేయడం' మంచిది కాదంటారు. 'నడుస్తూ, పరుగిడుతూ, వేరే పనులు చేస్తూ చేసే జపం నిష్ప్రయోజనం' అని స్మృతి చంద్రిక కథనం.

కళ్ళు పూర్తిగా మూసిగాని, సగం మూసిగాని, పూర్తిగా తెరచిగాని జపం చేయవచ్చు. మొదటి రెండు పద్ధతులలో సాధకుడు తన హృదయంలోని ఇష్టదైవంపై మనసు లగ్నంచేస్తూ జపం చేస్తాడు. అపుడు మంత్రోచ్చారణ చేసిన ప్రతిసారీ మానసికంగా తన ఇష్టదైవానికి పుష్పము సమర్పిస్తాడు. ఇష్టదేవత తన ఎదుటే కూర్చుని



తనను గమనిస్తూ తను ఉచ్చరిస్తున్న మంత్రాన్ని ఆసక్తితో వింటూ కృపావర్షాన్ని కురిపించడానికి సిద్ధంగా ఉన్నట్లు భావించాలి.

మనోనిగ్రహానికి ప్రయత్నించుటవలన మనసులో చంచలత్వమేర్పడి జపసాధన కష్టసాధ్యమౌతుంది ప్రారంభదశలో. సహజంగా బహిర్ముఖమయిన మనస్సును అంతర్ముఖం చేయుటకు ప్రయత్నించినపుడు ఈ స్థితి ఏర్పడుతుంది. 'మనస్సును పట్టుదారంతో భగవంతుని పాదపద్మములకు కట్టివేసినట్లు భావించి జపించాల'ని శ్రీరామకృష్ణులవారు చెప్పిన ఉపాయం.

3. స్థలం: జపాచరణకు స్థలభేదం లేదు. మహాత్ములచే పునీతం చేయబడి, అనేకులు జపసాధనలాచరించి

పవిత్ర భావతరంగాలతో నిండిన తీర్థాలలో జపంచేస్తే విశేషప్రయోజనం. భావశ్రీలలో సంబంధమున్న ప్రదేశములు, సాధకులు దీర్ఘకాలం సాధనచేసిన స్థలాలు, దేవాలయాలు, పవిత్రనదీ తీరాలు జపసాధనకు అనువైన చోట్లు. పుణ్యక్షేత్రాలలో ఉన్న అధిష్ఠానదేవతలు సాధకుని కృషికి ప్రసన్నులై మనోమాలిన్యాలను నిర్మూలిస్తారని చెప్పడం కద్దు. భావచిత్రాలు రేపేతులు, పాడు పనులు చేసేవారు ఉండేచోట్లు, దాన ధర్మ యాగాదులు జరగని చోట్లు, క్రూరమృగములు చరించే స్థలములు జపసాధనకు అనుపయుక్తాలు.

4) నిర్దిష్టసమయ పాలన: నిర్దిష్టసమయంలో ప్రతినిత్యమూ జపము చేయాలని శాస్త్రాలు చెపుతాయి. అలా చేయడంవలన మానసిక ప్రవృత్తిలో ఊహించని మార్పు సంభవించి ఆ నిర్దిష్టసమయానికి జపము చేయాలనే తీవ్ర అభిలాష కల్గుతుంది. సమయపాలనవలన శరీరం, మనస్సు ఒక పద్ధతికి అలవాటు పడతాయి. నిర్ణీతసమయానికి భోజనము చేయువారికి ప్రతిరోజూ అదేసమయానికి ఆకలవుతుంది. అలాగే నిద్రావిషయంలో కూడా. కనుక జపానికి నిర్దిష్ట సమయపాలన అత్యవసరం. సమయమూ వస్తూ మవుతున్నకొలదీ జపము చేయడానికి మనసు ఉరకలు వేస్తుంది. దీనిద్వారా మానసిక శక్తి దృఢపడుతుంది - తద్వారా ఆధ్యాత్మిక పురోభివృద్ధి సుగమమౌతుంది. త్రిసంధ్యాసమయాలు, అర్ధరాత్రి జపానికి అనుకూలమయిన సమయాలు. ఆ సమయాలలో ప్రకృతిలో నిశ్శబ్దత ఏర్పడడంతో జపానికి అనుకూలమని శాస్త్రాలు చెబుతున్నాయి. శరీరము, మనసు ప్రకృతిలో అంతర్భాగములు గనుక ఆ సమయానికి అవి అనుకూలిస్తాయి. అమావాస్య, పున్నమి, ఏకాదశి, అష్టమి, అవతారపురుషుల జయంతులు మొదలగు పర్వదినాలు జపాచరణకు శుభదాయకములు.

5) ఉచ్చారణా పద్ధతి: మంత్రాన్ని తప్పులు లేకుండా ఉచ్చరించాలి. దేహం, మనస్సు, ప్రాణాలు ఒక్కటైతేనే ఈ ఉచ్చారణలో అంతర్భాగాలు కావాలని దీని ఉద్దేశం. మన అనుభవం (జాగ్రదవస్థ)లో పెదవులు కదిలితే మనసు కలవదు, రెండూ కలిస్తే ప్రాణం కలిసి రాదు. ఈ మూడు చక్కగా కలిసినాడు మంత్రం మన హృదయాంతరాళమునుండి వెల్లువలై జపాభ్యాసం అత్యంత సుఖకరంగామూ, ఆనందదాయకంగామూ ఉంటుంది.

క్రొత్త శీర్షిక

'మీ మాట' అన్న శీర్షికలో శ్రీరామకృష్ణ ప్రభ పాఠకుల అభిప్రాయాలను ప్రచురిస్తున్నాం. పాఠకులనుండి ఉత్తరాలు ప్రతినెలా 20 వ తేదీలోగా 'శ్రీరామకృష్ణ ప్రభ' కార్యాలయానికి చేరాలి. వాటిని రెండవ నెలలో (అంటే ఫిబ్రవరి 20 వ తేదీలోగా వచ్చిన ఉత్తరాలను ఏప్రిల్ '98 'ప్రభ'లో) ప్రచురించగలం. అభిప్రాయం తెలిపే పాఠకుల పేరు, ఊరు గుండ్రని అక్షరాలతో వ్రాయాలి.

సంపాదకుడు

ఉచ్చారణ సరిగా చేయాలంటే మూడు మెట్లు - నాలుక, పెదవి, కంఠం కలిసి ఉచ్చరించడం శారీరక ఉచ్చారణ - మొదటిది. ఉచ్చారణ ప్రధానంగా మానసిక ప్రక్రియ, శారీరక ప్రక్రియ తరువాతిది. మానసిక, శారీరక ప్రక్రియలతోపాటే ప్రాణాని కనుగుణంగా ప్రతిస్పందింపచేయడం మూడవదశ. ప్రతి మంత్రానికి ఛందోబద్ధమయిన శబ్దప్రయోగముంటుంది. వాటి ననుసరించి ఉచ్చరించినపుడే మంత్ర అధిష్ఠానదేవత అనుగ్రహం లభిస్తుంది. తప్పుగా ఉచ్చరిస్తే అవరోధం కల్గుతుంది. 'మంత్రాన్ని తప్పులు లేకుండా, శుద్ధంగా ఉచ్చరించాలి. దోషము లున్న పురోగమనం కుంటుబడుతుంది. ఒకామె 'రుక్మిణీనాథాయ' కు బదులు 'రుకు' అని పలికేది. దాని వలన ఫలసిద్ధి లభించలేదు. భావశుద్ధి వలన తరువాత ఉచ్చారణ సరిచేయబడింది' అని శ్రీ శారదాదేవి చెప్పారు.

6) జపసంఖ్య లెక్కింపు: మంత్రజపం ఇన్నిసార్లు చేయాలని గురువు శిష్యునికి నిర్దేశిస్తాడు. జపం చేతి వ్రేళ్ళతోగాని, జపమాలతోగాని, మనసులోగాని చేయవచ్చు. మనస్సును జపంలో లగ్నం చేయడానికి జపమాల కొంతవరకూ ఉపకరిస్తుంది. రుద్రాక్షలు, భద్రాక్ష, తులసీ, మారేడు, గంధం, తామర విత్తనాలు, మణులతో చేయబడిన జపమాలలు జపానికి వినియోగించవచ్చు. కొన్ని తెగలవారు పసువుల, మనుష్యుల ఎముకలతో తయారుచేసిన జపమాలలు వాడతారు. మంత్రాన్ననుసరించి జపమాలలు మారవచ్చు. జపమాలలో 108 లేక 54 రుద్రాక్షలుంటాయి. ఏ మంత్రానికి వాడినమాల ఆ దానికే ఆ సాధకుడే వాడాలి. ఎప్పుడూ మెడలో వేసుకోకూడదు, మార్చకూడదు, విడువకూడదు.

తెలుగు అనువాదం: శ్రీ శశికాంతానందస్వామి

(గత సంచిక తరువాయి)

దివ్యమంత్ర జపం

'మంత్రాన్ని వేలకొలది జపిస్తే చైతన్యవంతమౌతుంది. మనఃపూర్తిగా ఒకసారి జపించినా మనస్సు శుద్ధమౌతుంది; సంతోషము, ఆనందమూ లభ్యమౌతాయి. వందలకొలది, వేలకొలది, శక్తి ఉన్నంతవరకూ జపించాలి. 'మంత్రం అతి దీర్ఘమయినదయితే 5,000 సార్లు చాలు', అని శ్రీరామకృష్ణుని ప్రియశిష్యుడు శ్రీ శారదానందస్వాములు చెప్పారు. 'మనసు ఏకాగ్రత చెందినా, లేకపోయినా భగవన్నామము జపిస్తూనే ఉండమ'ని శ్రీ శారదాదేవి శిష్యులకు ప్రబోధించేవారు. మరియు 'దినమూ నిర్దిష్ట సంఖ్యలో అనుకున్నట్లు జపమాచరించడం వలన చాలా ప్రయోజనమ'ని అంటూండేవారు.

7) ఆసనం: ఆసనముమీద కూర్చుని జపమాచరించడం సాంప్రదాయం. 'శుభ్రమయిన స్థలంలో, లోతైన చోటులోకాక, స్థిర ఆసనాన్ని ఉంచి దానిపై కుశాసనం లేక లేడి చర్మం లేదా ఒక గుడ్డ పరచి కూర్చొని, శారీరక, మానసిక వ్యాపారములను నియంత్రించి మనస్సును ఏకాగ్రంచేసి ఆత్మశుద్ధికొరకు యోగసాధన చేయాలని' గీత నిర్దేశిస్తుంది. 'సాంప్రదాయికంగా ఊలు, నూలు ఆసనాలే వాడాలి. లోహంతో చేసిన (ఇనుము, ఇత్తడి) ఆసనాలను వాడకూడదని' కాళికాపురాణం చెపుతుంది. 'ఆసనం అతి లోతైన, ఎత్తైన ప్రదేశాలలో ఉండకూడదని, ఆసనం చిరిగినదై శిథిలమై ఉండకూడదని' గంధర్వ తంత్రం అంటుంది. పుణ్యక్షేత్రాలలో ఆసనాసీనుడై చేసిన జపతపాదులకు ఫలసిద్ధి లభించదని కామధేను తంత్రం చెబుతుంది. దినసరి జపానికి ఉపయోగించు 'ఆసనం దివ్య ఆధ్యాత్మిక భావ తరంగాలను ఇముడ్చుకుంటుంది గనుక ఆ ఆసనాన్ని ఎప్పుడూ పరిత్యజించకూడదు. సాధకుని ఆసనం పవిత్రం గనుక దానిని స్వప్రయోజనానికే వినియోగించాలి. ఇతరు లెవరూ దానిని వాడకూడదు.

8) మంత్రోచ్చారణా వేగం: జపం ఎప్పుడూ నిదానంగా ఒకే వేగంతో చేయాలి. ఉచ్చారణ అతినెమ్మదిగాను, అత్యంతవేగంగామూ ఉండకూడదు. సాధకుని



మనోభావాన్ననుసరించి ఉచ్చారణావేగం ఆధారపడి ఉంటుంది. వచకరీరు, మాటరీరు, శ్వాన, వాడి మున్నగు వాటి ననుసరించి సాధకుని శైలి నిర్ధారింపబడుతుంది. ఈ శైలి ననుసరించి సాధకుడు జపమాచరించాలి.

9) మనోజాగరూకత: జపం మనసారా ఆచరించాలి. దివ్యనామాన్ని జపిస్తున్నా నన్న భావం మనసులో నాటుకోవాలి. యాంత్రికంగా చేసే జపంవలన ఎక్కువ ప్రయోజనముండదు. మనస్సు చురుకుగా లేపోవ

దంతో తమోగుణ మావరించి ఏకాగ్రత లోపిస్తుంది - 'అయ' మనే మనస్తత్రలోకి దింపుతుంది. మనః పూర్వక జపం, మనసు అప్రమత్తంగా ఉంచుటవలన ఈ విఘ్నాన్ని అధిగమించవచ్చు. 'మనో ఏకాగ్రతతో ఒకసారి చేసిన భావన్నామం, విస్తృతమయిన మనసుతో కోట్ల చేసిన భావన్నామం, జపించడానికి సమం. 'రోజంతా జపం చేయ కొంది జపించడానికి సమం. 'రోజంతా జపం చేయ వచ్చు. విశ్వాసమయిన మనస్సుతో చేసిన జపంవలన ప్రయోజనం లేదు. ఉన్నంత ఏకాగ్రమనసుతో చేయాలి. అప్పుడే భావత్కృప కల్గుతుంది' అని శ్రీ శారదాదేవి చెప్పారు.

10) మంత్రార్థ భావన: మంత్రోచ్చారణ చేస్తూ మంత్రంయొక్క అర్థాన్నిగూర్చి ధ్యానించాలి అని సాంప్ర దాయం. 'ఓం'కారానాన్ని భావార్థంతో జపించి ధ్యానిం చాలని 'యోగసూత్రకారుడు పతంజలి చెప్పాడు. అర్థ మంటే వాక్యార్థం గాదు - వాచ్యార్థం. 'ఓం'కారాన్ని గూర్చి ఛాందోగ్య అన్న మాటలివి. 'అర్థ మెరుగని వారూ ఎరిగినవారూ జపయజ్ఞం చేస్తారు. కనుక ఫలసిద్ధి వారూ ఒక్కటై ఉండాలి కదూ మరి. కాని ఫలసిద్ధి వేరు వేరుగా ఉంటుంది. శ్రద్ధాస్థితో చేసిన ఉపాసనవలన శక్తివంత ఉంటుంది. కోట్లసార్లు జపమాచరించినా మయిన ఫలసిద్ధి లభిస్తుంది. కోట్లసార్లు జపమాచరించినా భావము తెలియనివాని జపం 'ఫలశూన్య'మని మహా నిర్వాణ తంత్రం విరుక్తంలో యాస్కాచార్యులు 'అర్థ మెరుగక ఎవడు వేదాలు వల్లిస్తాడో వాడు గంధపుకట్టెలు మోసే గాడిదతో సమానం. గాడిదకు బరువుతప్ప గంధపు సువాసనలు తెలియవుకదా!' అని చమత్కరిం చారు. పీటన్నిటి సారమేమిటంటే 'భక్తి విశ్వాసముంతో అర్థం తెలిసి చేసిన జపం అత్యంత పారమార్థిక ఫలసిద్ధి ప్రదాయకం' అని. తంత్రశాస్త్ర ప్రకారం పరమార్థతత్వా నికి నిర్గుణం, సగుణం అని రెండు పేర్లు. అచేతనుడు, సదాసమారిస్వరూపుయిన శివుడు, పురుషుడు నిర్గుణానికి నాంది. సగుణానికి చేతనమయిన మూలప్రకృతిశక్తి నాంది. ఈ శివశక్తుల కలయికవల్లనే విజయం సిద్ధిస్తుంది. జపరూపం శక్తి, ధ్యానరూపం శివుడు. 'ఇష్టదేవతాధ్యానం తోన్ను జపిం చేయాలని శ్రీ శారదాదేవి చెప్పారు.

సాధకుడు శ్రద్ధాభావం, భక్తిరహితుడయినా ఉచ్చా రణ సరిలేక యాంత్రికంగా చేసిన జపముకూడా తప్పు కుండా ఫలితాల నిస్తుందని కొందరు దృఢంగా విశ్వ సిస్తారు. మంత్రము కొన్నాళ్లు ఉచ్చరించినట్లయితే దాని గుండెలోకూడా భక్తిబీజాలు నాటుకుంటాయని వీరి వాదం. జపశక్తివలన శ్రద్ధాభక్తులు ఉదయించి మంత్రా ర్థము గోచరమవుతుంది.

11) మంత్ర నిష్ఠ: గురూపదిష్ట మంత్రమునందు సాధకునికి అచంచల భక్తివిశ్వాసాలు ఉండాలి. ఆ మంత్రాన్ని మార్చుటగాని, చేర్పులు, కూర్పులుగాని చేయకూడదు. ఇతరులమండి గోప్యంగా ఉంచాలి. దీనిద్వారా మంత్రము నందు ప్రీతి ఏర్పడి తద్వారా భక్తి, ఏకాగ్రత, జపోచ్చార ణకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. సాధకుని జప తపసాధనలు ఇష్టదైవమువైపే కేంద్రీకృతం చేసినపుడే భక్తి ఏకాగ్రతలు పెంపొందుతాయి. ఇతర దేవతలు తన ఇష్ట దైవముయొక్క వివిధస్వరూపాలని భావించి సాధ కుడు వారియందు పూజ్యభావం కల్గియుండాలి. కాని సాధకుడు తన జపధ్యానాదులు తన ఇష్టదైవంవైపే ఏకాగ్రం చేయాలి.

12) సాధనలో మనస్సును ఎల్లప్పుడు ఒకేస్థానంలో ఏకాగ్రం చేయాలి: జపధ్యానాదులాచరించినపుడు సాధ కుడు సదా ఒకేస్థానంలో మనస్సును కేంద్రీకరించాలి.

శ్రీ ఆదీశ్వరానందస్వామి


సాధకకు సాధారణంగా మూడు స్థానాలను సూచించారు. హృదయం, భ్రూమధ్యం, సహస్రారం, వీటిలో ఏ ఒక్క దానిలో విశ్రమించుకొని అందే మనస్సును ఏకాగ్రం చేసి సాధన చేయాలి. రోజుకొక స్థానాన్ని మార్చినట్లయితే ఏకాగ్రతాభంగం వాటిల్లే అవకాశముంది.

జపసిద్ధి

జపసిద్ధినే మంత్రసిద్ధి అంటారు. మంత్రసిద్ధి

నిరంతరం భక్తియోగంతో
నన్ను భజించే ముని హృదయంలో
నేను వసిస్తాను. అందుచేత అక్కడ
ఉన్న కామాలన్నీ నశిస్తాయి.
భక్తియోగం అనే అగ్ని జ్వాలలు
కర్మల్ని నిశ్శేషంగా భస్మం చేసినట్లు,
ఓ ఉద్ధవా, నాపై ఉండే భక్తి సకల
పాపాల్ని భస్మం చేస్తుంది.





పొందినవానిలో కొన్ని లక్షణాలివి. మంత్రం జపించు నపుడు సాధకుని మనోనేత్రానికి ఆ మంత్రం నిప్పుకణి కలలాంటి అక్షరాలతో ప్రత్యక్షం కావచ్చు. మంత్రోచ్చా రణ చేయకుండానే జపం తానంతటానే సహజస్థితిలో నిర్విరామంగా జరగడం; మంత్రోచ్చారణ చేయునపుడు తనలో దివ్యత్వం పవిత్రత నిండుతున్నట్లనిపించడం, కుండలినీ జాగ్రుతమవడం, ఇష్టదైవం సజీవంగా దర్శన మివ్వడం, భక్త్యావేశపూరితుడై ఆనందబాష్పములు రాల్చడం, ఒడలు పులకరింత, రోమాంచన కలగడం. ఎవనికి ఇష్టదైవమునందు అనురాగభక్త్యావేశములు గల్గునో, ఎవని సమక్షంలో ఇతరులకు సహజముగా జపముచేయు నిచ్ఛగల్గునో అట్టివాడే సిద్ధుడని భక్తి మార్గము తెల్పుచున్నది.

జపశక్తి

తంత్రశాస్త్రనుసారం పారమార్థికస్థితి నందుటకు జపసాధ నొక్కటే శక్తివంతమయినది. జపంతోపాటు ధ్యానం చేయకపోయినా చంచలమయిన మనస్సును ఏకా గ్రము చేయుటకు జపమార్గమే అత్యుత్తమమయినది. శ్రద్ధాభక్తులతో జపించువాని మనోశరీరములు పవిత్రము

లగును. పారమార్థిక జీవస్థితికి బ్రహ్మచర్యపాలన అత్యం తావశ్యకమని శాస్త్రాలు చెప్తుతాయి. జపసిద్ధి పొందినవానికి ఇవి అత్యంత సౌలభ్యములు. కామ వికారములను అధిగ మించుటకు జపము ఒక మహత్తర సాధనం. భక్తిరత్నా వళి 'భక్తుల హృదయ కల్మషములను తుడిచివేయుటలో భగవన్నామ సంకీర్తనమునకు మించిన సాధనము లేదని' చెబుతుంది. ఒకసారి కామాన్ని జయించడమెలా అని ఒక శిష్యుడు శ్రీ రామకృష్ణుని ప్రశ్నించాడు. 'భగవన్నామాన్ని జపించ'మని ఆదేశించారు శ్రీ గురుదేవులు. సంచో అతి సూక్ష్మమయినప్పటికీ దాని ఫలితం అద్వితీయం.

జపం కుండలినీశక్తిని జాగృతం చేస్తుంది. కుండ లినీశక్తిని ఎలా జాగృతపరచాలని పూజ్యశ్రీ బ్రహ్మానంద స్వాములను ఒకరు ప్రశ్నించారు. దానికి బదులుగా 'కుండలినీశక్తిని జాగృతపరచడానికి కొన్ని ప్రత్యేక ప్రక్రియలను అవలంబిస్తారు కొందరు. కాని ఆ శక్తిని జాగృత పరచడానికి జపధ్యానాదుల అవుస్థయమే నాని నా విశ్వాసం' అన్నారు శ్రీ స్వాములవారు. జపధ్యానాదుల వలనే ఎటువంటి అపాయమూ లేకుండా, ప్రాణాయా మాదులు ఆచరించకనే కుంభకస్థితి పొందవచ్చు. కర్మ ఫలాన్నే మార్చగల శక్తి జపానికి ఉంది. కర్మ సిద్ధాంతం ప్రకారం కర్మఫలాన్ని ప్రతివారూ తప్పక అనుభవించాలి. కాని జపాచరణవలన కర్మఫల తీవ్రత తగ్గుతుంది. ఎవరు చేసిన కర్మ వా రనుభవించాలి. జపము వాటి తీవ్రతను తగ్గిస్తుంది. (భూమిని) దున్నేటపుడు నాగలి పిల్లి కాలుకు పెద్దగాయమయ్యే బదులు ఒక సాధారణమయిన ముల్లుగుచ్చుకోవచ్చు. ప్రారబ్ధకర్మ ఫల ప్రభావాన్ని చాలా వరకు జప తప సాధనలవలన ఎదుర్కొనవచ్చు నంటారు శ్రీ శారదాదేవి.

జపసాధనలో ఒడుదుడుకులు

జపసిద్ధి ఫలించకపోవడానికి, నిర్లక్ష్యమవడానికి హరిభక్తి విలాసమనే గ్రంథం ఈ క్రింది పది కారణాల ముదహరిస్తుంది.

1) ఇష్టదేవతను నామరూపములకన్నా భిన్నమని భావించడం.

2) శాస్త్రాలలో వర్ణించబడిన నామ మహిమను పొగడ్తలుగా భావించడం.

3) పవిత్ర గ్రంథాలను అగౌరవపరుస్తూ దూషి నాడడం

4) గురువునందు అ[illegible]ద్దేయత.
5) భావపూర్వకంగా [illegible]నావాడడం.
6) పవిత్రమంత్రా[illegible] సామాన్య అక్షరసముదా యంగా భావించడం.
7) జ్ఞాత, అన[illegible]లేనివారికి మంత్రోపదేశం చేయడం.
8) జపసాధనయందు అవిశ్వాసం, 9) ఇతర సాధనంతో జపసాధనను సమా[illegible]మనే అభిప్రాయం, 10) జప శక్తిని నిర్లక్ష్యంగా పాపయా[illegible]మ్మమయిన పనులలో వినియోగించడం.

'ఈ ఒడుదుడుకులను జపసాధనవల్లనే అధిగమించాల'వని పద్మపురాణం.

జపమును గురించి మహాత్ములు, శాస్త్రాలు

'ఏది చేసినా చేయకపోయినా జపసాధనవల్లనే సాధకుడు సిద్ధినందులాడు' అని మనువు.

'జీవితాంతం చేసిన పాపములు జపసిద్ధివలన తొలగిపోతాయి. జపసిద్ధి అన్ని ధర్మములకన్నా మిన్న'యని మహాభారతం.

''గిరామస్మ్యేకమక్షరం', 'యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి'' 'అక్షరములలో ఓంకారమును; యజ్ఞము లలో జపయజ్ఞమును [illegible]'యని భగవద్గీత.

'జపసాధనలో ని[illegible]ష్ఠమయిన సాధకునికి సకల యజ్ఞ ఫలముల సిద్ధి ల[illegible]ంచు'నని తంత్రసారం.


'మంత్రజపమువ[illegible]న ఇష్టదేవతా ప్రత్యక్షమ్మ'నని పతంజలి.

'నామముయొక్క శక్తి, పవిత్రత తెలిసి చేసినను, తెలియక చేసినను వి[illegible] కట్టెలను కాల్చునట్లు నామ మహిమ మనిషిని పాప[illegible]ముక్తుని చేయు[illegible]. శక్తివంతమయిన ఔషధం తెలియక సేవించినను రోగము నయమగునట్లు నామజపమునట్లే పనిచేయును' అని శ్రీమద్భాగవతము.

'ఒక్కసారి భగవన్నామము స్మరించిన పాపము లన్నియూ పటాపంచలగును. రెండవసారి స్మరించిన కృష్ణభావామృతే సిద్ధించు'నని శ్రీ చైతన్యులవారు.

'నేను తాగేది సామాన్య మధువుకాదు. కాళీనామా మృతాస్వాదన ద్వారా [illegible]భించేది నిత్యానందం, దానివలన గల్గుమత్తును జూచిన [illegible]జలు నన్ను నిజంగా త్రాగుబోతు గానే పరిగణిస్తారు. ఈ మధువు తయారీకి ముడిసరుకు ప్రథమంగా గురువే ప్రసాదిస్తాడు. నాలోని తపనే దానిని కమ్మని మధువుగా తయారు చేస్తుంది. ఆ మధువును తయారుచేసి అందించేది జ్ఞానమే. అది సేవించడానికి తయారయిన వెంటనే నా మనసు మంత్రమనే సీసా లోంచి జగన్మాత పవిత్రనామంతో పునీతం చేసి త్రాగుతాను. ఈ మధువు నొకసారి రుచి చూడు - నాలుగు పురుషార్థములు నీ హస్తగతమౌతాయి' అని భక్త రామ ప్రసాదు.

'విషయతృష్ణ, కామక్రోధాది దోషములు భగవన్నామ స్మరణతో మనసునుండి దూరమగును. సదా జపించు.' ఏకాంతంలో రహస్యంగా భగవంతుని స్మరిస్తే ఆయన కృప కల్గుతుంది. వెనువెంటనే భగవద్దర్శన మవుతుంది. పెద్ద మాల నీటిలో ఉంది. దానిని ఒక ఇనుప గొలుసుకు కట్టిపెట్టారు. ఒక్కొక్క లింకునూ తడుముకుంటూ పోతే చివరకు నీటిలోనున్న మాల మనకు లభిస్తుంది.' 'ఆయన నామమందు ఆసక్తి గల్గునట్లు ఆర్తితో ప్రార్థించు. నీ మొర ఆలకిస్తాడు తప్పకుండా. 'ఆహారంపై ఆసక్తి సన్నగిల్లిన రోగి బ్రతికే సూచనలు బహు తక్కువ. ఆహారము గైకొనవలెనని లేశమంత ఇచ్ఛయు



న్నను అతడు కోలుకొనగలడని ఆశింపవచ్చును. కనుక భగవన్నామమందు అమిత ఆసక్తిని పెంపొందింపుకొనవలయును. దుర్గా, కృష్ణుడు, శివుడు ఏ నామమైననూ కానిండు - భగవన్నామమందు రుచి కలిగినవాడు, అందు ఆసక్తి దినదినప్రవర్ధమానమై హృదయం ఆనందంతో నిండి - నిర్భయుడై యుండవచ్చును. మోహం పటాపంచలై - భగవత్కృప వర్షిస్తుంది.' 'బీజమంత్రంలో అనంతమయిన శక్తి ఇమిడి ఉంది. అజ్ఞానాన్ని నిర్మూలించగలదు. బీజము, అంకురములు అతిమృదువు సున్నితము అయినప్పటికీ దృఢమయిన భూమిని ఛేదించి వెలువడుట లేదా! భూమి బీజ అంకురోత్పత్తికి దారినిస్తుంది' అని శ్రీరామకృష్ణులు.

'ధ్యానం కుదరకపోతే జపమాచరించు. జపంద్వారానే భగవద్దర్శనం కాగలదు.' 'నీ అంత నీవు నీటిలో దూకినా, ఇతరులు నిన్ను అందులో పడవేసినను నీ, వస్త్రములు తడువకమానవు.' (జప మాహాత్మ్యం ఎరుగక చేసినా జపసిద్ధి తథ్యం అని అర్థం)' 'భగవన్నామము మనిషిని పరిశుద్ధుని చేస్తుంది. శారీరకం గాకూడా.' 'గాలి మేఘాలను తరుమునట్లు భగవన్నామం హృదయాంతర్గత కల్మషాలను పారద్రో[illegible]తుంది.' 'దినానికి 15, 20 వేల జపమాచరించి[illegible]గడు మనస్సు నిశ్చలతనందుతుంది.' 'ఇది నా కళ్ళతో చూసిన సత్యం' అని దివ్యజనని శ్రీ శారదాదేవి.

'భగవన్నామోచ్చారణమే జపం. దీనిద్వారా భక్తుడు భగవంతుని చేరుకోగలడు.' 'పవిత్రపదములు కొన్ని మంత్రా లనబడతాయి. అవి అపారశక్తిసంపన్నమయినవి. ఉచితరీతిని జపించునప్పుడు అనంతశక్తి ఉద్భవిస్తుంది.' 'గురువు లేనిదే ఏదియూ సంభవం కాదు.' 'గురూపదిష్ట మంత్రశక్తినే తిరిగి తన శిష్యునికి ఉపదేశించడం జరుగుతుంది. గురువు పర్యవేక్షణలో చేసిన సాధనలు శ్రేయస్కరములు - లేనిచో అపాయకరములు - కామక్రోధాలకు దారితీసే అవకాశములున్నవి. ప్ర[illegible] ఇష్టదేవతకూ ఒక నిర్దిష్టమంత్ర మున్నది. బీజమంత్ర [illegible]పము ద్వారా ఇష్టదైవ సాక్షాత్కారమవుతుంది. నిత్యజ[illegible]ము వలన ఇష్టదేవతపై మనసు ఏకాగ్రమవుతుందని' శ్రీ వివేకానంద స్వాములు చెప్పియున్నారు.

తెలుగు అనువాదం: శ్రీ శశికా[illegible]నందస్వామి











శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి పరమార్థ కథలు

ఒక ధనికుడు బీదలకు అన్న సంతర్పణ చేయుచుండెను. దరిద్ర నారాయణులకు సంతుష్టి కలుగ జేయు నిమిత్తము వారికి భోజనము ఏర్పాటు చేసెను. అన్నము వడ్డించిన పిదప అందరికీని వారి వారి పాత్రలలో పాయసము పోయుచుండిరి. కాని ఆ బీదవారిలో ఒకనికి పాత్రలేదు. అతడు అవిటి వాడు. ఒక్క చేయి మాత్రమే అతనికి కలదు. పాత్రలేదు. కాబట్టి



దోసిలి నిండా అతడు పాయసమును పోయింపకొనెను. దోసిలి నిండి పాయసము మోచేతి మీదుగా ఒకింత కారెను. బీదవాడు ఆలోచనలోపడి దోసిటి నిండా ఉన్న పాయసమును త్రాగక, మోచేతి మీదుగా జారిన పాయసమును చేయి పైకెత్తి ముందుగా నాక దొడగెను. చేయి పైకెత్తుట వలన దోసిలినిండా ఉన్న పాయసమంతయు క్రిందపడి మట్టిలో కలిసిపోయెను. దోసిటిలోని పాయసమును ముందుగనే త్రాగివేసియుండినచో ఇట్టి ఆపత్తు కలిగియుండెడిది కాదు.

దోసిటిలోనిది బ్రహ్మానందము, మోచేతిపై జారినది విషయానందము. అజ్ఞానులు తమ ఆత్మ రూపముగనే యున్న శాశ్వత బ్రహ్మానందమును వదలివైచి, అద్దాని ప్రతిబింబరూపమగు నశ్వర విషయానందము నాస్వాదించుచు, దానికై పరువు లిడుచు మోక్షప్రాప్తికి లభించిన చక్కటి అవకాశమును పోగొట్టుకొనుచున్నారు. వివేకవంతులు జాగ్రత్తపడి విషయ సుఖముపై విరక్తికలిగి పరమాత్మ సుఖమునే తమ లక్ష్యముగ నెంచుకొని అద్దానిని సాధించి కృతకృత్యులగుచున్నారు.

నీతి :– విషయ సుఖము అల్పమైనది. బ్రహ్మానందము అనంతమైనది. విజ్ఞులగువారు బ్రహ్మానందంకొఱకే యత్నించవలెను.

స్వామివారి సూక్తులు

భాగ్యవంతుడు

క్షణం వా న వృథాకాలం
నయేద్యస్తున న ధన్యవాన్
న ఏవ సుకృతీ లోకే
పూర్ణ వైరాగ్య భాగ్యవాన్

ఒక్క క్షణకాలమైనను వ్యర్థము చేయక దైవచింతనయందు కాలము గడుపువాడు ధన్యుడు. అతడే పుణ్యశీలుడు. మరియు పూర్ణ వైరాగ్యమను భాగ్యమును బడసినవాడు.

Wherever there is limitation, there is no bliss. Unlimited Atman is the storehouse of eternal bliss.

పరిమితిగల దేనియందును ఆనందము ఉండదు. అపరిమితమైన ఆత్మయందే అనంతానందము ఉండును.

అజేయుడు

ఆరూఢస్య వివేకాశ్వం
తీవ్ర వైరాగ్య ఖడ్గినః
తితిక్షా వర్మయుక్తస్య
ప్రతి యోగీ న దృశ్యతే

వివేకమను గుఱ్ఱము నెక్కినవాడును, తీవ్ర వైరాగ్యమను ఖడ్గమును ధరించినవాడును, ఓర్పు అను కవచమును తొడిగికొనిన వాడును అగు మనుజునకు ఇక ఎదిరి యెవరును ఉండబోరు. అట్టివాడు అజేయుడై వర్తించును.

(కాబట్టి వివేక వైరాగ్య తితిక్షాది సద్గుణములు కలిగి యుండులాగున సర్వదా యత్నించవలెను.)

గోపికలు నిర్నిమేష నయనాలతో శ్రీకృష్ణుని సౌందర్య సుధను గ్రోలాలని ఆశించారు. రెప్పలడ్డుపడుతున్నాయని బాధపడ్డారు.

యస్యాననం మకరకుండల చారుకర్ణ భ్రాజత్ కపోల సుభగం సవిలాస హాసం
నిత్యోత్సవం న తతృపుర్దృశిభిః పిబంత్యో నార్యో నరాశ్చ ముదితాః కుపితా నిమేశ్చ
శ్రీమద్భా 9-24-64.

శ్రీకృష్ణుని ముఖకమల శోభ విలక్షణమైనది. మకర కుండాల కాంతులతో శోభిల్లుతున్న ఆయన కపోలాలు అత్యంత మనోజ్ఞమైనవి. విలాసంగా మందహాసం చిందించె ఆయన ముఖంమీద ఆనందామృతాన్ని స్త్రీ పురుషులు నయన చషకాలతో గ్రోలుతుంటారు. కాని, తృప్తి కలుగదు. ముఖ సౌందర్య దర్శన నిత్యోత్సవంలో కంటి రెప్పలు అడ్డుపడుతున్నాయని నిమి మహారాజుపై వారు ఆగ్రహిస్తుంటారు. అనగా ఆ గోపికలు శ్రీకృష్ణ చంద్రముఖ దర్శనంలో రెప్పపాటు కాలం జరిగే ఆటంకాన్ని కూడా సహింపరు.

నిమి మహారాజు ఒక మహాయాగం తలపెట్టి పురోహితుడిగా వసిష్ఠుడ్ని వరించాడు. వసిష్ఠుడు ఇంద్రుని యజ్ఞంలో నిమగ్నుడు కాగా గౌతమునిచేత నిమి రాజు తన యజ్ఞ పూర్తి చేయించుకున్నాడు. అందుకు వసిష్ఠుడు కోపించి నిమిని దేహంలేని వాడవుకమ్మని శపించాడు. ఆ సందర్భంలో దేవబృందం నిమికి వరమివ్వడానికి వచ్చినపుడు ఆ రాజు ఇలా అన్నాడు. "శరీరానికి ఆత్మకు ఎప్పటికైనా వియోగం తప్పదు. మళ్ళీ శరీర గ్రహణానికి నేనిష్టపడను. నేను అందరి నయనాలలో వుండగోరుతున్నాను. ఆ వరమివ్వండి." అని ప్రార్థించాడు. దేవతలు అనుగ్రహించడం వల్ల నయనాలకు నిర్నిమేష నిమేషాలు ఏర్పడ్డాయని పురాణ కథనం.



—ఉత్పల


[illegible]

పశుఘ్నులు

[illegible]

శ్రీమద్భాగవతం 10–1–4

[illegible]



సూర్యునకు అర్ఘ్యం—స్తోత్రం

ఏహి సూర్యసహస్రాంశో
తేజోరాశే జగత్పతే!
అనుకంపయ మాం భక్త్యా
గృహాణార్ఘ్యం నమోస్తుతే!

సూర్యభగవానుడు ప్రత్యక్షదైవం. [illegible]

అవి మనలోనే వుంటాయి

[illegible]



[illegible]

—రమణ మహర్షి

స త్యా న్వే ష ణ

నూతిలో కప్ప

ఒక నూతిలో ఒక కప్ప వుండేది. అది చాలాకాలం అందులో నివాసం చేసేది. అది దానిలోనే పుట్టి దానిలోనే పెరిగిన కప్ప.

ఒకనాడు సముద్రంలో వుండే మరొక కప్పవచ్చి ఈ నూతిలో పడడం తటస్థించింది. నూతిలోని కప్ప కొత్తగా వచ్చిన దానిని చూసి, "నువ్వెక్కడి దానవు?" అని ప్రశ్నించింది.



సముద్రపు కప్ప, "నేను సముద్రంలో వుండేదానను" అని సమాధానమిచ్చింది. అప్పుడు నూతికప్ప, "సముద్రమా! అది ఎంత పెద్దది?" అని కుతూహలంగా అడిగింది.

"అది చాలా పెద్దది" అని సముద్రపు కప్ప బదులు చెప్పింది.

శక్తి గురించి ఎన్నో స్తోత్రాలు రచించి, పూర్ణ విశ్వాసంతో ఆరాధించారు. ఇలా అవతారపురుషులు కూడా శక్తిని ఉపాసించి ఆ పిదపనే, ఆమె అనుగ్రహం చేతనే జ్ఞానబోధ చేశారు. □

గీతామహిమ



వ్యవసాయాత్మికా బుద్ధి
రేకేహ కురునందన ।
బహుశాఖా హ్యనంతాశ్చ
బుద్ధయో వ్యవసాయినామ్ ॥

"అర్జునా! కర్మయోగానుష్ఠానంలో, నిశ్చయంతో కూడిన బుద్ధి ఒక్కటే. నిశ్చయంలేని వారి బుద్ధులు, పలు విధాలుగా, అనంతాలుగా వుంటాయి" అని శ్రీకృష్ణ పరమాత్మ బోధించిన వచనం. □

స్థితప్రజ్ఞుని లక్షణాలు



- కోర్కెలను విడనాడినవాడు.
- ఆత్మయందు సంతుష్టి పొందువాడు.
- దుఃఖాలందు క్షోభను పొందనివాడు.
- సుఖాలందు ఆసక్తిలేనివాడు.
- సమస్త విషయాలందు అభిమానం లేనివాడు.
- ప్రియాప్రియాలు సంభవించినా, సంతోషంగానీ, ద్వేషంగానీ లేనివాడు.
- విషయాలను ఇంద్రియాలనుండి మరల్చువాడు 'స్థితప్రజ్ఞుడు' అని చెప్పబడతాడు.

కంటిరెప్పల కథ (భాగవతము)

మానవ జన్మకు ధన్యతను కలిగించే పరమ భక్తిని గురించి లేదా ప్రేమభక్తిని గురించి గీత ప్రారంభములోనే చెప్పలేదు. చాలా గోపనీయ విషయమని నవమాధ్యాయం లోను, శరణాగతిని గూర్చి చెప్పే పద్దెనిమిదవ అధ్యాయం లోను అత్యంత రహస్య విషయమని పేర్కొని సత్యాలు చెప్పిన రెండు శ్లోకాలు. ఈ రెండు శ్లోకాలు ఒకే విధంగా ఉండటం గమనించదగ్గ విషయం.

మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు
మామేవైష్యసి యుక్త్వైవ మాత్మానం మత్పరాయణః. (గీత 9-34)

ఈ శ్లోకం 9వ అధ్యాయం చివరిది. భక్తియోగ ప్రారంభానికి సూచిస్తున్నది. ఈ శ్లోకం లోని ఒక్కొక్క పదానికి భగవద్రామానుజులు రచించిన వ్యాఖ్య అత్యంత మనోహరమైన శ్రీకృష్ణ భగవద్రూపాన్ని మన కళ్ళ ఎదుట సాక్షాత్కరింప చేస్తుంది. 10వ అధ్యాయంలో:

"భూయ ఏవ మహాబాహో శృణు మే పరమం వచః
యత్తేఽహం ప్రీయమాణాయ వక్ష్యామి హితకామ్యయా"

"అర్జునా! నా మహాత్మ్యం విని ప్రీతి చెందుతున్న నీకు హితం కలుగుటకై మళ్ళీ నా విభూతిని విస్తరించి తెలుపుతున్నాను". భగవద్గీతలో ముఖ్యమైనది భక్తియోగం. భక్తియోగం ద్వారా తెలియజేయబడినది "తత్త్వం". తత్త్వమనగా పరమాత్మ. అనగా పరమాత్మ. ఆ పరమాత్మ అంటే శ్రీకృష్ణ భగవానుడు.

తస్మాద్భారత సర్వాత్మా భగవాన్ ఈశ్వరో హరిః
శ్రోతవ్యః కీర్తితవ్యశ్చ స్మర్తవ్యశ్చేచ్ఛతాభయం (శ్రీమద్భాగవతం 2-1-5)

పరీక్షిన్మహారాజా! శ్రీకృష్ణుడు సకల జీవులకు సర్వాత్ముడు. అనగా అంతర్యామి. "అంతః ప్రవిష్టః శాస్తా జనానాం" అని శ్రుతి. హరిః అంటే ఆశ్రితుల పాపాలను హరించేవాడు. భోగ్యుడైనవాడని అర్థం. ఉపాసకులకు లభించిన వైకుంఠాలను లాలించేవాడు. భగవంతుడనగా షడ్గుణ ఐశ్వర్య సంపన్నుడు, కార్య కారణావస్థ చేతనా చేతన నియంత ఈశ్వరుడు. శాస్త్రము భయంగా గాక, ఆ భాగ్య ముఖంగా మోక్షాభిలాషులకు శ్రోతవ్యః - వినదగినవాడు. ముముక్షువుల కర్తవ్యం ఏమంటే - శ్రీకృష్ణ - స్వరూప - రూప - గుణ - విభూతిని వినడమే. ఆయన రూపమాధుర్యాన్ని, ప్రేమగా నామాలను కీర్తించడమే. తనకు మానవ జన్మ లాభాన్ని కలిగించిన ఆ భగవంతుని సదా స్మరించడమే. అదే అనేక సర్వోపకారాలకు చేసిన ఆ భగవంతుని స్మృతిని కలిగిస్తుంది.

కాలంలో నారాయణా, స్మృతిని కలిగిస్తుంది.

కురుక్షేత్ర యుద్ధంలో దాయాదులు వాయువు నాశనమయ్యే అద్భుత రథస్థుడైన శ్రీకృష్ణుని దర్శనం లభించింది. అద్భుత రథ సారథ్యాన్ని అంగీకరించడంలో కృపాసింధువైన శ్రీకృష్ణుని పరమ సౌలభ్యం అదే. అంపశయ్య మీద పడుకున్న భీష్ముడు అవసాన దశలో శ్రీకృష్ణుని పరమ సౌలభ్యాన్ని అనుభవించిన పుణ్య పురుషుడు. 'మానవ దేవరా! నారాయణా స్మృతిని సంపూర్ణంగా అనుభవించిన పుణ్య పురుషుడు' అని శ్రీకృష్ణునికి నా భాగ్య మహిమ ఇలాంటిది ఏమి చేసి అంత పుణ్యమిచ్చిన సాక్షి అని చేతులు మోడ్చి కనుమూశాడు భీష్ముడు.

విజయ రథ కుటుంబ ఆత్త తోత్రే ధృతహయ రశ్మిని తచ్ఛ్రియేక్షణీయే
భగవతి రతిరస్తు మే ముమూర్షోర్యమిహ నిరీక్ష్య హతాగతాః సరూపమ్ (శ్రీమద్భాగవతం 1-9-39)


అర్జునుని రథ రక్షణలో సావధానుడై ఎడమ చేతిలో గుర్రాల పగ్గాలను, కుడి చేతిలో కొరడాను ధరించి అపూర్వమైన శోభతో విలసిల్లుతూ యుద్ధంలో మరణించే వారికి సారూప్య మోక్షం ప్రసాదిస్తున్న పార్థసారథి అయిన శ్రీకృష్ణ భగవానుని యందు మరణాసన్నుడైన నాకు పరమ ప్రేమ కలుగుగాక!

గోపికలు నిర్నిమేష నయనాలతో శ్రీకృష్ణుని సౌందర్య సుధను గ్రోలాలని ఆశించారు. రెప్పలు అడ్డుపడుతున్నాయని బాధపడ్డారు.

యస్యాననం మకరకుండల చారుకర్ణ భ్రాజత్కపోల సుభగం సవిలాస హాసం
నిత్యోత్సవం న తతృపుర్దృశిభిః పిబంత్యో నార్యో నరాశ్చ ముదితాః కుపితా నిమేశ్చ (శ్రీమద్భాగవతం 9-24-64)

శ్రీకృష్ణుని ముఖకమల శోభ విలక్షణమైనది. మకర కుండాల కాంతులతో తళతళలాడుతున్న ఆయన కపోలాలు అత్యంత మనోజ్ఞమైనవి. విలాసంగా మందహాసం చిందించే ఆయన ముఖంపైన ఆనందామృతాన్ని స్త్రీ పురుషులు నయన చషకాలతో త్రాగుతుంటారు. కానీ తృప్తి కలుగదు. ముఖ సౌందర్య దర్శన నిత్యోత్సవంలో కంటిరెప్పలు అడ్డుపడుతున్నాయని నిమి మహారాజుపై వారు ఆగ్రహిస్తుంటారు. అనగా ఆ గోపికలు శ్రీకృష్ణ చంద్రముఖ దర్శనంలో రెప్పపాటు కాలం జరిగే ఆటంకాన్ని కూడా సహించరు.

నిమి మహారాజు ఒక మహాయాగం తలపెట్టి పురోహితునిగా వశిష్ఠుడ్ని వరించాడు. వశిష్ఠుడు ఇంద్రుని యజ్ఞంలో నిమగ్నుడు కాగా గౌతముని చేత నిమి రాజు తన యజ్ఞ పూర్తి చేయించుకున్నాడు. అందుకు వశిష్ఠుడు కోపించి నిమిని దేహం లేని వాడవు కమ్మని శపించాడు. ఆ సందర్భంలో దేవబృందం నిమికి వరమివ్వడానికి వచ్చినపుడు ఆ రాజు ఇలా అన్నాడు. "శరీరానికి ఆత్మకు ఎప్పటికైనా వియోగం తప్పదు. మళ్ళీ శరీర గ్రహణానికి నేనిష్టపడను. నేను అందరి నయనాలలో వుండగోరుతున్నాను. ఆ వరమివ్వండి." అని ప్రార్థించాడు. దేవతలు అనుగ్రహించడం వల్ల నయనాలకు ఉన్మేష నిమేషాలు ఏర్పడ్డాయని పురాణ కథనం.



భక్తిమార్గం



మోక్షం [illegible] ... [illegible]

-స్వామి తేజోమయానంద

చేయవలసిన పనులు



* [illegible] శ్రీరాముడు [illegible]
* [illegible]
* [illegible]

భగవన్నామం



కృష్ణ కృష్ణ కృష్ణ కృష్ణ
కృష్ణనామ కీర్తనం
కృష్ణ రామ వాసుదేవ
భక్తి ముక్తిదాయకం
యుక్తిలో మనోహరం
సకలలోక రక్షకం
నారదాది గేయమాన
పుణ్యనామ కీర్తనం!


కృష్ణ, రామ, వాసుదేవ అనే భగవన్నామాల యొక్క సంకీర్తన భక్తిని, ముక్తిని కూడా కలిగిస్తుంది. [illegible] సంకీర్తనం [illegible] నారదాదులు [illegible] కీర్తనను గానంచేశారు. [illegible] పుణ్యాన్ని కలుగజేస్తుంది. □

పుణ్యక్షేత్రం



[illegible] శ్రీకాకుళం జిల్లాలో శ్రీకాకుళం పట్టణానికి [illegible] సూర్య నారాయణమూర్తి దేవాలయం [illegible] [illegible] సూర్యకిరణాలు [illegible] ఈ దేవాలయం [illegible] □

గీతామహిమ




[illegible] □

వివేకం



మాట్లాడేముందు వినాలి, [illegible] ముందు ఆలోచించాలి, [illegible] ముందు [illegible] ఆలోచించాలి. ప్రార్థన చేసే ముందు క్షమించాలి. [illegible] ముందు ప్రయత్నించి చూడాలి. [illegible] □

దివ్యసూక్తులు



○ [illegible]

○ [illegible]

○ [illegible]

○ [illegible]

○ [illegible]

రమణబోధ



[illegible] □



—ఉత్పల

భగవంతుడు [illegible]

గరుడుని మోహం

[illegible]



శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి
పరమార్థ కథలు

(వెంటనే శిష్యుడు గురువునకు ఎదురుగా వచ్చి కూర్చొనెను.)

శిష్యుడు. స్వామీ! ప్రాణాయామము చెప్పుతారా బాబూ?

గురువు. అది అందరికీ చెప్పుతాను. గురువు చెప్పినట్లు ఆచరించే వారికి మాత్రమే చెప్పుతా. ఎందుకనగా, దాని సాధనలో ఏ కొంచెము అజాగ్రత పడినందున శరీరం దెబ్బతింటుంది.

శిష్యుడు. మహాత్మా! తమరు చెప్పినదానిని 'తు.చ' తప్పకుండా ఆచరిస్తాను.

గురువు. ముక్కు పట్టుకో.

(గురువుగారి ఆ వాక్యమును విని నాకే శిష్యునకు 'ఎవరి ముక్కు పట్టుకోవాలి' అను సందేహము కలుగగా, తన ముక్కును పట్టుకొనెను. అప్పుడు గురువు గారు కంగారుపడి అరచెను.)

ప్రాణాయామము



గురువు. సరే, విను చెప్తాను- ప్రాణాయామము మూడు అంగములతో కూడియుంటుంది. పూరకం, కుంభకం, రేచకం అని. గాలిని లోపలికి పీల్చడం పేరు పూరకం. పీల్చిన గాలిని లోన గట్టిగాపట్టి ఉంచడం కుంభకం. తిరిగి దానిని బయటికి వదలిపెట్టడం రేచకం.

శిష్యుడు. స్వామీ! తమరు చెప్పే వాక్యములు నాకు అర్థం కావటంలేదు. దయచేసి ఎట్లాచేయాలో చూపించ ప్రార్థన.

గురువు. లేదే! అట్లా ఉండాలి శిష్యుని లక్షణం. జ్ఞానోత్కంఠ. నీ జిజ్ఞాసకు చాలా మెచ్చినాను. సరే! ఎట్లా చేయాలో చూపిస్తాను. ఎదురుగా వచ్చి కూర్చో!

గురువు. ఓరీయ్! పేడుబురా!

(ఆ మాట వినగానే శిష్యుడు 'పేడుబురా' పట్టుకొన్నందుకు గురువు అక్షింతలు వేస్తాడని భావించి గురువు ముక్కును ఇంకా దగ్గరికి పట్టుకొనెను. అప్పుడు శిష్యుని చేతిని ఎట్లాగో వదిలించుకొని బ్రతుకు జీవుడా అని గురువు శిష్యుని చుట్టూ దీవాలు పెట్టెను)

గురువు. ఏమిరా ఇంతటి మూర్ఖపుపనిని చేసినావు?

శిష్యుడు. స్వామీ! గురువాక్యమును అక్షరశః పాలించాను. అంతే.

గురువు. ఓ! ఇప్పటికైనా బాగా తెలుసుకో! ప్రాణాయామంలో ప్రతివాడు వారివారి ముక్కే పట్టుకోవాలి కాని ఇంకొకరి ముక్కు కాదు. ఓరి మందమతీ! ఎంతపని చేసావురా!!

స్వామి వారి సూక్తులు
దోషములు 6

షడ్దోషాః పురుషేణేహ హాతవ్యాభూతి మిచ్ఛతా
నిద్రా తంద్రా భయం క్రోధ ఆలస్యం దీర్ఘ సూత్రతా.

(శ్రేయమును కాంక్షించు మానవుడు ఈ క్రింది ఆరు దోషములను పరిహరించు కొనవలెను. 1. అతినిద్ర 2. మత్తు 3. భయము 4. కోపము 5. సోమరితనము 6. మందత్వము.

(పై దోషములు తమోగుణ, రజో గుణ జనితములు. వానినెంత శ్రమముగ మనుజుడు పోగొట్టగల్గునో అంత త్వరితముగ మోక్షమార్గమున అడుగిడును. కావున విజ్ఞుడు ప్రయత్నపూర్వకముగ వానిని తొలగించుకొనవలెను.)

ఆత్మసింహ విమోచనము

చిత్తకాం శృంఖలామేతాం స్వరూపజ్ఞాన యుక్తితః
విలాప్య జ్ఞాన్మహా బాహో స్వాత్మ సింహం విమోచయ.

విషయోన్ముఖ చిత్తమను గొలుసుచే హృదయమను గుహయందు బంధింపబడి యున్నట్టి ఆత్మయను సింహమును ధీరుడవగు ఓ శిష్యుడా! స్వస్వరూపజ్ఞానము యుక్తిచే విడుదల చేయుము.

(స్వస్వరూప విచారణయే బంధవిముక్తికి కారణము కావున అజ్ఞానవశంబున బంధింపబడిన అజ్ఞానమను శృంఖలముల విచ్ఛిన్నము చేసి సింహము వలె సంసారబంధము నుండి విడుదల గాక!)

దాసవిూయుడగు గోలక్షణములు

ప్రాతఃకాలము తన పరిసరముల శుభ్రము చేయించి, ధూపాదులచే పరిశుద్ధము గావించవలెను. గోవుల శాలలందు మంచి గడ్డి, నీరు సమకూర్చవలెను. వాటి సేవయే గొప్ప పుణ్యము. ఉభయ సంధ్యలందు గోవుకు ప్రదక్షిణములు చేసి నమస్కరించవలెను. గోమయము, గోమూత్రము పవిత్రమైనవి.

[illegible]

గోమాత వెనుక ముందు నీరు తగిలించుట [illegible]

[illegible]

పర్వజ్ఞత

లక్ష్మీచంద్ బాబా పాదాలకు నమస్కరించగా అతనికి ఒక వింత అనుభూతి కలిగింది. ఆ రోజు తన అవసరాలకు మైన్నట్లు బాబాకు చెప్పాడు. బాబా లక్ష్మీచంద్ ను చూసి "నమ్మ మూడు రోజులా? ఎందుకు తొందర పడతావు? నీ మనస్సులో నేను ఉన్నాను కదా!" అన్నారు. లక్ష్మీచంద్ కు ఆశ్చర్యం కలిగింది. తాను అనుకున్న విషయం బాబాకెలా తెలిసింది? ఇక్కడ బాబాకెలా తెలిసింది?

బాబా దగ్గర పవిత్రమైన ఊదీ తీసుకొని పం[illegible]

జ్ఞాన చైతన్యం

కోపంతో ఉన్నవారితో కూడా వర్ధనమని లక్ష్మీచంద్, భక్తుల హృదయాల్లో బాబా ఉంటారు.

సౌందర్యలహరి

శ్లో: త్వదన్యః పాణిభ్యా మభయవరదో దైవతగణః
త్వమేకా నైవాసి ప్రకటిత వరాభీత్యభినయా
భయాత్ త్రాతుం దాతుం ఫలమపి చ వాంఛాసమధికం
శరణ్యే లోకానాం తవ హి చరణావేవ నిపుణౌ



తా: లోక రక్షణ జరగాలి. నీకంటే వేరెవరూ లేరు ఎలాంటి పాపాలూ అభయం ఇచ్చేవి. నీ పాదాలే వరములను ప్రసాదించుటకు సమర్థము. [illegible]

శ్లో: హరిస్త్వా మారాధ్య ప్రణత జన సౌభాగ్య జననీం
పురా నారీ భూత్వా పురరిపుమపి క్షోభ మనయత్
స్మరో౽పి త్వాం నత్వా రతినయనలేహ్యేన

వపుషా
మునీనా మప్యన్తః ప్రభవతి హి మోహాయ మహతామ్.

తా: ఓ అమ్మా! నీ పాదములను ఆరాధించి, పూర్వము విష్ణువు మోహినీ రూపము ధరించి పరమేశ్వరుని మోహింపజేసెను. మన్మథుడు కూడా నిన్ను నమస్కరించి మునుల మనస్సులను కూడా మోహింపజేయుచున్నాడు.

శ్లో: ధనుః పౌష్పం మౌర్వీ మధుకరమయీ పంచ విశిఖాః
వసంతః సామంతో మలయమరు దాయోధనరథః
తథాప్యేకః సర్వం హిమగిరిసుతే కామపి కృపామ్
అపాంగాత్తే లబ్ధ్వా జగదిద మనంగో విజయతే.

తా: ఓ హిమగిరిసుతే! పువ్వుల విల్లు, తుమ్మెదల నారి, ఐదు బాణములు, వసంతుడు సామంతుడు, మలయమారుతము రథము, అట్టి మన్మథుడు నీ కడగంటి కృపను పొంది ఈ జగత్తును జయించుచున్నాడు.

శ్లో: క్వణత్కాంచీదామా కరికలభ కుంభస్తన నతా
పరిక్షీణా మధ్యే పరిణత శరచ్చంద్ర వదనా
ధనుర్బాణాన్ పాశం సృణిమపి దధానా కరతలైః
పురస్తా దాస్తాం నః పురమథితు రాహో పురుషికా.

తా: మ్రోగుచున్న బంగారు మొలనూలు గలది, గున్న ఏనుగు కుంభస్థలముల వంటి స్తనములు గలది, సన్నని నడుము గలది, శరత్కాల పూర్ణచంద్రుని వంటి ముఖము గలది, చేతులలో విల్లు, బాణములు, పాశము, అంకుశము ధరించినదియు నైన త్రిపురాంతకుని అహంకార రూపిణి యగు దేవత - మా ఎదుట నుండుగాక.

బ్రహ్మజ్ఞానం కోసం పంచప్రాణాలు, పంచేంద్రియాలు, మనస్సు, బుద్ధి, అహంకారం అనే అయిదు వస్తువులు సమర్పించాలి.

—బాబా

పుణ్యశ్లోకం



గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతి నర్మదే సింధు కావేరి జలేఽస్మిన్ సన్నిధిం కురు. గంగా, యమునా, గోదావరి, సరస్వతి, నర్మదా, సింధు, కావేరి మహానదులారా! మేము స్నానమాచరించు ఈ జలములో మీరు కూడా సన్నిహితులు కండి.

దేశాన్నిన సమయాలలో, స్నానవేళల్లో హిందువులంతా అనుష్ఠించదగిన శ్లోకరత్నంలో చెప్పదగిన పుణ్యశ్లోకం ఇది. □




మోక్షోపాయం



శిష్యుడు : గురువుగారూ! మోక్షానికి ఉపాయం చెప్తారా?
గురువు : ఒకదానిని కైదు చెయ్యి. ఒకదానిని విడుదల చెయ్యి.
శిష్యుడు : నాయందు దయ యుంచి అవేమిటో సెలవిస్తారా?
గురువు : నీ ఇంద్రియాలను కైదు చెయ్యి. నీ మనసును విడుదల చెయ్యి. □

మొండిపట్టు



సెంట్ జ్ఞానేశ్వర్ ఒకసారి నదిలో స్నానం చేస్తున్నారు. ఒక తేలు నదిలో మునిగిపోతూ కనిపించింది. ఆయన దానిని పైకి తీశారు. కానీ అది కుట్టింది. సెంట్ బాధతో మూలిగారు.

తేలు చేయినుంచి జారి మళ్ళీ నీళ్ళలో పడింది. మళ్ళీ ఆయన దానిని నీళ్ళలోంచి పైకి తీశారు. కానీ అది అలవాటు ప్రకారం మళ్ళీ కుట్టింది. ఇలా ఆయన దానిని కాపాడాలని ప్రయత్నిస్తునే వున్నారు. అది కుడుతునే వుంది.

ఒడ్డున నిలబడ్డ శిష్యుడు ఇలా అడిగాడు "స్వామీ! అది అన్నిసార్లు కుట్టినా మళ్ళీ మళ్ళీ దానిని కాపాడాలనే తాపత్రయం ఎందుకు మీకు?"

"నీవు నన్నే అడుగుతున్నావు. అది తన దుష్ట తనం వదులుకునేందుకు సిద్ధంగా లేదు. అలాంటప్పుడు కాపాడాలనే నా ధర్మం నేను ఎందుకు వదులుకోవాలి. అది ఎంత మొండిపట్టుదల కలదో దానికంటే ఎక్కువ మొండిపట్టుదలకలవాణ్ణి నేను" అన్నారాయన నవ్వుతూ.

నిజమైన మహాపురుషులంటే, తమకు అపకారం చెయ్యాలనుకున్నవారికి కూడా ఉపకారం చేస్తారు. అందుకు ఎన్ని కష్టాలైనా ఎదుర్కొంటారు. □

గీతామహిమ



వేద్యం వేదైశ్చ సర్వైః (బ్రహ్మ) వేదాంతవాచం (వాచ్యం) వ్రాతం యస్మై భూతానీ ప్రసాద కిం కరిష్యతి

భూతసంతతిచేతము (శ్రీ) కృష్ణుడు, లేక, కొన్ని భూతము కలవాడైనను) తన ప్రకృతి (అన్యాంతర వివ్యాపములనిచే) అనుగుణముగనే ప్రవర్తించున్నారు. ప్రాణులు తమ ప్రకృతినను కలిగియే నడుచుకుంటున్నాయి. నిగ్రహం ఇక నిగ్రహమేమి చేయగలదు? □

విధిని తప్పించలేం



మనం మానవమాత్రులం. విజయం సాధించినప్పుడు మన గొప్పతనం అని, అపజయం కలిగితే దాన్నిక ఇక కుదిరిన దైవం మన పైనం. అయితే జయాపజయాలు దైవనిర్ణయాలు. సిటని దైర్యంతో ఎదుర్కొనటం అలవాటు చేసుకోవాలి.

పెళ్ళికిరిపేటం అన్నప్పుడు శ్రీరాముడు పొంగిపోలేదు. మరుక్షణంలో పదునాలుగు వింపత్సరాల అరణ్యవాసం అన్నప్పుడు కుంగిపోలేదు. అదంతా విధివిలాసం అనుకున్నాడే తప్ప మందరను, కైకేయిని నిందించలేదు. అదే మనమందరం తెలుసుకోవాల్సిన వాస్తవిక సూత్రం. □

శతకమణి



పొట్టేలు అద్దంగొంచి కవిచాతుర్యం అలింపదగ్గ కష్టం. అలా పొట్టేలి అవ్యగ్రపం పొంది కూడా నిరాదరింపులను వర్జించేవారు. కామదేనువు అలిస్తే దానిని నాగలికి కట్టేవారిలో సమానులు. –కలివిడమ్బన శతకం


• • •

బ్రహ్మచేవునికి పాంపించకోపం వస్తే, మంచు కురిసింది పిల్లాలు లేకుండా చేసి పెన్నసరస్సులలో సడచే అవకాశాన్ని పోగొడితే పోగొట్టవచ్చును. అయితే నీళ్ళను పాలను ఇది వేరుచెయ్యగలదు అని దానికున్న కీర్తిని మాత్రం తొలగించలేడు. –భర్తృహరి

• • •

ఒక ధనికుడ్ని యాచించటానికి వెళ్ళినా మనిషి అతడు ఏమంటాడో అని ఎంత కంగారు పడుతుందో, లోభియైన ఆ ధనికుని మనిషి కూడా తనుకుడు ఏమి యాచిస్తాడో అని కంగారు పడుతుంది. –కలివిడమ్బన శతకం ●

నవవిధ భక్తులు




శ్రవణం, కీర్తనం, అర్చనం, పాద సేవనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మనివేదనలలో దాస్యభక్తి (దాసభక్తి) కి అద్యుడు శ్రీ ఆంజనేయుడే.

భగవన్నామ శ్రవణమువల్లనే పరీక్షిత్తు, కీర్తనంవల్ల శ్రీ శుకుడూ, నారదుడూ, స్మరణమాత్రంచే ప్రహ్లాదుడూ, పాదసేవనంవల్ల శ్రీ లక్ష్మీదేవి, పూజ వల్ల పృథుచక్రవర్తి, వందనమువల్ల అక్రూరుడు, దాస్యమువల్ల హనుమంతుడు, సఖ్యమువల్ల అర్జునుడు, ఆత్మనివేదనమువల్ల బలి, వీరిలాంటి అనుగ్రహం పొందారు.

అలాగే ప్రాణులు స్మరణవల్ల, నారదుడు కీర్తనవల్ల, చండికేశుడు అలాలోచనవల్ల, గజేంద్రుడు ప్రార్థనవల్ల, అర్జునుడు అన్నిసేవనవల్ల కూడా ముక్తి పొందారు. □

బంధువర్గము



సత్యమూ తల్లి
జ్ఞానమూ తండ్రి
ధర్మమూ సోదరుడు
దయామిత్రుడు
శాంతి భార్య
సహనమూ కుమారుడు □



శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి
పరమార్థ కథలు

గురువు- అద్యాపక పాఠశాలకు వెళ్ళి సంస్కృతం చదువుకుంటున్నావా?
శిష్యుడు- స్వామీ! రోజూ వెళ్తున్నాను.
గురువు- వెళ్తున్నావుసరే అక్కడ ఏమైనా నేర్చుకుంటున్నావా? లేదా!
శిష్యుడు- పంతులుగారు బాగా చెప్తున్నారు.
గురువు- పంతులుగారి సంగతి అట్లా ఉంచు. నీ సంగతి అడుగుతున్నా ఏమైనా నేర్చుకున్నావా?
శిష్యుడు- నేర్చుకున్నాను. జపమాలతో లెక్క కూడా పెట్టున్నా.
గురువు- సరే కానీ, జపం చేసేటప్పుడు నీ దృష్టి దేనిమీద ఉంటుందో చెప్పు?
శిష్యుడు- స్వామీ!జపమాలలోని కొలికి పూస చేతికి ఎప్పుడు తగులుతుందా చేపురా అని ఒకే ఒకనరం. దృష్టి



పంతులుగారు చెప్పింది నీకేమైనా వంటపడుతున్నదా లేదా?
శిష్యుడు- స్వామీ! ఈ సంస్కృతం ఇంకా ఎన్నాళ్ళు చదవాలి?
గురువు- ఓరి సోమరీ!విద్యనేర్చుకోవటం నీకెంతో భారంగా ఉన్నట్లు తోస్తూంది. అనా నిన్న ఏమిపాఠం చెప్పినారో చెప్పు!
శిష్యుడు- నిన్న స్కూలు లేదు.
గురువు- పోనీ, మొన్న ఏమి పాఠం చెప్పినారో చెప్పు!
శిష్యుడు- మొన్న సంస్కృతంమాష్టరు స్కూలుకు రాలేదు.
గురువు- పోనీ, అటుమొన్న
శిష్యుడు- మా సంస్కృతంమాష్టరు తెలుగు మాష్టరు ఇద్దరూ తిట్టుకున్నారు. పాఠం చెప్పలేదు.
గురువు- రామ రామా! ఎన్ని పాఠాలు నేర్చుకున్నావు? నీకు చదువుమీద ధ్యాసలేదు. పోనీ, రోజూ ప్రొద్దున్నే అంతా దానిమీదే ఉంటుంది.
గురువు- ఈ పద్ధతి బాగాలేదు. జపం చేసేటప్పుడు మనస్సు దేవునిమీదనే లగ్నం కావాలి. దైవం మినహా మనస్సులో ఇంకేదీ రాగూడదు. ఇక మీదటఅయినా బాగా జపంచేసుకో, పుణ్యం సంపాదించు తెలిసిందా?
శిష్యుడు- బ్రహ్మాండంగాతెలిసింది.చక్కని బోధచేసినారు. స్వామీ ఇకముందు తమరుచెప్పినమాత్రకే జపంచేస్తాను. ఒక వారం రోజుల లోపల అంతా దారికి వస్తుందని ఊహిస్తున్నా.

నీతి:- జపము చేయునపుడు దృష్టి పరమాత్మయందే సంలగ్నముకావలెను. అలసత్వమును విడనాడి దైవకార్యము లను, ఆధ్యాత్మిక సాధనలను గావించవలయును. ●

స్వామి కాలిసూక్తులు

మూఢత్వమును విడనాడవలెను

శాతక్ర సూపోఽమతి బ్రహ్మాణం, భారం ఆలం కాషణపామ, కింక్తి యజా ధవబ్రో విచిత్ర పక్ష క్షాటాసిరం మా భవకాఽక్ర కాష్ఠ

'ఇది మా తండ్రి తాతలు త్రవ్వించిన నూయి' అని చెప్పి సమీపమున మక్కు మంచినీటిని వదలి ఉప్పునీటినే త్రాగుచూరు పిరికిపందలే యగుదురు గాని వీరులు కానేరరు. అట్లే 'మా పూర్వులు రాద్ధాంతులు, నా స్తికులు' అని తెలిసి ఉత్తమ ఆధ్యాత్మిక గ్రంథములను విడనాడి వారి దుర్మతమునే అనుసరించుట అజ్ఞత్వమే యగును. అంధత్వమే యగును. కావుట్టి అట్టి అంధత్వమును విడనాడి సద్గ్రంథమును అవలంబించి ఆత్మజ్ఞానమును బడయవలయును.

కర్మసాక్షులు

ఆదిత్య చంద్రావనిలోఽనలశ్చ ద్యౌర్భూమిరాపో హృదయం యమశ్చ అహశ్చరాత్రిశ్చ ఉభే చ సంధ్యే ధర్మశ్చ జానాతి నరస్య వృత్తమ్

సూర్యుడు, చంద్రుడు, వాయువు, అగ్ని, ఆకాశము, భూమి, జలము, హృదయము, యముడు, పగలు, రాత్రి రెండుసంధ్యలు,ధర్మము-ఇవియన్నియు మానవుని ప్రవర్తనను సాక్షిరూపమున గమనించుచుందును.

(ఎవరును చూచుటలేదు కదాయని పాప కార్యములను చేయరాదు. సదా ధర్మప్రవృత్తి కలిగి జీవితమును పవిత్రమొనర్చుకొనవలెను) ●



శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి

పరమార్థ కథలు

గురువు- [illegible] శంభూ! ప్రాణమున్న
దేహం విడిపిస్తున్నావా? ఏదో మంత్రం
జపం చేస్తున్నట్లున్నావే!

శిష్యుడు- శాస్త్రాల్లో ప్రస్తావన హజారి రామ
నాగ కొండం వదవర్స పెట్టినాడు.
దానిని పఠిస్తున్నాను.

గురువు- ప్రాణములేస్తే వివరమేనాడని?
ఆరోహణ రోజూ ఉదయం కొంచ
మైనను మంత్రజపం. ప్రాణముండేను
చెప్పితే తప్పు ఏమీ వివరించదను

విన్ను జపం చేస్తుండగా చూసి
లేదే?

శిష్యుడు- మనస్సులో జేసినాను స్వామీ!
(అప్పుడు గురువుగారు వెంటనే వంట
మనిషిని పిలిపించి ఇట్లనెను)

గురువు- ఒరే సుబ్బన్నా! ఇవ్వాళ శంభూ
ప్రసాదము భోజనం పెట్టకు.

సుబ్బన్న- ఎందుకు స్వామీ?

గురువు- వాడు మనస్సులోనే భోంచే
సాడు.

సాధన తో సాధించు!



నియమం పెట్టుకో. ఈ నియమం
ఆధ్యాత్మికత చాలా ముఖ్యం. తెలి
సిందా?

శిష్యుడు- తెలిసింది స్వామీ! ఇకనుంచి
అట్లాగే చేస్తాను.

గురువు- (మరునాటికోజు భోజన సమ
యమున) ఏమిరా! నిన్న చెప్పింది
అప్పుడే మరచిపోయినావా?

శిష్యుడు- లేదు స్వామీ.

గురువు- మరి జపం చెయ్యకుండా భోజ
నానికి కూర్చున్నావేమి?

శిష్యుడు- జపం చేసినాను స్వామీ.

గురువు- ఎప్పుడు చేసినావురా? ప్రొద్దు
న్నుంచి నేనిక్కడే కూర్చొని ఉన్నాను.

(అది విని శిష్యుడిట్లనెను)

శిష్యుడు- స్వామీ! క్షమించండి. ఇక
మీదట తాము చెప్పినట్లు చేస్తాను.

గురువు- ఒరే శంభూ! అప్పుడైనా తెలి
సిందా, సాధన చేసివారు సోమరి
తనాన్ని దగ్గరకు రానీయగూడదు.
ఇకమీదట రోజూ ఒక జపమాల
తీసికొని నేను చెప్పిన మంత్రాన్ని
1088 తక్కువ కాకుండా భక్తితో
జపించెయ్యి. నియమం తప్పిందంటే
దానికి సాధులు వేరేగ జాగా. ఇదంతా
దీనోనమా, నాకోనమా? ఒరి సోమరి
పోతా!

పుణ్యముపండినచో

పుణ్యము పండినచో మనుష్యజన్మ
వచ్చును.

ఇంకను పండినచో సత్కులమున
జన్మించును.

ఇంకను పండినచో వేదప్రతిపాదితమగు
ధర్మములందు అనురక్తి కలుగును.

ఇంకను పండినచో ఆత్మానాత్మ
విచారణ సిద్ధించును.

ఇంకను పండినచో అఖండ ఆత్మ
తత్త్వానుభూతి కలుగును.

ఎన్నికోట్లజన్మలందు చేసినపుణ్యము
పరిపండినపుడో ఆత్మానుభూతి (బ్రహ్మ
తత్త్వానుభూతి) కీఫలము సిద్ధించగలదు.
అయితే అన్ని జన్మలవరకు వేచియుం
డక గతించిన జన్మలన్నియు అట్టిపుణ్య
జన్మలనిభావించి ఈ జన్మయందే ఆత్మ
సాక్షాత్కారమును బడయుటకుయత్నిం
చవలెను.

Sow an action reap a
tendency

Sow a tendency reap a habit

Sow a habit reap a character

Sow a character reap a
destiny

So destiny is in your own
hands.

ఒక కార్యము చేసినచో దానిచే సం
స్కార మేర్పడును. సంస్కారముచే
అలవాటు బలపడును. అలవాటుచే
చరిత్ర ఏర్పడును. చరిత్రచే గమ్యము
నిర్ణయింపబడును. కాబట్టి నీ గమ్యము
నను నీవే కారకుడవు.



శ్రీ విద్యాప్రకాశానందగిరిస్వామి

పరమార్థ కథలు

భారతదేశమునందలి ఆధ్యాత్మిక సంపత్తి
విదేశాలన్నిటిలో నిండి వ్యాపింపజేసిన ధీరుడు
వివేకానందుడు. ఋషులు సర్వజనావళికి
పంచిపెట్టిన దైవసంపదను, తాను తెల్సిగ
అనుభవించి, పదిమందికి అందజేసిన దిట్ట
వారు. ఋషులు తపసంపన్నులు, మని
పరేణ్యులు, తత్త్వజ్ఞులు. ఇహకాలము
తపస్సుచేసి స్వయముగ సాధించినటువంటి
అపూర్వ ఆధ్యాత్మిక సిద్ధాంతములను సామా
న్యులకు వివేకానందస్వామి రుచి చూపెను.

ఒకనాడు స్వామి వివేకానంద పాశ్చాత్య
దేశములలో ఆధ్యాత్మ తత్త్వమునుగూర్చి
గంభీరముగ ఉపన్యసించుచుండిరి. శ్రోతలం
దరు వారి వాక్పటిమ, పరమార్థానుభూతికి
ఆశ్చర్యపోవుచుండిరి. ఆ మహాసభలో
స్వామివారు శ్రోతలనుద్దేశించి ఇట్లు ప్రసం
గించిరి.

"మహాశయులారా! విషయ భోగములు
అశాశ్వతములు. పైగా దుఃఖమిశ్రితములు.
అనుభవించునపుడు ఒకింత ఆనందముగ
తోచినను, తుట్టతుదకు మహా దుఃఖమును
కలుగజేయును. కాబట్టి వాటి వెంట పరుగిడ
వద్దు. శాశ్వత సుఖము ఆత్మయందే కలదు.
అది దుఃఖము అవలేశముకూడ లేని అనంత
సందము. ధ్యాన, విచారణాదులద్వారా
ముముక్షువు దాని కొఱకే ప్రయత్నించ
వలెనుగాని క్షుద్రములైన ఇంద్రియార్థముల
వెంట పరుగిడరాదు."

ఈ విధముగ వివేకానందులు గంభీరముగ
ఉపన్యసించుచుండ, సభికులందరు తన్మ
యులై శ్రవణమొనర్చుచుండ ఆ సభలో
కూర్చొనియున్న రాబర్ట్ ఇంగర్‌సాల్ అను
నతడు లేచి స్వామివారితో ఇట్లు చెప్పెను-

"మహాత్మా! మీరు విషయ భోగములు



అల్పములు, దుఃఖ మిశ్రితములు అని చెప్పి
నారు. ఆ వాక్యములు మాకు సంగతములుగ
తోచలేదు. ఏదియైన తినునపుడు, త్రాగు
నపుడు, అనుభవించునపుడు, విషయములు
మాకెంతయో ఆనందము కలుగజేయు
చున్నవికదా! మరి మీరెట్లు ఆ ఆనందాను
భూతిని కాదనగలరు?"

సభికుని ఆ వాక్యములువిని స్వామి ఇట్లు
బదులు చెప్పిరి. "జనులారా! ప్రాపంచిక
విషయములెట్టివో ఒక చిన్న ఉపమానమును
చెప్పెదను వినుడు. ఒకసారి గృహస్థుడి ఇం
టిలో ఒక కుండలో అన్నము వండి ఒకచోట
పెట్టి ఇంటివారు బ్రద్ద ఇంటికి వెడలిపోయిరి.
మిగిలిన ఆత్మలలో గిన్నె చిన్నెదియూ అని తలంచి
వారు ద్రష్యంటికి పోయిరి. తలుపు గడియపెట్ట
లేదు.

ఇంతలో ఒక కుక్క ఆ యింటిలోనికి
ప్రవేశించి మెల్లగా ఆ కుండదగ్గరకుపోయి
కుండలో మూతిపెట్టి పెదవులను పెదవిలరేమో
యని తీరితే అన్నము తినకుండనే వెనుకకు
తిరిగిపోయెను. ఏదైనను లేకుండులు మూతి
మరల కుండలో మూతిపెట్టెను. కొద్దిగా
అన్నము తిని మరల వెనుకకు తిరిగిపోయెను.

ఈ ప్రకారముగ ఆ కుక్క అన్నము తిను
చున్నను నిరంతరతీతో కూడుకొనియుం
డుటవలన దానికి ఆ క్రియ ఆనందముగ
తోచలేదు. అన్నము తినుటలో దానికి ఒకింత
సుఖము కలిగినను నిరంతరతీతివలన ఆ సుఖము
దుఃఖమిశ్రితమై శాంతిని, ఆనందమును కలుగ
జేయలేదు.

జనులారా! ఇంద్రియార్థములు, విషయ
సుఖములు ఈ ప్రకారమే యుండును. అనుభ
వించునపుడు ఒకింత సుఖము తోచినను,
రోగభయము, మృత్యుభయము ఇంకను
ఇతరములైన భయముల వలన అవి దుఃఖ
మిశ్రితములై పోవుటవలన పూర్ణ సుఖమును
కలుగజేయవు. ఆత్మసుఖమొకటియే పరిపూర్ణ
మైనది. దుఃఖరహితమైనది కాబట్టి ఆట్టి
ఆత్మానుభూతికై పాటుపడుట శ్రేష్ఠ. వైరాగ్య
విచారణాదులను అవలంబించుట శ్రేయ
స్కరము." వివేకానందుల ఆ వాక్యములను
విని సభికుడు తృప్తుడై ఆనందమును పొంది
తన భావమును మార్చుకొనెను.

నీతి: విషయ సుఖములు ఒకింత
సుఖమును తాత్కాలికముగ కలుగజేసినను,
నిరంతర భయమువలన, తమ అపరిమితము
గోల్పోవుచున్నవి. తత్ఫలితముగ అవి దుఃఖ
మిశ్రితములుగ అనిపించునవి. కాబట్టి వివేక
పంతుడు వాటి వెంట పరుగిడక పరిపూర్ణ
సుఖమును కలుగజేయు ఆత్మకొరకే అన్వే
షించి అట్టి ఆత్మానుభూతిని బడసి సుఖింపుడు.
ప్రాపంచిక సుఖంలో దుఃఖం ఇమిడియున్నది.
కావున విజ్ఞులు ప్రతిదినంబరొవలను విషయ
సుఖములై ప్రాకులాడక, నిరంతరసుఖను ఆత్మ
పొందుటకొరకై యత్నించుదురు గాక.



శ్రీ విద్యాప్రకాశానందగిరిస్వామి

పరమార్థ కథలు

ఒకానొక పట్టణములో ఒక పెద్ద వర్తకుడు కలడు. అతనిది ఇనుప వ్యాపారము. ఊరిలో ఒక విశాలమైన భవనములో అతని అంగడి కలదు. వేలకొలది విలువైన ఇనుప సామానులు తెప్పించి అతడు విక్రయించుచుండును. వ్యాపారుల నమ్మకమును సంపాదించుకొనిన వ్యక్తి కాబట్టి అతని దుకాణమునకు వందలకొలది జనులు వచ్చి ఇనుప వస్తువులను కొనుగోలుచేసికొని పోవుచుందురు.

దైవమును విస్మరించరాదు



ఈ ప్రకారముగ అతడు లక్షలకొలది ధనమును ఆర్జించెను.

అతనికి ముగ్గురు కుమారులు కలరు. ముగ్గురికి వ్యాపారమునందే తర్ఫీదు ఇచ్చి వారిని తన దుకాణమందుంచుకొని క్రయ విక్రయములకు సంబంధించిన కీలకములన్నియూ వారికి నేర్పెను.

ఇట్లుండ కొంతకాలమునకా షావుకారునకు వృద్ధాప్యము వచ్చెను. ఆరోగ్యమున్ను సరిగా లేకుండెను. అతడు తీవ్ర వ్యాధితో బాధపడుచుండెను. అవసానకాలము సమీపించెను. వైద్యులున్ను అతని జీవిత విషయమై నిరాశను ప్రకటించిరి. చివరి ఘడియలలో బంధుమిత్రాదులందరునూ వచ్చి అతని మంచము చుట్టూ కూర్చొని ఏడ్చుచుండిరి.

ఇంక కొద్ది క్షణములలో ప్రాణము పోవు పరిస్థితిలో అతడుండెను. అపుడా షావుకారు కండ్లు మూసికొనియే చుట్టుప్రక్కలవారిని ఇట్లడిగెను- 'పెద్దబ్బాయి ఎక్కడ?' 'ఇక్కడే కూర్చొని ఏడుస్తున్నాడు' అని వారు చెప్పిరి. 'నడిమివాడు ఎక్కడ?' అని తరువాత ప్రశ్నించెను. 'ఇక్కడే నీ ప్రక్కన కూర్చుండి ఏడుస్తున్నాడు' అని అచటివారు సమాధానమిచ్చిరి. 'చివరివాడు ఎక్కడ?' అని తరువాత అడిగెను. 'వాడు కూడ ఇక్కడే ఉన్నాడు' అని బంధువులు చెప్పిరి. అప్పుడా వర్తకుడు 'ఛీ, ఛీ, ఛీ, ముగ్గురూ ఇక్కడే కూర్చొని ఏడ్చేలా కొట్టు దగ్గర ఒక్కడూ లేకుండ' అని పలికి చనిపోయెను.

అంత్యకాలమున దైవస్మరణ కలిగియుండవలెను. ప్రాపంచిక సంకల్పములను అపుడు మనస్సునందు రానీయగూడదు. షావుకారు మొత్తము ప్రపంచమునే విడిచిపోవుచు కూడ కొట్టును పట్టుకొని వ్రేలాడుచుండెను. పుణ్యమా, పురుషార్థమా?

కాబట్టి జీవితమంతయును దైవధ్యానాదులను గావించుకొనుచు అంత్యకాలమున కూడ దైవస్మృతి కలిగియుండవలెను.

యావజ్జీవితము దైవస్మరణ వదలరాదు.

నీతి:— ఏ భావములను జీవుడు జీవితమంతయు కలిగియుండునో, ఆ భావములే అంత్యకాలమున అతని స్మృతిపథమున మెలగుచుండును. నిరంతరము ప్రాపంచిక విషయములనే చింతన చేయుచు, అట్టి దృశ్యభావనం యందే మునిగియున్నచో అంత్యకాలమున అట్టి ప్రాపంచిక విషయములే జ్ఞప్తికి వచ్చుచుండును.

అంత్యకాలస్మరణ చాల ముఖ్యమైనది. అది మలినమైనగ ఉన్నచో మరుజన్మకు అది హేతుభూతమై యుండును. మనుజుడు దైవభావములు కలిగియున్నచో తిరిగి జన్మ లేకుండ జేసికొనుటకు వీలుండును.

ఒక వ్యక్తి జీవితమంతయు ఏది అభ్యాసము చేయుచుండునో అంత్యకాలమున అదియే అతనికి జ్ఞాపకమునకు వచ్చును.

గాంధీ మహాత్ముడు జీవితమంతయు తారకమును జపించుచుండుటచే అంత్యకాలమున వారికి రామ నామ స్మరణ కలిగెను. అంత్యకాల దైవస్మరణ యావజ్జీవ ప్రయత్నము వలననే కలుగునేకాని ఆకస్మికముగ కలుగదు.

కాబట్టి "తస్మాత్సర్వేషు కాలేషు మామనుస్మరయుధ్యచ" – "ఎల్లకాలములందును నన్ను స్మరించుచు వ్యవహరించుచుండుము" –అని భగవద్గీతయందు తెలుపబడియుండుటచే జనులు యావజ్జీవితము దైవ జపము, దైవస్మరణ, దైవకార్యము, దైవధ్యానము చేయుచు, వ్యవహారమందున్నను దైవమును మరువక వ్యవహరించుచో అభ్యాసవశమున, అంత్యకాలమున కూడ దైవభావనే కలిగి భగవత్సాక్షాత్కారమును పొందుదురు.

అందుచే ముముక్షువులు ప్రయత్నపూర్వకముగ తమ జీవితమంతయు దైవమును ముఖ్యముగ గావించి ఈ జన్మయందే మోక్షరూపసద్గతిని బడయుదురుగాక! ●



శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి

పరమార్థ కథలు

నిరంతర సాధన



పూర్వమొక అమాయకుడగు పల్లెటూరి మనిషి మూడు మైళ్ళదూరములో నున్న తన గ్రామమునకు పోవుచుండెను. సాయం సమయమైనది. చీకటి వ్యాపించెను. వెనువెంటనే అతడు తన చేతియందున్న లాంతరు వెలిగించి ఏదియో ఒక భావన ఆకస్మాత్తుగ మనంబునావరింప అట్లే చతికిలబడి కూర్చుండి ఏడ్చుచుండెను. సమీపమునకే పోవుచున్న ఒకానొక పాంథుడతని దీన స్థితి జూచి దగ్గరకు వచ్చి- "ఏమయ్యా ఏడ్చుచున్నావు?" అని అడుగ నాతడిట్లు ప్రత్యుత్తర మొసంగెను.

"బాబూ! ఏమని చెప్పుదును. గొప్ప సంకట మేర్పడినది. నేను పోవలసిన గ్రామమింకను రెండుమైళ్ళదూరములో నున్నది. కటికచీకటి దట్టమైన చీకటి యావరించినది. చేతిలో ఈ చిన్న లాంతరు కలదు. దీని ప్రకాశము పది గజముల దూరము వరకు మాత్రమే పోవుచున్నది. రెండు మైళ్ళు ఎచట! పది గజములెచట! రెండుమైళ్ళు చీకటిపోగొట్టగల బ్రహ్మాండమయిన లైటుండిన నేనిపుడు ఊరుచేరగలను. ఈ దౌర్భాగ్యపు లాంతరుకు అంతశక్తి లేకపోయెనే ఏమిచేయుదును? అనిచెప్పి వెక్కి వెక్కి ఏడ్వసాగెను.

ఆ వాక్యములను విని పాంథుడు పకపక నవ్వి "ఓయీ వెఱ్ఱివాడా! లెమ్ము! లాంతరు చేతిలో బట్టుకొని నడక సాగింపుము. దానికాంతి అల్పమైనది. పది గజముల దూరమే పోగలిగినను, దానిని చేతబూనినడచుపోగా పది గజములు మరల పదిగజములు ఈ ప్రకారముగ దారియంతయు వెలుగును జిమ్మును. కాబట్టి కార్యశీలుడవు కమ్ము, సోమరితనమును దూరీకరింపుము" అనిబోధించి వెడలిపోయెను. అతడట్లే నడచి గమ్యస్థానము చేరి సుఖించెను.

కావున ఏ ఒకింత భక్తికాని, వైరాగ్యము కాని, విచారణ కాని, ధ్యానవ్యక్తికి ఆ చిన్న ప్రకాశమును అవలంబనగా దీసికొని సాధనను ప్రతినిత్యము విడువకుండ చేయుచున్నచో విశాల సాంద్ర అజ్ఞానాంధకారమంతయు పటాపంచలై జీవుడు మోక్షస్థితికలుగగలడు.

"వైరాగ్యసాక్షాత్కారమునెట్లు పొందగలను? అని ఎవరును నిరుత్సాహపడవలసిన పనిలేదు. ప్రయత్నము విడువక శ్రద్ధతో ఒకింతైనను ప్రతిదినము సాధన చేయుచుండినచో గమ్యస్థానము తప్పక చేరగలడు"

యోజనానాం సహస్రాణి యాతిగచ్ఛన్ పిపీలికా
అగచ్ఛన్ వైనతేయోపి పదమేకం నగచ్ఛతి.

నడక సాగించుచుండినచో చీమకూడ వేలకొలది మైళ్ళదూరమును దాటిపోగలదు. నడక సాగించనిచో, గరుత్మంతుడైనప్పటికిని ఒక్క అడుగైనను దాటలేదు" కాబట్టి ఎవరికైనను శక్తి, యుక్తి విజ్ఞానము, శాస్త్రపాండిత్యము, అల్పమయినప్పటికీ ఒకింత శక్తితోనే ప్రారంభించి తనపైనను, అచంచల విశ్వాసము గలిగియుండి సాధనను విడువకుండ ఆచరించుచుండినచో అతికాలములోనే మహామహా ధురంధరులు పొందిన లక్ష్యమును అతడుకూడ పొందగలడు.

"నమే భక్తః ప్రణశ్యతి" నా భక్తుడు చెడడు అని భగవానుడు హామీ ఇచ్చి ఉన్నాడు కదా! ఇక భయమేల?

నీతి:- ఒకింత సాధనయైనను విడువకుండ ప్రతినిత్యము ఆచరించుచుండినచో జీవుడు లక్ష్యమును చేరగలుగును. నిరుత్సాహము పనికిరాదు. ●



శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి
పరమార్థ కథలు

బ్రహ్మ భూదేవి సంవాదము



బ్రహ్మదేవుడు : అమ్మా! భూదేవి! మట్టితో కొన్ని బొమ్మలు తయారు చేయాలని అభిలాష కలిగినది కొంత బంకమట్టిని సహాయము చేస్తావా?

భూదేవి : ఎన్ని రకాల బొమ్మలు చేయాలని మీ అభిప్రాయం?

బ్ర : 84 లక్షల రకాలు.

భూ : బాగుబాగు! ఎంత ఓపిక మీకు. నాకేమీ అభ్యంతరములేదు కాని ఒక చిన్న షరతును మీరు పాటించవలసి యుంటుంది

బ్ర : అదియేమి?

భూ : నేనిచ్చిన మట్టిని కొంతకాలమైన తరువాత తిరిగి నేను వాపసుతీసికొంటాను ఎల్లకాలం మట్టిబొమ్మ మట్టిబొమ్మగా ఉండటానికి వీలు లేదు

బ్ర : మహారాజుగా తీసికొనవచ్చును ఎల్లకాలమే పడాలేదు నేనుతయారు చేసేమట్టిబొమ్మ కలకాలం అట్లాగే ఉండాలని నాకు అభిప్రాయం లేదు

అరువుకిరి అంగీకారం కుదిరింది తదనుసారం బ్రహ్మదేవుడు బహుకాలం నుండి భూదేవి దగ్గర మట్టి అరువు తీసికొని రకరకాల మట్టిబొమ్మలు తయారు చేస్తున్నారు భూదేవి కొంతకాలానికి తన మట్టిని వాపసు తీసికొని ఆ బొమ్మలను తనలో లీనం చేసుకుంటున్నది

అట్టి ఒకానొక బొమ్మవగు ఓజీవుడా! ఈ మృత్తికామయ శరీరంపై దేనికి మమత్వం? దేహోహమో భూదేవికి దానిని సమర్పించాల్సిందేగదా? శాశ్వత ఆత్మయే నీ స్వరూపమని భావించి బంకమట్టితో చేయబడిన ఈ దేహంపై మమకారం తగ్గించుకో పూర్తిగా తొలగించుకో

నీతి : శరీరము పంచభూతాత్మకమైనది నశ్వరమైనది. కాబట్టి దేహాభిమానమును సాధ్యమైనంత తగ్గించుకొని [illegible]

స్వామి వారి సూక్తులు

ధర్మో రక్షతి రక్షితః

నాను ధర్మము నాచరించినచో ధర్మమే తనను రక్షించును.

నమే దేహేన సంబద్ధో మేఘేనేవ విహాయసః
అతః కుతో మే తద్ధర్మా జాగ్రత్స్వప్న సుషుప్తయః

ఆకాశమునకు మేఘముతో ఎట్లు సంబంధము లేదో అట్లే ఆత్మస్వరూపుడ నగు నాకు దేహముతో ఎలాంటి సంబంధమున్ను లేదు. అట్టిచో ఆ దేహ ధర్మములగు జాగ్రత్స్వప్న సుషుప్తులు నాకెట్లు ఉండగలవు? (దేవది భావము)

ఉపాధిరాయాతి స ఏవ గచ్ఛతి
స ఏవ కర్మాణి కరోతి భుంక్తే
స ఏవ జీర్యన్ మ్రియతే సదాఽహం
కులాద్రివన్నిశ్చల ఏవ సంస్థితః

(దేహాదిరూప) ఉపాధి వచ్చుచున్నది, పోవుచున్నది. అదియే కర్మలను చేయుచున్నది, కర్మఫలమును అనుభవించుచున్నది. అదియే పుట్టుచున్నది, చనిపోవుచున్నది. నేనో, ఆ ఉపాధికి సాక్షినై మేరుపర్వతమువలె నిశ్చలముగ, నిర్వికారముగనున్నాను.

All that was good in the past must be preserved and the doors must be kept open for future additions.

భూతకాలపు ఉత్తమ వస్తువును పదిలం మొనర్చుకొని, భావికాలపు క్రొత్త క్రొత్త మంచివస్తువులను దానిలో చేర్చుకొనుటకై తలుపులను ఎల్లపుడు తెరిచియే యుంచుము.

రమణ మహర్షితో భక్తుల అనుభవాలు



నేరేడు పళ్ళు

• రమణమహర్షికి నేరేడు పళ్ళంటే ఎంతో ప్రీతి. [illegible]

[illegible]

వెంటనే భక్తుడు, "స్వామీ! [illegible]

[illegible]

భక్తుడే భగవంతుడు

• రమణమహర్షి ఒక్కొసారి రోజుల తరబడి ధ్యాననిమగ్నులైపోయేవారు. ఒక భక్తుడు మహర్షిని దర్శించాలనుకుని చాలా దూరం ప్రయాణమై వచ్చాడు. ఆలయ ప్రాంగణంలో ఉన్న గుహలో మహర్షి ధ్యాన నిమగ్నులై ఉన్నారన్న విషయం అతడికి తెలిసింది. [illegible]

[illegible]

రక్షించండి స్వామీ!

• రమణమహర్షి అడవిలో నడుస్తున్నారు. మార్గంలో అడ్డొస్తున్న చెట్ల మధ్య నుండి తయారయ్యిన పులి గాండ్రింపు వినిపించింది. దానితోపాటు ఒక వ్యక్తి ఆర్తనాదం కూడా వినిపించింది. రమణమహర్షి వెంటనే ఆ వైపు వెళ్ళగా వెతికిచూశారు. ఒక కట్టెలకొట్టేవాడు "రక్షించండి రక్షించండి స్వామీ" అంటూ పరిగెత్తుకుంటూ వస్తున్నాడు.

అతని వెనక ఒక బలిసిన పెద్దపులి గాండ్రిస్తూ తరుముతూ వస్తోంది. మహర్షి క్షణంపాటు ఆలోచించారు. ఒక పెద్ద చెట్టు వెనక దాగి, తన వైపు పరిగెత్తుకుంటూ వస్తున్న కట్టెలకొట్టేవాడిని చూసి గట్టిగా, "బాబూ! మర్యాదగా పరిగెత్తడం మాని అచేతనంగా పడిపో! నీకేమీ హాని జరగదు!" అని అరిచారు.

ఆ వ్యక్తి అలాగే చేశాడు. పులి ఆగింది. మెల్లగా, కదలకుండా పడుకున్నప్పుడు ఆ వ్యక్తిని ఏమీ చెయ్యని తల వాల్చి వాసన చూసి వెళ్ళిపోయింది. తిరిగి వెళ్ళిపోయింది.

చెట్టుచాటు నుండి మహర్షి వెలికి వచ్చి పీడుగా పడివున్న ఆ వ్యక్తిని లేవదీసారు. "నాయనా! లే! పులి వెళ్ళిపోయింది" అన్నారు.

కట్టెలు కొట్టేవాడు లేచి మహర్షి పాదాలను వాటేసుకున్నాడు. "స్వామీ! నా ప్రాణాల్ని కాపాడారు! నా జీవితాంతం మిమ్మల్ని సేవించుకుంటూ వుండి పోతాను" అంటూ కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాడు.

మహర్షి అతని నోరు మూసి "నేను కాదు నాయనా నిజానికి నువ్వే నా ప్రాణాలు కాపాడావు. నీవే గనక లేచి పారిపోతే పులి నిన్ను వెంబడించి నా మీదికి దూకి నన్ను చంపేసి వుండేది. తెలివైన వాడు ఆ క్షణంలో నన్ను చేసు రక్షించుకొని వాణ్ని పూర్తి తప్పించుకునేవాడు. పులికి నాకూ మధ్య నువ్వు రావడం మూలాన నాలో చిన్న ఉపాయం తోచింది. దానితో నన్నూ కాపాడుకున్నాను, నిన్నూ కాపాడుకున్నాను" అని ఆ కట్టెలకొట్టేవాడిని నిమురుతూ ఆశ్రమం తీసుకువెళ్ళారు.



మహర్షి చికిత్స

• రమణమహర్షి వద్ద కొన్ని అమూల్యమైన మూలికలున్నాయన్న నమ్మకం చాలామంది భక్తులకుండేది. వాటి శక్తిలోనో ధర్మం చేతనో ఎటువంటి రోగాన్నైనా నయమవుతుందని నమ్మేవారు. ఒక భక్తుడు ఆ నమ్మకంతోనే మహర్షి వద్దకు తీవ్రమైన కడుపునొప్పితో పరిగెత్తుకుంటూ వచ్చాడు. మహర్షి అతన్ని వెళ్ళి సీతాఫలంలోని పండు తినమని తెల్లారే వెళ్ళగా తోటలో. కొద్ది నిముషాల్లో అతని కడుపునొప్పి పూర్తిగా తగ్గిపోయింది.

భక్తుడు సంతోషంగా తిరిగి వచ్చాడు. భక్తితో "స్వామీ మీరు నాకు మూలికనిచ్చి నా నొప్పి పోగొట్టారనుకున్నాను. కానీ మీవద్ద మంత్రశక్తి కూడా వుందని ఇప్పుడే తెలుసుకున్నాను" అన్నాడు.

మహర్షి "పిచ్చివాడా నా వద్ద మూలికలున్నా, మంత్రాలూ మాయలూ ఆంటివన్నీ లేవు! నువ్వు వెళ్ళగానే పరిగెత్తి నీ నొప్పి నిమ్మళించిందన్న నీ ఉద్దేశంలోని నాయనపు కలిగింది. "నీ కడుపు నొప్పి పోయిందంటే" అని చెప్పి పంపించేశారు!



చిత్రం, సంకలనం :
ప్రొఫెసర్ ముత్తుకుమార్
తమిళం నుండి
తెలుగు అనువాదం :
జయదేవ్

హితబోధ

• రమణమహర్షి ఒక ఉదయం కొలనులో స్నానం చేస్తుండగా, ఒక పదేళ్ళ బాలుడు తనని దీక్షగా పరిశీలించడం గమనించారు. స్నానం ముగించుకుని కొలను మెట్లెక్కుతూ, ఆ బాలుడ్ని సమీపించి "బాబూ! ఏమిటలా చూస్తున్నావు ?" అనడిగారు.

"ఒక్క కౌపీనంతో స్నానం చేశారు. ఒళ్ళు తుడుచు కోడానికి మీవద్ద ఒక చిన్న తుండుగుడ్డైనా లేదు! ఒంటిమీదలా నీళ్ళు కారుతుంటే జలుబు చెయ్యదా ?" అని అమాయకంగా ప్రశ్నించాడు.

మహర్షి ఒక చిన్న నవ్వు నవ్వి "నాయనా! ప్రకృతిలో ఐక్యమై పోయిన మనిషికి జలుబు, ఒక్కటేమీ తెలియవు. గాలి, వాన, ఎండా - వీటిని గురించి పట్టించుకోవాల్సిన ప్రమేయమే వుండదు" అని హితబోధ చేసి గుడిలోకి నడుచుకుంటూ వెళ్ళిపోయారు.

స్వామియే శరణం అయ్యప్ప ①

అయ్యప్ప అవతార విశేషాలు

ధర్మశాస్త (స్వామి అయ్యప్ప) అవతరణ హైందవమత చరిత్రలో అపూర్వమైనది; కేరళకు ప్రత్యేకమైనది. కలియుగ కారణ వెలసిన స్వామి అయ్యప్ప అలయంలా గాథలతోనూ, చరిత్రతోనూ పెనవేసుకున్నఅలయంమరొకటి కేరళలోలేదు. చా(స్త్ర)రానికి, చరిత్ర, కట్టుకథలు, ఒకదానితో ఒకటి విడదీయరానంతగా ముడిపేయబడివున్నందున, ఏది కట్టుకథో, ఏది చరిత్రాంశమో విడమర్చడం సాధ్యంకావడంలేదు.

కొన్ని పురాణాలు, కేరళ జానపదగేయాల ననుసరించి, హరిహరుల సంగమంద్వారా అయ్యప్ప జన్మించాడు. చరిత్రమంబట్టి ఆ అవతారోద్దేశం పందళం రాజ్యంలో సుస్థిరత నెలకొల్పడం. ఆ రోజుల్లో దొంగల రాజు ఉదయనన్ పందళం రాజ్యంలో దురాగతాలకు ప్రజలు భీతావహులయ్యారు. ఈ రెంటిలో ఏది సంబద్ధమో పరిశీలిద్దాం.

క్షీరసాగరమథనం పురాణాభిమానులకు తెలిసినఉదంతమే. విష్ణువుమోహినిరూపం ధరించి దానవులకమృతం దక్కకుండా వివ్యాగం వచ్చిన సమయాన త్రిమూర్తులు మోహినిపై మరులుగొన్నారు. ఆ స్థితి, ఆయనగారల సంగమంతో జనించిన బిడ్డే 'ధర్మశాస్త'లేక హరిహరపుత్రుడు. ప్రేమతో ఆ స్వామిని అందరూ 'అయ్యప్ప'గా సంబోధించారు. 'అరక్క' (గౌరవనీయుడు).



పులి వాహనంపై కొలువుతీరిన అయ్యప్పస్వామి

'అప్ప'(తండ్రి)పదాలకలయికయే'అయ్యప్ప'. ఆ విధంగా అయ్యప్ప హాలలోనసురికి తృతీయ పుత్రుడయ్యాడు. వినాయకుడు, కార్తికేయుడు మొదటి ఇద్దరు పుత్రులు.

మరో విశిష్టత అయ్యప్ప తనలో హరి హరుల లక్షణాలను కలబోసుకున్నాడు. తన అవతారోద్దేశమైన మహిషి రక్కసి సం

హారం పూర్తయ్యే వరకు 12 ఏళ్ళపాటు మానవ రూపంలో పందళంలో అయ్యప్పను పెరుగుతాడని ఆదేశం.

దివ్య శిశువు


అందాల తిరువాన్కూరు రాజ్యంలో ఒక భాగమైన 'పందళం' రాజా రాజశేఖరు పంపాతటి తీరాన ఒక శిశు రూపంలో అయ్యప్ప లభించాడు. సిరిపంతు అయిన రాజా, అయనరాణి ఆ శిశువు ప్రేమతో పెంచారు. ఆ బాలుని మెడని 'మణిమయ దీప' అలంకరించి వున్నందున 'మణికంఠ' అని నామకరణం చేశారు.

కొన్నాళ్ళకు రాణికి 'రాజేంద్రన్' అనే మగశిశువు జన్మించాడు. ఆ ఇద్దరూ సోదరుల్లా పెరుగుతున్నారు. అయితే యువరాజు కంటే మణికంఠ అన్నిటా అగ్రగణ్యుడుగా వుంటూవచ్చాడు. ఆ తర్వాత మణికంఠునియుక్తవయస్కుడైనందున రాజా అతన్నేరాజ్యానికి వారసుడుగా ప్రకటించాలనుకున్నాడు. రాణికాదిష్టయం నచ్చలేదు. అమె తన కొడుకే సింహాసనమెక్కాలని కాంక్షించింది. మంత్రి రాణికి మద్దతునిచ్చి, కొంగుబంగారంలా మది సహాయపడ్డాడు.అందంమేరకు రాణి వైద్యులు రాణి నయం కావాలంటే పులిపాలు కావలెనని తన్నుకు తెప్పించి మణికంఠుని తన్నుకు పంపవలె చేశారు.


ఊహించిన విధంగానే, చిరుతపులి



కుళత్తుపుళా : బాలరూపంలో వెలసిన అయ్యప్ప దేవాలయం



అరియాంకావులో క్షేత్రం : యువకుని రూపంలో వెలసిన అయ్యప్ప దేవాలయం



పునీర్‌వేలి: గృహస్థురూపంలో వుంది అయ్యప్పదేవాలయం



శబరిపీఠం: ఈ స్థలములో శబరి యను సన్యాసి శ్రీరామచంద్రుని కాలములో ప్రారంభించిన తపస్సు, అయ్యప్ప కాలములో ముగించి, మోక్షం పొందెను.



కాళీకట్టె: అయ్యప్ప మహిషిని వధించే దృశ్యాన్ని ఇచ్చట నుండే శంకరుడు దర్శించాడు.

పాలు తెచ్చేందుకు కార్యరంగంలోకి దూకాడు. రాజావారిస్తున్నా వినకుండా, త్రినేత్రునికి సంకేతంగా కొబ్బరికాయను, కొంత ఆహారాన్ని మూటకట్టి తలమీద మోసుకొన్నాడు. యాత్రికులీనాడు శిరసుమీద మోసే 'ఇరుముడి'కి ఆ మూటే నాందీవాచకం పలికింది.

మహిషి సంహారం :

అరణ్యంలో తపసు కారణపడిన మహిషిని మణికంఠ యుద్ధంలో సంహరించి, ఆ శవాన్ని అడుదా నదీ ప్రవాహంలో ఉంచాడు. దేవగణం సంతోషించింది. పరమేశ్వరుడు ప్రత్యక్షమై, రాక్షసి తన కర్తవ్యం నెరవేరిందని మణికంఠుకు గుర్తు చేశాడు. చిరుతపులి పాలతో పందళం తిరిగివెళ్ళి రాజుకి జ్ఞానోదయం కలిగించమని ఆదేశించాడు.

ఒక పులిసవారీ చేసింది. కొన్ని చిరుతపులులు తన వెంటరాగా, రాజ్యప్రవేశం చేసిన మణికంఠను చూసి రాజు, అతని కొలువులోని సభ్యులు భయభ్రాంతులయ్యారు. మణికంఠను దైవంగా గుర్తించి, కరుణించమని రాజు ప్రార్థించాడు. తనరాజ్యంలో స్థిరనివాసమేర్పరచుకుని తనరాజ్యాన్ని, ప్రజల్ని అనుగ్రహించి, ఆశీర్వదించమని వేడుకొన్నారు.

స్వామి అందుకంగీకరించి, పంపానదికి వాయవ్య దిశలోవున్న నీలిపర్వతం మీద ఆలయం నిర్మించమని రాజుకి సూచించాడు. కొండమీదే శబరి మోక్షం కోసం తపస్సు చేసిందని ఒక కథనం. తూర్పు దిక్కుకలి ముఖంగావున్న ఆలయం చేరుకోవడానికి పద్దెనిమిది మెట్లు నిర్మించాలని స్వామి ఆదేశించాడు. వివిధగుణాలకు, ఇంద్రియాలకు అధిదేవతలుగా భావింపబడుతున్నాయి.

స్వామి ఆజ్ఞ ప్రకారం పవిత్రతలో గంగానదిలో పంపానది, వారణాసిలో శబరిమల పరిశుభ్రగల్గుతాయి. ఆ ఆలయం చేరుకొనేందుకు ఉపక్రమించే యాత్ర సందర్భంగా పాటించవలసిన నియమనిష్ఠలు స్వామి నిర్దేశించినవే.

ఆలయం నిర్మాణంలో పందళం ప్రభువు విశ్వకర్మయే స్వయంగా సాధనలిచ్చాడని, పరశురాముడు విగ్రహం ఏ తీరున వుండాలో నిర్ణయించారని చెప్పబడుతున్నది. 'తత్వమసి' సూచనగా స్వామి విగ్రహం చిన్ముద్రనభినయించాలని (యోగ ముద్ర) 'పట్టబంధం' (మోకాళ్ళచుట్టూ పట్టుకండువా వేసి చిత్రంలో వున్నట్టుగా) వుండాలని, పరశురాముడు ఆదేశం. మకర సంక్రాంతి దినాన, సుముహూర్తాన పరశురాముడే ఆ విగ్రహాన్ని ప్రతిష్ఠించాడని, ఏ ఏ పూజలు జరగాలో, ఏ ఏ ఉత్సవాలు నిర్వహించాలో రాజుకి సూచనలిచ్చారని ఒక కథనాముకలోవుంది.

సంప్రదాయ చరిత్ర

ఇంకొక సంప్రదాయ చరిత్ర చెప్పే కథ వేరు. పంపానదీ తీరాన పందళం రాజుకి దొరికిన బిడ్డగా అయ్యప్పరాలేదు. అయన అగమనానికి నాంది పలికిన పరిస్థితులు వేరు. ఒక్క మహిషిని వధించడానికేగాక, 'మహిష' రూపంలోవున్న దోపిడిదార్లనుండి ప్రజలను రక్షించడానికి అవతరించిన ప్రభువు అయ్యప్ప.

దొంగలముఠా నాయకుడు ఉదయనన్ రాజు. అతని ప్రజల గుండెల్లో రైళ్ళు పరిగెత్తించాడు. పశ్చిమ కనుమల్లోవున్న తలప్పర, అంచిప్పర, కరిమల కొండల కొనలమీద దుర్గాలని నిర్మించుకున్న దొంగలు నిస్సహాయులైన ప్రజలమీద దాడిచేసి, వాళ్ళని పీడించసాగారు. ఆలయం దోచుకుని, విగ్రహాన్ని పగులగొట్టి, పూజారిని చంపేశారు.

ఆ పూజారికి పెద్దకొడుకు సంతానం ఉన్నారు. కొడుకు. తన తండ్రిని దొంగలు క్రూరంగా చంపడంకళ్ళారా చూసిన ఆ బాలుడు ఉదయనన్‌ని, అతని అనుచరుల్ని చంపి, ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఆ వాంఛతో ఒక గురువువద్ద శుశ్రూషచేసి, వేదాలు, యోగాలు, అర్ధయనం చేసి, ఆయుధప్రయోగంలో శిక్షణ పొందాడు. అంతేకాక ఒక స్థానిక సర్దారు సాయంకూడా అర్థించాడు. ఇటీ ఉదయనన్ అంటేఅందరికి హడలగా బట్టి సర్దారు వెనుకాడారు. గంతో ఆపూజారి తనయుడు హిమాలయాలకు, 'పొన్నాంబలమేడు' ఉత్తుంగ శిఖరం చేరి, ధర్మశాస్త గూర్చి తీవ్రతపస్సు ప్రారంభించాడు.

ఉదయనన్ దురాగతాలు

ఇంతలోగా పూజారిహత్యతర్వాత, ఉదయనన్ తన ముఠాని విస్తరణం చేసుకుని, పందళంపాలకుడు ప్రతాపవర్మ గారి కూతురిని సురాగతాలకు పాల్పడ్డాడు. ఒక పందళం సర్దారు కూతురు మీద కన్నువేశాడు. ఆమెను పెళ్ళికి ఇవ్వడానికి తిరస్కరించాడు. సర్దారు, అతని కుటుంబ సభ్యులు, కోటలో దూరికి బంధించారు. తన కూతురిని కాపాడమని ఆమె దైవమైన ధర్మశాస్తని ప్రార్థించాడు.

అదే సమయంలో 'పొన్నాంబలమేడు'లో వుండిన స్వామిని ధ్యానిస్తున్న పూజారి కొడుక్కి, ధర్మశాస్త కలలో దర్శనమిచ్చి, సర్దారు కూతుర్ని రక్షించి, ఆమెను పెళ్ళాడమని ఆదేశించాడు. స్వామి ఆజ్ఞ ప్రకారం శిష్యుడు ఆమెను రక్షించి వివాహం చేసుకున్నారు. దేవదీ క్షేత్రం తీగల వని తెలియజేశాడు.

పరిస్థితులు ఎలా పరిణమిస్తున్నాయో గ్రహించి, పరిశీలించి, ఆ యువకుడు ఉదయనన్, అతని ముఠాదార్లు దాగిన స్థావరాలకు వెళ్ళి, వారిపయిన తన గొప్పవిజయాలు, మంత్రశక్తిని ప్రదర్శించాడు. ఉదయనన్ యువకుడిని చంపుకుని, అతనిని తమ ముఠాలమధ్య పెదిగా చేర్చుకొన్నాడు. ఆ దంపతులకు కొడుకుపుట్టిన అతడే అయ్యప్ప. అతనికి ధర్మశాస్తా కొడుకుని ఇచ్చినట్లు ఇక్కడ దర్శించాడు. తండ్రి తరువాత అయ్యప్ప ప్రతిసారీ ప్రాణంగా చేసుకున్నారు. అయ్యప్పని ఆయుధ విద్యలో గురువుకి పంపారు. ఉదయనన్ నుండి సూచనలతో చాలాకాలం గడిచాక, ఆ దంపతులకు కొడుకుపుట్టాడు. అతడే అయ్యప్ప. ఆ బాలుడు బాల బ్రహ్మచారిగా, యుక్తవయస్కుడిగా పెరిగాడు. సకలవిద్యాపారంగతుడై ఆయుధవిద్యలో, మొదలైన అన్ని రంగాల్లోనూ ఆరితేరాడు. అతనికి శిక్షణ లభించింది. అయ్యప్ప తన మాతృమూర్తి విధిగా కర్తవ్యం నెరవేర్చుకుంటానని ఉదయనన్‌ను తండ్రి ద్వారా ఉదయనన్, అతని అనుచరులు సాగించిన దోపిడీలు, దురాగతాలు, ఎలా ప్రజల్ని భీతిల్లచేశాయో తెలుసుకున్నాడు. ఆ బాలుడి మెలోకి బలగాడు గంటను కట్టి, కర్తవ్యనిర్వహణకై తండ్రి ఆశీర్వదించి రాజువద్దకు పంపాడు.

అయ్యప్ప ప్రతాపం

పందళం రాజు అయ్యప్ప బల, శౌర్యాలను చూసి నిశ్చేష్టుడై, తన రాజ్యమేలవానికి సంపూర్ణాధికారాన్ని దత్తంచేశాడు. ఆ రోజుల్లో సముద్రపుదొంగల బెడదకూడా వుండేది. అరేబియాకు చెందిన 'వావర్' అనే మహమ్మదీయుడు సముద్రపు దొంగలకు నాయకుడు. అతడు వావర్ సముపుత్రీ అనుకున్నాడు అయ్యప్ప. వీర, శూర గుణాల్లో అయ్యప్ప అధికుడైనా, వావర్ శక్తి సామర్థ్యాలు అమోఘమైనవి. అయ్యప్ప అతి మామూలు శక్తి తెలిపింది, వావర్ ఆ అవతారమూర్తికి సాష్టాంగ ప్రణామంచేశాడు. వావర్‌ని అయ్యప్ప ఆశీర్వదించి, పందళం సేనాపతిగా నియమించాడు.

అయ్యప్ప ఈ విధంగా ఎందరో యోధుల్ని సమీకరించి, తన సైన్యాన్ని బలీయం చేసుకున్నాడు. తన సర్వసైన్యాధ్యక్షుడయ్యాడు. కులం, మతం, అంతస్థుల భేదంలేకుండా ప్రతి కుటుంబం నుంచీ ఒక యువకుడు తన సైన్యంలో చేరాలని శాసించాడు. అంతకట్టుదిట్టమైన సైన్యం వుండటతో, దేశంలో శాంతి నెలకొన్నది.

పాండ్యరాజ్యకేంద్రమైన మదుర అయ్యప్ప మరీ మతిలో అయ్యింది. కేరళలోలాగే అక్కడ అస్థిరపరిస్థితులు నెలకొనివున్నాయి. పాండ్యరాజు అయ్యప్పని చూసి సంతుష్టుడై, ఆ యువకుణ్ణి తన రాజ్యంలో ఒక ముఖ్య అధికారిగా నియమించాడు. తన విధుల్ని అయ్యప్ప అమృతంగా నిర్వహిస్తున్నా, రాజ్యంలో కుట్రలుకుతంత్రాలుబయల్దేరాయి. కొందరు మంత్రులకు అయ్యప్ప అంటే గిట్టక ముఠాకట్టారు.

దుస్తంత్రం

ఆ మంత్రులు కుతంత్రులవన్ని తమ కుట్రలోకి రాణిని కూడా లాగారు. పందళంలోలాగే యిక్కడ నాటకంఆడబడింది. రాణి రోగ పీడితురాలిలా నటించడం, వైద్యులు పులిపాలు కావాలనడం, అయ్యప్ప ఆ అడవిలో 'కొవరం'కోసం వేటకు బయల్దేరడం, ఇక్కడి. ఇసారికూడా అయ్యప్ప



అడుదానదీతీరం: మణికంఠుడు మహిషిని సంహరించినస్థలం



కరిమలలోని కొనేరు: మణికంఠుడు (అయ్యప్ప) ఒక బాణాన్ని ప్రయోగించి నిర్మించిన కొనేరిది. దీనిలో నీరు ఎప్పటికీ ఎండదు.



పంపావిళక్కు: అక్కడ స్నానాలు చేసిన భక్తులు వెలిగించే, కొంత ఏకైక ప్రారంభిస్తారు



కన్నిమూల గణపతి: శబరిమలలో వెలసిన గణపతి

అయ్యప్పస్వామిని పంపానదికి స్నానానికి ఊరేగింపుగా తీసుకెళ్ళే దృశ్యం



పడిపూజ: సాయంకాలం పద్దెనిమిది మెట్లకు పూజలు జరుపబడతాయి



[illegible]



④

ధర్మశాస్త్ర విగ్రహంలో అయ్యప్ప లీనం

[illegible]

'తత్త్వమసి' మాటవనా స్వామి విగ్రహం దిమ్మపై వహించాలి (చూపుడు వేలు బొటనవేలుని తాకడం) 'పట్టబంధం'(మోకాళ్ళచుట్టూ పట్టుకుంటూ వెల్లీ చిత్రంలో వున్నట్టుగా) వుండాలి. పంచలోహముల తోటం. మకర సంక్రాంతి దినాన, మము హాస్యాత్ర పరశురాముడే 'ఆ విగ్రహాన్ని ప్రతిష్ఠించారని.ఏ ఏ పూజలు జరిగిందాలో ఏ ఏ ఉత్సవాలు నిర్వహించాలో రాజుకి మాటచెప్పారని ఒక కథ వాడుకలో వుంది.

[illegible]

—ఎమ్. నాగేంద్రప్రసాద్
(పన్నేవారం
అయ్యప్పస్వామి వహితుల)

శబరి : మొట్టమొదటిసారి శబరిమలకు వెళ్ళు వారిని (కన్ని అయ్యప్పలు) ఒక అయ్యని తీసుకొని [illegible]



[illegible]



విషయాసక్తిలో మనస్సు మునిగినప్పుడు సత్య పలుకులు వినపడవు. బాహ్య శబ్దాలయందు బహిర్ముఖమై కదలే మనస్సుకు అంతర్యములో కదలే పరమాత్మ వచనములు వినపడవు.

అసూయ, అసత్యము, దాంభికత్వము, ఈర్ష్య, హింస, అభిమానము, మున్నగు దోషములు తొలగితే, సత్యవంతులైన విప్రుల ఆశీర్వాదము ఎప్పుడూ వృథా కాదు.

'ధనమెన్నడైనా వస్తుంది. అదృష్టమనేది ఎంతటి వన్నడెల్లా రాదు. అదృష్టహీనులకూడా ధనవంతులు కావచ్చు. కానీ అదృష్టవంతులే దాన మొసగ గలరు. తనకున్న దానిని ఇతరులతో పంచుకొను వారికి ఎప్పుడూ సద్గతియే కలుగును.

దానమనునది పుణ్య కార్యము. అంతఃకరణ శుద్ధికొరకు దానము ఒసంగాలి. కీర్తి కాంక్షకొరకు స్వలాభమునకు, మూఢాచారములను నిలుపుకునేందుకు దానమివ్వకూడదు.

దాన నిర్ణాలు అనేవి భగవత్ప్రత్యక్షమే చేయాలి, [illegible] దానము లెన్నెందుకు మనమేమి తీసుకొని వచ్చినాము? దేహము ఎన్ని నశించినా తప్ప మనతోనా ఏమి వస్తుంది? అన్యుల సహాకారం తోనే ఆ దేహము కూడా పెరిగింది. పుణ్యకర్మాచరణతో దేహము వచ్చినది అని గ్రహించి చరించు వారే పుణ్యాత్ములు

మాయాధీశుడైన భగవానుని ఆశ్రయించిన వారు, ఆరాధించు వారు మాయనుండి విడివడి తరించెదరు. మాయను నమ్ముకొనినవారు మోసపోవుదురు.

భక్తులైన వారు ఒకరి విషయమును సదా మననము చేసుకుంటూ ఉండాలి. ఆపదలు వచ్చినపుడు వెంటనే భగవంతుని అమృత నామమును వ్రాతపూర్వకంగా భజించాలి. భగవన్నామము ఎచట నిరంతరము జరుగుచుండునో అచట రాక్షస ప్రవృత్తులు, రాక్షస కృత్యములు తలెత్తవు.



మనోధర్మము

డా॥ వడ్డెంగుంట అంకయ్య

మనోవాక్కాయ కర్మంలో మనస్సు ప్రధానమైనది. ఇది మానవుని అటు దేవతా స్థాయికి తీసుకొని పోగలదు. లేదా ఇటు అధఃపతనము చేయగలదు. మానవుని దుష్టం కర్మలకుగాని మంచికర్మలకుగాని మనస్సే కేంద్రస్థానము. దుష్టంకర్మలకు దుష్టచింతనము, మంచికర్మలకు పవిత్రచింతనము అను ధరించేవాడు ఆ మానవుడే. అందేకాదు ఆ మంచిచెడుల ప్రభావము ఆ ఇరుగు పొరుగువారిపై కూడ ప్రసరించి, వారు కూడ తత్ఫలితముల ననుభవింపక తప్పదు.

మాటలు చేతలు చేసేవి, ఇవి రెండును మనస్సులో లేచిన భావాలకు ప్రతీకలు. ఈ రెండును మనస్సుయొక్క ఆధీనములో నుండి పనిచేయును.

"జిహ్వాగ్రే వర్తతే లక్ష్మీ
జిహ్వాగ్రే మిత్ర బాంధవా
జిహ్వాగ్రే బంధనప్రాప్తిః
జిహ్వాగ్రే మరణం ధ్రువం."

మాటలవల్లనే మనకు సంపద చేకూరును. మాటలవల్లనే మిత్రబాంధవులేర్పడుదురు. మాటలవల్లనే కారాగారము, మాటలవల్లనే తుదకు మరణముకూడ సంభవించును. ఇట్టి పదునైన మాటలాడునప్పుడు వారికి బాధను కలిగించు పరుష వాక్యములు కాక వారి హృదయాన్ని రంజింపచేయుట చాల అవసరము. అట్లే మనము చేయు పనికూడ ఇతరులకు హాని కలుగకుండ చేసినచో వారికి మనకు, ఇద్దరికి శ్రేయస్సే కలుగును.

మనస్సు అతిచంచలమైనది. అది కళ్ళెములేని గుఱ్ఱములాంటిది. కళ్ళెములేనిచో, అది పరుగెత్తి, పరుగెత్తి ఎక్కడనో రాతికి కూల్చిపోవును. అట్లే మనస్సు కూడ. మంచి కంటె చెడు మానవుని త్వరగా లొంగదీసుకొని దుర్మార్గునిగా మార్చును. ఆవిధ్వంసము చేయును. కావున మనస్సును చాల జాగ్రత్తగా కట్టడిలో నుంచుట అవసరము. అందుకే ఒక మహాత్ముడీ విధముగా నుడివినాడు.

"మన ఏవ జగత్సర్వం
మన ఏవ మహో రిపుః
మన ఏవ హి సంసారో
మన ఏవ జగత్త్రయం"

ఈ మనస్సే సర్వలోకము. ఈ మనస్సే పరమశత్రువు. ఈ సంసార సాగరములో బాధలు పడుటకు ఈ మనస్సే కారణము. ఈ మనస్సే ముల్లోకములకు కారణభూతము. మానవుడు స్వర్గ సౌఖ్యమునుభవించిన నరకబాధలు పొందిన మనస్సే కారణము. కావున మనస్సును స్వాధీనము చేసుకొనిన జగములన్నియు స్వాధీనములై యుండును. మిల్టన్ మహాకవియుడు కూడ ఇదే భావమును వ్యక్తము చేసియున్నాడు.

"The mind can make a heaven of hell a hell of heaven."

నరకమును స్వర్గముగాను, స్వర్గమును నరకముగాను మార్చగల శక్తి మనస్సునకు వున్నది. అందువలన ప్రతివ్యక్తి తన జీవితమును స్వర్గతుల్యముగా తీర్చిదిద్దుకోవాలిగాని నరకకూపములో పడిపోకూడదు. చెడును విడనాడి మంచిగా మనుగడ సాగించాలి. కామక్రోధాది అరిషడ్వర్గములకు మనస్సులో తావీయకుండ, సత్యము, అహింస, దయా దాక్షిణ్యాది సద్గుణములనలవరచుకోవాలి. మానవ సేవయే మాధవసేవగా భావించి పరోపకారపరాయణులు కావాలి. అప్పుడే ఈ సమాజము శాంతి, సౌఖ్య, సౌభాగ్యములతో ప్రగతిపథమున నడుస్తుంది.

భగవానునకు సరి ఇచ్చినను అజ్ఞానమే మనకు శ్రేయస్సే లభించును'
'భక్తుడు సమస్త కర్మలను భగవానుని యందు అర్పించి- కామము, క్రోధము, అభిమానము, మొదలగు దుర్గుణములను ఆ భగవంతుని యందే లయింపచేయవలెను'. 9

'నిర్మల మనస్సు గలవారు నిండు జీవితమును గడుపుదురు. శుద్ధమనస్సు మనశ్శాంతికి కారణము కాగా, అశుద్ధమనస్సు మన పతనమునకు కారణము అగుచున్నది.
'బంధ మోక్షములకు మనస్సే కారణమగుచున్నది' ఆత్మకు దగ్గరై మోక్షము నందించును. దూరమై నరకమును చూపించును. ఆత్మకు దూరమైనమనస్సు అజ్ఞానమును ప్రోది చేయును. [illegible] కనుక మనస్సు సదా భగవానుని చూడవలె కదలుచుండాలి. భగవానుని వదలి మనస్సు దూరముగా వెళ్ళకూడదు.

మనస్సు ఆత్మకు దూరమైనప్పుడే అజ్ఞానము ప్రవేశించును. వ్యక్తిని విస్మరింపజేయును. అని మహాత్ములు, ఋషులు మనకు తెలియజేయుదురు. మనము కూడా భగవానుని గుణాలను కూడా వీలైనంత వరకు ప్రతిష్ఠ చేయాలి. కాని అవి జరిగే ఆలోచనలు భగవానుని కొరకే జరగాలి.

"మనస్సు నాయందే నిలుపుము. నీ బుద్ధిని నాయందు ప్రవేశ పెట్టుము. అటుపై నీవు నాయందే నివసింతువు" - భగవద్గీత

భగవంతుని కొరకే మనము చేయు ప్రతి కర్మయందు భగవదనుగ్రహము కలిసియుండవలెను. అప్పుడే ఆ కర్మ దివ్యమైనది అగును. భగవన్నామము ఉచ్ఛరిస్తూ చేసిన కర్మలు మరింత ముక్తి. పకీరు వారలకు పవిత్రమైనవగును.

భగవంతుని కొరకు పరితపించే జీవితాలు ఎంతో మహోన్నతమైనవి! తన భావాలను కోసమే కాదని, సంతానము కావలెనని కలిగితే పొందుతారు గాని, భగవానుని బంధిస్తూ స్వప్న జగత్తులో ప్రేమగా చరించే వారెందరుంటారు? మన మానసిక కర్మలన్నియు పరమాత్మ సంబంధమైన కర్మలు కావాలి. మనకు గోచరించు రూపములన్నియు భగవద్రూపములుగ తెలిసి రావాలి. మన మదిలో పడిలేచే ప్రతి సంకల్పము భగవానుని అంత్రయముగా వెంటనే సరిచేసుకుంటూ చూచుకోవాలి. అప్పుడే భగవదనుగ్రహమునకు పాత్రులమై తరించగలము. మనము భగవంతుని గుర్తించే విధంగా సేవలు చేసినప్పుడు — భగవానుడు సేవకులను మనలను అనుగ్రహించుచుండును.

కొత్త తెలుగు సంవత్సరాలు వస్తాయి. భగవంతుని స్మరింపచేయుటకు పండుగలు పర్వదినాలు వస్తాయి. పండుగ నాడు పరమాత్మను స్మరించి, లౌకిక నవ వర్షాలకు స్వాగతం పలుకుతూ ఆహ్వానించుకొందాము.



శ్రీ శారదా ప్రసంగములు

(ద్వితీయ భాగము)

పారమార్థిక సాధన

శిష్యుడు: అమ్మా! యోగాసనములను, ప్రాణాయామమును అభ్యసించుట మంచిదియా?

అమ్మగారు: ఈ సాధనల వలన అమానుష మహిమలు కలుగును. దీనివలన సాధకుని పారమార్థికాభివృద్ధికి అంతరాయము కలుగును.

శిష్యుడు: ఒక ప్రశాంత స్థలము నుండి మరియొక ప్రశాంత స్థలమునకు పోవుచుండుట మంచిదియా?

అమ్మ: ఏదైనా నానా స్థానములు తిరుగుటచే మనస్సునకు నిలుకడ కలుగదేని, తీర్థయాత్రలు అనవసరము లేదు.

శిష్యుడు: ధ్యానము నా కసాధ్యముగా నున్నది. దయ యుంచి నా కుండలినీ శక్తిని ప్రబోధింపుడు.

అమ్మ: కాలక్రమమున అదియే మేల్కొనును. జపమును ధ్యానమును చేయుచుండుము. కుండలినీ శక్తికి స్వయం వికాసము లేదు. ఎడతెగకుండ ధ్యానము సాగిన కాలమది, మనస్సు చాల నిశ్చలమగును గనుక, ధ్యానమును విడిచి పెట్టుటకు వీలు యిష్టపడదు. ధ్యానము చేయుటకు మనస్సు సుముఖముగా లేనిచో ధ్యానమునకు దానిని నిర్బంధపెట్టకుము. అట్టి స్థితిలో ప్రణామము లొనర్చి, ధ్యానాసనము నుండి లేచి రమ్ము. నిజమగు ధ్యానము దానంతటదియే కలుగవలెను.

శిష్యుడు: అమ్మా! ఎందుకో మనస్సు స్థిరముగా నిలువదు? నేను భగవంతుని దలంప ప్రయత్నించునప్పుడు, మనస్సు ఇతరేతర విషయముల పైకి పోవుచుండును.

అమ్మ: మనస్సు ఐహిక విషయముల పైకి పోవుట తప్పు. 'ఐహిక విషయములు' అనగా ధనము, కుటుంబము మొదలగునవి. కాని మనస్సు సహజముగా మననము చేయుచుండు పనిని గూర్చి తలపోయుచుండును. ధ్యానము సాధ్యము కాని యెడల జపము చేయుము. జపము వలన పరమార్థము సిద్ధించును. మనస్సు ధ్యానమునకు సుముఖముగా నున్న

(2) సరే. కాని బలవంతముగా దానిని శాసనమునకు నియ
మింపకుము.

శిష్యుడు: ఏకాంత స్థలమున నాక మగ్నములోనో, కాని నగరము
లోనో యుండి పారమార్థిక సాధనలకు చేయుట
ఎక్కువ ప్రశస్తమా?

అమ్మ: ఋషికేశము వంటి యేకాంత స్థలమున పారమా
ర్థిక సాధనలకు చేయుచో నీ మనస్సు బలీయమై,
అటు పిమ్మట నీ వెచ్చట నున్నను, పెట్టి సమాజములో నున్నను
అది మార్పు చెందదు. మొక్క లేతగా నున్నప్పుడు
దానికి కంచెయో తడికయో రక్షణకై యుంచవలయును.
కాని పెరిగి పెద్ద చెట్టయిన తరువాత, పశువులవలన దాని
కెట్టి హానియు కలుగజాలదు. ఏకాంత స్థలమున పార
మార్థిక సాధన మిమి ముఖ్యము. ఆత్మ వికాసమునకై
కోరిక కలిగినప్పుడెల్ల, ఏదైన సందేహము గాని చిక్కుగాని
బయలుదేరినప్పుడెల్ల కన్నుల నీరు నించి భగవంతుని
ప్రార్థింపుము. పరమేశ్వరుడు నీ హృదయమాలిన్యము
నంతయు తరిగించి, నీ మనోవేదనను నివారించి నీ
కాంక్ష వికాస మొసంగును.

శిష్యుడు: పారమార్థిక సాధనలను చేయజాలని నిరసుడను.
మీ పాదపద్మములతో శరణాగతిగా గైకొంటిని. నాయందు
కరుణ నుంచి అవసరమగు దాని నెల్ల నొసగి యనుగ్రహించుడు.
చేతులు జోడించి "శ్రీ గురుదేవుడు నీ త్యాగశక్తిని కాపాడును గాక!
అని ప్రార్థించి, అమ్మగారిట్లు చెప్పిరి: "అయినను నిన్ను కాపాడుటకై
రక్షించుచున్నారు. నీవు భయపడ నక్కరలేదు. శ్రీ గురుదేవుల
కార్యములు నిర్వహించుచు, పారమార్థిక సాధనలను కూడ
చేయుచుండుము. పని చేయుచున్నచో వ్యర్థాలోచన
లేవియు కలుగవు. ఏ పనియు లేనివానికి అట్టి ఆలోచనలు
కుప్పలు తెప్పలుగా బయలుదేరుచుండును.

శిష్యుడు: నా ఆరోగ్య రక్షణకై కొన్నాళ్ళనుండి నేను యోగాసన
ము లభ్యసించుచున్నాను. ఆహారమును తగ్గించుకొను
టకును, బ్రహ్మచర్య వ్రతావలంబనకును యోగాస
నములు తోడ్పడును.

అమ్మ: ఆ విషయమున నీ విం[illegible] జాగరూకుడవై యుండుము.
నీవట్టి పనులను చాల కాలము చేయుచుండుచో,

(3) నీ మనస్సునకు శరీరమునందు సక్తత కలుగవచ్చును. ఇట్టి
నీ ఈ యభ్యాసములను విడిచి పెట్టినచో నీ యారోగ్యమునకు
భంగము కలుగవచ్చును. కనుక నీవీ విషయమున వివేకముతో
ప్రవర్తింపవలెను.

శిష్యుడు: అమ్మా! నేను సాధనకు దినమునకైదు లేక పది నిమి
షములవరకు మాత్రమే [illegible] చేయుచున్నాను.

అమ్మ: మంచిది. యోగాభ్యాసమును కొంత కాలము చేసి
పిమ్మట విడనాడుచో, చివరకు నీ యారోగ్యము చెడ
వచ్చునని హెచ్చరిక చేసితిని. నాయనా! నీకు బ్రహ్మ
జ్ఞానము కలుగును గాక యని ఆశీర్వదించుచున్నాను.

శిష్యుడు: నేను ప్రాణాయామము కూడ కొంచెము చేయుచు
న్నాను. నేనా సాధనను చేయుచుండవచ్చునా?

అమ్మ: చేయుము. కొంచెముగా చేయవచ్చును. కాని ఎక్కువగా
చేసినచో, మెదడును నరములను, ఉష్ణాధిక్యము లగును.
మనస్సు దానంతట నదియే స్థిమిత పడుచో, నిక ప్రాణా
యామమేమిటికి?

శిష్యుడు: అమ్మా! కుండలినీశక్తి మేల్కొనకపోయినచో,
లాభమేమియు లేదు.

అమ్మ: నాయనా! అది యెంత నిజము. కుండలినీ శక్తి
క్రమక్రమముగా మేల్కొనును. భగవన్నామోచ్చారణము
వలన నీకు సర్వమును లభించును. మనస్సు స్థిరముగా
నిలువకున్నను కూడ, నీ వొకచోట గూర్చుండి భగవన్నామము
ను పదిలక్షల సార్లు జపించవచ్చును. కుండలినీ మేల్కొ
నుటకు పూర్వము అనాహత నాదము వినబడును: కాని
(శ్రీ) విశ్వేశ్వరుని కటాక్షము లేనిచో యేదియు సిద్ధింపదు (నీవిట్టి
చేకువ జామున బహుశా శివదర్శన ప్రాప్తి నీకు కలుగునని
తలంచుచుంటిని)

శిష్యుడు: అమ్మా! శిలావిగ్రహముతో మాకు తృప్తి కలుగదు.

అమ్మ: ఎంతమంది పాపులు కాశికి వచ్చి, ఆ శివవిగ్రహమును తాకి ముక్తు
లగుచుండుట లేదు? ఆ మహాదేవుడు కాశీయందు గా[illegible]
కాన కుండ అందరి పాపములకు తన మూపున మోయు
చున్నారు.

భక్తుడు: పారమార్థిక సాధనలకెట్టి స్థలము తగనది? సాధకుడా
సాధనల నెట్లు చేయవలయును?

అమ్మ: నీకు తగిన స్థలము కాశి. మనస్సును భగవంతుని
సాక్షాత్కారముపై స్థిరముగా నిలుపుటయే, భగవ
త్సాక్షాత్కారములను యోజించుటకు మనస్సు తగిలి యుండు

(4) అట్లు చేయుటయే పారమార్థిక సాధనల ప్రయోజనము.
ఆ సాధన నాను శ్రద్ధతో చేయుచుండుము.

ప్రశ్న: జీవిత లక్ష్యమేమి?

జవాబు: భగవత్సాక్షాత్కారము బడసి, తదేక ధ్యాననిమగ్నుడై యుండుటయే మానవుల జీవిత లక్ష్యము. మోక్ష సన్న్యాసము లు, భగవంతుని సాంతముని చెప్పవలెనన్నాను. ఇహాముండుకు లు, భగవంతుని ... పరమం కుకు కూడ మా ఆధ్యాత్మిక శ్రేయస్సును పరమేశ్వరుడు కాపాడుచుండును. మోరిక తెలిసి సూర్య ఆంతోళిక పడవలయును.

- నిరంతరము భగవంతుని ధ్యానము చేయుట సాధ్యమగునా? కొంతకాలము పని చేయుడు. తక్కిన వేళల భగవంతుని ధ్యానింపుడు.

* నీవెల్లప్పుడును భోగవిషయముల వెంట నుండుచూ, వానికి దాసుడవు కావద్దు.

* మరహంకారులై జనులు తాము స్వతంత్రులుగ సర్వము చేయుచున్నట్లు తలంతురు. భగవంతుని నిష్ట [illegible] సాకార పడనే పడరు. పరాత్పరుడు తనచే సాకారపడువారిని రక్షించును.

* సాధకుడెంతగా పారమార్థిక సాధనలను చేసిన కొంత ప్రయత్నముగా భగవత్సాక్షాత్కారము బడయును. అట్టి ఆధ్యాత్మిక సాధనకు కూడ చేయక పోయినను, చట్టు చివరకు ముక్తి కొందురు. ఇది నిజము. కాని ధ్యాన ప్రార్థనలను చేయక కాలమును వృథా చేయువారికి, పరమార్థము భూమి కలుగుటకు ఆలస్యమగును. పారమార్థిక సాధనలను చేయుటతో నీవు సంసారమును పరిత్యజిం[illegible] సాధనలను చేయుటకు నీవే సాధనల నెల్లప్పుడు చేయుచుండవలెను బట్టి. కాని నీవే సాధనల ఆచరణను సత్వరముగా లొనర్చుట యావశ్యకము. ఆ తర్వాత సద్గురు దేవుడు నీకు నిర్ణయించినవి నీవు భావింపవలయును. కఠిన నియమ బద్ధమైన జీవితము నీకు మంచిది కాదు, కడుపు నొప్పిచే బాధపడుచుండువు. నీ యాహారము విషయమై జాగ్రత్తగా నుండుము.

- గాలి మేఘముల చెదరగొట్టునట్లు, భగవన్నామము సంసార విషయ తాలసము మబ్బును పటాపంచలు చేయును.

- కేవలము పుస్తకము చదువుట వలన నెవరికైన భగవంతుని యందు నమ్మకము కలుగునా? అమితముగ గ్రంథపఠనము వలన, చిత్త విభ్రమము కలుగును. బ్రహ్మమే సత్యము, సంసారము అనిత్యము అను విషయమును గ్రహించుటకు మాత్రమే మానవులు మతగ్రంథములు చదువవలయును. కొన్ని వస్తువులను నా కొరకు తీసికొని రమ్మని నీ కొక యుత్తరము వ్రాసితి ననుకొనుము. ఆ యుత్తరము నీ కెంత కాలము అవసరము? దానిలోని సంగతులు నీకు తెలియునంత వరకే కదా!

(5) అందలి విషయములు నీకు తెలిసిన తరువాత, నీ కా యుత్తరమెందుకింక? అప్పుడు నీవా వస్తువులను సేకరించి నా కడకు వత్తువు. అట్లు కానిచో నా యుత్తరమును చేయించవలెను చదువుట వలన లాభమేమి.

- మానవుని బుద్ధి అత్యల్పము. తనకు కావలసిన దొకటై యుండ, వేరొకటి కోరును. వినాయకుని చేయబోయి చివరకు కోతి బొమ్మను చేయును. కనుక కోరిక లన్నిటిని భగవంతుని పాదారవిందముల కడ సమర్పించుటయే యుత్తమము. మనకు ఏది శ్రేయస్కరమైనదో దానినే ఆ పరమేశ్వరుడే మన కొసగును. కాని మానవులు భక్తి, వైరాగ్యముల కొరకు భగవంతుని ప్రార్థింపవచ్చును. ఇది కోరికలలో చేరదు.

- నిజముగా భగవత్సాక్షాత్కారమును కోరువారెందరు కలరు. అందుకు కావలసిన శ్రద్ధ యెక్కడున్నది.

- నాయనా! ఈ సంసారము అగాధమైన బురద మడుగు వంటిది. అందొకసారి చిక్కుపడినవారు మరల బయటకు వచ్చుట బహుకష్టము: బ్రహ్మ, విష్ణువు లంతటివారికి కూడ మతులు పోవును. ఇక మానవులకు సూక్ష్మ చెప్పుట కేమున్నది! భగవన్నామస్మరణ చేయుచుండుము. నీవట్లు చేయుచో, ఆ పరమేశ్వరుడెప్పుడో యొకనాడు నీకు విముక్తిని గావించును. నాయనా! పరాత్పరుడే యీ బంధనములను తొలగింపకున్న, నెవరికైన ముక్తి లభించునా! భగవంతుని యందు పరిపూర్ణమైన నమ్మకము నీకు కలిగి యుండుము. పసిబిడ్డ తెల్లి తమ తల్లిదండ్రులతో తమకు దిక్కని భావించునో, భగవానుని అట్లే భావింపుము.

- ధ్యాన, జప, ప్రార్థనలను గూడ చేయుట మిక్కిలి యావశ్యకము. అనుదినము ఉదయమునను, సాయంకాలమునను, ఈ సాధనలను చేయవలయును. పడకకు పోవుటకు ముందు సాధన మానవ జీవితమునకు మిక్కిలి యుపకరించును. సాయంకాల ప్రార్థనకై కూర్చుండునప్పుడు, సాధకుడా పగలంతయు తాను సత్కర్మలు చేసెనో, పాపకర్మల నాచరించెనో వివేచన చేయవచ్చును. పిమ్మట నాటి దానాటి తన మానసిక స్థితిని, ముందటి నాటి తన మానసిక స్థితితో పోల్చి చూచుకొనవలయును. ఇంతేగాక, అతడు జపము చేయునప్పుడు తన యిష్టదైవమూర్తిని ధ్యానింపవలెను. ధ్యానమునందు మనకు మొట్టమొదట

⑥ తను పడుచదనమున ఇష్టదేవత ముఖము. అంతలో
దృష్టిపడక మన మా మూర్తి నాపాద మస్తకము
ధ్యానింపవలయును. మీ మీ పనులతోపాటుగా
ధ్యానింపవలయును, సాయంకాలమునను మీరు ధ్యానము
ముదయమునను, మీరు చేయునది సత్కర్మయో,
చేసినది తప్పు, మీరు చేయునది సత్కర్మయో,
పాపకర్మయో మీకెట్లు తెలియగలదు.

శి:- పారమార్థిక జీవితమున ధ్యాన జపముల వలననే
కృతార్థులము కాగలము, కాని కర్మ వలన మనకెట్టి
దియు లభింపదని కొందరందురు.?

శ్రీ: ఏ కాలమునకైనా ధ్యాన జపము లభ్యసించు సాధ
కునకు సర్వము లభించునా? మహోన్నతమైన దయ
యుంచి, పరమార్థ సిద్ధికి గల అర్హతలను
యొసంగిన వారికే, కేవలము లభింపదు.
కొలతించినచో తప్పక దొరికి, కొంచెము లభింపదు.
బలవంతముగా మీరు మీరు ధ్యానము, ప్రార్థనలను
చేయుటచే నొకనికి మతి చెడిపోవుటను మీరు
చూడలేదా? మతి చెడిన తర్వాత మనిషి జీవిత
మూడలేదా? మానవుని మనస్సు ఎంతో సూక్ష్మ
మైనది. ఏ మాత్రము లోపము జరిగినను సెంట
మైనది. భగవంతుడు ఎల్లప్పుడు
వారికైన సన్మానమును చేయును. భగవంతుడు ఎల్లప్పుడును
స్మరించుచు సరియైన జ్ఞానము కొరకెల్లరును వారిని
ప్రార్థించుచుండ వలయును. నిరంతరము ధ్యాన
జపములను చేయగలవారికెందరున్నారు. కొందరారం
భమునందు పట్టుదలతో ఈ సాధనలను చేయుదురు
కాని, ఎల్లప్పుడును బిగువాసనములపై కూర్చుండుట
వలన, వారి తలలు వేడెక్కి, గర్వాంధులై వివిధ
విషయములపైకి మనస్సు పోయి ఎన్నో చింతలతో
బాధపడుచుందురు. ఇష్టముగా మనస్సును తిరుగ
నిచ్చుట కంటె పని చేయుచుండుటయే చాల మంచిది.
ఆరోగ్యము నిలువకలేక తిరుగుటకు అవకాశమిచ్చిన
మనస్సు వలన కలవరము కలుగును. ఈ విష
యము లన్నిటికి సాలోచించియే నా నరోత్త
ములకు నిష్కామ కర్మ చేయుటకు వీలగు,
సంస్థలను నిర్మించెను. ఒకచోటనే ఎల్లప్పుడు

⑦ కూర్చుండుటచే నటుడు తన మనస్సు నెట్లు మలిన
పరచుకొనుచున్నాడో నీవు చూచుచుంటి యున్నావు.
అట్టి బంధన భావములును, మూఢ విశ్వాసములును
నానాటికి పెచ్చుపెరుగుచున్నవి. అందరెల్లప్పుడును తన
మనోవ్యధలను గూర్చి మెలవెట్టుచుందురు. అంత చింత
యెందుకుండవలయును? ఈ యనుభవము
లన్నిటి వలన నటునికి జ్ఞానోదయము కలుగజాలదా?

- నిరంతరము ధ్యానము వలననే మనస్సున కేకాగ్రత
కలుగును. ఎల్లప్పుడును నిత్యానిత్య వస్తువివేచన
చేయుచుండుము. ఎప్పుడైన నీ విషయములపైకి
నీ మనస్సు పోవుచున్నట్లు తోచినచో, ఆ విషయా
నిత్యతను గూర్చి తలపోసి నీ మనస్సును దాని
నుండి భగవంతుని వైపునకు మరలింప బ్రయ
త్నింపుము. ఒక మనుష్యుడు గాలము వేసి
చేపలు పట్టుచుండెను. ఆ మార్గమున నొక యొక
పెండ్లి యూరేగింపు బాజా మేళములతో పోవుచుం
డినను కూడ, వాని దృష్టి యంతయు గాలము వైపు
వైపునకే నిలచియుండెను. ఊరేగింపును కొంచెమైన
తోనైన నటుడు చూడకపోయెను.
ఆధ్యాత్మిక సాధనలు చేయుటకు తగిన
పాటు నేర్పరచుకొనవలయును.

- ఏకాగ్రముగ నీ మనస్సు నిలచినను సరే, నిలువకున్నను
సరే, భగవన్నామ స్మరణ చేయుచుండుము.
ప్రతి దినము నిర్ణీత సంఖ్య ప్రకారము నామజపము
చేయుచుండుట నీకు శ్రేయస్కరము.

- జప సంఖ్యయందే దృష్టియుంచి జపము చేయుచో
నీ మనస్సు సంఖ్యపైననే నిలువ వచ్చును. కనుక సంఖ్య
కు ప్రాధాన్యము నొసంగక, నీవు భగవన్నామ జప
ము చేయుట మంచిది.

- జపము చేయునప్పుడు మనస్సు క్రమముగా లీనము
గును. ఏకాగ్రముగా మనస్సు నిలువకున్నను, నామ
స్మరణ మానవలదు. విధాయకముగా నీవు చేయు

వలసిన పని చేయుచుండుము. [illegible]

(8) [illegible] ప్రశాంతముగ [illegible], గాలి తగులకుండ నపుడు మనస్సు క్రొవ్వొత్తి దీపము వలె, భగవం నాకంటూ నుంచిన క్రొవ్వొత్తి దీపము గాలికి చలించ లని పై స్థిరముగ నిలుచును. ఇట్లే మన భ్రమలను కోరికలను కొట్టుకొనును. మంత్రోచ్ఛారణ సరిగా మనస్సును చెదరగొట్టును. [illegible] కై వాగ్యత లేని యెడల కూడ చిత్తమున [illegible] తాకస్తే, చాకూలము అలసమగును. వెనుకటి తాకస్తే, రుక్మిణితో నాథాయ అను పవిత్ర నామము ఉచ్చరింప గురువు బోధించెను. కాని యామె అంటే పెద్దమాట ఉచ్ఛరింపలేక 'రుమిణి, లమిణి' అని స్మరణ ముచ్ఛరింపలేక నామము కాలదీవాళ్ళ చేయుచుండెను. అందువలన నామము కాలదీవాళ్ళ వరకు ఆ భక్తురాలి కలుగలేదు. కాని కొంతకాల మైన తరువాత భగవదనుగ్రహము వలన నామము సరియైనమాట స్మరించి, జపము ఫలించెను.

- స్వగృహము నందున్నపుడు సాధ్యమైన భగవన్నామ జపము ను వీలు అయినంత గట్టిగా ఏకాగ్రతతో మనసు నిలుపు కొనవలయును. పరసులైన వున్నపుడు. మనసుపై కానవలయును. [illegible], [illegible] ఉచ్ఛరింపవలయును. మనోనిగ్రహము తో భగవన్నామము నాకసాక్షి జపించుట, భగవచ్చరణము కాని మనస్సులో లక్ష్యములు జపించుటకంటె చాల మేలు. అన్య విషయముల పై మనస్సు నుంచి నీవు దినమంతయు నామ జపము చేసినను దాని వలన విశేష లాభము కలుగదు. మనస్సు నేకాగ్రముగా నిలిపి జపము చేసినప్పుడే మనకు భగవదనుగ్రహము కల్గును. భగవత్సాక్షా త్కారము కాలక్రమమున కలుగును. భగవాని యం దు భక్తి కలిగి వారి పాదారవిందములయందే శరణాగతి. నిన్ను నిరంతరము రక్షించుచున్న తల్లిగాని తండ్రిగాని యెవరో యొక రున్నారని జ్ఞప్తియుంచుకొనిన చాలును.

(9)
- పారమార్థిక సాధనలను నియమిత కాలము లందు సాధకులు తప్పక సాధన చేయవలయును.
- పనిలో మునిగి యున్నను, మన మనస్సు భగవం తుని స్మరించి నమస్కరించుచుండవలెను.
- సాధన కుత్తమ కాలము: తెల్లవారుజామున సంధ్యా కాలము భగవద్ధ్యానమునకు మిక్కిలి యనుకూలము. రాత్రి యంతరించి పగలు ప్రారంభమగును; దినమస్త మించి రాత్రి ప్రారంభమగును – ఇదియే దివారాత్ర ముల సంధి. ఈ సమయములందు మనస్సు నిర్మల ముగా నుండును.
- మనో చాంచల్యము: ఇది ప్రకృతి నియమము. పూర్ణిమ, అమావాస్యలను నేను చూచుచున్నాము కదా? ఇట్లే మనస్సు కొన్ని వేళలందు మంచి సంస్కారములతోను, ~~[illegible]~~ మరి కొన్ని వేళలందు చెడు సంస్కారములతోను కూడను యుండును.
- మానసికముగా మంత్రము ఉచ్ఛరింపుము. నేత్రేంద్రియ నాలుకయును క్రమక్రమముగా పని చేయుట మాని వేయును. మనస్సు మాత్రమే పని చేయుచుండును. చివరకు మనస్సు నిలుచును.
- విడువకుండ జపము భ్యసించువారికి భగవత్సాక్షాత్కా రము కలుగును.
- తపోనిష్ఠ నభ్యసించు చున్నంత మాత్రమున నెవరికైన భగవత్కటాక్షము తప్పక కలుగవలెనను నియమమే మియు లేదు. పూర్వకాలమున ఋషులు వేలకొల దియు యేండ్లు తలక్రిందుగా, నడుమున నగ్నిజ్వాల ది యుండి ఘోర తపము చేసిరి. అట్టి యుగములవారి లో [illegible] నే కొందరికి మాత్రమే భగవత్కటాక్షము కలిగెను.

ప్ర – (భగవత్కటాక్షము) భగవద్దర్శనము ఎట్లు కలుగును?

జ: కేవలము భగవంతుని దయవలననే. కాని సాధ కుడు ధ్యానమును, జపమును చేయుచుండవలెను. అందువలన చిత్తశుద్ధి కలుగును. ఆరాధనాది

(10) పారమార్థిక సాధనలను ముముక్షువులు చేయు
చుండవలెను. పుష్పమును చేత పట్టుకొని ఆఘ్రా
ణించువారికి దాని పరిమళ మెట్లు తెలియునో,
సానపై గంధపు చెక్క నరగదీయువారికి మంచి గంధ
పువాసన యెట్లను భవైకవేద్యమగునో అట్లే నిరంత
రము భగవంతుని దలంచుచుండువారికే ఆధ్యాత్మిక
వికాసము కలుగును. వారికి లక్ష్మియు విడనాడదు
చేసి, నీవు క్షణమునందే భగవత్సాక్షాత్కారము
బడయగలవు.

- ఉదయము, సాయంకాలములను ధ్యానమునకు
కూర్చుండుము. ఉత్సుక మేమియు లేని చల్లని
మనస్సుతో, ధ్యాన ప్రార్థనల నభ్యసింపుము. ఇట్లు
చేయుట బహు కష్టము. దీనికంటె నాకేపాటి పుష్టి
కాని మరి యే ప్రవృత్తి యెరుగవ సులభము.
భగవంతుని దయ లేక నీ కేమియు లభింపదు.
- కొంత కాలమైన తరువాత నీ మనస్సే నీకు గురువై
జ్ఞాన వికాసము కలుగజేయునని గ్రహింపగలవు.
- ఓ! మానవులారా! భగవంతుని శరణు జొరుడు.
సర్వము వానికే సమర్పించి వాని శరణు జొరుడు!
ఆ పుణ్యమే మహామాయను తిరస్కరించి ముక్తికి దారి
చూపును.

శిష్య. సంసార మందేమి సుఖమున్నదో స్వానుభవము వలన
నీవు గ్రహించిన విషయమే కదా! ~~[illegible]~~ సంసార
మందేల ఇంత వ్యామోహము? ఇంత దుష్ప్రవృత్తి
యేల? దీనివలన నీకు కలుగుచున్న సుఖమెట్టిది?
ఆదర్శనీయమైన పవిత్ర జీవనమునకు నీవు కలలో
నైన నూహింతువా? నీవును నీ భర్తయు నిప్పటి
కైన సోదరి సోదరులవలె జీవింపలేరా? సంసారము
కు లోనైన జీవనముపై నింత భ్రమ యేల? ఈ
ప్రపంచ దుఃఖస్థితి జూడ నాకు మరణవేదన వలె
నున్నది." (బ్రహ్మచర్యము నవలంబించి పవిత్ర
జీవనము గడుపువారికి, వారు ప్రార్థించినను
సరే, ప్రార్థింపక పోయినను సరే భగవత్సాక్షాత్కా

(11) రము చాలా త్వరితముగా కలుగును. ఇతరులు
సంసార పాశ బద్ధులగుటచే, భగవంతుని ధ్యానింప
బ్రయత్నించినను వారికి కాపని కష్టమనిపించును:
సన్యాసి తల్లికి హితోపదేశము:- "సన్యాసికి తల్లిగా నుండుట
అనన్య సామాన్యమగు మహాభాగ్యము. చూచి చూచి నీవు
లోక మిట్లుండి గిన్నెను కూడ విడిచి పెట్టలేరే! దానిపై
వారికి మమకారము పోదే? ఇట్టి స్థితిలో సంసార
మును విడిచిపెట్టుట సులభమా? అటువంటి సుపుత్రుని
తల్లివి నీవు. నీవెందుకు చింత పడవలయును? అతడు
సాధువైనను నీ యోగక్షేమము గనిపెట్టుచుండును.

- ఈ కలియుగములో మానసిక పాపము పాపమే కాదు.
ఈ విషయమున చింతల నెల్ల విడనాడుము.
- గృహస్థులకు బహిరంగ త్యాగ మక్కర లేదు. అంత
రంగిక త్యాగము వారికి దానంతట దియే లభించును.
కాని కొందరికి విషయములలో బహిరంగ త్యాగ మావశ్య
కము.
- మనస్సు సహజముగ పాపకార్యములు చేయ నరుగుచుండు
ను. సత్కర్మాచరణ మందది వెనుక. సత్కర్మలను
బలవంతముగ నాచరింపవలయునిక, నేరిమియు
పట్టుదలయు నావశ్యకములని నేను చెప్పుచుందును.
'పరమేశ్వరా! చంద్రునకు గూడ కళంకమున్నది.
నా మనస్సునెట్టి కళంకము గాని లేకుండునట్లు
గ్రహింపుము' అని ప్రార్థించెడి దానను.

శి: భగవంతుడే మన కందరికిని తల్లియు దండ్రియునైన
యెడల, మనచే పాపమేల చేయించుచున్నాడు?
శ్రీ: నిజము! ఈ చరాచర జీవులెల్ల భగవంతుడే. కాని
భేదాత్మక ప్రపంచములో జీవులు తమ తమ ప్రా
క్తన కర్మలకును అంతరంగిక సంస్కారములకును
అనుగుణముగా వ్యవహరించుచు సుఖదుఃఖము
లను భవించుచున్నారు. ఒకే సూర్యుడు ఛాయావస్తు,
స్థలములను బట్టి ~~[illegible]~~. వేర్వేరు విధములుగా
ప్రకాశించుచున్నాడు.
శి: సర్వము భగవత్సంకల్పము ప్రకారమే జరుగుచున్న
యెడల, తర్క సూత్రమును తప్పించుకొనుటకు

(12) భగవంతుడు మనకేల సాయము చేయుచున్నాడు?
శ్రీస్వా: ఔను. భగవదనుగ్రహము ఉన్నట్లున్న యెడల, మన యా
ధ్యాత్మిక వికాసము త్వరలో చేకూరును. కాని మనకు
వారి సంకల్పము తెలియదు. ఈ కర్మసూత్ర ఫలి
తముగా ~~[illegible]~~ యిచ్చట శ్రీ రామకృష్ణులు కూడ బాధపడ
వలసినవారైరి; వారు కూడ పూర్వకర్మ ఫలమనుభ
వింపక తప్పినది కాదు.

శి: భగవన్నామ జపము వలన ప్రారబ్ధ కర్మ ఫలమును
తప్పించుకొనగ వీలగునా!
ఎవరైనను ప్రారబ్ధకర్మఫల మనుభవింపక తప్పదు.
ఆ: దీని నెవరును తప్పించుకొనజాలరు. కాని భగవంతుని
పవిత్ర నామ జపము వలన, స్మరణ వలన దాని తీవ్రత
తగ్గును. ప్రారబ్ధమును బట్టి కాలు పోవలసినవారికి
భగవన్నామ ఫలితముగా పాదములో నొక ముల్లు
గుచ్చుకొనుటతో సరిపోవును.

— ఈ కలియుగమున సత్యవ్రతమునకు మించిన తపస్సు
వేరొకటి యుండదు. సత్యవ్రత భంగము లేకుండ
నడుచుకొనువారు భగవత్సాక్షాత్కారము బడసెదరు.

శ్రీస్వా: "శ్రీ గురుదేవులు నిజముగా మహోన్నతులు. భగవం
తుడే! ఇతరుల దుఃఖములను, కష్టములను
తొలగించుటకై యీ దయానిధి ఈ లోకమున
ప్రజల బాగోగులను స్వయముగా తెలిసికొనుటకై
మారువేషములో తన నగరమందు తిరుగు రాజు
వలె వ్యవహరించెను; తన నిజస్వరూప మూలక
మునకు తెలియుట లేదనే, అందుండి యుంటదాన
మయ్యెను." ఈ శ్రీ మాతృదేవి యొక్క కథనాన్నిలా చెప్పిరి.

— తన యొక్క పుత్రికను కోల్పోయిన యొక యువతి
నొకామెను శ్రీ మాతృదేవి యిట్లనిరి.
"అమ్మాయీ! నీకు నేనేమి చెప్పగలను? నాకేమియు
తెలియదు. శ్రీ గురుదేవుని పటము నీయెదు
టుంచుకొనుము. వారెల్లప్పుడు నీకు తోడు
నీడయై యున్నారని గ్రహింపుము. దుఃఖపూరిత
మైన నీ హృదయము ఎందుకు పొందనను ఆయనకు
నివేదింపుము. కన్నీరు నించి 'ఓ! ప్రభూ!
నన్ను నీ యొద్దకు ఆకర్షించి, నా మనస్సునకు

(13) శాంతి ననుగ్రహింపుము.' ఈ ప్రకారము నిత్యము
ప్రార్థింపుము. నిరంతర మిట్లు చేయుట వలన నీ
మనస్సునకు క్రమముగా శాంతి కలుగును. శ్రీ
గురుదేవుని యందు భక్తి కలిగి, నీకు కష్టము వచ్చి
నప్పుడెల్ల వారితో చెప్పుకొనుము.

శ్రీస్వా: "ఎవరైనను సరే నిజముగా శ్రీ గురుదేవుని
ప్రార్థించినవారో విషయమున గాని భయపడనక్కర లేదు.
శ్రీవారి నెల్లప్పుడును ప్రార్థించువారికి శ్రీ భగవానుని
దయవలన ప్రేమ భక్తి కలుగును. అమ్మాయీ! ఈ ప్రేమయే
పారమార్థిక జీవిత రహస్యము. శ్రీ బృందావన గోపస్త్రీల
కిది సిద్ధించెను. వారికి లోకమున శ్రీ కృష్ణుడు తప్ప
వేరొకటియు తెలియదయ్యెను. అమూల్యమైన ఈ ప్రేమ
భూషణమును జనులు బహు జాగ్రత్తతో కాపాడుకొనవలయును."

— ~~[illegible]~~ ఈ మూడు విషయములందు జాగరూకులై యుండవలెను
మొదటిది, నదీ తీరమున నుండు గృహము: ఎప్పుడైనను
నది పొంగి నీ యింటిని నాశనము చేసి వరదలో ముంచి
వేయవచ్చును; రెండవది, పాము నీ కంట బడినప్పుడు
నీవు బహు జాగ్రత్తగా నుండవలెను అది యెప్పుడు వచ్చి
నిన్ను కరచునో యెవరును చెప్పలేరు; మూడు, సాధువు:
అతని మాటలవలన, తలంపు వలన గృహస్థునకు
కీడు కలుగవచ్చునన్న సంగతి మరువకు. సాధువును
చూచినప్పుడెల్ల నీ వతనికి గౌరవము తెలుపవల
యును. ప్రతి వచనము పలుకరాదు. సాధువుల కలుగజేయు
సంభాషణలలో గాని నీ వాతనిని నిరాదరణ చేయగూడదు."

— శిష్యులు చేయు పాపము వలన గురువు బాధపడును.
మంత్రమును ప్రతి దినము నిర్ణీత కాలములందు
తప్పక జపించుచుండుము.

— నా శరీరము విచ్ఛిన్నమైనను, నేను బాధ్యత వహించిన
శిష్యులలో ప్రతి వ్యక్తికి ముక్తి లభించునంత వరకు నాకు
విడుదల యుండగలదని తలంచుచున్నావా? అంతవరకు నేను
వారితో నిరంతరము నివసింపవలెను. వారి పుణ్యవిషయ
మున పాపపుణ్యముల బాధ్యతను నేనే పూర్తిగా వహించి
యున్నాను. మంత్రోపదేశము చేయుట యనిన అంత
తేలిక పని యనుకొనుచుంటివా? మేము వహింపవలసిన
బాధ్యత యెంత ప్రచండమైనది! శిష్యుల విషయమున
మేమెంత ఆందోళన పడుచుందుము! చూడుము!
~~[illegible]~~) ~~[illegible]~~.

(14) - మహాత్ములకు సేవించునపుడు ఎవరైనను ప్రమాదవశమునకు లోను కావచ్చును. ఆ ప్రమాదమెట్లు జరుగును. అట్టి మహాత్ముల సేవా భాగ్యమును అనుభవించు వారికి గర్వమెక్కువయై, తాము సేవించు వ్యక్తి నపుడు తన చేతి కీలు బొమ్మల వలె నాడించి ప్రతి విషయమునందు తమ ఆహార విహారాదులందు కూడ తమ యధికారమును చెలాయింప[illegible]దురు. దీని వలన సేవా ఫలమా సేవకుడు కోల్పోవును. తమ స్వసుఖములను మరచి, తాము సేవించు పెద్దల కష్టసుఖములను తమ కష్ట సుఖములుగా భావించు వారి విషయమున నిట్లుల జరుగవలయును? సేవకుల పతనమును గురించి నేను మాట్లాడుచున్నానా? చాల మంది మహాత్ములు మిక్కిలి శ్రేష్ఠమైన శోభితమును గలుపుచుండిరి. ఈ భాగవ భాగ్యములను జూచి చాలా మంది వారి తోడుకు సేవకులుగా వచ్చి, భోగోన్మత్తులై తమ గోతిని తామే త్రవ్వుకొనెదరు. సరియైన విధమున సేవ చేయువారెందరున్నారో చెప్పుము. చెరువులోని నీటిపై చంద్రుని ప్రతిబింబము పడినట్లుగనే నీటియందు ప్రతిబింబితమైన చంద్రుడు నిజముగా తమ కొలనులోని జీవియే యని భ్రమించి ఆనంద పారవశ్యమున నెట్లా ఝల్లు (ఒక విధమైన చిన్న చేపలు) అటు నిటు కదులుచుండును. కాని చంద్రుడస్తమించినప్పుడవి తమ పూర్వస్థితి లోనికి వచ్చును; వెల్లి సంతోషముతో దరికి యెగిరి అలసిపోయి మాంద్యముగా నటి పడియుండును. దీని కంటె లేకుని కారణ మేమో యని ప్రశ్నింప జాలవు.

- మరణమెప్పుడు వచ్చునో యెవరికిని తెలియదు గనుక, జనులు తమ పవిత్ర ధ్యేయములను సాధించుటకు తగిన యవకాశము కలిగిన తోడనే శుభముహూర్తమునకై వేచి యుండక కార్యాచరణకు గడంగవలయును.

- "వైరాగ్యమును అనగా నెట్టి కోరికయు లేని స్థితి మనము కోరవలెను. ఏలన ఆశయే సర్వ కష్టములకు మూలకారణము. ఇదియే జనన మరణములకు కారణము, ముక్తి కంటకరాయము."

(15) - ఏ మానవ వ్యక్తిని గాని ప్రేమించు యెడల నీ వందులకు కష్టపడవలసి యుండును. భగవంతుని మాత్రమే ప్రేమించువారు నిజముగా ధన్యులు. భగవంతుని ప్రేమించుట యందెట్టి కష్టమును కలుగదు.

- "మీరెప్పుడైన నొక చోటి నుండి మరియొక చోటునకు వెళ్ళునపుడు మీ చుట్టుప్రక్కల నుండు వస్తువులను చక్కగా పరిశీలించి, మీరుండు స్థలమున నేమి జరుగుచున్నదో బాగుగా తెలిసికొనుచుండుము. కాని నోరు మాత్రము మీరెన్నడు మెదపవలదు.

- కోపము తెల్లపుడు వచ్చును గాని, శాశ్వతముగా నుండదు. వంతెన క్రింద నీళ్ళవలె నది గతించి పోవునని గ్రహింపుము.

- మాటలు తొందరైన మన మితరుల నెన్నడును నొప్పింపగూడదు. కష్టభాజనమును సత్యమునైనను మనము నావశ్యకముగా పలుకకూడదు. ఎవరైన మోటు మాటలాడుట తలపడిరేని వారి స్వభావము కూడ మోటుదాయును. తన మాటలు నడుపులో నుంచుకొనలేని వానికి, సౌమ్యత యుండదు. 'ఒక కుంటివానిని వాడెట్లు కుంటివాడయ్యెనని' మన మడుగకూడదు!

- ఎంత కాలదిపాటి వస్తువుపైన మనము నిరాదరణ చేయరాదు. నీ వొక వస్తువును గౌరవించు యెడల, అది గూడ నిన్ను గౌరవ భావముతో చూచును. ఎంత చిన్నదైనను మనము గౌరవ భావముతో చేయవలయును.

- శిరస్సు గురుస్థానము. తలనెవరు పాదముతో తాకగూడదు.

- ఎప్పుడు నీ బుద్ధి అజ్ఞానమనెడి ~~అజ్ఞానమనెడి~~ కాలుష్యమును దాటి పోగలదో అపుడు నీవు వినిన దానినుండియు, విని తెలిసికొనవలసిన దానినుండియు, వైరాగ్యము నొందెదవు. అని భగవద్వాక్యము. జ్ఞానసంపన్నులైనను శాస్త్రశ్రవణ పఠనాదులతో పనియేమి? జ్ఞానము లేక యెంతకాలము ఎన్ని శాస్త్రశ్రవణ పఠనాదులు చేసినను దానివలన ప్రయోజన మేమి? పెక్కురు వక్తలు, శ్రోతలు కూడ సంవత్సరముల పర్యంతము వేదాంత ప్రసంగములలో మునిగి తేలుచున్నను తమ బుద్ధులు నైజము సంస్కరింపబడక పోవుట మిక్కిలి [illegible] లజ్జాకరమైన విషయము.

- చిత్త శుద్ధికై కర్మలు, ఏకాగ్రతకై ఉపాసనలు, ముక్తికై జ్ఞానము ఏర్పడినవి.

(16) జ్ఞానాగ్ని చేత సంచిత కర్మలు, ఆగామి కర్మలు దగ్ధమైపోవు చున్నవి. కాని ప్రారబ్ధానుభవము పూర్తి ఐన తరువాత విదేహ మోక్షము ఏర్పడుచున్నది.

- సంచితమనగా గడచిన అనంత జన్మలలో చేసిన పుణ్య పాప కర్మల రాశి. ఆగామి యనగా ఈ జన్మములో చేసి ముందు రాబోవు జన్మలలో అనుభవించవలసిన కర్మల రాశి. ప్రారబ్ధమనగా సంచితములో కొంత భాగమై ఈ జన్మమునకు ఒసగిన ఫలమీయ నారంభించిన కర్మలు. ఇంతకంటె వేరు కర్మలు లేవు. నేను నిశ్చయముగ ఆత్మను అని ఇట్లు అనుభవము కలుగగానే సంచిత, ఆగామి కర్మలన్నియు నశించిపోవు చున్నవి. ఇకను మిగిలినవి ప్రారబ్ధ రూపములు. ఇవి ఈ జన్మలో అనుభవింపగా అంతము పొందుచున్నవి. ఇట్లు సమస్త కర్మలును నశించి పోగా పునర్జన్మకు హేతువైన కర్మ లేనియు లేకుండున ఈ దేహము పడిపోయిన వెంటనే "తస్య తావదేవ చిరమ్" అని శ్రుతి యున్నట్లు ఏమియు ఆలస్యము లేకుండా మరల జనించుట యను నది లేని విధముగా పునరావృత్తి రహితముగా అఖండ సచ్చిదానంద రూప బ్రహ్మముగా ఉండిపోవుట యనెడి విదేహముక్తి ఏర్పడుచున్నది.

"జ్ఞానాగ్నిః సర్వకర్మాణి భస్మసాత్కురుతే" అని భగవద్వాక్యము.

దృక్కు - బ్రహ్మము	దృశ్యము - మాయ
- జ్ఞాన స్వరూపము	- జడ స్వరూపము
- ఆనంద స్వరూపము	- దుఃఖ స్వరూపము
- ఎల్లప్పుడును ఉండునది	- ఎల్లప్పుడును ఉండనిది
- ఆకారము లేనిది	- ఆకారము గలది
- స్వయముగా తోచునది	- స్వయముగా తోచనిది
- ఖండ ఖండముగా నుండనిది	- ఖండ ఖండములుగా నుండునది
- కనబడనిది	- కనబడునది
- తెలిసికొనునది	- తెలిసి కొనబడునది
- సత్యమైయున్నట్టిది	- సత్యము కానిది.

- అవిద్య (అజ్ఞానము) ఉపాధి - జీవుడు
- మాయ ఉపాధి కలవాడు - ఈశ్వరుడు
- ఎవరెట్టి కర్మ చేయుచున్నాడో, అట్టి ఆచరణ గలవాడగుచున్నాడు. అట్టి యగుచున్నాడు. దొంగతనము చేసి దొంగ యగుచున్నాడు. ధర్మము చేసి ధర్మాత్ముడగుచున్నాడు. బ్రహ్మజ్ఞానము సంపాదించి బ్రహ్మజ్ఞుడగుచున్నాడు.

(17) *1. దైవమును గూర్చి సదా తెలుసుకొనుచుండుట
*2. తెలుసుకొనిన విషయములను మననము ఎల్లప్పుడు నిత్యము విచారణ చేయుట.
*3. శ్రద్ధా భక్తులతో భగవంతుని ధ్యానించుచు సాధన చేయుట.
↳ అనగా శ్రవణ, మనన, నిదిధ్యాసలు.

- జ్ఞాని హృదయము అత్యంత పవిత్రమైనది. అనేక వేలకొలది జన్మలలో సత్కర్మలు, ఉపాసనలు, వివిధ ఉత్తమ సాధనలు చేయక జ్ఞానమే కలుగదు. ఇది శాస్త్ర నిర్ణయము, కావున సాధనలు చేసి చేసి జ్ఞానము తుదకు కలిగిన జ్ఞాని హృదయము పరమ పావనమైనదిగా తయారయి ఉండును.


• "బ్రహ్మభూతః ప్రసన్నాత్మా"
బ్రహ్మ విదుడు ప్రసన్నమైన - స్వచ్ఛమైన నిర్మలమైన అంతఃకరణము గలవాడు అని భగవానుడు ప్రశంసించెను. కావున వాని యొక్క అట్టి పవిత్ర హృదయమున అపవిత్రమైన సంకల్పములు పాపపు ఆలోచనలు కలుగనేరవు.

"అసంగాత్ నిష్ఠలు పుణ్యము చేసి అభివృద్ధి గాని పాపము చేసి హాని గాని పొందరు." అనెడు యీ వాక్యమునకు అర్థమేమి? అనిన పూర్వము అజ్ఞాన దశలో చేసిన పూర్వ పాపములు ఆత్మ సాక్షాత్కారమైన వెనుక అట్టి జ్ఞానిని ఏమియు చేయజాలవని యర్థము.


• "సర్వ పాపహరమగు ప్రాయశ్చిత్తము జ్ఞానమే"

- చేసిన కర్మ ఎప్పటికైనను అవశ్యము అనుభవించి తీరవలసినదే. ఇది ఈశ్వర శాసనము. అట్లైనను బ్రహ్మజ్ఞానము ఈ శాసనమును కొట్టివేయుచున్నది. తెలిసియు తెలియకయు చేసిన పాపములన్నియు బ్రహ్మజ్ఞానము కలిగిన వెంటనే అంతమొందుచున్నవి.

నీవు పాపులలో కెల్ల మహాపాపివైనను బ్రహ్మజ్ఞానమనెడి తెప్పను బట్టి పాపమనెడి సాగరమును దాటివేయ గలవు. అని భగవద్వాక్యము.







ఓం

నమో భగవతే వాసుదేవాయ

(బ్రహ్మానంద వైభవము)

①

- సామాన్యమైన నిద్రయందే మనుజుడు గొప్ప సుఖమును బడయుచున్నప్పుడు ఇక సమాధి స్థితి యందు వేరే చెప్పవలయునా! నిద్రయందు మనస్సు లయించినను అది జడస్థితి, చిన్మయ స్థితి కాదు. అది అంత గొప్పస్థితి కాదు. పశువులు కూడా నిద్రపోవుచున్నవి కదా. మేలుకొని మనస్సును లయింప జేయగలిగినచో అదియే మహోన్నత సమాధి స్థితి అదియే ఆత్మస్థితి. బహుకాల ప్రయత్నము చేయుట, సాధనాభ్యాసము చేయుట, వైరాగ్య భావన చేయుట వలన అట్టి తురీయ స్థితి అవశ్యము చేకూర గలదు.

- ఎన్ని నదులు వచ్చి సముద్రములో కలిసినను సముద్రము తృప్తి చెందనట్లు మన మనస్సు ఎన్ని ప్రాపంచిక సుఖముల ననుభవించినను, తృప్తిని, శాంతిని, పొందక యుండును. జీవులు దుఃఖములనుండి తప్పించుకొనుటకు ఉపాయము వెదకరాదా, వివేకముతో ఆ అజ్ఞానమును తొలగించుకొని ముక్తులగుట యుక్తము.

- ఆకలి → భోజనము దొరుకుట ఇంద్రియ తృప్తి ...
దాహము → నీరు, ఆవశ్యకములు

- ఇంద్రియ సుఖములను గొప్పగా తలంచరాదు. రోగనివారణ ఔషధములను భోగములుగ భావించరాదు. విషయ సుఖములను జీవిత పరమావధిగ ఎంచరాదు. అక్షయమైన సుఖము ఆత్మయందే కలదు. బ్రహ్మానందము కలదు. బాహ్య పదార్థములందు లేదు. ఎన్నటికి తలంచి మోసపోరాదు.

- ఏ బ్రహ్మానంద సముద్రము యొక్క లవలేశమును గ్రహించి ఇంద్రుడు మొదలైన వారు పరమానంద పడుచున్నారో, దేనిని తమ హృదయమందు అనుభవించుచు ముక్తేశ్వరులు పరమ శాంతిని బడయుచున్నారో, నిత్యమైన ఏ సుఖ సాగరమున తమ బుద్ధిని లయింపజేసి బ్రహ్మవేత్త సాక్షాత్ పరబ్రహ్మమే యగుచున్నారో, దేవేంద్రునిచే కూడ వందనీయమైన అట్టి నిరతిశయ బ్రహ్మానందము నిత్యముగ జీవుని నిజస్వరూపము.

- బ్రహ్మానందమను నిధి అహంకారమను సర్పముచే సంరక్షింపబడుచున్నది. ఆ అహంకారము

(2) తొలగించినచో మాత్రమే దివ్యానందానుభూతిని జనులు బడయగలరనియు, ఏ ఒకానొక ధీరుడో అత్యాశ్చర్యముగ సాధించి పరమానందమును అనుభవించుచున్నాడనియు వివేకచూడామణిలో తెలుపబడినది.

- బ్రహ్మానంద రసానుభూతిని బడసిన మహనీయుల యొక్క అనుభవ వాక్యము లెన్నియో ఉపనిషత్తులందును, యోగవాసిష్ఠమునందును, ఇతర శాస్త్ర గ్రంథములందును చక్కగా పేర్కొనబడినవి. వానిని పఠించినచో ఆత్మసాక్షాత్కారముచే చేకూరెడు మహానందమును పొందుచుండుటే స్పష్టముగ తెలియగలదు. జీవుని అంతరంగమున ఇంతటి మహోన్నత ఆనందము యొక్క అస్తిత్వము కలదో జనులు గుర్తెరిగి పరమైశ్వర్యము పొందుచుందురు. ఆహా! మానవ జన్మయందిట్టి సమస్త ఆనందముల యొక్క పరాకాష్ఠయగు బ్రహ్మానందమును అనుభవించుటకు చక్కటి అవకాశమేర్పడినది కదా యని మహనీయులు లోలోన సంతోషించుచుందురు.

- ఏ ఆనందసాగరము నుండి వెలువడిన చిన్న తుంపరతో సమస్త ప్రాణికోట్లు జీవనమై యలరుచున్నవో అట్టి బ్రహ్మానంద రూపుడగు పరమాత్మకు నమస్కారము.

- ధన ధాన్య సంపన్నుడును, సర్వులకు అధిపతియు, సమస్త మానవ భోగములతో కూడియున్నవాడును అగు చక్రవర్తి యొక్క ఆనందము ఒక మనుష్యానందము. దానికి నూరురెట్లు ఒక పితరుల ఆనందము. దానికి నూరురెట్లు ఒక గంధర్వ ఆనందము. దానికి నూరురెట్లు ఒక కర్మదేవతల ఆనందము. దానికి నూరురెట్లు ఒక ఆజానదేవతానందము. దానికి నూరురెట్లు ఒక ప్రజాపతి లోక ఆనందము. దానికి నూరురెట్లు ఒక బ్రహ్మలోక ఆనందము. దానికి అనేక రెట్లు పరమానందము, బ్రహ్మానందము.

- ప్రతి జీవియు లాభమునే కోరుచుండును, నష్టమును కాదు. సుఖమునే కోరుచుండును, దుఃఖమును కాదు.

(3) - అశాశ్వతములైనవి ఎంత గొప్పగా కనిపించినను అవి అల్పములైనవే అగును.

- ప్రపంచమున శాశ్వతమైనది ఒక్క పరమాత్మయే

- సామాన్య లాభముల కొరకై జీవితమంతయు ధారపోసి కర్మరాశిని పెంచుకొనుచు జనన మరణ చక్రమునందు తగులుకొని నానా యాతనలు అనుభవించుట కంటె ఉత్కృష్ట లాభమైన పరమాత్మను బడసి బంధరాహిత్యమును పొందుట శ్రేయస్కరము కదా!

- ప్రపంచ వస్తువేదియు ఆత్మ వస్తువుతో సరిగాదు.

- ఎన్ని కష్టముల కోర్చియైనను, ఎన్ని ప్రయాసల కోర్చియైనను ఆత్మనే జీవుడు పొందవలెను. అట్టి ఆత్మనే జీవితాంతము లోగా అందరు సాక్షాత్కరించుకొనవలెను.

- దేహము లోపల పంచకోశాంతర్గతమున మహనీయమై గల ఆత్మ వెలయుచున్నది. దేహము బయట నశ్వరములగు నామరూపములు నివాసమేర్పరచుకొనినవి. కనుకనే మహాత్ములు బాహ్య దృశ్య వస్తువుల యెడల విరాగము గలిగి అంతర్ముఖులై లోనగల పరమాత్మ యందు మనస్సును కేంద్రీకరించి, ఆ స్థానిని బడసి ధన్యులగుచున్నారు.

- విజ్ఞులగువారు ప్రపంచములోని సారాసారములను చక్కగ వివేచించి సారమైన ఆత్మనే గ్రహించి అనాత్మ వస్తువులగు నామరూపములందు వ్యామోహమును తొలగించివేయుదురు.

- బృహదారణ్యకోపనిషత్తునందు — ఆత్మనే చూడవలెను, వినవలెను, మననము చేయవలెను, నిదిధ్యాసనము చేయవలెను. అని అసందిగ్ధముగ చెప్పబడినది.

- జీవునకు మహోత్కృష్టమైన శక్తి కలదు. అందువలననే పర్యాలోచనలు చేయును, మరియు సదా ఊర్ధ్వ దృష్టితో కలిగియుండును. కావున ఊర్ధ్వదృష్టి, జ్ఞానదృష్టి, దైవదృష్టిని కలిగియుండుడు, అధో దృష్టిని, అజ్ఞాన దృష్టిని పాపదృష్టిని పారద్రోలుడు.

④ - దీపము వెలిగించుటకు కావలసిన వస్తువులు
ప్రమిద, నూనె, వత్తి, అగ్గిపెట్టె

జ్ఞాన దీపం
- వైరాగ్యము అను ప్రమిద
- భక్తి యను నూనె
- చిత్తైకాగ్రత యను వత్తి
- ఆత్మవిచారణ యను అగ్గిపెట్టె

- జ్ఞానదీపము వెలుగుటకు వైరాగ్యమే మూలాధారము
- ప్రమిద దీపము కొద్ది సేపుండును. ప్రళయ కాలము వరకు సూర్య చంద్రాది దీపములు వెలుగుచుండును. కాని ప్రళయ కాలమున కూడ నశించక, జాగ్రత్, స్వప్న, సుషుప్తులందును మరియు ముందును ఎల్లప్పుడు కూడ ఏకరీతి అవిచ్ఛిన్నముగ వెలుగుచుండు దీపమొకటి కలదు. అదియే ఆత్మ. అదియే బ్రహ్మము. అదియే పరంజ్యోతి.
- పెద్దల సాంగత్యముచే మాయ యొక్క మర్మమెఱింగి కేలు తెలుసుకొని వాటిని పెట్టినట్లు, ఆత్మజ్ఞానము యొక్క సహాయముచే ఆ ~~[illegible]~~ మాయను అంత మొనర్చి ఆత్మసామ్రాజ్యమునకు అధినేతయై వర్తించ వలయును.
- ఒక వస్తువును గ్రహించుటకు ముందునా అది సత్యమైనదా? కాదా? దాని వలన మనుజునకు శాంతిసుఖములు కలుగునా లేదా? దానిలో సుఖమెంత? దుఃఖమెంత? మానవ జీవితమునకు అది ఎంత ప్రయోజనకరము? ఈ మొదలగు ప్రశ్నలకు వేసికొనవలసి యుండును. వివేకవంతుడగు వాడు మొట్టమొదటి పని ఇదియే.
- దృశ్యప్రపంచమునందు రెండు దోషములు కలవు.
1- నశ్వరత్వము - శాశ్వతము కాదు
2- పూర్ణసుఖరాహిత్యము - ఏపదార్థము పూర్ణసుఖమివ్వదు.

కాని మాయా ప్రభావముచే మనుజులకు దృశ్యపదార్థములందు నిగూఢమై యున్న ఈ దోషములు ఏమాత్రము కానవచ్చుట లేదు. అందుచేతనే వారు వాని వెంట పరుగిడుచు, అశాశ్వతములు ఆ ప్రతిబింబ సుఖముల కొఱకై జీవితమును వెచ్చించుచు అమూల్యమైన మానవ జీవితమును వ్యర్థ పఱచుచున్నారు.

⑤ - మనస్సు యొక్క చంచలతయే బంధము. మనస్సు యొక్క నిశ్చలత్వమే మోక్షము.
- సాధకుడగు వాడు విచారణచే వస్తు తత్త్వమును చక్కగ తెలుసుకొని జడమును జడముగను, చైతన్యమును చైతన్యముగను గుర్తెఱింగి నశ్వరములగు దేహాది దృశ్యపదార్థములందు మమత్వము, వ్యామోహమును విడనాడి, ప్రాపంచిక విషయభోగముల యెడల విరాగభావము గలుగ చేసికొని మాయను తరించి సత్యమగు ఆత్మయందు మనస్సును నెలకొల్పి నిత్యము ఆనందానుభూతి శాశ్వతముగ బడయుటకై యత్నించ వలయును. మాయ తనయందు కల్పితమైన ఒకానొక వస్తువేయని నిశ్చయించి బలోపేతుడై ఆ మాయకు లోబడక దానికి అధిపతియై వర్తించవలెను. మాయా విజయమే మానవుల లక్ష్యము.
- వాసులవారి సందేశము:
"ఓ! మానవులారా! ఉత్తమజన్ములారా! విషయసుఖమే ప్రాణుల చరమ లక్ష్యమైనచో, మీరు మానవులుగా పుట్టనవసరం లేదు. ఏ క్రిమికీటకములుగ జన్మించినను సరిపోవును. అచట కూడ కావలసినంత విషయసుఖము కలదు. అచట కూడ ఇంద్రియార్థములను శబ్దస్పర్శాదులను చక్కగ అనుభవించుటకు అవకాశము కలదు. మానవజన్మయో పరమార్థమును తెలిసికొనుటకు సృజించనది. స్వస్వరూప సాక్షాత్కారమొనర్చుకొని జన్మసార్థకత బడయుటకే మానవజన్మ భగవంతునిచే ప్రసాదింపబడినది. అట్టి అమూల్య జన్మను క్రిమికీటకాదులను భవించు ఐహిక సుఖమునకే వెచ్చించుట పాడి కాదు. పశువికారములందు పాడుచేయుట న్యాయము కాదు. దుర్వృత్తులతో లోను చేయుట ధర్మము కాదు. లెండు! మేల్కొనుడు! ఆత్మసాక్షాత్కారమను మీ కర్తవ్యమును సాధించి సార్థక జన్ములు కండు.
- ఎవడు తన్ను తాను తెలిసికొని, తనస్వరూపమును తెలిసి ఆత్మజ్యోతిని సాక్షాత్కారము చేసికొనునో, ఎవడు పరమపవిత్రమగు దైవానుభూతి బడయునో, అట్టివాడే వాస్తవముగ పుట్టినవాడు. ఎవని వలన వంశము, కులము, దేశము, ఉద్ధరింపబడునో అతడే పుట్టినవాడు. జన్మసార్థకత లేని జీవితము జీవితము కాదు.

- దాన ధర్మములు చేస్తుండాలి. [illegible]
· సత్సంగ ధర్మాచరణము [illegible].

- సంసారము అశాశ్వతము. [illegible]
[illegible]
[illegible]
[illegible] ప్రవేశించి, [illegible]
[illegible]
[illegible]
[illegible]
బయటపడి సాగవలెను.

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

"నేను ఉంటున్నాను కదా! ఆ నేను అనే భావన
ఎక్కడ పుడుతోంది? దాని పుట్టుక స్థానాన్ని పరిశీ
లించండి. మనస్సు అక్కడే లీనమౌతుంది. అదే తపస్సు"
"మీరు మంత్రజపం చేస్తున్నారు. సరే! ఆ మంత్రనాదం
ఎక్కడి నుంచి ఉద్భవిస్తోందో పరిశీలించండి. మనస్సు
అక్కడే లయిస్తుంది. అదే తపస్సు"

"హృదయ కుహర మధ్యే కేవలం బ్రహ్మ మాత్రం
హ్యహ మహమితి సాక్షాదాత్మ రూపేణ భాతి.
హృది విశ మనసా స్వం చిన్వతా మజ్జతా వా
పవన చలన రోధా దాత్మనిష్ఠో భవ త్వమ్॥"
హృదయ కుహర మధ్యంలో అద్వితీయుడైన
పరమేశ్వరుడు 'నేను' 'నేను' అంటూ ఆత్మరూపంగా
ప్రకాశిస్తున్నాడు. మనస్సులో అహం మూలం అన్వేషిం
చేస్తూ లోపల మునిగి, లేదా ప్రాణ వృత్తిని
నిరోధిస్తూ ఆత్మయందు నిలకడ చెందు"

"రమణా! కరుణాభరణా, నిను శరణు కోరితిని. నాకు
ఏమున్నా లేవే. మధువుతో నిండిన పుష్పాలవి కావు.
ఆ తోటి నా హృదయంలో [illegible] పదే మధువు నీవు.

"స్వస్వరూప స్థితిలో నిలకడ చెందిన వారే నిజమైన
సాధువు - జ్ఞాని - ఏకమేవాద్వితీయుడైన పరమాత్మ!

'మీకు చూపినది ఒక దృశ్యం మాత్రమే! నాకు రూపం
లేదు. నాకు నామ రూపాలు లేవు.' [illegible]
ఏ కార్యమైనా సాధించాలంటే [illegible] అనుకుంటా
[illegible], [illegible]
[illegible], పట్టుదల, [illegible] ప్రతి ఒక్కరికీ [illegible]
ఏ లాంటి పని సాధించగలరని నా నమ్మకం.

"హరి మొదలయిన ఇతర జీవుల హృదయ
నీరజ కుహరమందు వ్యాపకమగు
నెరుకయై రమియించు పరమాత్మ దెవ్వడో
అరుణాచల రమణుడను నతండె"

"పిపీలికాది బ్రహ్మపర్యంతం జీవకోట్ల హృదయాంతరాళాలలో ఎరుకయై క్రీడించు పరమాత్మ అరుణాచల రమణుడు"

"మహాత్మా సర్వభూతాత్మా"

"పుట్టినరోజు" అంటూ ఏదో వేడుక చేయాలని ఉబలాటపడటానెందుకు? ఆ వేళయినా 'నేనెవరిని'. ఎక్కడ జనించినాను' అని విచారణ చెయ్యకూడదా! జననమరణాలు లేని ఆత్మగా మిగిలిపోయిన రోజే నిజమైన పుట్టిన రోజు"

అళగమ్మకు చివరి ఘడియల్లో జన్మజన్మాంతర వాసనలు అంటకట్టిన ప్రవృత్తులు ప్రకోపించాయి. ఇవే మళ్ళీ మళ్ళీ జన్మ ఎత్తడానికి కారణాలు. ఆమె ప్రాణాలు ఏదో ఒక ఇంద్రియం గుండా పోకుండా జాగ్రత్త పడ్డారు భగవాన్. తల్లి ముందు జన్మల్లో అనుభవించవలసిన దుంటటినీ సూక్ష్మ శరీరం ద్వారా, సూక్ష్మలోకంలో అనుభవింపజేశారు. తను

ఆయన శక్తిని తల్లి దేహంలో ప్రవహింపచేసి, ఆమె ప్రాణాలు ఉన్నచోటే నాడీమార్గాన్ని హృదయంలో అణగిపోయేటట్లు చేశారు. ఇది అపూర్వ సంఘటన లేదా విని యెరుగని విచిత్రం. ఇది భగవాన్ కే సాధ్యమయింది. అళగమ్మ భగవాన్ కు జన్మనిచ్చింది. భగవాన్ అళగమ్మకు జననరాహిత్యాన్ని ప్రసాదించారు.

ఒక మహాత్ముడు పుట్టినప్పుడు ఇటు ఏడు తరాలవారూ, అటు ఏడు తరాలవారూ తరిస్తారంటారు. ఇది నిరాధారమైనది. ఋజువయినదిప్పుడు. 'చేసుకున్న వారికి చేసుకున్నంత మహాదేవ"

'జన్మరాహిత్యాన్ని కోరకపోయినా — నిష్కామ కర్మ, ఫలితాన్ని ఆశించకుండా చేసే విధిని నీవు నిర్వర్తించటం"

భగవాన్ ~~[illegible]~~ సకల చరాచర సమూహాలలో వున్న భగవంతుడు మనలోనే వున్నాడు. ఆ భగవంతునికి భక్తి ప్రపత్తులనే పత్రపుష్పాలర్పణం.

బిచ్చమడిగేది భక్తి - బదులు ఇచ్చేది ముక్తి.

దుర్లభం త్రయమేవైతత్ - మనుష్యత్వం, ముముక్షుత్వం, మహాపురుష సంశ్రయః.

మనిషిగా పుట్టటం దుర్లభం, మనిషిగా పుట్టినా మోక్షగామి కావడం అంతకంటె దుర్లభం. మోక్షగామి అయినా ఒక మహాత్ముని చెంత ఆశ్రయం లభించడం ఇంకా దుర్లభం.

'A Search in Seret India' (భారతదేశంలో రహస్యాన్వేషణ) చావుపుట్టుకల మధ్య ఈ మూణ్ణాళ్ళ జీవితమేమిటి? ఈ బ్రతుకు అర్థమేమిటి.

"సోదర మానవులకే నేను చూసిన వెలుగును చూపించాలనే. నేను సంపాదించిన జ్ఞానాన్ని పంచాలనే"

"కోరికల నుండి విముక్తి కలిగిన నాడే జ్ఞానం లభిస్తుంది. జ్ఞానానికి నిర్వచనం దివ్యశాంతి" - బుద్ధ భగవాన్

మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః
బంధాయ విషయాసంగో ముక్త్యై నిర్విషయం మనః
(కోరికలతో నిండిన మనస్సు బంధం. ఏ కోరికా లేక పోవడమే మోక్షం)

ఇనుప గొలుసులని తెంచుకుని బయటపడగలం కాని కోరికలనే బంధాలను తెంచుకుని బయటపడలేం. సద్గురు కరుణా కటాక్ష వీక్షణాలు మాత్రమే ఆ బంధాలని తెంచగలవు. బంధవిముక్తులని కావాలనే ఆరాటం ముఖ్యం. అటువంటి ఆర్తి కలిగిననాడు గురువే మనల్ని వెదుక్కుంటూ వస్తాడు. మనమిచ్చే ధన కనక వస్తు వాహనాలా, చీనిచీనాంబరాలా కాదు గురువుకు కావలసినవి. నిజమైన గురువు మనలో చూసేది నిరహంకారం, నిరాడంబరం.

6 February फरवरी
मंगलवार Tuesday

స్వధర్మాలను ఆచరించని మానవుల జీవితాలకు పవిత్రంగాను శాంతి సౌఖ్యాలు లభించవు కనుక, తన శాంతి సౌఖ్యాల కోసమైనా ప్రతీ వాడూ తన ధర్మాలను ఆసక్తితో ఆచరించ వలసి ఉంది.

సామాన్యుల దృష్టిలో, పుణ్యాత్మునికి తరచునా కష్ట నష్టాలు ఎదురౌతున్నట్లును, పాపాత్మునికి సుఖాలే కలుగుతూన్నట్లును పైకి కనిపిస్తుంది. అటువంటప్పుడు పుణ్యాత్ముడు తాను కష్టాలు అనుభవిస్తూన్నట్లు భ్రాంతి చెంది తన ధర్మం యెడల విరక్తి చెందడం ఆతోడి, నిజంగా వారి కష్టానుభవానికి కారణమవుతుంది. పరమార్థంలో పాపాత్ముల పాప పరిణామం వారికి మరణ ఖేదంతో మారడం మనం చూస్తున్నాం కదా! తన ధర్మం ఎడల విరక్తి చెందిన వారి గతి ఇట్టిది. కనుక వివేకం కలవారై యెట్టి పరిస్థితిలోనూ స్వధర్మాచరణ విషయంలో విముఖులు కాకూడదని ఫలితాంశం.

फरवरी February 7
बुधवार Wednesday

దివ్య సూక్తులు

1. సత్సంస్కారములు, సద్గుణములు అలవరచుకొనుటయే నిజమైన విద్య.
2. మానవుడు భౌతికముగనే కాక పారమార్థికముగ కూడ ఎత్తుగా పెరగవలసి యున్నది.
3. కాకి ఆకాశమునకు ఎగిరినా దాని దృష్టి మలిన వస్తువుల పైననే ఉండును. కుక్క గంగ యొద్దకేగినా నాలుకకు నీళ్ళనే ఆశించును.
3. ఉత్తమ జ్ఞానికి తెలిసీ తెలియని విమర్శలు చేయుటకు వ్యవధి ఉండదు. ప్రీతి ఉండదు.
4. ఉత్తమ జ్ఞానికి తెలిసీ విమర్శలు చేయుటకు వ్యవధి ఉండదు. ప్రీతి ఉండదు.
5. ధర్మాచరణ లేని వానికి దుర్గతి కలుగును.
6. బహిరంగముల తెలిసిన వారి కంటె చూచువారికి సరియైన ఎత్తులు గోచరించును.
7. చదువుట కంటె వినుట మేలు. వినుటకంటె ఆచరించుట మేలు.

"వివేకం ద్వారా స్వేచ్ఛ లభిస్తుంది"

गुरुवार Thursday

నిజమైన స్వేచ్ఛ 'సంపాదించడం' ద్వారా కలిగేది
కాదు. వివేకం ఉండటం ద్వారా కలిగే ఫలితం
9 am అది బయటకు వెళ్ళి మార్కెట్లో స్వేచ్ఛను మీరు కొని
[illegible] రాలేరు. ఒక పుస్తకం చదవటం ద్వారా కాని, ఒక
ప్రసంగం వినడం వల్ల కాని కలిగేది కాదు. స్వేచ్ఛ
10 am వివేకం ద్వారా వస్తుంది. సృజనాత్మకత - అంటే అర్థం
నిజమైన అంతఃస్ఫూర్తి కలిగివుండడం. అది వుండా
లంటే స్వేచ్ఛ వుండాలి. ఈ స్వేచ్ఛ కావాలంటే
11 am వివేకం వుండాలి. కాబట్టి వివేకాన్ని నిరోధిస్తున్నది
ఏది అనే సంగతి మీరు విచారణ చేసి తెలుసుకో
వాలి. మీరు జీవితాన్ని తరచి తరచి చూసి తెలు
12 noon సుకోవాలి. సామాజిక విలువలను, ఇంకా అన్నింటినీ
ప్రశ్నించాలి. భయపడి పారిపోవు [illegible] కారణంగా
ఏ ఒక్కదానికీ అంగీకారం తెలుపకూడదు.
1 pm అసలు ప్రధానమైనది ఏమిటంటే స్వేచ్ఛగా ఆలోచించ
డం, ఆ విధంగా మీ అంతట మీరే స్వయంగా
తెలుసుకోవడం ఆరంభించడం ఎంతో ముఖ్యం.
2 pm ప్రశ్నించడానికి స్వేచ్ఛ వున్నప్పుడే ఆలోచించి తెలు
సుకోవడానికి అన్వేషించి కనుగొనడానికి స్వేచ్ఛ
వున్నప్పుడు మాత్రమే వివేకం ఉదయిస్తుందని
3 pm నిశ్చయంగా చెప్పవచ్చు. అప్పుడే మీ మనసు
అతి చురుకుగా, అతి జాగరూకంగా అత్యంత
నిర్దుష్టంగా తయారవుతుంది. అప్పుడు మీరు
4 pm సంపూర్ణంగా సమన్వయత్వం చెందిన వ్యక్తిత్వం
సాధిస్తారు - లోపల ఒక విధంగా భావిస్తూ
బయట మరో రకమైన కట్టుబాట్లకు లొంగిపోయి,
5 pm ఏం చేయాలో పాలుపోక భయంతో వణికిపోయే
ఒకపాత్ర వలె ఉండరు.

భయభీతి నుండి విముక్తి

6 pm

మనలో చాలా మందిలో భయం ఎన్నో విపరీతా

लను సృష్టిస్తూ వుంటుంది. రకరకాలైన
భ్రాంతులలో పడవేస్తుంది. సమస్యలను
తయారు చేస్తుంది. భయ భీతి గురించి
शुक्रवार Friday
బాగా లోతుకు వెళ్ళి చూసి పూర్తిగా అవగా
9 am హన చేసుకోనంతవరకు అది మనం చేసే పనులను
వక్రంగా మార్చివేస్తుంటుంది. మన ఉద్దేశ్యాలకు
పెడర్థాలను కల్పిస్తుంది. మన జీవిత విధానాన్ని
10 am వంకర టింకర చేసివేయగలదు భయం. మనిషి
కీ మనిషికీ మధ్యన అడ్డుగోడలు లేపుతుంది.
అన్నిటి కంటే ప్రేమానురాగాలను పాడుచేస్తుంది,
11 am అన్నది మాత్రం పూర్తిగా నిజం. భయాన్ని
గురించి యోచించిన కొద్దీ, బాగా ఆకళింపు చేసుకొని,
దాని నుండి నిజంగా విముక్తి పొందిన కొద్దీ మనచు
12 noon ట్టూరా వున్న వాటితో మనకు పరిచయం ఎక్కు
వవుతూ వుంటుంది. ప్రస్తుతం జీవితంలో మనకు
వున్న అరకొరమైన సంబంధాలు చాలా కొద్ది అవును
1 pm కదూ?! భయ భీతి నుండి మనల్ని విముక్తి చేసు
కోగలిగితే మన సంబంధాలను విస్తృత పరచుకో
వచ్చును, గాఢమైన అవగాహనను నిజమైన సాను
2 pm భూతి, ప్రేమపూర్వకమైన ఔదార్యం పెంచుకోవచ్చు
ను? మన దృక్పథాలన్నిటినీ అపారంగా విస్తృత పరచు
కోగలుగుతాం కూడా.
3 pm మనల్ని ఒక నిశ్చింత కలిగించేదాన్ని మనం కోరుకుంటాం
అందుకోసం రకరకాలైన రక్షణలను ఏర్పరచుకుంటాం. మాన
సికమైన, బాహ్యకమైన కవచాలను ఏర్పరచు
4 pm కుంటాం. ఇంటి కిటికీలు, తలుపులు అన్నీ మూసి
వేసి లోపల కూర్చున్నప్పుడు చాలా భద్రంగా వున్నట్టు
భావిస్తాం. సురక్షితంగా ఉన్నామని ఎవరూ మనల్ని
5 pm వేధించలేరు అని అనుకుంటాం. కాని జీవితమంటే
అది కాదు కదా మనకు బయటి దృశ్యాలు కనిపించాలి.
మనం అన్నింటినీ చూడాలి అని జీవితం ఎడతెరపి
6 pm లేకుండా మన తలుపులు తడుతూనే వుంటుంది.
మన కిటికీలు తెరవాలని నిరంతరం ప్రయత్నిస్తూనే

వుంటుంది. భయం వలన తలుపులకు తాళాలు
వేసుకొని, కిటికీల గడియలు వేసుకొని
మనం కూర్చుంటే తలుపులు మరింత గట్టిగా
కొట్టడం జరుగుతుంది. ఏదో ఒక రూపంలో
9 am ఏర్పరచుకొన్న భద్రతను అంటిపెట్టుకొని మనం
కూర్చున్న కొద్దీ జీవితం మనల్ని మరింతగా తోసి
పడవేయాలని చూస్తుంది. మనం భయపడి, మన
10 am చుట్టూ మనమే గోడలు కట్టి మూసివేసుకున్న కొద్దీ
మన బాధలు కూడా ఎక్కువవుతూ ఉంటాయి. ఎందు
కంటే జీవితం మనల్ని వదిలిపెట్టదు కాబట్టి.
11 am భద్రంగా వుండాలని మనం కోరుకుంటాం. జీవి
తం వల్ల కాదు పొమ్మంటుంది. దానితో పోరాటం
మొదలవుతుంది. అందువలన మిమ్మల్ని ఇతరుల
12 noon నుండి పూర్తిగా దూరం చేసి ఏకాకులను చేసే
భయభీతి భావాలను మీరు పసివయసు నుండే
పరిశీలించడం, ఆరంభించడం, ఛేదించివేయడం
1 pm అత్యంత ప్రధానమైన విషయాలని నేను అంటు
న్నాను. అంతే కాకుండా ఊహలు, అభిప్రా
యాలు, సంప్రదాయాలు అలాంటి అనే
2 pm గోడలను చుట్టూ నిర్మించుకొని మిమ్మల్ని
మూసివేసుకోకుండా సృజనాత్మకమైన
रवि - Sun జీవచైతన్యం కలిగివున్న విముక్త మానవుని
గా మీరు రూపు చెందడం చాలా ముఖ్యం. భయ
భీతి వున్నంతకాలం అనుకరణ వుంటూనే వుంటుంది.
కేవలం అనుకరణ మాత్రమే చేసే మనసు యాం
త్రికంగా తయారవుతుంది అవును కదూ? ఒక
యంత్రంలాగా తను చేయవలసిన పనులు నిర్వ
హిస్తూ పోతుంది. సృజనాత్మకత ఎప్పుడూ సమ
స్యలను పరిష్కరించ లేదు. అటువంటి మనసు
ఏవో కొన్ని కార్యకలాపాలను నిర్వహించవచ్చును.

ఏదైనా చూడవచ్చు బుద్ధి వక్రించరాదు

ఒకరోజు బాబా ద్వారకామాయిలో కూర్చొని ఉన్నారు. అక్కడ కొందరు భక్తులతోపాటు నానా సాహెబు చందోర్కర్ కూడా బాబాకు దగ్గరలో కూర్చొని ఉన్నాడు. జనం వచ్చి బాబా దర్శనం చేసుకొని వెళుతున్నారు. ముస్లిం దంపతులు వచ్చి బాబాను సందర్శించారు. ఆ యువతి తన ముఖం మీది ముసుగు తీసి బాబాకు పాదాభివందనం చేసింది. బురఖా తొలగగానే క్షణం 'సేపట్లో' ఆ ముఖ సౌందర్యాన్ని చూసి ముగ్ధుడైనాడు బాబా సమీపంలో కూర్చొని ఉన్న నానా. అతను చూపు మరల్చ లేదు. తను తాను మరచిపోయి ఆమెవైపే చూస్తూ ఉండిపోయాడు. ఇది గమనించారు బాబా. ఆ దంపతులు బైటికి వెళ్ళిపోగానే నానా మీద చేయి వేసి 'ఏమిటి?' అన్నట్లు చూశారు బాబా. అది గ్రహించిన నానా సిగ్గుతో తలవంచుకొన్నాడు. ఆ స్త్రీ సౌందర్యాన్ని చూడగానే తన మనస్సు చలించిన మాట వాస్తవమేనని అంగీకరించాడు. అందుకు క్షమార్పణ కోరాడు.

అప్పుడు బాబా ఆతనితో—

"నాయనా, భగవంతుడు ప్రసాదించిన ఈ కండ్లతో ప్రపంచంలోని సుందరమైన వస్తువులు చూడవలసిందే. అందులో తప్పేమి లేదు. అయితే బుద్ధిని వక్రమార్గంలో పోనివ్వకూడదు. ఆ సౌందర్యరాశిని నీవు చూచినంత మాత్రాన తప్పేమీ లేదు. అయితే నీ మనస్సులో దురాలోచనలకు తావు ఇవ్వకూడదు" అన్నారు. "మరొకసారి ఆ వనితను చూడు. నీ బుద్ధి చలిస్తుందేమో చూద్దాం" అని ఆ దంపతుల్ని మళ్ళీ లోనికి పిలిపించారు బాబా. వారిద్దరూ మళ్ళీ వచ్చి బాబాకు వందనం చేసి ఒకచోట కూర్చున్నారు. బాబాగారు తన చేతితో నానాజీ కండ్లు తుడిచి వారివైపు చూడమన్నారు. ఆ సౌందర్యవతి కూర్చొని ఉన్న చోట సాయిబాబా కనిపించారు. నానా ఆశ్చర్యానికి మేర లేదు.

దేవి స్తోత్రము

విశ్వ క్షుద్రో విశ్వం విశాలాంగదీశః
సిద్ధి యస్యాః పూర్వవిధా సంహారలేశ
విశ్వతాన క్రీడన లోలాం శివపత్నీం
గౌరీ మమ్మా మమ్మురుహాక్షీ మహ మీడే॥

జ్ఞాన చైతన్యం

నిత్యుడు, శుద్ధుడు, నిష్కలుడు, అద్వితీయుడు నగు పరమేశ్వరుడు సాక్షిగా నుండగ సృష్టిస్థితి లయాది సర్వవిధము నాచరించుచుండు శివపత్నియు పద్మనేత్రయు నగు గౌరీదేవిని స్తుతింతును.

యస్యాః కుక్షౌ లీన మఖండం జగదండం
భూయో భూయః ప్రాదు'రభూ దుత్థిత ఏవ
పత్యా సార్ధం తాం రజతాద్రౌ విహరంతీం
గౌరీ మమ్మా మమ్మురుహాక్షీ మహ మీడే॥

ఏ పరదేవియొక్క కుక్షియందు లీనమై అఖండ బ్రహ్మాండము మరల మరల పుట్టుచుండునో; రజతగిరి (కైలాసము) యందు భర్తతో గూడ విహరించు పద్మనేత్ర యగు నా గౌరీదేవిని స్తుతింతును.



యస్యా మోరం ప్రోత మశేషం మణిమాలా
సూత్రే యద్వత్ క్వాపి చరం చాప్యచరంచ
తా మధ్యాత్మ జ్ఞాన పదవ్యా గమనీయాం
గౌరీ మమ్మా మమ్మురుహాక్షీ మహ మీడే॥

దారమునందు మణుల సముదాయమువలె ప్రపంచమంతయు నే పరదేవత యందు ఒక ప్రోత రూపమున (సూత్రమునందు దారమువలె) నుండునో; అధ్యాత్మ జ్ఞాన మార్గమున తెలియదగినదియు పద్మనేత్రయు నగు నా గౌరీదేవిని స్తుతింతును.

నానాకారై శ్శక్తికదంబై ర్భువనాని
వ్యాప్య స్వైరం క్రీడతి యేయం స్వయ మేకా
కల్యాణీం తాం కల్పలతా మానతి భాజాం
గౌరీ మమ్మా మమ్మురుహాక్షీ మహ మీడే॥

ఏ పరదేవత అనేక రూపములైన శక్తి సముదాయములతో లోకముల నెల్ల వ్యాపించి స్వేచ్ఛగా క్రీడించుచుండునో, మంగళ రూపిణియు భక్తులకు కల్పలతయు పద్మనేత్రయు నగు నా గౌరీదేవిని స్తుతింతును.

ఆశాపాశ క్లేశవినాశం విదధానాం
పాదాంభోజ ధ్యానపరాణాం పురుషాణామ్
ఈశా మీశార్ధాంగహరాం తా మభిరామాం
గౌరీ మమ్మా మమ్మురుహాక్షీ మహ మీడే॥

తమ పాదపద్మముల ధ్యానించువారికి ఆశాపాశముల నాశమును క్లేశముల నాశమును చేయు దానియు, పరమేశ్వరియై శంకరుని అర్ధాంగమును హరించినదియు మనోహరయు పద్మనేత్రయునైన ఆ గౌరిని స్తుతింతును.

ప్రాతఃకాలే భావవిశుద్ధః ప్రణిధానా
ద్భక్త్యా నిత్యం జల్పతి గౌరీదశకం యః
వాచాం సిద్ధిం సంపద మగ్ర్యాం శివభక్తిం
తస్యావశ్యం పర్వతపుత్రీ విదధాతి॥

ప్రాతఃకాలమునందు పరిశుద్ధమైన మనస్సు గలవాడై ఏకాగ్రతతో భక్తిపూర్వకముగ గౌరీ దశకస్తోత్రమును పఠించు మానవునకు పార్వతీదేవి వాక్సిద్ధిని, గొప్ప సంపదను శివభక్తిని తప్పక కలుగ జేయును.

శ్రీ శంకరాచార్యకృతమగు గౌరీ దశకము సంపూర్ణము.

కృషితో నాస్తి దుర్భిక్షం జపతో నాస్తి పాతకమ్,
మౌనేన కలహం నాస్తి నాస్తి జాగరతో భయమ్.

తా: కృషి చేసేవానికి కఱవు లేదు, జపము చేసేవానికి పాపము లేదు. మౌనముతో నున్నవానికి కలహము లేదు. మేల్కొని యున్నవానికి భయములేదు.

భక్తుడు పడిపోతూ ఉంటే
భగవంతుడు నాలుగు చేతులూ చాచి రక్షిస్తాడు
—బాబా

All India Magazine is a Monthly published by — Vol. XXVI - No. 3.

SRI AUROBINDO SOCIETY
PONDICHERRY - 605002

ALL INDIA MAGAZINE

Extracts from the writings of Sri Aurobindo published in this booklet are the editor's selection intended to give the reader some basic idea on the subject. These are by no means exhaustive. This compilation, we hope, will inspire the reader to study the complete works of Sri Aurobindo and the Mother.

* A monthly magazine of
SRI AUROBINDO SOCIETY
PONDICHERRY - 605 002
Single copy: Rs. 7.00, Annual: Rs. 60 (in India)
SRI AUROBINDO ASHRAM TRUST,
PONDICHERRY - 605002

* VAK - THE SPIRITUAL BOOK SHOP
Sri Aurobindo Ashram P.O.
Pondicherry - 605 002.
Ph: 34908, Fax:- 34542

భగవద్దృష్టి - దివ్యదృష్టి

యో మాం పశ్యతి సర్వత్ర
సర్వం చ మయి పశ్యతి
తస్యాహం న ప్రణశ్యామి
స చ మే న ప్రణశ్యతి గీత (6-30)

ఏ యోగి నన్ను సర్వత్ర సమస్త జీవులలోను చూస్తాడో, సమస్తమైన జీవుల్ని వస్తువును నా యందు చూస్తాడో ఆ యోగికి నేను సాక్షాత్కరించకుండా వుండను. ఆ యోగి కూడా నా దృష్టిపథం నుండి తొలగడు.

ఆ యోగి ఉత్తమ భక్తుడు. ఆ యోగినులు వ్రజ గోపికలు. పై శ్లోకం వంటిదే శ్రీమద్భాగవతంలో కూడా వుంది.

"సమస్త జీవనా జీవనాలలో తన ఉపాస్య భగవానుని దర్శించేవాడు అలాగే తన ఉపాస్య భగవానులో సమస్త జీవనా జీవకాలను దర్శించేవాడు ఉత్తమ భక్తుడు" అని

ఉత్తమ భక్తుని లక్షణాలెటువంటివో అనుభవ గమ్యమానమైన మనస్సు తెలియజేస్తున్నది రెండవ శ్లోకం. అనురక్తుడైన భక్తుడు తన ప్రియతముడైన శ్రీకృష్ణుడ్ని, ఆయన నామాన్ని కీర్తిస్తూ ద్రవిత చిత్తుడవుతాడు. ఉన్మత్తుని వలె ఉచ్ఛస్వరంతో హాసిస్తాడు. దుఃఖిస్తాడు. కేకలు వేస్తాడు. గానం చేస్తాడు. తన్మయుడై నాట్యం చేస్తాడు. బాహ్య స్మృతిని కోల్పోతాడు.

భగవన్నామాన్ని కీర్తించేటప్పుడు అభిమానపడటం, సిగ్గుపడటం, మూర్ఖ లక్షణమవుతుంది. సర్వసుఖాలను ప్రసాదించే ఆహ్లాదమూ దివ్యమూ అయిన భగవన్నామాన్ని సంకీర్తన చేయడంలో సంకోచించడం భగవంతుడ్ని తిరస్కారం చేయడమే అవుతుంది.

భాగవత వ్యాఖ్యలు శ్రీ వీరరాఘవస్వామి " నదాంభిక

మివపరాక్ వంచయిత్వం "నాను మహా భక్తుడనని బహాయిని చాటుకుని పరులను వంచించటానికి భక్తి పారవశ్యాన్ని చూపడం హేయమని హేయమవుతుందని హెచ్చరించారు. భక్తి పారవశ్యం లోకవంచన కాకూడదు.

భక్తుడు సమస్త స్థావర జంగమాలలో తన ఇష్ట దైవాన్నే దర్శిస్తాడు.

భూమానందాన్ని అనుభవిస్తాడు. వ్రజ గోపికలు బృందావనంలోని తరులతా గుల్మాలను చూచి శ్రీకృష్ణ భావనా భావితలయ్యారు. ఫల భారంతో నేలకు వంగిన వృక్ష శాఖలను చూచి అవి శ్రీకృష్ణునికి ప్రణమిల్లుతున్నాయని భావించారు. పుష్పించిన లతా తరువులు భగవంతుడ్ని పూజిస్తున్నాయని తలపోసారు. చిగురు పెట్టిన చెట్లు పులకిస్తున్నాయనుకున్నారు. ఫల మధు స్రవాలను ఆనంద భాష్పాలుగా ఎంచారు. సమస్త వృక్ష లతలలో శ్రీకృష్ణానుభూతిని పొందారు.

వ్రజ గోపికలు తమ వలెనే బృందావనంలోని తరులతలు కూడా శ్రీకృష్ణను రాగంతో ఆనందించడం చూచి విస్మయం పొందారని తాత్పర్యం.

శ్రీకృష్ణ భక్తుడొక వృద్ధుడు బృందావనం చూడటానికి బయలుదేరి మార్గమధ్యంలో ఒక పట్నంలో వీధిగుండా నడిచి పోతున్నాడట. అతని నామాలు, నున్నని బోడితల చూచిన ఒక దుర్మార్గుడికి ఆ బోడి తల మీద కర్రతో కొట్ట బుద్ధి పుట్టింది కొట్టాడు. ఆ భక్తుడు మూర్ఛనొందిపోయాడు. ఎవరో సజ్జనులు అతన్ని ఆసుపత్రికి చేర్చారు. తలకు కట్టు కట్టారు. కొంత సేపటికి ఆ భక్తునికి స్పృహ కలిగింది. ఆసుపత్రిలోని సేవకుడు వచ్చి వెచ్చని పాలగ్లాసు అతనికి అందిస్తూ "అయ్యా! ఈ పాలు తాగండి" అన్నాడు.

ఆ మాట విని భక్తుడు నవ్వుకుంటూ "నీవు భలే చిత్రమైన వాడవు సుమా! ఆ పూట కర్రతో కొట్టావు. ఇప్పుడు ప్రకట మోదుకు నాకు పాలగ్లాసు

అతనికి అందిస్తున్నావు" అన్నాడు చిన్నదైన నవ్వుతో.

పాపం ఆ సేవకుడు ఆ మాటలు విని "అయ్యో! మిమ్మల్ని కొట్టింది నేను కాదు. ఎవరో మిమ్మల్ని కొట్టాడు. వారు చివ కుట్టి పక పోయారు. ఎవరో మిమ్మల్ని ఆసుపత్రిలో చేర్చారు. నేను ఈ ఆసుపత్రిలో పని చేసే వాణ్ణి. నేను మిమ్మల్ని కొట్టిన వాణ్ణి నేను కాదని మొరపెట్టుకున్నాడు.

అవునవును. నాకు తెలుసు. నీవు చిత్ర విచిత్రమైన వేషాలు వేస్తావు. కర్రతో కొట్టేవాడవు నీవే. పాలు త్రాగమని ఇచ్చేవాడవు నీవే. నీవు ఇతరులను మోసగించగలవు. కానీ నన్ను మాత్రం మోసగించలేవు. నీ మాయలన్నీ నాకు చిన్నతనం నుంచి తెలుసు" అన్నాడా భక్తుడు.

సమతా సంపన్నులైన భక్తులు దుఃఖరాగానికి బహుదూరంగా వుంటారు. వారికి వైరం వుండదు; ప్రతీకార తత్త్వం వుండదు.

ఆ సేవకుడు ఆ భక్తునికి ఎలా తెలియ చెప్పాలో తెలియక సతమతమయ్యాడు. ఉత్తమ భక్తుడు సమస్త జనులలోను ఒకే ఒక తన ప్రభువును దర్శిస్తాడని సారాంశం.

భక్తుడైన వాడెవడూ తనను తాను భక్తుణ్ణని చెప్పుకోడు. అతని స్వభావం, అతని పనులు, ఆచరణ మొదలైనవే అతడు భక్తుడని చెబుతాయి. సత్పురుషుడైన భక్తుని వద్ద కొంచెం సేపు కూర్చున్న వానికి దైవీ గుణం కలిగినంతటి చాలు అతడు మహా భక్తుడని గుర్తించవచ్చు.

సర్వత్రా భగవద్దృష్టియే దివ్యదృష్టి అవుతుంది. అది భగవత్కృపవల్లనే ప్రాప్తిస్తుంది.

- గుణములంటే ఏవి?

* ఇతరులకు అపకారం చేయకపోవడం, ఉపకార బుద్ధి కలిగి ఉండటం, సత్యం చెప్పడం, భగవంతుని విశ్వసించడం ఇవే మంచి గుణములు. ప్రకృతి గుణాలంటే సత్వరజస్తమో గుణాలు.

★ బాధ్యత నిర్వర్తించాలి ★

"నేను అందరిని ఆదుకుంటాను." అని శ్రీకృష్ణపరమాత్మ భగవద్గీతలో అర్జునునికి చెప్పిన మాట భక్తులకు ఎంతో తృప్తి నిస్తుంది. తమకోసం అంటూ ఒకరున్నారనే భావం కలిగితే వారి కోసం ఏ పని చేయటానికైనా వెనుకాడడు మానవుడు. భగవంతుడు ఆదుకుంటాననే మాట ఇచ్చాడు కాబట్టి ఆయన చెప్పిన ధర్మ మార్గంలో మనమంతా నడిచేందుకు సంకల్పించాలని సూచించాడు.

భగవంతుడు అర్జునునికి చెప్పిన మరో విశేషం నీ కర్మలను నువ్వు విధిగా ఆచరించి ఫలితాన్ని నాకు వదిలేయమని. కాబట్టి స్త్రీలు ఒకరూ తమకు అప్పగించిన బాధ్యత నిర్వహణలో ఏమాత్రం విసుగు కోసం చెందక నిర్వహించాలి. భార్య, భర్తలకు కూడా వేరు వేరు బాధ్యతలను సమాజం నిర్దేశించింది. ఇందులో ఒకరి బాధ్యత గొప్పది కానీ, రెండవ వారిది హీనమైనది అని కానీ లేదు.

తమ తమ బాధ్యతలు సక్రమంగా నిర్వహించటం ద్వారా కుటుంబ సభ్యులకు తృప్తి కలిగించాలి.

ఆ బాధ్యత నిర్వహణలో, విసుగు, ప్రదర్శనవలన వారికి దక్కాల్సిన పుణ్యఫలం దక్కదు.

* నిరంతరం భగవద్ధ్యానంలో నిమగ్నుడవుతాడు. భగవన్నామ జపం వల్ల పూర్వ జన్మ పాపవాసనలు పూర్తిగా తొలగి పోతాయి. హృదయ మలినం ప్రక్షాళనమవుతుంది. భగవన్నామం రుచి తెలుస్తుంది. నామ స్వాదం తెలిసిన తరువాత దాన్ని విడిచి పెట్టడం అత్యంత కఠినమవుతుంది. ఆ నామాన్ని ఒక్క క్షణం కూడా విస్మరించడం ~~[illegible]~~ జరగదు. అలా జరిగితే ఆ భక్తుడు మహా వ్యాకులతకు లోనవుతాడు.

సంస్కృత సూక్తి రత్నాకరః

1. పాము నోట్లో ఉన్నా కప్ప ఎదుట ఉన్న పురుగుల కోసం నోరు చాపినట్లు కాలం అనే సర్పం చేత మింగబడుతున్నా జనం అశాశ్వతమైన భోగాలకు పోరుతుంటారు.
2. మానకుండా ప్రయత్నం చేయాలి. ఫలమూ, సిద్ధి లభించినట్లు లభిస్తుంది. పుట్టినది మొదలు దానికి ఆహ్వానాలు; మాపాలు మోక్షం రోజూ రాగులుతూనే ఉంటుంది.
3. దుర్జనుడు మంచిగా ప్రవర్తిస్తున్నాడంటే ఎవరి కొంపో మునిగినట్టే. పెద్దపులి ఉపవాసం చేస్తే తరువాత అది చేసే పారణం మృగాలను చంపడమే.
4. తమకు వృత్తి ఎక్కడ లేకుండా పోతుందోనని భయపడతారు సామాన్యులు. మరణానికి భయపడతారు మధ్యములు, అవమానానికి భయపడతారు ఉత్తములు.
5. ఎవడు దేశ సంచారం చేస్తాడో, పండితులను సేవిస్తాడో, వాని బుద్ధి నీటిపైన నూనె చుక్క వ్యాపించినట్లు వ్యాపిస్తుంది.
6. గొప్పవాళ్ళ గొప్పతనమంతా ఇతరులను ఏమో యాచించినంత తరుగుతుంది. బలిచక్రవర్తిని యాచించటప్పుడు లక్ష్మీపతి అయిన మహావిష్ణువు కూడ పొట్టివాడు కావలసివచ్చింది.

* ప్రార్థనకు ముందు మనస్సులో భావాలను యథేచ్ఛగా రానివ్వాలి. ఒక ఐదు నిమిషాలు అయిన తరువాత ఆ భావాలను జాగ్రత్తగా గమనిస్తే అవి ఆగిపోతాయి. అప్పుడు మనస్సును మనకు కావలసిన విధంగా మలచుకోవచ్చు. దీంతో ప్రార్థన సులభమవుతుంది.

24 February — शनिवार Saturday

ఆచార విధి.

భక్తుల సాయినాథుని బోధల్ని తన నిత్య జీవితములో ఆచరించ గలిగిన వారే నిజమైన భక్తుడు.
సాయి భక్తులు తమ నిత్య జీవితములో ఈ క్రింది విధముగా నడుచుకోవలెను.

1. అందరితోను స్వచ్ఛమైన ప్రేమతో నిష్కపటంగా ప్రవర్తించాలి.
2. రోగులకు దుఃఖితులకు, అనాథులకు ప్రతిఫలము ఆశించని ప్రేమతో సేవ చేయాలి
3. చికాకు కోపము దగ్గరకు రానీయకుండా ఎప్పుడూ ప్రసన్న వదనములతో తన చుట్టూ ప్రశాంత వాతావరణమును వ్యాపింప చేయాలి.
4. అనవసరమైన లౌకిక ప్రసంగాలలో పాల్గొంటూ అమూల్యమైన కాలమును వృథా చేయక ఎల్లప్పుడూ ఓం సాయి జయసాయి జయసాయి అను సాయి నామమును పఠించుచూ ఎవ్వరికి వారు తమ తమ జన్మలను పునీతము చేసుకోవాలి.
5. సాయి సంబంధమై మనం పొందుతున్న ఆనందాన్ని ఇతరులకు కూడా పంచేందుకు సాయి ప్రేమను వివరించి సత్సంగానికి తీసికొని వస్తుండాలి.

25 रवि - Sun

6. సాయి భక్తులు అందరూ ఒకే కుటుంబానికి చెందిన వారుగా గ్రహించి సోదర ప్రేమతో ఆదరించాలి.
7. అహంకార, మమకారాల్ని క్రమ క్రమంగా త్యజించుకొంటూ జరిగే వాటినన్నిటిని సాక్షీభూతంగా చూస్తూ నిర్లిప్తంగా ఉండాలి.
8. మనకెవరైన అపకారము చేసినప్పుడు, తిరిగి అపకారము చేయక క్షమా హృదయముతోను, సాయి ప్రార్థనతోను, వారిని సరిదిద్దటానికి ప్రయత్నించు. అప్పటికీ వారు మారక పోతే అటువంటి వారికి దూరంగా ఉండాలి.
9. మనకు ఏది లభించినా మన దగ్గరు నుండి ఏది పోయినా, అంతా బాబా సంకల్ప ప్రకారమే జరుగుతుంది గనుక అన్నింటిని బాబా ప్రసాదంగా స్వీకరించాలి.

26 February — सोमवार Monday

10. ఏది రానీ, ఏది పోనీ, శ్రద్ధా సహనాలతో అచంచలంగా బాబాను సేవించుచూ అన్ని భారములు బాబా మీదే వేసి, ఆనందముగా జీవించాలి. అదే శ్రద్ధ నీకు పరీక్ష.

— సర్వే జనాః సుఖినో భవంతు.

* శ్రీ సాయి ఆనాడు భక్తులకు చెప్పిన మాటల్ని మననం చేసుకుందాము:

1. హిందువుల దైవమైన శ్రీరాముడూ, మహమ్మదీయుల దైవమైన రహీము ఒక్కరే వారికి తేడా ఏమీ లేదు
2. వివాదాలకు దిగవద్దు. ఉభయ మతాల వారూ ఐక్యముగా ఉండండి.
3. యోగమూ, ఆసనమూ, తపస్సు, జ్ఞానమూ అనేవే మోక్షానికి మార్గాలు.
4. మోక్షాన్ని సంపాదించని వారి జీవితం నిరర్థకం
5. అపకారం చేసిన వారికి ఉపకారం తప్ప అపకారం చెయ్యవద్దు
6. దృఢమైన విశ్వాసమూ, సహనమూ అనేవి రెండే శిష్యుని వద్దనుండి గురువు కోరే దక్షిణ.

శ్రీ సాయి ఏకాదశ సూత్రాలు

సిరిడీ ప్రవేశమ్మే చింతా ప్రణాశమ్మే
ద్వారకామాయి దోష సారథోయి
అప్రమత్తుడను దేహాంతరము నేను
నిత రక్షణా సంయోనిధి నా సమాధి
పలుకు సమాధి లోపలనుండి నా మేను
సర్వకాలము లేచే నిర్వహించు
శరణాగత త్రాణ నిరత వ్రతము నాది
నను జూచు నరు నందే నాదు చూపు

మోస్తుండే మీ బరువు నేనే మోయుచుండ
నడుగుడే! యాప్తులను విడ్డు నా క్షేమంబె
వినుడు మతి యొందు: నా భక్త జనుని యింట
లేమియును నట్టి దానికే లేమి కలుగు

ఇవి భక్తులకు అభయ ప్రదానం చేసిన శ్రీ సాయి ప్రతిజ్ఞలు:

① షిరిడీలో ప్రవేశించగానే చింతలన్నీ తీరిపోతాయి
② ద్వారకామాయి (బాబా నివసించిన మసీదు) కామధేనువు ఇక్కడ వారి కోరికలన్నీ ఫలిస్తాయి.
③ నా భౌతిక శరీరాన్ని వదలిపెట్టిన తరువాత నేను ఎప్పుడూ మేలుకునే ఉంటాను. నా భక్తుల రక్షణ విషయంలో ఎప్పుడూ సర్వ సన్నద్ధుణ్ణై ఉంటాను.
4. నా సమాధి నుంచి భక్తులకు రక్షణ లభిస్తూ ఉంటుంది.
5. సమాధిలో నుంచి నా శరీరం మాట్లాడుతుంది.
6. అలాగే సమాధిలో ఉండే నేను అన్ని కార్యాలు నిర్వహిస్తాను.
7. శరణు వేడిన వారిని రక్షించడం నా వ్రతం.
8. నన్ను చూచిన వారి యందే నా చూపు నిలుస్తుంది.
9. మీ బరువులన్నీ నా యందే వెయ్యండి. నేను మోస్తూ వుంటాను.
10. మీకు కావలసిందేదైనా నన్నడగండి! ఆక్షణం లోనే నేను ఇస్తాను.
11. నా భక్తుడి ఇంట్లో లేని దేది ~~[illegible]~~. ఉండదు.

ఆత్మ తత్త్వ ప్రకాశం

పై వన్నీ అభయ ప్రదానాలు కాగా, తనను గురించి ఇలా ప్రకటించుకొన్నారు శ్రీ సాయి
1. భగవంతుడు నా యజమాని. ఆయన ఆజ్ఞ ప్రకారం నేను నడుచుకొంటాను.
2. నా తండ్రి బ్రహ్మ పదార్థం. నా తల్లి మాయ ఆ ఇద్దరి కలయిక వల్ల నేను జన్మించాను.

3. దైవమంటే నేనే. నేను సిరిడీలోనూ ఉంటాను. అన్ని చోట్లా ఉంటాను.
4. సమస్తమూ నాదే. సమస్తమూ ఇచ్చేవాణ్ణి నేనే.
5. ఈ ప్రపంచమంతా నాలోనే ఉన్నది.
6. నీ కంటికి కనిపించేదంతా నేనే. సాయి సిరిడీలో మాత్రమే ఉన్నాడనుకునే వాళ్ళు నన్ను చూడనట్లే.
7. నా దృష్టిలో అందరూ సమానులే.
8. నా ఆజ్ఞ లేకుండా ఆకైనా కదలదు.
9. నాకు ఎవరి మీదను కోపం ఉండదు. బిడ్డల మీద తల్లికి కోపం ఉంటుందా? తనలోకి కలపటానికి వచ్చే నదీ జలాన్ని సముద్రం వెనక్కు తరిమేస్తుందా?
10. తల్లికి తగిన బిడ్డలై ఉండండి. మీ కోశాగారం పూర్తిగా నింపుకోండి.
11. ఏదో కావాలని కోరవద్దు. అన్ని కోరికలు విడిచి పెట్టండి. అన్నింటా ఉన్న దైవం మీదనే భారం వెయ్యండి: ఆయనే మిమ్మల్ని మీరు చేరవలసిన చోటికి చేరుస్తాడు.
12. నిరాకారమైన ఆనందంగా గానీ, కరచరణాదులు గలిగిన రూపంగా గాని నన్ను ధ్యానించవచ్చును. ఇలా ధ్యానించగా ధ్యానించగా మనోవృత్తులన్నీ నశిస్తాయి. నా యందే నీ మనస్సు లగ్నమవుతుంది. ధ్యానమూ, ధ్యానించేవాడూ, ధ్యానించబడేవాడూ అనే త్రయమూ చైతన్యంలో ఏకమవుతాయి. అప్పుడు ధ్యానించేవాడికీ బ్రహ్మ పదార్థానికీ భేదం ఉండదు.
13. నీ గురువునే సర్వదా ఆశ్రయించి వుండు: ఇతర గురువులు ఎంత గొప్పవారైనా నీ గురువు ఎంత తక్కువ వాడైనా కానీ: నీ గురువుకే నమ్మిక.
14. పరుల్ని నిందించేవారు వారి పాపాల్ని తాము భరించవలసిన వారవుతారు. దూషణ భూషణాల్ని రెంటినీ స్థైర్యంగా సహించగలవాడు నాకు ఆనందం కలిగిస్తాడు. నన్నెవరైనా నిందించినా, మన్ను

వారితో వాదానికి దిగవద్దు. ఒకటి రెండు
మాటల్లో చెప్పదగిన జవాబు చెప్పగలిగితే
చెప్పు. లేదా అక్కడి నుంచి దూరంగా పో!
అంతేకాని దెబ్బకు దెబ్బ తియ్యవద్దు.
ఎవరి కర్మ ఫలం వారే అనుభవిస్తారు. నువ్వు
పరనింద చేస్తే పాపం పొందుతావు. అది మూట
గట్టుకొనడమెందుకు? ప్రపంచం లక్షలకొద్దులయినా
నీ ధర్మం నుంచి చలించకు అదే ఆనందానికి మార్గం.

15. బ్రహ్మమయమైన ప్రపంచంలో సంకుచిత దృష్టితో
వ్యక్తికీ వ్యక్తికీ మధ్య అడ్డుగోడలు కట్టుకొనడం
అవివేకం. ఆ గోడల్ని కూల్చి వెయ్యడం మీ కర్తవ్యం.
ఒకరి కొకరు శత్రువులు కారు, అజ్ఞానం మాత్రమే
శత్రువు.

16. ఋణానుబంధం ఉన్న ప్రాణులు ఒకరికొకరు
చేరువవుతారు. అలా నీ వద్దకు వచ్చిన వారికి
నువ్వు చేయగలిగినంత ఉపకారం చేయ్యి:
తిరస్కరించి పంపకు: నువ్వు చేసిన పరోపకారా
నికి దేవుడు సంతోషిస్తాడు.

17. ఎవరయినా ఏదైనా నిన్ను యాచిస్తే వారి కోరిక
తీర్చు నీకు ఆ శక్తి లేకపోతే ఇంకొకరి చేత
ఇప్పించు! అంతే కాని 'లేదు' అనవద్దు.
ఇవ్వటం కాని ఇప్పించటం కాని సాధ్యపడకపోతే
ఆ మాటే మర్యాదగా చెప్పాలి గాని వారి మీద
విసుక్కోగూడదు. 'అయ్యా నాకు ఇవ్వాలనిపించ
టం లేదు' అని చెప్పవచ్చుగాని అబద్ధం చెప్పరాదు.

18. సోమరితనం విడిచిపెట్టు దైవనామస్మరణ చెయ్యి:
సద్గ్రంథ పఠనం చెయ్యి ఇతరులతో పేచీలు
పంతాలూ పెట్టుకోబాకు. నిన్ను దేవుడు రక్షిస్తా
డని మరిచిపోకు.

19. శివుని ఆజ్ఞ లేనిదే చీమ అయినా కుట్టదనే
ఆర్యోక్తి విశ్వసించు. నీ వద్దకు వచ్చిన జంతు
వుల్నయినా చంపవకు: ఈశ్వరాజ్ఞ వల్ల నీకు
మరణం సంభవించి నట్టయితే అప్పుడు నువ్వేలాగు

మరణించక తప్పదు.

20. కామం, క్రోధం, లోభం, మోహం, మదం,
మాత్సర్యం అనే ఆరుగురు అంతశ్శత్రు
వుల్లో చివరి శత్రువును జయించటం
చాలా సులభం. అయినా చాలా మంది
యీ మాత్రం గూడా చెయ్యలేక పోతున్నారు.
మనకు గిట్టని వాడికి ఏదో నిధి దొరికితే
మనం అసూయ పడటం దేనికి? అందువల్ల మనకు
కలిసి వచ్చేదేముంది? అలాగే వాడికేదో ఆపదవస్తే
మనం ఆనందించటం మెందుకు? అందువల్ల నీకు
ఒరిగిందేమిటి:

21. ఎవరికే సముచిత మైన ప్రతిఫలం ఇవ్వకుండా
వారి చేత సేవ చేయించు కోవద్దు: కూలికి తగినంతా
ఇచ్చి తీరాలి.

22. సత్యం, విశ్వాసం, సహనం అనేవి కలవాడితో
ఎప్పుడూ నేను కలిసే ఉంటాను.

23. తన అహంకారాన్ని విడిచి నా పాదాల ముందు
అర్పించిన వాడికి నేనెంతో సాయం చేస్తాను.

24. నా కథలూ, ప్రబోధాలూ విన్న నా భక్తులకు
భక్తి విశ్వాసాలు కుదురు కొంటాయి. వారికి
ఆత్మ సాక్షాత్కారమూ, బ్రహ్మానందమూ సిద్ధిస్తాయి.

25. నీకు తోచిందే మంచి దనుకోవద్దు. ఇతరుల
అభిప్రాయాలు గూడా విను. ఏ విషయం గురించి
అయినా తర్క వితర్కాలు తగవు.

26. నా నామం ప్రేమతో ఉచ్ఛరించే వారి కోర్కె
లన్నీ నెరవేరుస్తాను.

27. నన్ను శరణు వేడి, భక్తి విశ్వాసాలతో పూజిస్తూ,
నన్నే స్మరిస్తూ నా ఆకారం మనసులో నిలుపుకొన్న
వారిని సర్వ బంధ విముక్తుల్ని చెయ్యటం నా
ముఖ్య లక్షణం.

28. ప్రాపంచిక విషయాలు మరచి నా నామమే
జపిస్తూ, నన్నే పూజిస్తూ, నా కథల్నే నా లీల
లన్నే మననం చేస్తూ ఎప్పుడూ నన్ను స్మృతిలో

ఉంచుకునే వారిని మరణం నుంచి లాగి
వేస్తాను.
29. నా కథలు వినేవారు సర్వరోగ విముక్తులవుతారు.
30. 'సాయి సాయి' అనే నామాన్ని జ్ఞప్తిలో ఉంచుకొ
న్నంత మాత్రాన చెడుమాటలు పలకటం వల్ల
నూ కలిగిన పాపాలు నశిస్తాయి.
31. నన్ను సేవించే భక్తుడి భోజన పాత్రలు ఎప్పుడూ
నిండుగానే ఉంటాయి.
32. నేను ఎక్కడ ఉన్నా, ఏం చేసినా అవన్నీ నాకు
తెలుస్తూనే ఉంటాయని మరచిపోకండి. నేనే
అందరి హృదయాలా పాలిస్తూ ఉంటాను.
33. ఈ ప్రపంచ నాటకం నడిపించే సూత్రధారిని
నేనే. జగన్మాతను నేనే? సృష్టి స్థితి లయ
కారకుణ్ణి నేనే.
34. తమ దృష్టి నావైపు తిప్పిన వారికి ఎలాంటి
హాని కలుగదు. నన్ను మరచిన వారిని మాయ
శిక్షిస్తుంది.
35. ఠాకూర్‌నాథ్ ఆకోల్ పట్టణమూ, విఠల్‌నాథ్ పండరీ
పురమూ, శ్రీకృష్ణ పరమాత్మ ద్వారకా సిరిడీలోనే
ఉన్నాయి.
36. ప్రపంచములో కీర్తి ప్రతిష్ఠలు సంపాదించటం
మాని భగవత్కటాక్షం పొందటానికి ప్రయ
త్నించు.
37. మనస్సు చంచలంగా ఉంటే దానికి ఏకాగ్రత లేనట్లే!
38. నా భక్తుల కష్టాలన్నీ నావిగానే భావిస్తాను.
39. మొదట ఆకలిగొన్న జీవికి భోజనం పెట్టి తర్వాతనే
నువ్వు భుజించు.
40. పిల్లులూ, పందులూ, ఈగ, ఆవులూ మొదలయిన
వన్నీ నా అంశాలే. నేనే ఆయా రూపాలలో
తిరుగుతున్నాను. సమస్త జీవకోటిలో నన్ను
చూడగలవారే నా ప్రియభక్తులు.

41. నా నివాస స్థలం మీ హృదయంలోనే
ఉన్నది. నేను మీ శరీరంలోనే ఉన్నాను
42. బ్రహ్మజ్ఞానం సంపాదించటం సులభమైన
పనికాదు. పేరాస గలవారికి అది యెప్పటికీ
దుర్లభమే. పంచప్రాణాలూ, పంచేంద్రియాలూ,
మనస్సూ, బుద్ధీ, అహంకారమూ సమర్పించిన
వారికే బ్రహ్మసాక్షాత్కారం లభిస్తుంది.
43. నా ఖజానా నిండుగా వున్నది. ఎవరికేది కావల
సినా ఇవ్వగలను. కాని దానికి పుచ్చుకునే
యోగ్యత ఉందో లేదో పరీక్షిస్తాన్నేను.
ఆ పరీక్షలో నెగ్గిన వాడి కోరిక ఫలిస్తుంది.
44. సద్గురువు శిష్యుడి నుంచి కోరే దక్షిణ రెండు
కాసులు మాత్రమే అవి యేమంటే ఒకటి
దృఢ విశ్వాసం. రెండు ఓర్పు.
45. ప్రపంచ మనే సాగరాన్ని ఓపిక అనే నావ దాటిస్తుంది.
46. గురువును త్రిమూర్తుల అవతారంగా ఎంచుకునే
వారే ధన్యులు.
47. మంత్రంగానీ ఉపదేశంగానీ ఎవ్వరి వద్దనుంచీ
పొందవద్దు.
48. తల్లి తాబేలు తన పిల్లల్ని దృష్టి చేత మాత్రమే
కాపాడుతున్నట్లు గురువులు శిష్యుల్ని దృష్టి
చేతనే రక్షిస్తారు.
49. నా వయస్సు లక్షల సంవత్సరాలు.
50. నా మాటలను నేనెప్పుడూ పొల్లుపోనివ్వను.
51. మసీదుకు వచ్చిన వారు ఈ జన్మంలో ఎన్నడూ
ఏ వ్యాధి చేతనూ బాధపడరు.
52. ఇది మసీదు కాదు ద్వారావతి.
53. మన కష్ట సుఖాలకు మన కర్మమే కారణం.
గత జన్మ పాపం అనుభవిస్తే కాని పోదు.
54. అల్లా ఒక్కడే [illegible] వాడు.
55. దానం చెయ్యటం ముందు పంటకు విత్తనం
నాటటం వంటిది. ముందు జన్మ లోపం లేకుండా
బతకాలనుకుంటే ఈ జన్మంలో దానం చెయ్యాలి

దక్షిణ ఇస్తుంటే వైరాగ్యం పెరుగు
తుంటుంది. దాని వల్ల భక్తి జ్ఞానాలు
కలుగుతాయి. ఒక రూపాయికి పది
రూపాయలు పుచ్చుకోవచ్చు.

56. ప్రాణుల శరీరాలు వేరు కావచ్చును. కాని
అందరి ఆకలి ఒకటే.

57. ఎవరు ఆకలితో ఉన్నవారికి అన్నం పెడతారో
వారు నాకు అన్నం పెట్టినట్లే.

58. ఏ పని చేసినా సమగ్రంగా చెయ్యి, అరకొరగా
చెయ్యవద్దు.

59. పండుగలకూ, పబ్బాలకూ, ఆర్భాటాలకూ
అప్పు చెయ్యవద్దు.

60. కామాన్ని జయించని వాడు దైవాన్ని చూడలేడు.

61. శాస్త్రాలు అబద్ధం చెప్పవు. మనమే వాటిని
అపార్థం చేసుకుంటున్నాము.

62. గురువు నువ్వెంత దక్షిణ ఇస్తావని రాడు.
నువ్వే నీ ముక్తి కోసం గురువుని వెతుకో
పూచిక పుల్లనైనా గురువుగా నమ్ముకొని
తరించవచ్చును.

63. తిండిపోతు ధర్మపరుడు కాలేడు. స్వల్పంగా
భుజించు. జిహ్వ చాపల్యానికి లొంగకు.

— వీటిని మననం చేసుకుంటూ ఎదురయ్యే
విఘ్న పరంపరలను నెట్టివేసుకుంటూ
ముక్తి పథాన సాగిపోవటమే మన పని.

"భూమి విత్తనాలను ధరిస్తున్నది. మేఘాలు
వర్షం కురిపిస్తున్నాయి. సూర్యుడు తన కిరణాల
చేత విత్తనాల నుంచి మొక్కలు మొలిపిస్తున్నాడు.
అయితే ఈ ముగ్గురికీ పంట మీద ఆశ లేదు.
అలాగే మనుష్యులు నిష్కాములై లోకహితమైన
కార్యాలు చెయ్యాలి.

అందంగా ఉన్నది అందంగా లేనిది అయిన ప్రతి
రూపంలోనూ దైవమే గోచరిస్తున్నాడని ఆ వారిని

స్మరిస్తూ జీవించటమే మానవులకు
శుభకరం; పాపహరం: మోక్షదాయకం
కూడా;

మౌనజాలి వారు నీ మనస్సు
లోనే ఉన్నది మరెక్కడా లేదు. వాక్కు
శుద్ధాత్మ పవిత్రుడివి కావాలి నువ్వు. అప్పుడు
నీ శరీరం దేవాలయమే సద్గురు దర్శనం
చెయ్యని మనుష్య జన్మం దేనికి, పిడుక
లేరుకొనటానికా? నీ జీవిత శకటం పగ్గాలు
గురువు చేతికి అప్పగించే వరకే నువ్వు
కష్టపడాలి. ఆతడు ఏమన్నటు నీకు ఏ
చింతా ఉండదు."

* మహాపురుషులను గుర్తించాలి *

భగవంతుని శక్తిని గురించి మాట్లాడటం,
గుర్తించక, తిరస్కరించటం అనేది వారి వారి మానసిక
పరిపక్వత మీద ఆధారపడి వుంటుంది. తనని
నమ్మని వారిని నమ్మించటం కోసం భగవంతుడు
తన విశ్వరూపాన్ని వారి ముందు ప్రత్యక్షంగా
ప్రదర్శించడం జరగదు. ఇది భగవంతుని చే
కాదు. ఆయన తత్వాన్ని మన మధ్య ప్రచారం
చేసే మహాపురుషులకు వర్తిస్తుంది.

శంకరాచార్య, రామానుజాచార్యుల వంటి
కాని 'ఏ వేదాంత బోధకుడు తన గొప్పతనాన్ని
టముకు వేసే ప్రయత్నం చేయలేదు.
వారిలోని విజ్ఞానాన్ని, వారు వెలిబుచ్చిన
కొత్త మార్గాన్ని ఇతరులు గమనించి వారిని
మహాత్ములుగా పూజించారు. అదే విధంగా
భగవత్ బోధన చేస్తున్నవారు నేటి సమాజంలో
కూడా వున్నారు. వారిని గుర్తించి ఆదరించాల్సిన
బాధ్యత సమాజానిది. మనం గుర్తించనంత మాత్రాన
నిజానికి వారికి పోయేదేం లేదు. వారి బోధనలు వినలేక
పోవటం ద్వారా మనమే దురదృష్టవంతులుగా మిగిలిపోతాం.

5.10.93.

అభ్యాసం - వైరాగ్యం

మనసును నిగ్రహించడం అలవికాదనుటలో సందేహం లేదు. అయితే అభ్యాసం చేత ఇతర విషయ విరక్తి చేత మనసును నిగ్రహింప వచ్చును. ప్రతికూలమైన వాయువును నిగ్రహించడం ఎంత దుష్కరమో, చంచలమైన మనసును నిగ్రహించడం అంత కఠినము. మనసును నిగ్రహించడం కఠినమనది నిస్సందిగ్ధమైన విషయం. అందుకు ఉపాయం చెబుతున్నాడు భగవానుడు. కుంతీదేవి మహా సంయమనశీల. భగవంతుడ్ని విపత్తులనే వరంగా కోరుకున్న విరక్తురాలామె. "విపత్తులు ఎల్లప్పుడు కలుగుతుంటే ఎల్లవేళల శ్రీ కృష్ణా! నీవు గుర్తుకు వస్తావు. కాబట్టి నాకు విపత్తుల నిమ్ము." అని కోరుకున్న ధృఢ నిశ్చయురాలామె. విపత్తులు ఎల్లప్పుడూ అలాంటి సహనశీలను ఇబ్బందించిన వాడవు నీవు. (అర్జునుడు)

మనసును మాటిమాటికి ధ్యేయం వైపుకు మరల్చడమే అభ్యాసం. శ్రేయస్సు పట్ల మహోత్కృష్ట బుద్ధి వుంటేనే కాని అభ్యాసం కొనసాగదు. మనసును నిగ్రహించ లేకపోవడానికి ప్రధాన కారణం అభ్యాసలోపం లేకపోవడమే. అత్యంత నిత్య తత్త్వాన్ని, జ్ఞాన తత్త్వాన్ని, ఆనంద తత్త్వాన్ని, ఏకైక సత్య తత్త్వాన్ని, అమల తత్త్వాన్ని గ్రహించలేకపోవడమే. అన్నిటికి ప్రభువు పరమాత్మ అయిన శ్రీ కృష్ణ భగవానుడు. అలాంటి ఆయనను కలుగు ఆసక్తి చేత శ్రీకృష్ణుడు తప్ప ఇతరనన్నిటిన్ని దోషాకారాలుగా తెలుసుకోవడం చేత తత్ఫలితంగా ఏర్పడిన విరక్తి చేత మనసును నిగ్రహింపవచ్చును. భోగాల పట్ల వైరాగ్యం లేకుండా యథార్థమైన ప్రేమ భక్తి వికసితం కాదు. మహా భాగుల విషయసుఖాలు అహంకారం, దర్పము, గర్వం ఉన్నంత వరకు ప్రేమ భక్తి బీజం నాటుకోదు. మనస్సు వైరాగ్యం వల్ల పరిశుద్ధమవుతుంది. పరిశుద్ధమైన మనస్సులో నాటుకున్న ప్రేమ భక్తి బీజం అంకురించి క్రమంగా పల్లవిల్లి ఫలించే దశలకు పొందుతుంది.

ఆశ, తృష్ణ, మోహం, దంభం, దురభిమానం, ఈ దుర్గుణాలన్నీ మలినమైన మనస్సులోనే అంకురిస్తాయి. అభివృద్ధి చెందుతాయి. వీటిని తుదముట్టించడానికి అజ్ఞానలోకంలో చేస్తే భగవన్నామజపం తప్ప వేరే ఉపాయం లేదు. భగవన్నామజపం వల్ల అంతఃకరణ పరిశుద్ధమవుతుంది. పరిశుద్ధమైన అంతఃకరణాలో ఏ కపటానిక్కూ దుర్గుణాలు పాటుకు ఇంకెక్కడ అవకాశం ఉండదు. ఏ కపటానికైనా దోషాలు అజ్ఞానం వల్ల ఏర్పడినవి. వాటిని అజ్ఞాన కార్యాలన వచ్చును. భగవన్నామజపం వల్ల అజ్ఞానం తొలగిపోయి విజ్ఞాన కాంతులు ప్రసరిస్తాయి. సంసారంలో ఆసక్తి పెరిగే కొద్దీ ఆశలు పెరుగుతాయి. తృష్ణ వృద్ధి అవుతుంది. ఆసక్తిని నివారించడానికి ఇంద్రియ సుఖాల పట్ల విరక్తి ముఖ్యమవుతుంది. శ్రీకృష్ణ భగవానుని పట్ల దృఢతరమైన అనురాగం కలిగినప్పుడే వైరాగ్యం కలుగుతుంది. కాబట్టి వైరాగ్యానికి కాని, భగవదనురాగ సంపాదనకు కాని భగవన్నామజపమే శరణ్యం.

భగవన్నామజపం వల్ల, మూడు కార్యాలు ఏకకాలంలో సమకూరుతాయని శ్రీమద్భాగవతం ఒక శాస్త్రంగా ఆదేశిస్తుంది. ① భగవంతుని పట్ల ప్రేమ భక్తి అధికమవుతుంది. ② విషయాసక్తి క్షీణించి వైరాగ్యం కలుగుతుంది. ③ భగవత్తత్త్వానికి చెందిన జ్ఞానం సంప్రాప్తమవుతుంది. ఇందులో ఆశ్చర్యపడవలసినదేమీ లేదు. ఒక వ్యక్తి ఎవరినైనా ప్రేమిస్తే అతనికి ఇతరాసక్తి నశించడం ప్రేమాస్పదుని యందు అనురాగం వృద్ధి కావడం లోకంలో వున్నదే. ప్రేమానురాగాలు వృద్ధి అయ్యేకొద్దీ ప్రేమాస్పదుని అంతరంగ రహస్యాలు కూడా సుపరిచితమవుతాయి. జ్ఞాన వైరాగ్య ప్రేమలు మూడు ఒకదానితో పాటు మరొకటి వృద్ధి పొందుతాయి. భోజనం చేస్తున్నప్పుడు ఒక్కొక్క అన్నం ముద్దలో ఆకలి తీరడం, తృప్తి చెందడం, పుష్టి పొందడం జరుగుతుంది. ఇదే విధంగా భగవన్నామజపం వల్ల ఇతర విషయాలపట్ల వైరాగ్యం, భగవత్స్వరూప జ్ఞానం, భగవంతుని పట్ల అనన్యప్రేమ

March

10

शनिवार Saturday

కలుగుతుంది. ఇంద్రియ సంయమనానికి
అమోఘమైన ఉపాయం భగవంతుని
లీలా కథన శ్రవణం, సద్గ్రంథ పఠనం,
నిరంతర భగవచ్చింతనం, వైరాగ్యం
పొందడానికి సుగమమైన మార్గం కూడా ఇదే //

— మృగము మానవుడగుటకు ఎన్నియో జన్మలు పట్టియుం
డెను మానవుడు మాధవుడుగ మారుటకు అంత కాలము
పట్టదు.
— సనాతన ధర్మ స్వరూపుడు శ్రీకృష్ణుడు
— సనాతన ధర్మమనగా మానవునికి సహజమైన ధర్మమని అర్థం
— "కృష్ణో ధర్మః సనాతనః" సనాతన ధర్మాన్ని పునరుద్ధరించడానికి
ఆవిర్భవించినవాడు శ్రీకృష్ణ భగవానుడు.
ఆయన ఉపదేశించిన గీత సనాతన ధర్మమే.
సనాతనుడు కృష్ణుడు.
— సత్యం, తపస్సు, జ్ఞానం, అహింసాసుత్వం, విద్వాంసులను సేవించడం, ఉత్తమ శీలం — ఈ గుణాలున్నవాడే విద్వాంసుడు.
— మూర్ఖుని లక్షణాలు ఇవి:- గర్వం, పరుషమైన పలుకు,
అవివేకం, పెద్దగా వాదించడం, చేయదగిందేది, చేయదగనిదేది
అనే పరిజ్ఞానం లేకపోవడం.

11 — రహస్యాన్ని బట్టబయలు చెయ్యడం, యాచించడం,
रवि-Sun
కఠినంగా మాట్లాడటం, గడియకొక విధంగా బుద్ధి
మారడం, కోపస్వభావం, అబద్ధాలాడడం, జూదానికి
బద్ధపడటం — ఈ లక్షణాలన్ని ఒకరితో స్నేహం నిలుపుకొనదలచే
వాడికి తగనివి.

1990

March

12

सोमवार Monday

సత్సంగం — శబరీ త్యాగం

సమస్త దుఃఖాలకు కారణమైనది
"ఆసక్తి" పదార్థాలలో ఈ ఆసక్తి చేరి
మనసును తొలుస్తుంటుంది.
సాధారణంగా మనసుకున్న చంచలత్వం ఆసక్తి
అంతటి అపకారి కాదు. కాని, లోకులు మనసే చంచల
మైనది — అదే చెడుపు చేస్తుంది అంటారు. నిజానికి
చెడుపు చేస్తున్నది మనసు కాదు. మనసులోని 'ఆసక్తే' చెడుపు
చేస్తున్నది. అలాగే స్త్రీ సాంగత్యం తప్పు అంటారు. అయితే
స్త్రీ లేందుకున్నట్లు? స్త్రీ సాంగత్యం వ్యసనంగా మారుతుం
దేమో అని తప్పు అన్నారు. కాని, స్త్రీ లోకాన్ని ఎవరు
నిరసించలేరు — ద్వేషించలేరు.
మన మనసులోని ఆసక్తిని మరచిపోయి, మనసు
చంచలమైనది — అన్ని దోషాలకు అదే కారణమైనది అన్ని
తిట్టిపోస్తాము. నిజానికి మనుష్యుణ్ణి బలహీన పరిచేది,
నిర్బంధించేది ఆసక్తే కాని మనసు కాదు.
మనశ్చాంచల్యం ఆసక్తి అంతటి బంధకారణం కాదు.
మనం నిద్రించినప్పుడు మనశ్చాంచల్యం మాయమైపో
తుంది. ఆసక్తి అసలు నిద్రపోదు. సరికదా మనల్ని
నిద్రపోనివ్వదు. సమస్త వ్యవహారాలలోను మనుష్యుణ్ణి
బాధించేది, తలవంచుకునేటట్లు చేసేది ఆసక్తి
ఒక్కటే. అది నశించిపోతే ఏ వ్యవహారమైనా
సుగమమవుతుంది. ఎంతటి జటిల సమస్య అయినా
సరళంగా పరిష్కారమవుతుంది. వ్యవహారంలోనే
కాక, పరమార్థంలో కూడా ఉన్నతి చేకూరుతుంది.
అయితే ఈ ఆసక్తి నశించే ఉపాయమేమిటి?
అంటే ఎవరు చెప్పగలరు? ఎవరో చెప్పినది ఎలా
విశ్వసించగలం? ఒకానొక వ్యక్తి తన అనుభవంలో
చెప్పినది అందరికీ ఎలా వర్తిస్తుంది. కనుక ఈ సర్వ
జగత్తుకు కారణమైన భగవానుడే ఈ విషయం తెలుప
వలసి వచ్చింది.
ఇంద్రియస్యేంద్రియస్యార్థే రాగద్వేషౌ వ్యవస్థితౌ
తయోర్న వశమాగచ్ఛేత్ తౌహ్యస్య పరిపంథినౌ

1990

జ్ఞానేంద్రియాలకు, కర్మేంద్రియాలకు సంబంధించిన విషయాలలో అనుభవించాలనే ఆసక్తి వుంటుంది. ఆ ఆసక్తికి అడ్డు తగిలితే ద్వేషం వస్తుంది. క్రోధం కలుగుతుంది. కాబట్టి రాగద్వేషాలకు వశపడకూడదు. ఈ రాగద్వేషాలే ఆత్మజ్ఞానికి శత్రువులవుతాయి.

ఈ ఆసక్తి ఎక్కడెక్కడ నివసిస్తుంది? అది బుద్ధిలో, మనసులో, ఇంద్రియాలలో పదార్థాలలో ప్రవేశించి మనుష్యుణ్ణి పతనావస్థకు తెస్తుంది.

ఆసక్తి బారినుండి తప్పుకోవడానికి ఒకే ఒక చమత్కారమైన ఉపాయముంది. అదేమిటంటే, ఆసక్తి ఉన్నచోట భగవత్ప్రేమను ప్రవేశపెట్టటమే. అప్పుడు అన్ని రకాల ఆసక్తులు అడుగంటిపోతాయి.

భగవత్ప్రేమకు అపారమైన మహిమ ఉన్నది. జ్ఞానం కంటే మోక్షం కంటే భగవత్ప్రేమ మహామహోన్నతమైనది. దానిని మించిన తత్త్వం మరొకటి లేదు. భగవత్ప్రేమ కలిస్తే సాంసారిక వ్యవహారాలన్నీ చక్కబడతాయి.

శ్రీమద్భాగవత పఠనం భక్తిని మాత్రమే కాదు, సంసారం పట్ల విరక్తిని కూడా కలిగిస్తుంది. భాగవత రసం లోపలికి ప్రవేశించి సాంసారాసక్తిని బయటికి తరుముతుంది. ఆసక్తి తొలగిపోగానే మనసుకు హాయి కలుగుతుంది. పరిశుద్ధమవుతుంది. దానికి గల చాంచల్యం కూడా తొలగిపోతుంది. ఆసక్తి నశించడానికి కేవలం భాగవతాది సద్గ్రంథ పఠనం, సత్సాంగత్యం ఎంతో అవసరమైనవి. సత్-సంగంతో మనుష్యుడికి సంతృప్తి లభిస్తుంది. "సత్" అనగా పరమాత్మ భగవత్సాన్నిధ్యమే సత్సంగం. సత్ వైపుకు పురోగమించటంలో అసత్ తిరోగమిస్తుంది.

కల్పవృక్షం క్రిందికి చేరుకున్నవారికి సర్వసిద్ధులు సమకూరుతాయంటారు. సత్సంగం కూడా అలాంటిదే. సత్సంగంలో చేరితే సమస్త అభీష్టాలు సిద్ధిస్తాయి. ధర్మ, అర్థ, కామ, మోక్షాలు నాలుగు పురుషార్థాలు సిద్ధిస్తాయి.

అయితే సత్సంగం వల్ల ధనం చేకూరుతుందా?

ధనం లేకుంటే సంసారంలో ఎన్నో ఇబ్బందులు కలుగుతాయి. ధనం చాలా ముఖ్యం. అది లభిస్తుందా? అంటే సత్సాంగత్యం వల్ల ఆ ధనం కంటే విలక్షణమైన ధనం లభిస్తుందని చెప్పాలి. రూపాయలతో పరిష్కారం కాజాలని జటిల సమస్యలను సత్సంగం సులువుగా పరిష్కరిస్తుంది. రూపాయల అవసరాన్ని వాటి మీద ఆశను తొలగనివ్వదు.

గంగలో స్నానం చేస్తే పాపం నశిస్తుంది. పూర్ణిమ చంద్రుడు ఉదయించగానే దినతాపం శమిస్తుంది. కల్పవృక్షం క్రిందికి చేరితే దారిద్ర్యం దూరమవుతుంది. కానా కేవలం ఒక్క సజ్జన సాంగత్యం తోనే ఈ మూడు అప్పటికప్పుడు జరుగుతాయి. పాపనాశనం, తాపనాశనం, దారిద్ర్య నిర్మూలనం, జరగడమే కాదు సత్సంగం వల్ల జ్ఞానమూ భగవత్ప్రేమ కలుగుతాయి.

సత్సంగం భగవత్కృపవల్లనే లభిస్తుంది. ఎవరికైనా లభిస్తుంది. ఏ దేశంలో ఉన్నా లభిస్తుంది. దండకారణ్యంలో శబరికి సత్సాంగత్యం లభించింది. వృద్ధుడైన మతంగ మహర్షిని దర్శించింది. ఆయన కృపామూర్తిగా ఆమెకు తోచాడు. ఆయన శబరిని ఓదార్చాడు. "అమ్మా! దుఃఖించవద్దు. నీవు ఆశ్రమంలోనే వుండు" అన్నాడు. శబరి తమ ఆశ్రమంలో ఉండటం తక్కిన ఋషులకు మునులకు ఇష్టం లేదు. అయితే మతంగ మహర్షి దయ విలక్షణమైనది. శబరికి తన ఆశ్రమంలోనే వసతి కల్పించాడు. తక్కిన ఋషులు, మునులు శ్రీరాముడ్ని దర్శించారో లేదో కాని, శబరి మాత్రం సల్లక్షణుడైన శ్రీరామచంద్రుణ్ణి దర్శించింది. సేవించింది. ధన్యురాలయింది.

15 March मार्च

गुरुवार Thursday

- అహంకారియగు మానవుని ప్రసంగం ఎప్పుడూ అప్రస్తుతం గానూ, ఉన్మాద పరస్పరవిరోధాలతోనే యుంటుంది. జ్ఞానులైన వారికి అవి ఎప్పుడూ నవ్వులాటగానే తెలుస్తాయి.
- సజ్జనులు తమ హృదయములలో బాధలను నింపుకొని, ప్రతికూల వాతావరణమున చరించుచున్నను తమ బాధలను, వ్యక్తపరచక, నవ్వు నభినయిస్తూ దుర్జనులకు కూడా సంతసము నొనగూర్చుచుందురు. దుర్జనులగు వారు అనుకూల వాతావరణమున హాయిగా సంచరించుచున్నను, తమ స్వభావజనిత దురాలోచనలతో సజ్జనుల హృదయాలను కూడా గాయపరచుచునే వుంటారు. ఆకలి మధ్య చరించే వారికి, ఆనందాల మధ్య రమించేవారికి ఇదియే భేదం.

సంగీతం నేర్చుకునే వారికి సందేశం:-

1) గొంతు పూర్తిగా విప్పి పాడటం అలవర్చుకోవాలి.
2) తప్పునా రాక పోయినా కచ్చేరీలు బాగా వినడం అలవర్చుకోవాలి. Radio ద్వారా రోజూ చాలా కచేరీలు విన్పిస్తాయి కదా!
3) సంగీత సభలకి వెళ్ళడం అలవర్చుకోవాలి. మొదట ఒకటి రెండు గంటలు, తరువాత గంటలు, ఆ తరువాత క్రమంగా సభల్లో స్థిరంగా కూర్చుని నిశ్శబ్దంగా వినడానికి అలవాటు పడాలి.
4) దీనివల్ల అద్భుతమైన ఫీలింగ్స్ వినేవారికి కల్గుతోంది. పాడేవారికి ఇంకా పాడాలనిపిస్తుంది.

1990

---

16 March मार्च

शुक्रवार Friday

"మాఘ స్నాన ఫలం"

(శివుడు పార్వతికి చెప్పిన మాఘ మాస మాహాత్మ్యం)

- మాఘ మాసమునందు నదీ స్నానము చేసి, విష్ణ్వాలయంలో శ్రీమన్నారాయణుని పూజించి, శక్తికొలది దానం చేస్తే కోటి క్రతువులు చేసినంత ఫలం లభిస్తుంది.
- మాఘమాస మహిమ పురాణ పఠనం చేసినా, విన్నా శ్రీహరి దయకు పాత్రులవుతారు.
- మాఘమాసంలో ఏ నది నీరైనా గంగతో సమానం. మాఘమాసంలో నదీ స్నానం సర్వపాపాలను హరిస్తుంది.
- సూర్యుడు మకర రాశియందు వుండగా మాఘ మాసమందు ప్రాతఃకాలమున ఎవరైతే నదీ స్నానం చేస్తారో వారికి సకల పాతకముల నుండి విముక్తి లభిస్తుంది. జన్మాంతమందు మోక్షం లభిస్తుంది.
- మాఘమాసంలో సూర్యుడు మకర రాశియందున్నపుడు ప్రయాగక్షేత్రమందు స్నానమాచరిస్తే అతనికి వైకుంఠప్రాప్తి కలుగుతుంది.
- ఏ నది వున్నా లేకున్నా కనీసం గోపాదం మునిగేటంత నీరు వున్నచోటు కానీ, తటాకమందు కానీ, మాఘమాసంలో ప్రాతఃకాల స్నానం గొప్ప ఫలాన్ని ఇస్తుంది.
- రెండవ రోజు స్నానం చేస్తే విష్ణులోకానికి పోతారు. మూడవ రోజు స్నానంవల్ల విష్ణు దర్శనం కలుగుతుంది.
- మాఘమాసంలో ప్రయాగక్షేత్రమందు గల గంగానదిలో స్నానం చేస్తే మరుజన్మ అనేది వుండదు.
- ఎవరైనా తమ శరీరంలో శక్తిలేక, నడవలేకపోతే గోవుపాదం మునిగేనంత నీరున్న చెలమయందైనా, లేక బావి నీటితోనైనా స్నానం చేసి శ్రీహరి దర్శనం చేసుకుంటే ఎలాంటి కష్టాలను అనుభవిస్తున్నా అవి ఇట్టే తొలగిపోతాయి.
- ఏ స్త్రీ వేకువ జామున లేచి, కాలకృత్యాలు తీర్చుకొని, నదికి పోయి స్నానం చేసి, సూర్యనమస్కారం, విష్ణుపూజ చేసి, తన భర్త పాదములకు నమస్కరించి, అత్తమామల సేవ చేయునో అటువంటి ఉత్తమ స్త్రీ ఐదవతనంతో వర్ధిల్లి, ఇహమందు, పరమందు సర్వ సౌభాగ్యములనూ అనుభవిస్తుంది.
- మాఘమాస స్నానానికి వయసు పరిమితి లేదు. బాలుడైనా, యువకుడైనా, వృద్ధుడైనా, స్త్రీ అయినా, బాలికైనా, జవ్వని అయినా, పతితులు వారైనా, వికలాంగులైనా మాఘమాసస్నానమాచరించవచ్చు.

* ఈ మాసమంతా కఠిన నిష్ఠతో వుండి భక్తి శ్రద్ధలతో భగవంతుని కొలిస్తే కోటి యజ్ఞములు చేసినంత పుణ్యం కలుగుతుంది.

1990

"భగవన్నామ స్మరణ శక్తి"

- ముక్తిమార్గంలో పయనించాలని కోరిక వుండీ ఆచరించే విధానం తెలియక కొందరు సందిగ్ధస్థితిలో వుంటారు. యజ్ఞాలు, వ్రతాలు, జపాలు, తపాలు వంటి విషయాలు ఆచరించే స్థోమత, అర్థంచేసుకునే శక్తి లేనివాళ్ళు భగవంతుని చేరటమెలా అని బెంగ పడాల్సిన పని లేదు. భగవంతుని ప్రార్థించటానికి ధనం అనవసరం. ఎంతగొప్ప ఐశ్వర్యంతో భగవంతుని ప్రార్థించారన్నది పట్టించుకోడు ఆ భగవంతుడు. నైవేద్యం విస్తారం ముందుంచారన్నది పట్టించుకోడు. ఆయన చూసేదల్లా భక్తుని భక్తి మాత్రమే. అటువంటి సామాన్య భక్తులకు ముక్తి ప్రసాదించేందుకే భగవంతుని గుణగణాలను వర్ణించే నామాలను మునిపుంగవులు తయారుచేశారు. ప్రతి రోజు క్రమం తప్పక భగవంతుని గుణగణాలతో భక్తితో స్మరిస్తే చాలు. కోరిన కోరికలు తీరుతాయి.

భారతంలో ద్రౌపది తపాలను ఆచరించినట్లు, ప్రత్యేకంగా చేసినట్లు ఎక్కడా లేదు. కాని ఆమె మనసులో భగవంతుడు నెలకొనివున్నాడు. అందుకే నిండు సభలో వస్త్రాపహరణం జరుగుతున్నప్పుడు గోవిందా కృష్ణా అని పిలవగానే ఆ పరమాత్ముడు ఆమె మానాన్ని రక్షించేందుకు పరుగున వస్తాడు. మనల్ని ఎటువంటి పరిస్థితిలోనైనా ఆదుకునే వాడు భగవంతుడే అనే నమ్మకం భక్తునికి వుండాలి. అందుకోసం ఆయన నామస్మరణ చాలు. ....

* ఉత్తమ పురుష లక్షణం *

ఇతరులకు మాట ఇవ్వడంలో, ఆపదలో వున్నవారిని ఆదుకోవడంలో మనుషుల మనస్తత్వం వేరువేరుగా వుంటుంది. మంచి పనికి ఏమాత్రం సందేహించక తమంతట తాముగా సహాయం అందించేవారు మొదటి రకం. మరోరకం మనుషుల మనసులో ఇతరులకు సహాయం అందించాలని వుంటుంది. కాని ఇతరులు వారు అర్థిస్తేనే కాని వీరు రంగంలోకి దిగరు.

తమ చేతిలో శక్తి వుండి కూడా ఇతరులకు అందించేందుకు ముందుకు రానివారు మూడోరకం. అయితే అందరిలోకి అధములు సహాయం చేస్తామని మాట ఇచ్చి తీరా సమయం వచ్చినపుడు వెనక్కి తగ్గేవారు. ఒకసారి మాట ఇచ్చి వెనక్కి తగ్గడం మనోని నీచుల లక్షణం. ఎంతటి కష్టాలు వచ్చినా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ఉత్తముల లక్షణం.

మధుర సూక్తులు

- నీవు ప్రేమను అర్థించలేవని పథము ముందు నీకు వెనుక చీకటులు వాటిల్లును. వెనుకంజ వేసితివా చాలా నష్టపడెదవు. ధైర్యముగా ముందుకు సాగితివా విజయం నీదే అవుతుంది.

- నీ ఆర్జనలో కొంత భాగము మంచి పనులకై వినియోగింపుము. ధనార్జనయే గొప్పతనం కలిగించదు. మంచిపనులయందు చేయబడిన వ్యయము వలననే అది కలుగుచుండును.

- నీ మనోవాక్కాయములతో పూర్ణముగ భగవానుని పాదపద్మముల శరణు జొచ్చుము. పరోపకారమే నీ జీవితాశయముగ పెట్టుకొనుము. అట్టిమా నియమములు, వ్రతములు వట్టివైనా ఎందుకూ కొరగావు.

- ఏ విషయమును లోను తాను గొప్పవాడు కాదనియు, ఇతరులతో తనకన్నా అధికులని గ్రహించుట పరిపూర్ణత్వానికి గుర్తని తెలిసికొనుము. —శ్రీకుసుమహరనాథ మహాప్రభు.

వర్ణాశ్రమ ధర్మాలు

నారద మహర్షి వ్యాసుని అంతరంగం తెలుసుకొని "ఓ! మహర్షీ నీవు రచించిన గ్రంథంలో భగవద్భక్తిని, భగవల్లీలలను నిరూపణ చేసే అవకాశం నీకు లభించలేదు. అదే నీ అశాంతికి, అసంతృప్తికి కారణం. కేవలం వర్ణాశ్రమ ధర్మాలను కర్మకాండలు నాస్తి భావించి వుండునట్లన సాధకునికి భగవత్ప్రాప్తి కలుగదు. భగవద్భజనలో అంకితమైనవాడు వర్ణాశ్రమ ధర్మాలను ఆచరించకపోయినప్పటికీ అమంగళం కలుగదు. భగవద్భక్తికి పరమ ఫలమైనది భగవత్ప్రేమ. నిరంతర భగవద్భజనలో నిమగ్నుడు పవిత్రుడౌతాడు. కృతార్థుడవుతాడు. భక్తి సాధకుడైనవానికి నరక పతనం నిరంతరము తీసుకొన్న జన్మ ప్రాప్తించదు. ఒకవేళ పూర్వసంచితం వల్ల

మనోనిగ్రహం

మనిషికి మనసు సేవకుడులాంటిది. చేయకూడని పనులు ఆ మనసు ద్వారా చేసినట్లయితే దానికి చులకన అవకాశం వస్తుంది. అధర్మ వర్తనానికి అలవాటు పడి జీవించినంత కాలం మనసును నిగ్రహించుకోవటం కష్టమవుతుంది. రాగద్వేషాల మధ్య ఊగిసలాడినంతవరకు మనసుపై ఆధిపత్యం లభించదు. తప్పులను గూర్చి అదేపనిగా ఆలోచించినంత కాలం మనసుపై పట్టు చిక్కదు. ఇతరులకు గాయపరిచే నిరంకుశమైన ప్రవృత్తికి స్వస్తి చెప్పనంతవరకు మనసును మరలించడం సాధ్యం కాదు.

మన ఆలోచనలు ధర్మబద్ధంగా వుండాలి. తినినా, వినినా, తిరిగినా, కదిలినా, కన్ను మూసినా, పని చేసినా - అన్నీ మితంగా, సాత్వికంగా, వుండాలి.

అహంకారం గట్టిపడినవారికి అంతఃకరణ పలుచబడదు. శరీరాహంకారులు మనసును జయించ గలుగలేరు. అక్కరకు మించి ఆశలను పెంచుకునేవారు మనసుకు దాసులు. ఇతరుల సంపదను చూసి ఓర్వలేని వారు మనసుకు దాసులు.

మనసును నిగ్రహించాల్సింది మనసే. అవరోధాలు కలగడం వల్ల నిగ్రహం సాధ్యపడటంలేదు, అనేది కూడా మనసే.

మనసుకి క్రమశిక్షణ లేని కారణంగానే, భిన్న మార్గాలలో చరించి, భిన్నరుచులకు అలవాటు పడ్డ మనస్సును ఒక్కసారిగా దాని అదుపు చేయడం సాధ్యం కాదు. ఈ అవరోధాన్ని అధిగమించే ప్రయత్నంలో సోపానక్రమంగా సాగిపోవాలి.

'ఇది నాకు అవసరం లేదు' అని అనుకున్నప్పుడే దానినుండి మనం విడివడగలం.

ప్రపంచ విషయంలో కానీ, ప్రపంచంలోని వస్తువుల విషయంలో కానీ, మన అభిప్రాయాలు, అవి తయారుచేసిన విలువలు సరైన మార్గంలో లేవు. అందువలన మనం అయోమయంగా వాటిని అంటిపెట్టుకుని ఉంటున్నాం. ఈ విషయంలో స్పష్టమైన అవగాహన ఏర్పడితే మనం వాటికి దూరంగా పోము. వాటిని దాటి పోలము. ఇదే మనో జయం. ఆ మనస్సు జయించేది మనోనిగ్రహం.

— స్వామి సుందర చైతన్యానంద.

గీత - భగవన్నామం

భగవంతుని కీర్తించడానికి సర్వ జనులకు అధికారముంది. ఇందులో వర్ణాశ్రమ భేద భావాలకు తావులేదు. పశువులు కూడా గొంతెత్తి భగవంతుణ్ణి కీర్తించడం మనం చూస్తూనే ఉన్నాము.

కీర్తనం వల్ల శరీరం పవిత్రమవుతుంది. భగవన్నామము చందనములాగా చల్లదనమిస్తుంది.

శ్రీహరి కీర్తనంలో భగవంతుడు, భక్తుడు, భగవన్నామమూ కలిసి త్రివేణీ సంగమమవుతుంది.

భగవన్నామము, భక్తుడు ఏ చోట శ్రీహరి గుణగానం చేస్తాడో ఆ చోట భగవంతుడు వినడానికి నిలుచుంటాడు.

భగవన్నామ కీర్తనం వల్ల సంసార దుఃఖం దూరమవుతుంది. భగవన్నామ కీర్తన లోకంలో నాలుగు దిక్కుల ఆనందపు పువ్వుల తోరణాలు నిర్మిస్తుంది. లోకాన్ని సుఖ సంతోషాలలో నింపుతుంది. కీర్తనం వల్ల విశ్వమంతా ధన్యమై వైకుంఠం పృథ్వీతలం మీదికి దిగి వస్తుంది.

భగవంతుణ్ణి కీర్తించేటప్పుడు హృదయ కవాటాలను పూర్తిగా తెరచి లజ్జ బిడియం లేకుండా నోరారా స్మరించాలి. భావంలో భగవంతుడు లేనప్పుడు సాధన వల్ల ఎలాంటి ప్రయోజనమూ వుండదు.

శ్రీహరి కథయే మనుష్యుడికి సుధా సమానం కావాలి. అమృత కలశం, అఖిల లోకపావనం, సుపర్ణవాహనుడైన రహస్య శ్రీకృష్ణనామం.

పైవిధంగా పెద్దలు భగవన్నామ సంకీర్తన మహిమను గురించి తమ అనుభవాలను వెల్లడించారు.

దృఢ నిశ్చయం గల భక్తులు నిరంతరం నన్ను కీర్తిస్తారని శ్రీకృష్ణ భగవానుడు గీతలో చెప్పాడు (9-14)

సతతం కీర్తయంతో మాం యతంతశ్చ దృఢవ్రతాః
నమస్యన్తశ్చ మాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే ॥

"అర్జునా! నా పట్ల అత్యంత ప్రేమతో నన్ను కీర్తించడం, నాకు ప్రీతికరమైన కార్యాలకు ప్రయత్నించడం, నాకు నమస్కరించడం ఆపేది లేకుండా ఒక్క క్షణం కూడా నా భక్తులు గడపలేరు. నా గుణ విశేషాలను, నా నామాలను తలచి సర్వాంగాలు పులకింప గద్గద స్వరంతో కృష్ణా కృష్ణా అని కీర్తిస్తూ నా ధ్యానంలో

March

22

गुरुवार Thursday

~~[illegible]~~ ఉపాసిస్తుంటారు.
నిముషమైనా నన్ను
ఎక్కడ తలపునకు వస్తే అక్కడ నిలబడి నాకు
నమస్కరిస్తుంటారు. అనగా ఇది బురదనేల, ఇది రాళ్ళ
ప్రదేశము అని భగవన్నామం కీర్తించకుండా వుండరు.
ఈ శ్లోకంలోని ధృఢవ్రతమంటే శాశ్వతంగా కలిగిన
9 am సంపదల వల్లగాని, ఆకస్మికంగా వచ్చిపడిన సంపదల వల్లగాని
ఆపదల వల్లగాని, మనోవికారానికి లోను కాకుండుటయని అర్థం.
మరి ఇలాంటి మనోవికారాలు ... ఈ రెండు పదాలు కలిసి ఒక
10 am "సతతం - కీర్తయంతః" ఈ రెండు పదాలు కలిసి ఒక
అపూర్వమైన అర్థాన్ని స్ఫురింపజేస్తున్నాయి.
"సతతం - వేదాంతికం వాక్యం" సతతమనగా ఎల్లప్పుడని
11 am మీటుతూ వాయించు వీణ. అది ఒక వాద్య విశేషం.
"సతతేన సహితం సతతం" ఇదే అపూర్వమైన అర్థ విశేషం.
అనగా వీణను మీటుతూ పాడుతున్నారు. భగవంతుడు
12 noon నామగాన లోలుడని ప్రసిద్ధి.
'కృష్ణ' పదం వసుదేవుని పుత్రుడు అని మాత్రమే కాదు.
సమస్త అవతారాలకూ కృష్ణపదం ప్రయోగింపబడింది.
1 pm దీనిని బట్టి కృష్ణుడు అవతారియే కాని అవతారం కాదని
గ్రహించవచ్చు. మత్స్య కూర్మాది అవతారాలను ధరింపజేసిన
వాడు శ్రీకృష్ణుడు.
2 pm 'సతతం' అనడంలో కర్మయోగంలో లాగా దేశకాల పాత్ర
నియమం లేదని తెలపడానికే ఈ సార్థక వర్ణనే చేశారని
విశ్వనాథ చక్రవర్తి వివరిస్తాడు.
3 pm న దేశ నియమస్తత్ర న కాల నియమస్తథా
నోచ్ఛిష్టాదౌ నిషేధోస్తి శ్రీహరేర్నామ్ని లుబ్ధక ॥
శ్రీహరి నామాన్ని స్మరించడానికి దేశకాలాలతో సంబం
4 pm ధించిన ఏ విధమైన ~~[illegible]~~ నిషేధము లేదు.
సర్వకాలాలలోను భగవన్నామాన్ని కీర్తించవచ్చు.
శ్రీధర స్వామి ఈ శ్లోకాన్ని వ్యాఖ్యానిస్తూ
5 pm "సర్వదా స్తోత్ర మంత్రాదిభిః కీర్తయంతః"
అని చెబుతున్నాడు. మంత్రంలో గల భగవన్నామమే
ఆ నామమే మంత్ర రాజమవుతుంది. అని.
6 pm శ్రీ బలదేవ విద్యాభూషణులు ఈ శ్లోకానికి టీక వ్రాస్తూ
"దేశకాలాదుల పరిశుద్ధిని విచారించకుండా సర్వదా

23

शुक्रवार Friday

భగవంతుని గుణ క్రియలను అనుసరించి గోవింద
గోవర్ధనధారి ఆది వివిధ అమృతమయ
మధుర మంగళప్రద నామాలను ఉచ్చస్వరంతో
ఉచ్చరించడమే భగవంతుని ఉపాసించడమవుతుంది.
9 am కలౌ దోషనిధౌ రాజన్ . అన్నారు.
అస్తి హ్యేకో మహాన్ గుణః
కీర్తనాదేవ కృష్ణస్య
10 am ముక్తసంగః పరం వ్రజేత్ శ్రీమద్భా-12-3-51.
ఈ కలియుగం దోషభూయిష్ఠమైనది. ఇందులో
ఒకే ఒక మహాగుణమున్నది. అదేమంటే: శ్రీకృష్ణ
11 am నామ సంకీర్తనంతో జీవుడు సమస్త సంగాలను పరిత్యజించి
భగవత్ప్రీతిని పొందుతాడు. ఈ భాగవత శ్లోకాన్ని పురస్క
రించుకొని శ్రీ చైతన్య మహాప్రభువు ఇలా దేశించారు.
12 noon నయనం గళదశ్రుధారయా
వదనం గద్గద రుద్ధయా గిరా
పులకైర్నిచితం వపుః కదా
1 pm తవ నామగ్రహణే భవిష్యతి ॥
ఓ! కృష్ణా నీ నామాన్ని ఉచ్చరించిన వెంటనే కళ్లల్లో
ఆనందాశ్రువులు ధారలు కట్టడం, నాలుక గద్గదం
2 pm కావడం, శరీరమంతా గగుర్పొడవడం ఇవి కలిసి
సుసమయం ఎప్పుడు సంప్రాప్తిస్తుందో అప్పుడు భక్తులు
పరమానందంలో తేలియాడతారు. అంతకంటే జీవికి
3 pm ఏమి కావాలి? ... ఓం ... ... ఓం తత్ సత్...

4 pm

5 pm

6 pm

1990

March 24 — शनिवार Saturday

* గీతామృతం *

* జగము - జగతి *

(శ్రీ) హృదయానికి అన్నిటికంటే ఆకర్షణీయమైనది ఒకే ఒక ప్రేమ మాత్రమే. హృదయంలో ప్రేమ లేనప్పుడు దాన్ని బలవంతంగా భగవంతుని వైపునకు మళ్ళించడానికి ఎంత ప్రయత్నించినప్పటికీ ఫలితం ఉండదు. క్షణం సేపైనా భగవంతుని యందు నిలువదు.

కర్మయోగ, జ్ఞాన యోగాలు రెండూ భక్తి యోగానికి సహాయకంగా ఉన్నప్పుడే అవి సార్థకమవుతాయి.

కర్మమార్గం - జ్ఞానమార్గం ఒకదానికొకటి కలుసుకున్న చోట భక్తిమార్గం ప్రారంభమవుతుంది. భక్తి అనే మాధుర్యంలో ఆ రెండూ ఒకదాని లోపాన్ని మరొకటి పూర్తి చేసుకుంటాయి. అప్పుడు ఆ రెండింటికీ లక్ష్యం ఒకటే అవుతుంది. సార్థకత కలుగుతుంది.

భక్తియోగానికి [struck out] ఆధారమైనది కేవలం భగవత్కృప మాత్రమే. భక్తి సహాయం లేకుంటే కర్మయోగి యొక్క నిష్కామ జీవితం సఫలం కాదు. మానవ హృదయం నిష్కామంగా ఉండటం దుర్లభం. భక్తియోగాన్ని ఆశ్రయిస్తే హృదయం దానంతట అదే శాంతిస్తుంది. భగవదనుభూతి కలిగిన వెంటనే మనస్సుకున్న మాయా బంధాలు తెగిపోతాయి.

25 रवि-Sun

భక్తికి రెండు రూపాలున్నాయి. 1. ఉపాసన. 2. కైంకర్యం. భగవంతుని యందు విశ్వాసముంచి నిరంతర చింతన చేయడం ఉపాసన. భగవంతునిలో మానవ హృదయం ఏకాకారం కావడం ఉపాసన.

ఉపాసన సఫలం కావడానికి భగవంతుని పట్ల అత్యధికమైన ప్రేమ ఆవశ్యకమవుతుంది. ప్రీతి ఉంటే ప్రేమ కలుగుతుంది. మనం అధికంగా ప్రేమించిన దానినే రాత్రింబవళ్ళు స్మరిస్తుంటాము. ఆ స్మరణలో, చింతనలో, ధ్యానంలో ఆనందానుభూతి పొందుతాము. దాని విరహ వేదనలో కన్నీటి మున్నీరవుతాము. ఒక్కొక్కసారి ప్రేమించిన దానిని మరచిపోతే ఎంతో వ్యాకులత పడతాము. అలా వెర్రివాళ్ళలా [illegible] చెందుతాము. ఇందుకు కారణమేమిటి? ⊕

26 — सोमवार Monday

మనస్సు చాలా చంచలమైనది. మనస్సును బంధించడం గాలిని పట్టి మూట కట్టడమే.

మనస్సు భగవంతుని యందు నిలిచి నట్లుగా నిలిచి పోతున్నా ఇంద్రియ సుఖాల వైపు మళ్ళుతుంది. ఎప్పుడు మళ్ళిందో కూడా మనకు తెలియదు. అంతే కాదు అలవాటు పడిన విషయంలో కూడా చలించిపోయే స్వభావం మనస్సుకు ఉంది.

ఇంద్రియ భోగరస పానానికి అలవాటు పడిన చంచలమైన మనస్సును భగవంతుని వైపునకు మరలించడానికి రెండు సాధనాలు ప్రారంభంలో అవసరమవుతాయి. 1. అభ్యాసం. 2. వైరాగ్యం.

అభ్యాసానికి మొదలు, వైరాగ్యానికి ప్రారంభంగా కు అవసరమైనది అభిరుచి, అనురక్తి, ప్రీతి కలగడానికి రామాయణ, భాగవతాది సద్గ్రంథాలు పఠించాలి. శ్రద్ధాసక్తులతో వినాలి. భగవంతుని పట్ల ప్రేమభావాన్ని కలిగించే నామాలను ఎప్పటికప్పుడు పాడుకోవాలి. మాయకారికి నమో నారాయణ [illegible] "అమ్మా! నీవు నా జోలికి రావద్దని వేడుకొనవలెను".

'జగమును' నశ్వరమనుకొన్నవారికి వైరాగ్యం కలుగుతుంది. 'జగతి' శాశ్వతమనుకొన్నవారికి భోగబుద్ధి జనిస్తుంది.

వైరాగ్యం ద్వారా భగవంతుని యందురక్తి, జగత్తు పట్ల విరక్తి ఉత్పన్నమవుతాయి. భక్తికి మరొక రూపం కైంకర్యం. జీవుడు శాశ్వతంగా భగవంతునికి దాసుడు. భగవత్సేవ చేయడం జీవుని కర్తవ్యం.

27 March (Tuesday)

అయ్యప్ప స్వామి దర్శనం
18 మెట్ల తత్వం

- భగవద్గీతలో చెప్పిన సాధనలు - అయ్యప్ప దీక్ష
- తత్వమసి
- ధర్మమును రక్షించిన వాడు 18 మెట్లు ఎక్కగలడు.

మొదటి మెట్టు:- అద్వైత మూలం, ఏకమైన అద్వైతం బ్రహ్మం
- అజ్ఞానం పోవాలి, మెట్టు అర్థం: అహం బ్రహ్మాస్మి.

రెండవ మెట్టు:- ద్వైత పరిహారం - విద్య, అవిద్య. అన్నీ ఒకటే.
- ఆత్మ తత్వం తెలుసుకోవాలి

మూడవ మెట్టు:- త్రిగుణ పరిహారం,
- త్రిగుణములను (సత్వ, రజ, తమస్సు)
పోగొట్టుకొని - సత్వ గుణంతో ఉండాలి.

నాలుగవ మెట్టు - చతుర్విధ యోగాలు
- జాగ్రత్, స్వప్న, సుషుప్తి, తురీయా
- సర్వావస్థలయందు భగవంతుని ధ్యానించుట

5వ మెట్టు - ఆకారే పంచకం:
- మనోమయ, ఆనందమయాలుగా ఉండాలి.

6వ మెట్టు - అరిషడ్వర్గాలు - జయించాలి
కామ, క్రోధ, మద, మాత్సర్య, లోభ, మోహం

7వ మెట్టు - జన్మల చక్రం.
- పుట్టుట, చచ్చుట, రహస్యం తెలుసుకోవాలి
- జన్మ రాహిత్యం కోసం సాధన.

8.వ మెట్టు - ఆనందాష్టకం - ఆత్మానందం.
- 8 రకముల ఆనందం -
- జీవనం, మనుష్య, గాంధర్వ, పురుష, దేవత

9.వ మెట్టు - నవవర్గ జ్ఞానం.
- సత్య, అసత్య, నిత్య, అనిత్య వస్తు వివేకం ఆచరణ.

10వ మెట్టు - దశ దాన ఫలం
- గోదానం, హిరణ్యదానం, కన్యాదానం, జలదానం,
- భూదానం, తిల, వస్త్ర, గృహ, శాఖాదానం,
ఉత్తములు - విద్యాదానం

28 March (Wednesday)

11వ మెట్టు - రుద్ర స్వరూపం. (charadu)
1. కార్య చరణ సిద్ధి, 2. చిత్త శుద్ధి
3. సర్వ కర్మ పరిత్యాగం. 4. గురు భక్తి
5. వైరాగ్య స్వరూపం (మననం)
6. మనన, ధ్యానం.

12.వ మెట్టు - ద్వాదశాక్షరి మంత్రం - ఓం నమో భగవతే వాసుదేవాయ.
- మంత్ర సిద్ధి -
- భగవంతునికి సాధకునికి తేడా ఉండదు.
- భగవంతునిలో ఐక్యం కావడం.

13.వ మెట్టు - తత్వ జ్ఞానం - గురు బోధ, భగవద్గీత
- శివమంత్రం - పాశుపత మంత్రం నిత్యం జపం
చేస్తూ బ్రహ్మస్వరూపం పొందాలి.

14.వ మెట్టు: చతుర్దశ న్యాయం.
- చతుర్దశ లోకాల్లో పరమాత్మ జ్ఞానం - స్థితప్రజ్ఞుడు

15వ మెట్టు - పంచదశ యోగాలు
- ఆయువు దశల యోగం
- త్యాగం, ప్రాణాయామం, విజ్ఞానం, కాలము, నియమము.

16వ మెట్టు - షోడశ చంద్ర యోగము:
షోడశ కళాప్రపూర్ణుడు - 16 కళల పూర్ణుడు.

17వ మెట్టు - భవ భయ హరణం.
- పుట్టుట, చచ్చుట నుండి విడివడి రావడం.
- దుఃఖము లేకుండా - జన్మ లేకుండా, జన్మ రాహిత్యం.

18వ మెట్టు:- అయ్యప్ప నిలయం (వైకుంఠం)

అయ్యప్ప స్వామి 18 మెట్లు ఎక్కితే
"తత్వమసి" - తత్ + త్వం + అసి.

శ్రీరామయనమః

పిండోత్పత్తి క్రమము అధర్వణ వేదములో చెప్పబడినది
ఆధునిక శాస్త్ర గర్భోపనిషత్ - సమానమైన, ఆధారం, రెండింటి॥

వచనం: నారాయణుడు తెలిపెను. స్త్రీ, పురుషుల యొక్క రక్తస్రావ భాగ సాన్నిధ్యమువలన శుక్ల బీజము - అండము, అండ బీజము, వీరి ఫలదీకరణ జెందును.
"శుక్లాధిక్యే పుత్ర నామోసి" - ఇది వేదం
పురుషుని యొక్క బీజస్థానే - పురుషుడు పుట్టును.
గర్భోపనిషత్.
ఋతుకాలే, సంప్రయోగాత్

1. ఏకరాత్రోషితం - కలలం, భవతి.
ఒక రాత్రి కలలావస్థయందుండును.
2. సప్త రాత్రోషితం - బుద్బుదం భవతి
ఫలించిన బీజము 7 రోజులలో గర్భాశయము ప్రవేశించి బుడగ రూపము పొందును.
శిథిలించక, విభాగమగుచు, వృద్ధి చెందును.
3. అర్ధ మాసాభ్యంతరేణ - పిండో భవతి
రెండు వారముల లోపు - పిండ రూపము పొందును.
4. మూడవ వారమున - అర్ధ చంద్రాకృతి గల వలయాకారముగ నుండును.
5. మాసాభ్యంతరేణ - కఠినో భవతి
మాసము నిండ గట్టి పడును.
6. ఋతు ప్రథమే మాసి - కలలం జాయతే
ప్రథమ మాసమున కలలావస్థయందుండును.
చరకము -
7. ద్వి ప్రథమే మాసి - సంమూర్ఛితః
సర్వధాతు - కలలీకృతః
క్షేటు భూతాత్మక, అవ్యక్త, వ్యక్త, విగ్రహః
సదసద్రూప ఆంగ్ఞా, తదయవః.
రెండవ నెల, సర్వ భూతములను, సర్వ ధాతువులను గలది, వ్యక్త, అవ్యక్తములగును, అంగ ప్రత్యంగములలో శ్లేష్మ రూపములో నుండును.

8. మాసద్వయేన, శిరః కురుతే
2వ మాసమున - శిరస్సు ఏర్పడును.
9. కురుతే, మాసత్రయేణ - పాదప్రదేశో భవతి
3వ మాసమున - కాళ్ళు ఏర్పడును.
10. అథ చతుర్థే మాసే - జఠర, కటి, ప్రదేశో భవతి
4వ మాసమున పొట్ట, నడుము కలుగును
మరియు శరీరము - ఊర్ధ్వ భాగము పెరుగును.
11. పంచమే మాసే - పృష్ఠ వంశో భవతి
5వ నెలలో, వెన్ను బాము ఏర్పడును.
12. షష్ఠే మాసి నాసాక్షి శ్రోత్రాణి భవంతి
6వ మాసమున ముక్కు, కన్నులు, చెవులు, కలుగును.
13. సప్తమే మాసే - జీవ, సంయుక్తో భవతి
7వ నెలలో జీవము పొందును.
14. అష్టమే మాసే - సర్వ సంపూర్ణో భవతి
8వ నెలలో - శరీరము పూర్తి యగును.
15. నవమే ప్రసవతే॥
9వ నెలలో కదలు చుండును.
9వ మాసము నిండిన తదుపరి, బయటకు పడుటకు సిద్ధముగా నుండును. 9 నెలల 10 రోజులకు, బిడ్డ శరీరము (బరువు) జారి, గర్భము, చీలును. సరియైన ప్రసవ కాలము 280 రోజులు కనీసము, 240 అధిక కాలము 300, 310, 320 రోజులు గర్భస్థ జీవుడు ఈ ప్రకారముగా చలనము చెందుచుండును.
4 * శ్లో॥ నేను అనేక జన్మలను జూచినాను అనేక స్తనముల ద్వారా క్షీరమును పానము చేసితిని, అనేకములైన ఆహారములను భుజించితిని.
5 శ్లో॥ నాకు సమస్త భూతములు, జన్మ భూమియౌను. సమస్త భూతములు, స్మశానము, నేను ఎన్నబడినాను (84) లక్షల, యోని భేదములందు జన్మించితిని.
6 శ్లో॥ పుట్టిన నాడనే, సంసారమున, ప్రవేశించుచున్నాను జనిపోవుట, మరల పుట్టుట, జరుగుచున్నది.
7 శ్లో॥ గర్భ నివాసము - మరియు, పుట్టుటయే దుఃఖము, మోహము ఏర్పడును. - జన్మ జన్మల యందు దుఃఖము వచ్చును.

బాల్యము నుండి, కుంఠితము, శోకము కూడ కలుగును.
పరవశత్వము, మూర్ఛత్వము, ఉపశమిత్వము,
— గర్భోపనిషత్

* తల్లి గర్భము నుండి వెలువడిన శిశువు, నాటి వాయువుల వలన పూర్వజన్మ జ్ఞానము కోల్పోవువాడగును. భూసంస్పర్శ వలన కొంత సృష్టి కలవాడగును. కెవ్, కెవ్ మని ఏడ్చును, జలము చే కడుగబడిన తరువాత వానికి దృష్టి శోధన కాలగును.

* పుట్టిన జీవునికి, జననము, మరణము, కర్మము, శుభా శుభ సాధనములు, ఈ విషయములు తెలియవు. వాసనలు నిగూఢములై యుండును.

* జ్ఞానము చే సంసారము పొందువానికి కౌతుకమునకు వచ్చి, నరకములో సమానమైన దేహమును మూలము, పురీష, పానము, చెలియు మస్తిష్కము కలుగును.

* ఈ తత్త్వము తెలిసినవాడు జీవుడు విరక్తి చెందును, అని పిప్పలాద మహర్షి చెప్పెను.

* శ్రీరాముని జననము

[illegible] లవణ్య [illegible] - [illegible], నావమికి [illegible] ఆరు ఋతువులు గడచిన - 12వ నెలలో చైత్రమాసమున నవమి తిథి యందు - శ్రీరాముడు జన్మించెను.

ఆంజనేయుని పుట్టుక

APRIL 1 [illegible]:- అంజనాదేవి - భర్త కేసరి - తండ్రి కుంజరుడు

అంజనాదేవి, సంతానము కొరకు వాయుదేవుని గురించి తపస్సు చేసెను. వాయుదేవుడు తన యందుంచబడిన శివతేజమును, అంజనాదేవి కొసంగెను. ఆ తేజము వల్ల ఆంజనేయుడు 12 నెలలు గర్భమందుండి జన్మించెను.

" ఆయన పేరు, ఘోరతపసు, ముంచటు మొల్ల, పరాశివాజ్ఞన వాయువు, పోతనకవిత, శివ, స్థిర, తేజము చెప్పబడినది తొలుత గంధి, గర్భము, తీరపు మోదుక నాకు నరమి యానియుల, తెల్లవారి, మరి ఇటువంటి మహాత్మ్య వాసకంబునన్ ఉత్తర రామాయణము - కంకంటి పాపరాజు (18వ శతాబ్దము వాడు)

క్రోమోజోముల వ్యాపారము -
లింగ భేదములు, ఎలా కలుగును.

30. రక్తపు చుక్కలు ముప్పది మార్లు ఒక వీర్య బిందువవుతుంది. పురుష వీర్య కణాలలో, "X" క్రోమోజోములు వుంటాయి. ఈ X, Y అను క్రోమోజోములు దాదాపు సమాన సంఖ్య ఉత్పత్తి చేస్తాయి. స్త్రీ-ఓవమ్ లో X క్రోమోజోములు మాత్రం వుంటాయి. ఒక (sex) క్రోమోజోమ్ మాత్రమే ఉంటుంది. 'X' క్రోమోజోమ్ కలిగిన వీర్యకణం - ఆడకణం ఓవమ్ లో కలిస్తే ఫలితంగా XX అయి ఆడ శిశువు జనిస్తుంది అదే, Y, క్రోమోజోమ్ కలిగివుండే వీర్యకణం, ఆడకణం ఓవమ్ లో కలిస్తే ఫలితంగా XY పురుష శిశువు కలుగును.

6 వారాలు (1½ నెల) తరువాత, ఆడ, మగ తేడా సూక్ష్మమైన గుర్తులు ఏర్పడును. - మానవ శరీరములో ప్రతి కణములో 23, జంటల క్రోమోజోములున్నాయి. - అనగా. పురుష, వీర్యకణంలో 23 క్రోమోజోములు వుంటాయి - అలాగే స్త్రీ అండం ఓవమ్ లో కూడ 23 క్రోమోజోములు వుంటాయి.

కనుక, మన శరీర కణాలలోని, 23 జంటల క్రోమోజోములలో తల్లి నుండి 23 మరియు తండ్రి నుండి 23 క్రోమోజోములు, శిశువుకు లభిస్తాయి. స్త్రీ, పురుష లింగములను కలుగజేయు క్రోమోజోములందు పటుత్వము లోపించుట వలన నపుంసకత్వము ఏర్పడును.

శారీరకోపనిషత్తు

1. అహింసా, సత్యమస్తేయం, బ్రహ్మచర్యాపరిగ్రహౌ: అక్రోధో గురు, శుశ్రూషా, శౌచ సంతోష, ఆర్జవమ్ ॥
2. అమానిత్వ, మదం భిత్వ, మాస్తికత్వ మహింసతా, ఏతౌ, సర్వ గుణాత్మ్యం, సాత్త్వికస్య విశేషతః

వా॥ అహింస, సత్యము, దొంగిలించము
చేయకుండుట, బ్రహ్మచర్యము, దానము
పట్టుకుండుట, కోపము లేకుండుట, గురుసేవ,
శుచిత్వము, సంతుష్టి నిజాయితి, గౌరవము,
9 am దంభము లేకుండుట, దైవభక్తి, మృదుస్వభావము
అనునవి సాత్వికుని గుణములు

10 am శ్లో॥ అహం కర్తాహం వదాన్యోహం భోక్తా
ఽహమన్నహం, వక్తాఽహ, మానవాన్
ఏతా గుణా, రాజసస్య,
11 am ప్రోచ్యన్తే, బ్రహ్మవిత్తమైః॥

వా॥ కర్తను నేను, భోక్తను నేను, వక్తను నేను, అభిమాన
12 noon ము కలవాడను - అనునవి. రాజసుని గుణములని
బ్రహ్మవేత్తలు పలుకుచున్నారు.

శ్లో॥ నిద్రాలస్యే మోహరాగౌ - మైథునం, చౌర్యమేవచ
ఏతే గుణా, స్తామసస్య, ప్రోచ్యన్తే, బ్రహ్మవాదిభిః॥

వా॥ నిద్ర, సోమరితనము, మోహము, రాగము, మైథునము
చౌర్యము, అనునవి తామసుని గుణములని బ్రహ్మ
వాదులు చెప్పుదురు.
3 pm

ప్రసవ వేదన సుశ్రుత విధానము

వా॥ తల్లి ప్రసవించలేక కష్టపడుచున్నప్పుడు శిశువు జీవించి
కదలుచున్నట్లు తెలిసినచో వెంటనే గర్భాశయమును ఛేదించి
బయటకు తీసి రక్షించినట్లు సుశ్రుతము తెల్పుచున్నది.
5 pm ఈ శస్త్రకర్మను సిజేరియన్ సెక్షన్ అంటారు.
వా॥ చికిత్సకుడు, ఇతర శాస్త్రములను గ్రహించి సర్వస్వతం
త్రుడుగా ఉండవలెను. శల్యతంత్ర విజ్ఞానము అను
6 pm ప్రకరణము కలదు.
మరియు శరీరములో ఇంకొక చోట నుండి,

చర్మభాగమును ఛేదించి, అవసరమైన
చోట, అంటుగట్టు, విధానము - సుశ్రుత
ములో వర్ణింపబడినది.
అనుక్రియ, కరక్షాళ్ - అనగా వేగముగా
9 am శస్త్రచికిత్స పనిచేయునని - సుశ్రుతుడు తెలిపినాడు.
Grafting (Skin).

భోజ ప్రబంధము
10 am

వా॥ శస్త్రకర్మలు చేయునప్పుడు, తీక్షణమైన సారాయులను,
మత్తుమందులను లోపలకు, ఇచ్చుటయే కాక, మోహ
11 am చూర్ణము చేత స్పృహ, తెలియకుండ చేసినట్లు
తెలియుచున్నది. శిరః కపాలముక రంధ్రము చేసి
లోపలనుండి అన్యపదార్థము రక్తపుగడ్డను వెలుపలి
12 noon కొనుట వెలుపలికి తీసి, పూర్వం వలె, కపాలమును
అమర్చియుండెనని [illegible].
బుద్ధుని వైద్యుడైన ~~[illegible]~~ జీవకుడు శిరః
1 pm కపాలమును తెరచి అవసరమైన చికిత్సలను చేసెడి
వాడు. BRAIN HEMORRHAGE eletted Blood
మనోవాక్యము - 8-1-15
2 pm శిరః కపాలము నందు, రంధ్రము చేయుటకు
'త్రికూర్చకము' అను శస్త్రమును ఉపయోగించెడి
వారు. TRIPHHNE
3 pm

మానవుడు, తలక్రిందుగా నుండు వృక్షము
వా॥ మానవునకు, వృక్షమునకును కొంత పోలిక
4 pm కలదు. కాని మానవునకు ఊర్ధ్వభాగమున -
శిరస్సులో వేరులును (మూలములను) దిగువ భాగ
మున, శాఖలు అనగా కొమ్మలు అనబడు హస్త, పాదములు
5 pm గలవు. అందుచేత మానవుడు తలక్రిందుగా నుండు
అశ్వత్థవృక్షమునకు పోల్చబడియున్నాడు.
అనగా మానవుని శిరస్సునందు, తెలివియుగల
6 pm నాడులను ఛేదించి చికిత్స చేసిన ఆ నాడులకు
సంబంధించిన వ్యాధులు శీఘ్రముగా కుదురును.
- Neuro surgery.

7 April
शनिवार Saturday

— మీరు జీవితాన్ని ఇతరుల వ్యక్తిత్వం కోసం పెట్టుబడిగా పెడితే అది వివేకంతో కూడుకున్న పెట్టుబడి అవుతుంది. యువకులు ముందు తప్పు పెట్టుబడి చెడుల మధ్య ఉన్న తేడాన్ని తెలుసుకునేలా చేసే,
9 am ఏదో పుస్తకాలు కాకుండా అది ఉత్తమమైన అభివృద్ధిని కాంక్షించే వారిలో దృక్పథాన్ని చదువును మీరు చెప్పించగలిగితే వారు తమకు యోగ్యమైన ఉన్నత లక్ష్యాలను ఎన్నుకుని ఆ దిశలో
10 am పాటుపడతారు. వారి ఉన్నతమైన కలలు వారికి శాశ్వత తత్వాన్ని ప్రసాదిస్తాయి.

మీరు మీ జీవితాన్ని ఇతరుల బాధలకు కష్టాలను దూరం
11 am చేయగల పనులను చేయడంలో అశక్తంగా ఉన్న వారి మాటలకు చెవి ఒగ్గి ఓపికగా వినడంలో, రోగులు, వయసు మళ్ళిన వారి సేవలో వెచ్చిస్తే మీకు తప్పకుండా భగవంతుని పక్కన స్థానం
12 noon దొరుకుతుంది.

పతితులను ఉద్ధరించడంలో, చెరసాల పాలైన అభాగ్యులను చూసి రావడంలో ఆకలి గొన్న వారి ఆకలి
1 pm తీర్చడంలో, బట్టకరువైన వారికి బట్టలివ్వడంలో, మీ జీవితాన్ని వెచ్చిస్తే మీలో దయ, క్షమ ఇతరుల పట్ల సహానుభూతి ప్రకటించగల దయగల హృదయం, ఉదారత మొదలైనవి
2 pm చోటు చేసుకుంటాయి.

— విస్డమ్ Jan '97

8
रवि - Sun

రాగాలు రోగాల్ని కుదురుస్తాయి...

9
सोमवार Monday

- సంగీతానికి శృతి మురిపించే శక్తి, వ్యాధులు నయం చేసే గుణం ఉంది.
- శరీరంలో మెదడు పనిచేయడానికి సంగీతానికి మధ్య
9 am ఏదో అవినాభావ సంబంధం ఉంది.
- సంగీతం, మాటలు రెండూ మన మెదడులోని అర్ధగోళాలను స్పందింపచేస్తున్నాయని తెలుస్తున్నది.
10 am మానవజాతికి దృష్టి కన్నా వినడంతోనే ఎక్కువ సంబంధం ఉంది. పసిపిల్లలు కనులు విప్పకముందే శబ్దాలు వినగలుగుతుంది. గర్భంలో పెరుగుతున్న పిండం కూడా తల్లి మాటలు, గుండె చప్పుడు,
11 am అలా చుట్టూ వినిపిస్తున్న శబ్దాలు వినగలుగుతుంది.
- లయబద్ధమైన సంగీతం దైనందిన జీవితంలో నుంచి మనలని మరో ప్రపంచంలోనికి తీసుకెళ్ళి కాసేపు సర్వం మర్చిపోయేలా చేస్తుంది.
12 noon మనిషికి క్షేత్రాల్లో పేరు తెచ్చే శక్తి సంగీతానికుంది.
- సంగీతం వింటూ పనిచేసుకుంటున్న వర్కర్స్‌లో మానసిక స్థైర్యం పెరగటమే కాకుండా ఉత్పత్తి సామర్థ్యం కూడా పెరుగుతుందట.
1 pm బాధాకరమైన శస్త్రచికిత్సలను కూడా 15 ఏళ్ళ నుండి సంగీతాన్ని వినిపించినట్లయితే, ఆ పేషెంట్‌కు ఇవ్వవలసిన మత్తుమందు సగమిచ్చినా సరిపోతుందని [illegible] పరిశోధనలో తేలింది.
2 pm సంగీతం మెదడు కన్నా నరాల మీద ఎక్కువ ప్రభావం చూపుతుంది అని కొందరి అభిప్రాయం.
- డిప్రెషన్ లో ఉన్న వ్యక్తికి శ్రావ్యమైన సంగీతం చాలా ఉపయోగకరం
- 3 pm నరాల బలహీనత " " Instrument Music " " "
- మెల్లిగా ప్రవర్తించే - - - " Fast Music ను ఉత్తేజింపజేస్తుంది శాస్త్రజ్ఞుల.
- ఆనందభైరవి రాగం — అంతర్గతంలో బాధ పడేవారికి } బాగా ఉపయోగం.
- 4 pm శంకరాభరణ రాగం — మానసిక స్థిమితం లేని వారికి. }
- కాబట్టి, ఆనందం ఇవ్వడంలో పాటు, ఆరోగ్యానికి మేలు చేసే సంగీతాన్ని మరింత దగ్గరగా చేర్చుకోవలసిన అవసరం
5 pm చాలా ఉంది.

17 April अप्रैल

मंगलवार Tuesday

సూక్తులు

1. మన నిర్లక్ష్యమే మన లక్ష్యాన్ని సమాధి చేస్తుంది.
2. మన ప్రయత్నమే మనకు కావలసిన ఫలితాన్నిస్తుంది.
3. కాలం కంటే వేగంగా మన కర్తవ్యం పరుగు తీయాలి.
4. బ్రతకడమంటే అందరి మనసుల్లోనూ బ్రతికుండాలి.
5. శిక్షణే జీవితాశయాలకు రక్షణ.
6. ప్రతి సెకనూ కోట్ల కన్నా విలువయినది.
7. నీకు నువ్వు శ్రమించు... ఫలితం దానంతట అదే వస్తుంది.
8. తక్కువగా ఆశించు... ఎక్కువగా ఆచరించు.
9. జీవితం మైనపు ముద్ద... దాన్ని ఎలా మలచుకోవాలన్నా మన చేతుల్లోనే వుంది.
10. నిన్ను నువ్వు ప్రేమించుకునేంత గొప్పగా ఎదుటి వార్ని ప్రేమించగలగాలి.
11. నీ కన్నా ఉన్నతిలో వున్న వాడ్ని చూసి ఈర్ష్య పడేవారి కన్నా పోటీ పడితే అంతకన్నా ఉన్నతిని చేరగలవు.
12. మనలో లోటుపాట్లున్నాయి కనుకే మనుషులుగా బ్రతుకుతున్నాం... లేకుంటే భగవంతుని స్థానం పొందగలం.
13. మన సంతోషం కన్నా ఎదుటి వారి సంతోషాన్ని కోరుకుంటే తృప్తిగా బ్రతకగలం.
14. మన జీవితం మనకు కాదు. ఎదుటి వారికి ఉపయోగపడాలి.
15. నీ లక్ష్యమే లక్షల విలువ చేస్తుంది.
16. నేర్చుకున్న ప్రతి విద్య జీవితకాలంలో ఎప్పుడో ఒకప్పుడు ఉపయోగపడుతుంది.
17. జరిగిపోయినది.. కరిగిపోయినది.. మూల్యం లేనిది... విద్య మాత్రమే...

— సేకరణ: పుష్పవల్లి సుధ.

(మయూరి.. 11.04.97. 51 page)
weekly

April अप्रैल 18

बुधवार Wednesday

ఓం.. మమ అవిద్యా గృహా నిపలక్ష:
ఇష్ట కామనా ప్రాప్త్యర్థం

ఓం కృష్ణాయ వాసుదేవాయ
మంత్ర జప కరిష్యే॥
ఓం కృష్ణాయ వాసుదేవాయ...
హరయే పరమాత్మనే...
ప్రణత క్లేశ నాశాయ గోవిందాయ నమో నమః

దీపస్తుతి

శుభం భవతు కళ్యాణి ఆరోగ్యం ధన సంపదః
మమ శత్రు వినాశాయ సంధ్యా జ్యోతిర్నమోస్తుతే॥

కళ్యాణ ప్రదమైన సంధ్యా జ్యోతీ! మాకు ఆరోగ్యం, ధనం, సంపద, సుఖం ఇవి కలుగు గాక! మా యొక్క బాహ్యాంతర శత్రు వినాశనం కోసం నీకు నమస్కరిస్తున్నాను. ప్రతి నిత్యం దీప ప్రార్థన చేస్తే సమస్త సుఖాలు కల్గుతాయి.

★ మంత్ర దీక్ష ★

భగవత్ప్రాప్తికి మొదట చేయవలసిన పని గురుసేవ. ఆ తర్వాత ఆ గురువు ద్వారానే మంత్ర దీక్షను పొందడం, మంత్రానికి సంబంధించిన అనుష్ఠానాన్ని తెలుసుకోవడం, భగవదవతార మూర్తులలో తనకు ప్రియమైన మూర్తిని ఎంచుకొని, ఆ మూర్తికి సంబంధించిన విజ్ఞానాన్ని పొంది పురుషోత్తము భగవానుణ్ణి పూజింప వలయును అని శ్రీమద్భాగవతం విగ్రహారాధన విశేషాలను వివరిస్తున్నది.

గురుదేవుని అనుగ్రహంతోనే మంత్రదీక్షను పొందాలి. గురువు ప్రదర్శించిన ఆగమ శాస్త్రవిధిని పాటించాలి. అంటే ఏ మంత్రముతో దీక్షను పొందామో ఆ మంత్రానికి సంబంధించిన అర్చనా విధిని ఆచరింప వలసి ఉంటుంది. భగవంతుని అనంతావతారాలలో, ఏ మూర్తి తనకు అభిమతమై ఉంటుందో ఆ మూర్తినే అర్చించాలి అని పై శ్లోకానికి తాత్పర్యం.

పై శ్లోకంలో 'ఆచార్యాత్' అని ఏకవచనం ఉంది. దీని బట్టి మంత్ర గురువు ఒక్కడే అయి ఉండాలని స్పష్టమవుతున్నది. మంత్రగురువులు పలువురు కాకూడదు. పెక్కు గురువుల వద్ద అదే మంత్రాన్ని ఉపదేశం పొందకూడదు. తనకు మంత్రదీక్ష ఒసగిన గురువు అయోగ్యుడని, విద్యా[illegible]కుడని తెలిసి మరొక గురువును ఆశ్రయించ కూడదు. మంత్రదీక్ష ఇచ్చినవాడు మహానుభావుడే అవునా కాదా అనే సందేహము ఉండకూడదు. గురువు ఉపదేశించిన మంత్రానికి తగిన అనుష్ఠాన విధిని, అర్చనా పద్ధతిని ఆ గురువే తెలుపుతాడు.

మంత్రదీక్ష ఒసగిన గురువును ఎన్నటికీ పరిత్యజింప కూడదు. గురువును పరిత్యజించిన వాణ్ణి భగవంతుడు కూడా పరిత్యజిస్తాడని బ్రహ్మవైవర్త పురాణం చెబుతుంది.

"గురుర్నోపరి త్యక్తవ్యః తౌన త్యక్తః పురావారిః"

ఈ ప్రమాణాన్ని బట్టి, మంత్ర దీక్ష ఇచ్చిన గురువును

ఆశ్రయించిన తరువాత ఏ సందర్భంలో, మరొక గురువును స్వీకరింప రాదు. అయితే దీనికి అపవాదం ఆగమ శాస్త్రంలో చెప్పబడి ఉంది. అదేమంటే, మొదట అవైష్ణవ గురువును ఆశ్రయించి, ఆ తరువాత వైష్ణవ గురువును స్వీకరించినవాడు తాను మొదట ఎన్నుకొన్న అవైష్ణవ గురువును పరిత్యజింప వచ్చునట. ఇది అపవాద సూత్రం మాత్రమే. కృష్ణ.

మంత్ర దీక్ష ఇచ్చినవాడు నిజానికి వైష్ణవుడై ఉండాలి. ఒక గురువు అనేక మంత్ర దీక్షలను పొందినవాడు అయి ఉండును. తానే మంత్రదీక్షలో సాఫల్యం పొందాడో ఆ మంత్రానికి సంబంధించిన దీక్షనే తనను ఆశ్రయించిన వారికి ప్రసాదించడం జరుగుతుంది.

శ్రవణ గురువు సన్నిధిలో శాస్త్రీయ జ్ఞానం లభిస్తుంది. శ్రవణ గురువు నిప్పు చేసే కట్టెలలో (అరణి) క్రింది కట్టెవంటివాడు. శిష్యుడు పైనున్న కట్టెవంటివాడు. గురువు చేసిన ఉపదేశం మధ్యనున్న అనగా నిప్పుంటుకొన్న కట్టె వంటిది అవుతుంది. దాన్ని మంథనకాష్ఠం అంటారు. జ్ఞానమనేది ఒరిపిడి వలన పుట్టిన అగ్ని[illegible]మవుతుంది.

"ఆచార్యః పూర్వరూపమ్" అని శ్రుతి చెబుతున్నది. అనగా మంత్రోపదేశం చేసిన ఆచార్యుడు ముందటి కాష్ఠమని శ్రుతి వర్ణిస్తున్నది.

"తద్విజ్ఞానార్థం స గురుమేవాభిగచ్ఛేత్" అని శ్రుతి. పారమార్థిక తత్త్వ వస్తువును తెలుసుకోడానికి ఆచార్యుని పాదాలను ఆశ్రయింపవలసి ఉంటుందని ఆ శ్రుతి వాక్యానికి అర్థం.

'ఆచార్యవాన్ పురుషో వేద' అని శ్రుతి. ఆచార్యుని పాదాలను ఆశ్రయించినవాడు తప్పకుండా పరమ తత్త్వమేమో తెలుసుకొంటాడు అని ఆ శ్రుతి వాక్యానికి అర్థం. గురుచరణాశ్రితుడు కానివాడు పరమ తత్త్వ జ్ఞానం లేనివాడవుతాడని వేరే చెప్పనవసరం లేదు.

"నైషా తర్కేణ మతిరాపనేయా ప్రోక్తాన్యేనైవ సుజ్ఞానాయ ... కృష్ణ"

21 April अप्रैल
शनिवार Saturday

"ఓ! ప్రియమైనవాడా! భగవంతుని పొందాలనే పారమార్థిక బుద్ధి నీకు శాస్త్ర జ్ఞానం వల్ల, తర్కం చేయడం వల్ల లభించదు. సద్గురువు ముఖం నుండి వింటేనే నీకు సుందరమైన జ్ఞానం లభిస్తుంది" అని కఠోపనిషత్తు తెలుపుతున్నది.

సాధకుడైన వానికి గురువు అత్యంత అవసరం. శ్రీమద్భాగవతంలో (స్కంధంలో) ఇలా ఉంది. ఇంద్రియాలను అదుపులో పెట్టుకోడానికి యోగులు సైతం అనేక ఉపాయాలతో సతమతమవుతుంటారు. విఫల సంసార బంధాలనుండి విముక్తులు కావడానికి ప్రయత్నాలు చేస్తుంటారు. నావికుడు లేని నావలాగా నడి సముద్రంలో కెరటాలకి లోనవుతుంటారు.

సాధకుడు తనకు మంత్రోపదేశం చేయగల గురువును తెలుసుకోగలిగినాడంటే అతడు భగవంతుణ్ణి తెలుసుకొన్నాడని అర్థం. ఆచార్య గురువును భగవంతునిగా భావించాలి. ఆయన్ని ఎప్పుడూ చులకన చేయగూడదు. అవమానించకూడదు. దోషారోపణ చేయకూడదు. గురువు సర్వదైవ స్వరూపము. భగవంతుడు జీవులకి శిక్షణ ఇచ్చే నెపంతో, మనుష్య రూపంతో, మానవసమాజంలో ప్రవేశించి పారమార్థిక ఉపదేశం చేస్తాడు. శిష్యుల ఆచరణను సరిదిద్దుతాడు. భగవంతుణ్ణి గూర్చి చెప్పే వానికి ఎవరికైనా నమస్కరిస్తాము. అతనిలో కూడా భగవద్భావం ఉండటం వల్లనే గౌరవిస్తున్నాము. కాబట్టి మంత్రదీక్ష ఇచ్చి, ఆచరణను సరిదిద్దే ఆచార్య గురువు సాక్షాత్తు భగవంతుడే అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ★

अप्रैल **April 23**
सोमवार Monday

ఆశ్వాసవాణి.

- లోకంలో భాగ్యవంతుడెవరు?
- భగవచ్చరణాల విందాల పట్ల అనన్యమైన అనురాగం ఏర్పరచుకున్నాడో అతడే భాగ్యవంతుడు.
- అదృష్టవంతునికే మన భగవంతుని కృప కలుగుతుంది. అతని అదృష్టానికి కారణమైనది అతని పూర్వ సంస్కారాలు. అటువంటి వారికి అంతర్యామి అయిన భగవానుడు గురు రూపంలో సాక్షాత్కరించి అతని ఆచరణను సరిదిద్దుతాడు. అంటే తన సాంగత్యాన్ని ప్రసాదిస్తాడు.
- సాధు సాంగత్యానికి ఫలస్వరూపంగా శ్రీకృష్ణ భగవానుని యందు శ్రద్ధ ఏర్పడుతుంది. ఆ శ్రద్ధతో అతడు భక్తి సాధన చేస్తాడు. [illegible] శ్రీకృష్ణప్రేమ జనిస్తుంది. దాని ద్వారా జననమరణ ప్రవాహమైన చక్రం నుంచి అతడు విడిపోతాడు అనగా ముక్తుడవుతాడు.
- కాబట్టి శ్రద్ధ గలవాడే భక్తికి అధికారి అన్నది సారాంశం.
- మన మనస్సు అంతులేని కోర్కెలతో నిరంతరం వ్యాకులత చెంది ఉంటుంది. సముద్ర తరంగాలలాగా కోర్కెల కెరటాలు ఎగసిపడుతుంటాయి. హృదయం కల్లోలిత మవుతుంటుంది. ఆ కోర్కెలను అధిగమించటం అసాధ్యమవుతుంది.
- ఈ అవస్థలలో వివేకాన్ని, వైరాగ్యాన్ని సంపాదించుకొని ఎవరైనా సాధనలో ఎలా ప్రవర్తించగలుగుతారు. సంసార తాపత్రయంలో పడ్డవాడు భక్తి యోగానికి అధికారి ఎలా అవుతాడు.
- అందుకే భగవంతుని లోకానికి భగవంతుడు చేసిన మహత్తరమైన ఆశ్వాసవాణి ఉన్నది "మానవుడా! అవిద్యా ప్రభావంతో కూడిన నీవు సాంసారిక వాంఛలను పరిత్యాగం చేయలేవు. ఇది సహజమైన విషయం. నా లక్ష్యం కూడా, నా లీలా కథానక మొదలైనవి శ్రద్ధాళువై, దృఢ నిశ్చయంతోను, ప్రసన్న చిత్తంతోను నన్ను భజించు. సుఖభోగాలు దుఃఖప్రదమైనవి. వాటిని అనుభవించే సమయంలో అవి దూషితమైనవని నమ్మి నా యందే మనస్సుంచు" అని. భక్తి స్వతంత్రమైనది. జ్ఞానానికి ప్రారంభ దశలోనే వివేక వైరాగ్యాలు జ్ఞానానికి ఉన్నట్లుగా భక్తికి పూర్వావస్థ లేదు.

"నా యందు భక్తిలో నాతో లీనమైన యోగులకు వేరే జ్ఞాన వైరాగ్యాలతో నిమిత్తం లేదు. అనగా జ్ఞాన వైరాగ్య సాధనలు వారికి అక్కర లేదని అర్థం. భక్తి మార్గ గాములను, జ్ఞాన వైరాగ్యాలు సహజంగా వాటంతట అవే వస్తాయి.

- అన్య నిరపేక్షత కలది భక్తి. భగవంతుని యందు నిరంతర మనస్సు ఉంచడమే శ్రేయ సాధనమని అర్థం. భక్తి యోగం సర్వసిద్ధిప్రదమైనది. అదే శ్రేష్ఠమైనది. నిరతిశయ ప్రేమతో తన చిత్తాన్ని భగవంతుని యందు లగ్నం చేసేవారు యోగులు.

- కర్మయోగ జ్ఞాన యోగాలను సాధించడానికి శ్రద్ధ ముఖ్యంగా ఉండాలి. శ్రద్ధ లేకుంటే సరియైన నడవడి సిద్ధించదు.

- భక్తి యోగంలో శ్రద్ధ అత్యంత ముఖ్యమవుతుంది. శ్రద్ధ లేకుంటే సాధకుడు అనన్య భక్తితో ప్రవర్తించడం అసంభవమవుతుంది. అప్పుడతని భక్తి సారం లేనిదవుతుంది. శ్రద్ధను సంపాదించడం ఎలా? అన్నది ప్రశ్న?

** "మనస్సును పవిత్రంగాను, సంయతంగాను ఉంచుకోవడం సఫలమైన భక్తి సాధన. భక్తుల సాంగత్యంలో ఉండి నిరంతరం భగవంతుని మహా మహిమను, పవిత్ర లీలా కథలను ఆలకిస్తూ మననం చేస్తూ వుంటే శ్రద్ధ జనిస్తుంది. అంతే కాదు హృదయాల గల పాపం ప్రక్షాళనమై మనస్సు నిర్మలమవుతుంది.

భగవత్కథానకములను, లీలలను వినడం వల్ల పాషాణ హృదయాల కఠోరత కూడా తొలగిపోతుంది. ఆసాధుత్వం తొలగి మనుష్యుని స్వభావంలో విలక్షణమైన పరివర్తన కలిగి సత్యమైన సాధుత్వం సిద్ధిస్తుంది.

భక్త బృందంలో కూర్చుండి భగవంతుని మంగళమయ మధుర గుణగానం వింటూండగా సాధకుని చిత్తం ఏకాకారాన్ని పొంది శరీరం పులకితమవుతుంది. కంఠం గద్గదిక మవుతుంది. కన్నుల నుండి

శీతల బాష్ప ధారలు ప్రవహిస్తాయి. ఆ పురుషుడు ధన్యుడు.

జ్ఞాని తాను మహాజ్ఞానినని అనుకుంటాడు. అటువంటి అహం వృద్ధి చేస్తుంది. జ్ఞాన మార్గంలో పయనించడం దుష్కరం.

భగవంతుని ప్రేమించే భక్తుడు తనను అసంపూర్ణుడనని అనుకుంటాడు. పురోగమిస్తాడు. ఎంత పురోగమించినప్పటికి యథార్థమైన ప్రేమలో ఒక్క క్షణం కూడా తనలో లేదనే భావిస్తాడు. తాను అపూర్ణుడని భావిస్తూనే ప్రాణావసాన పర్యంతమూ సాధన పథంలోనే పురోగమిస్తాడు.

కర్మయోగి జ్ఞానయోగి సాధనసిద్ధిని కోరతాడు. కాని, సిద్ధి చూపు చేరలో ఉన్నప్పుడే తమ సాధనను వదలి పెడతారు. వారికి తమ సాధన భారంగా తోస్తుంది. భక్తియోగి తాను అపూర్ణుడనే భావంతో సిద్ధి సంప్రాప్తించినప్పటికి తన సాధనను విరమించడు.

29/5/97* - గీతామృతం.

26

గురువార
Thursday

* గురువును పొందడం ఎలా?

"శిష్యుడివి కావాలి. శిష్యుడివి కావడంలోనే గురుప్రాప్తి సంభవిస్తుంది."

"గురువు లభించటమూ సహజమూ, సులభమూను కాని శిష్యుడు కావటం, తనలో శిష్యత్వాన్ని ఉత్పన్నం చేసుకోవటమూ అత్యంత కష్టం... అంతే కాదు. శిష్యలక్షణాలు వికసించకుండా ఏళ్ళకు ఏళ్ళు గడిచిపోతాయి. నిజ శిష్యత్వ గుణం పూర్తిగా వికసించిన రోజున అదే క్షణంలో గురువు లభిస్తారు.."

శిష్య లక్షణాలు:- శిష్యత్వానికి ప్రతీక - అంతిమ లక్ష్యం ఒక్కటే - సర్వాత్మనా గురువులో విలీనం కావటం. గురువులో విలీనమై పోయాక సొంత ఆలోచనలు, సొంత భావాలు స్వయం కామ్య, కోరిక - లోభాదిసమస్త విషయాలూ అదృశ్యమై పోతాయి. గురువు ఆజ్ఞయే ఒక్కటే తప్ప అధిక ప్రాధాన్యాన్ని సంతరించుకుంటుంది. దానిలో ఇతరాలోచనలకు తావ్వానికి చోటుండదు. గురు ఆజ్ఞ పాలనే ఒక్కటే శిష్యుని ఏకమాత్ర లక్ష్యం కావాలి"

"విత్తానికి దేనినైనా పొందటం అంత సులువేమీ కాదు. మనం ఎంతో కొంత అర్పించనంత వరకూ దేనినైనా పొందాలని మాత్రం ఎలా ఆశిస్తాం?"

—

పాప తాపాల బారి నుండి తప్పించుకోడానికి ఒకే ఒక ఉపాయమున్నది. అది శ్రీకృష్ణ భగవానుని పట్ల ప్రేమభక్తిని అలవరచుకోవడమే. దాని వల్ల ఇంద్రియాల ఆగమాలు(?), అవగుణాలు నశించిపోతాయి, శ్రీకృష్ణుని శరణు జొచ్చిన వారి వద్ద పాపతాపాలు, దురాచారాలు ఉండటానికి భయపడతాయి, వాటంతట అవే పలాయనం చిత్తగిస్తాయి(?). శ్రీకృష్ణుడు భక్త పరాధీనుడు. తన భక్తులు కోరిన పిలుపుకు వెంటనే వస్తాడు.

April 27
శుక్రవార
Friday

గురుపూర్ణిమ 9/7/98

- అయమాత్మా బ్రహ్మ
- బిందు(?) - అనంతం - ఆనందం - భావం
- జ్ఞానం - ప్రపంచం - ప్రమాణ బద్ధం
- స్వయం సిద్ధం

నామరూప ఆకారరహితంగా ప్రమాణబద్ధ -
- స్వయం సిద్ధం - — - భాష / - అభాష

జీవః - బ్రహ్మమే.

ప్రపంచం - సృష్టి - సృష్టికర్త → పూర్ణజ్ఞానం
సృష్టి - [illegible] - ప్రతిబింబం(?)

కుండ < కుమ్మరి - నిమిత్త కారణం / మట్టి - ఉపాదాన "

సృష్టి → < పరమాత్మ నిమిత్త కారణం / ఉపాదాన " "

కల < నిమిత్త కారణం / ఉపాదాన "

ద్రష్ట - దృశ్యం → నిద్ర(?) కలలో -

సృష్టిలో ఉన్నదంతా పరమాత్మే | పూర్ణమదః పూర్ణమిదం / పూర్ణాత్ పూర్ణమదచ్యతే(?)

తైత్తిరీయ ఉపనిషత్తు — బ్రహ్మ - కారణం(?)
↓
సత్యం, జ్ఞానం, అనంతం, బ్రహ్మ

అనంతం → దేశకాల వస్తువులచే విభజించబడనిది(?).
ద్వైతం — [illegible].
ఉన్నట్టు [illegible] ఉంటుంది - అసత్ - మిథ్య - మాయ
- అసత్ - మిథ్య -
నామరూపాలు "

పూర్ణ

April

28

సాకారం – ద్వైతం –
నిరాకారం – అద్వైతం.

शनिवार
Saturday

ద్వైతం →

9 am ద్వైతమైన నిత్య ఉపాసనలు - బాహ్యపూజలు.
- ఎప్పుడూ మనసు చేయకూడదు ఉండాలి శం. భాష్యం.
- పూర్వోక్త సాధనం - ఎలా చేసి

10 am సాధకుడు అనుభవ
కాలనియమం మనసు పెట్టి → కాలం నిలువదు.

11 am రాగద్వేషములు – మలదోషము. — ①
అవరణ దోషం తొలగాలి.

② – విక్షేప దోషము – మనస్సు చంచలముగా
ఉన్నది

1 pm ① & ② లేకపోతే ఆవరణ భంగం చేసే
శాస్త్ర విషయాలు అందుతాయి

2 pm ✱ కర్మయోగము – రాగద్వేష నివారణ. — I

29 ✱ ఉపాసనయోగము, ప్రాణాయామ మనస్సులో ఉన్నవాడు.
रवि - Sun

✱ కర్మయోగము – మలదోష నివారణ.

II ✱ మనస్సు చంచలముగా ఉండకుండా
ఉండాలంటే 'సంధ్యావందనాది ఉపాసనలు చేయా
లి'.
- విక్షేప నివృత్తి జరుగుతుంది.

పై రెండు జరిగిన తర్వాత గురువు ద్వారా అందిన
జ్ఞానం అందుతుంది శాస్త్ర మార్గంలో
ఉపదేశాల్లో ~~ఉన్నతమైన~~ దర్శనమవుతుంది.

April

30

సాయి సుందర ప్రవక్త

- నిన్ను లక్ష్యాన్ని తెలుసుకొనడానికి కోసం
ప్రయాణం కాదు. కాలం ప్రధానం కాదు. మరి ఏది

सोमवार
Monday

ప్రధానం? జ్ఞానం కలిగిన గురువు. మోక్షాన్ని కలిగిం
9 am చేవాడు. కాబట్టి మన ప్రయాణాన్ని వేగవంతం కాని మన
కుటుంబ పరిస్థితులు కాని మనకు ఇష్టం లేనివి రావచ్చు. అవి
అనుకూలమైనవి కాకపోవచ్చు. కానీ అవసరమైనవని
10 am మనం గ్రహించాలి. అటువంటి పరిస్థితులలోనే మన
శక్తిని, విశ్వాసాన్ని, శ్రద్ధను కాని కర్మయోగం ద్వారా ప్రమాణం
మన సాధనకు కావలసిన వాటిని మన అంతర్యంలో లభ్యాలు
11 am కాని ఆ దారితో ప్రసాద పాత్రలుగా ప్రసరింప చేయాల
ఉంటుంది. ఏది కూడా మన దగ్గర లేనిదాని ఇతరులకు పంచలేము.
ఇంట్లో భర్త, పిల్లలు, అత్తమామలు మొ॥(వి) ప్రేమతో అనురాగంతో
12 noon సేవా భావంతో జీవించడం అలవరచుకోవాలి. పద్ధతిలో,
సహనంతో పిల్లల ఆలనా పాలనా, వారి ప్రవర్తనలను చక్కదిద్దు
కోవాలి. ఇటువంటి మార్గం కావాలంటే ముందు మనం
1 pm ఆదర్శంగా జీవించగలగాలి. అందుకని నాకు ఇప్పుడు నేను
ఇంతవరకు చెప్పిన విషయాలను నాలుగు సూత్రాల రూపంలో
అందిస్తున్నాను. వీటిని మీరందరూ వ్రాసుకొని నిత్యం
2 pm మననం చేస్తూ హృదయంలో నిలుపుకోండి :-

1) మొదటిది :- ఆధ్యాత్మికాలను జీవితంలో ఎప్పుడూ
లక్ష్యంతో పెట్టుకొని గ్రహించండి.

3 pm 2) రెండవది :- జరిగేవాటిని అంగీకరించడం.

3) మూడవది :- సరైన అవగాహనతో ఇంట్లో అందరిని
అక్కున చేర్చుకోవడం.

4 pm 4) నాల్గవది :- పరిస్థితులు మన అధీనంలో ఉండవు.
ప్రవర్తన మన అధీనంలో ఉంటుంది.
అని తెలుసుకోవడం.

5 pm ఇలా చేస్తే అన్నీ బాగుంటుంది. ఆ జరిగే అనుభవం అందరికీ ఉంటుంది
జీవితం పట్ల అవగాహన :- ① అనుకోనివి జరగడం
② దైవ భాగ్యాలు ③ మన సంబంధమైన బాధలు ④ మనం
6 pm ఆస్తులు ఉన్నా సాయి కన్నా ఉన్నత స్థాయిలో ఉండాలనుకోవడం
⑤ గృహంలో సహకారం

పై అన్నీ కారణాలు.. దుఃఖానికి కారణాలు ----



శ్రీ శారదా ప్రసంగములు..

27 शुक्रवार Friday

- హిందూ మతాచారము ప్రకారము
పూజ్యస్థానీయులు బాలిక నెత్తిని
9 am కాళ్ళు తగులనీయుటకు వీలుకాదు.
- ఎల్లప్పుడు ఏదో యొక పని చేయుచుండుట వలన
మనస్సునకును, శరీరమునకును గూడ ఆరోగ్య
10 am కరముగ నుండును.
- నిష్కపటమైన భక్తి గలవారు భగవంతునకు
అత్యంత ప్రియులు; కావుననే మన అంతరాళ్ళలో
11 am వారియందభిమానము.
- జగన్నాథుల రథమునందలి విష్ణువిగ్రహమును
చూచిన వారికి భగవదనుగ్రహము కలుగునని
12 noon హిందూ జనసామాన్యము యొక్క నమ్మకము
- ఆడువారికి శీఘ్రముగా కోపము రాకూడదు.
వారు సహనము నభ్యసింపవలయును. బాల్య
1 pm మునందు వారికి తల్లిదండ్రులతో రక్షకులు,
యౌవనములో భర్త రక్షకుడుగా నుండును.
సామాన్యముగా ఆడువారికి అభిమానము
2 pm ఎక్కువగా నుండును. వారిని కలవరపరచుటకు,
ఒక మాటయే చాలును. ఈ రోజులలో మాటల
కేమి కొదవ? కనుక కన్యలు వారు కష్ట
3 pm సమయములందు తల్లిదండ్రులను గాని
భర్తలను గాని యెదిరింపక వారికి విధేయు
లై యుండుటకు ప్రయత్నింపవలెను.
4 pm - కామినీకాంచనముల రెండిటిని పరిత్యజింపు
టకై జనుల నందరిని ఆయన (రామకృష్ణులు)
యెల్లప్పుడు హెచ్చరించుచుండెను. వాదోప
5 pm వాదములు చేయుట ఆడువారికి తగదు.
వాదము వలన వెంటనే బుద్ధి మందులకును
భగవంతుని గ్రహించుటకు సాధనము కాదు.
6 pm బ్రహ్మము వాదము వలన తెలియు విషయమా?
- ఆధ్యాత్మిక బోధను గ్రహించుటకు అభ్యాసకులకు
అర్హత యుండవలయును.

1990

28 July जुलाई — సాత్త్విక గుణము వలన లాభములు

Saturday शनिवार

* సృష్టి సమయమున జనులు సత్వ గుణ యుక్తమైన తేజస్సుతో పుట్టిరి. ప్రకృతి నప్పటి నుండియు వారు జ్ఞానులే. ఈ కారణము వలన, జగత్తు యొక్క అనిత్య స్వభావమును వారు
9 am వెంటనే గ్రహించి, దానిని పరిత్యజించి, పారమార్థిక సాధన చేయుచుండెడివారు. మిక్కిలి త్వరితముగా వారికి ముక్తి లభించుచుండెను. తన సృష్టి వ్యర్థమై
10 am పోవుచుండెనని సృష్టికర్త గ్రహించెను. ఇట్లు ముక్తి నొందిన జ్ఞానులు జగన్నాటక నిర్వహణమునకు పనికి రాకుండిరి. పిమ్మట, భగవంతుడు సృష్టిని
11 am మరల ప్రారంభించి, సత్వముతో రజస్తమోగుణములను గూడ కలిపెను. ఆయన ఉద్దేశమప్పుడు నెరవేరెను."

12 noon "భార్యా భర్తలు మత సాధనలను గురించి యేకాభిప్రాయులై యున్నచో, ఆధ్యాత్మిక వృద్ధి వారికి సులభముగా కలుగును".

1 pm అవసరమైనచో గురువునకు కూడ మనమేది ధర్మమో చెప్పవలసినదే. శిష్యులట్లు చేయుటలో విశేష మెంత మాత్రమును లేదు. కాని గురువు నందు
2 pm శిష్యునకు అచంచలమైన భక్తి యుండవలెను.

29 रवि - Sun

గురుని ప్రవర్తన యెట్లున్నను, నాటనియుండ దట్టి భక్తి కలిగియున్నచో, శిష్యుడు ముక్తిని సాధింపగలుగును.

- తన యావజ్జీవము నొక మనుష్యుడు భగవత్సాక్షాత్కారము కొరకై ఎన్ని కఠిన సాధనలను చేసినను లాభము లేకుండును. కాని మరియొకరికి ప్రాయికముగా ఏ కృషియు లేకయే పరమార్థము లభించును. ఇది భగవంతుని దయపై ఆధారపడి యున్నది. ఆయన కిష్టమున్న వారికి తన దయను ప్రసాదించును. దేవకృపయే బహుముఖ్యము.
- మీరు లోలోనే భగవంతుడు ప్రసన్నుడు కాజాలడు.
- ఎవరైనను ప్రతి దినము భగవంతుని భగవద్దర్శనమును బడయగలరా? ప్రతి దినము గాలము

जुलाई July 30

Monday सोमवार

వేసిన వెంటనే చేపలు దొరకునా? ఎన్నియో [illegible] కలుగును. కనుక సాధకుడు సాధన సలుపుచుండవలెను. జపము (భగవన్నామ స్మరణము)
9 am [illegible] చేయుచుండవలెను.
- భగవన్నామమునకును, భగవంతునకును భేదమేమియు లేదు. ఆరంభదశలో మనస్సు
10 am గ్రముగ నిలువలేక పోయినను పట్టు విడరాదు. జపము గావలెను.
- మానవ శరీరమును బాగుగా కాపాడుకొనుడు! ఇది
11 am నేడున్నది, రేపుండదు. ఈ ప్రపంచము దుఃఖమయము. ఎలాగ జన్మ మెత్తుటకు జనులెల కోరి వ్యాపన పడవలయును. దాని ప్రాపంచిక
12 noon బాధల నుండి శరీర మొక్కటే తప్పించలేక పోవలెను. 'అమ్మా! ఓ తల్లి'
- మన పిల్లలపై ప్రేమ చూపుచుండవలయును.
1 pm పని లేకుండ మన పిల్లలు నుండరాదు. సోమరులుగా యుండినచో బహువిధములైన చెడు తలంపులన్నియు మనస్సులో
2 pm కలుగును. అవి యెన్నటి వంటివో ఈ మనస్సు. అది నాయము వేగముగా బరువెక్కుచుండును. కనుక మన పిల్లలు
3 pm ప్పుడు ఏ వేషన/విహారం చేయుచుండవలయును. భగవత్ప్రార్థనకు మనము కష్టపడి సాధన చేయవలయును.
4 pm - ధ్యానము చేయుచుండినప్పుడు కుండలినీ నాదము వచ్చును. శరీర స్థితి యున్నప్పుడే మాత్రమే, ఎడమ ప్రక్క నుండి నాదము వచ్చును.
5 pm కుండలినీ శక్తి ఊర్ధ్వముఖమైనప్పుడు ఈ సంఘటనలు జరుగును. కుడి ప్రక్క నుండి వచ్చు నాదమే నిజమైనది. కొంత కాలమునకు మనస్సు
6 pm గురువకును: ఏకాగ్రతతో రెండు నిమిషములైనను భగవంతుని ప్రార్థించవలెను [illegible]

1990

31 July

मंगलवार
Tuesday

యును, ధ్యానించుటయును, చంచల
మైన మనస్సులో గంటలకొలది చేయు
జప తపాదుల కంటె చాలమేలు

- శ్రీ రామకృష్ణ గురుదేవులు బహు కఠిన తపస్సు
9 am చేసి మానవకోటి విమోచనకై దారి వెల్లడి చేసెను.
- "శరీరము వేరు, ఆత్మ వేరు. ఆత్మ శరీర
మంతటను నిండి యుండును. అందువలననే నా కాలు
10 am లోని బాధ నాకు తెలియుచున్నది. ఈ మోకాలు
లో నుండి నా మనస్సును వేరు చేసి వేయు వేడల
అక్కడ నాకే బాధయు నుండదు.
11 am - మంత్రము వలన శరీరము పావన మగును.
భగవన్నామము ఉచ్చరించుట వలన మానవుడు పవిత్రు
డగును.
12 noon - శరీర శుద్ధి కొరకే సకల గురు ముఖమున మనము
మంత్రోపదేశము పొందవలెను. చెవిలో మానవ
గురువు మంత్రము ఉచ్చరించునే గాని భగవంతుడే
1 pm ఆత్మకు తేజస్సు నిచ్చును. చిత్తశుద్ధి లేనిదే
మన కోరిక లభించదు. సాధకునకు గురు కటా
క్షము, భగవత్కటాక్షము, వైష్ణవ కటాక్ష
2 pm ము కూడా కలిగినను, ఒకని దయ లేనిచో
వానికి దుఃఖము సంభవించును. మనస్సు అను
ఒకడు. సాధకునకు వాని మనస్సు సుము
3 pm ఖముగా నుండవలయును.
- ఐశ్వర్య కోటులు భగవంతుని యందే
పూర్ణ కామసిద్ధిని గాంతురు. కనుక వారి
4 pm కెట్టి వాంఛ లేనియు నుండవు. ఏ విశిష్టమైన
ఫలాపేక్ష లేని దివ్యప్రేమ, ఆశయమే మాత్రము
న్నను వేరొకని సాధ్యము కాదు.
5 pm భగవంతుని శరణు జొచ్చిన వారి విషయము
నే విధించిన యాజ్ఞలనే, విధి మాఫు చేయును.
భగవత్సాక్షాత్కారమైన మానవుని కెటువంటిది. వారి
6 pm కి తలపై కొమ్ములు మొలుచునా? ఇట్టి తేడా యేమి
జరుగదు. అట్టి వారికి నిజానికి [illegible]

August 1

बुधवार
Wednesday

శక్తి వికసించి, అపరోక్ష జ్ఞానము కలిగి
వారు జనన మరణముల కతీతులగుదురు.
పరతత్త్వమును భవము కలవారై భగ
వంతుని తెలిసి కొనగలరు. [struck]
9 am [struck] అఖండ సచ్చిదానంద స్వరూపుడైన
లేనిచో భగవంతుడెవరితోనైన సంభాషించు
చున్నాడా? అట్టి మహానుభావుల బ్రతుకుల మాత్ర
10 am మే భగవంతుని సందర్శించి ఆయనతో
మాట్లాడి సన్నిహిత సంబంధ మేర్పరచుకొనుటకు
మానవులకు వీలగును.
11 am నామ రూపములు చెప్పు ఈ ప్రపంచము వేరే
మింకేమి లేదు. జడ పదార్థమును మన విషయము
లు ఇట్టు చేయుటకు వీలులేదు. కనుక భగవంతుని
12 noon ముక్తి నొసగు శక్తియు లేదను విషయమే చివరకు
తేలు సారాంశము.
- పరిపూర్ణ జ్ఞానము కలుగనంత వరకు, పోయి
1 pm వాదము లెత్తి పెదదు.
- భగవంతునకు విశేషమైన శక్తి కలదు. ఇచ్ఛా
మాత్రమున భగవంతుడు కావలసిన ప్రపంచము
2 pm లు సృష్టించగలడు, భగవంతుడు వలదనిన అవి
యెల్ల నిర్మూలమగును.
- జపము మరియు పారమార్థిక సాధన: ఈ సాధ
3 pm నల వలన పూర్వ కర్మ బంధములు తొలగి
పోవును. భగవంతుని యెడల ప్రేమ భక్తి లేని
యెడల భగవత్సాక్షాత్కారము లభించదు. నిని
4 pm వలన ఇంద్రియ నిగ్రహము కలుగును.
- భగవంతునకును భగవద్భక్తులకు భాగ్యవంతులు
ధన రూపమున సేవ చేయవలెను. పేదలు భగ
5 pm వన్నామ స్మరణ రూపమున భగవంతుని ఆరాధింప
వలయును.
ప్ర: భగవంతుని కొరకు మన కాంక్ష యెట్లు కలుగును?
6 pm జ: నీవట్టి గాఢ వాంఛను బలవంతముగ కలుగజేసుకొనుము.
అంతే భగవంతుని దయ కలదు.

2 August अगस्त
गुरुवार Thursday

– ఆశవలననే మనిషి శరీరమును విడిచి మరియొక శరీరమును దాల్చుచున్నాడు. చివరకొక కలకండ పలుకును తినవలయునను ఆశ తీరకున్న యెడల, అందుకై పునర్జన్మ కలుగును. ఆశను చిన్న విత్తనముతో పోల్చవచ్చును. మర్రి విత్తనము మిక్కిలి చిన్నది. అందుండి శాఖోపశాఖలుగల పెద్ద వృక్షము పెరుగును. ఒక పరక నుండి లేచి మరియొక పరకపై వాలగడు నుంచునట్లు జీవాత్మ ఒక శరీరము విడిచి మరియొక శరీరము దాల్చును. ఆశలేనివారు కోరికలేని యోగులై, మరుజన్మలేని మోక్షము పొందుదురు. ఆశవలన నానావిధ శరీరములు వచ్చును, పూర్వ జన్మలలో పుణ్య కార్యములను చేసియున్న యెడల మానవునకు పారమార్థిక జ్ఞానము ప్రాప్తిగ లభించును.

– పరమాత్మను పొందు కొఱకైన ప్రయత్నముల విషయములలో కూడ నిజము. ఈ జన్మలో జపము, కఠిన సాధనలను చేసిన యెడల, రాబోవు జన్మలో దీనింకను నెక్కువగా అభివృద్ధి గాంచుదువు.

– భగవంతుడు దొరకనివ్వని వంటివాడు. అడుగని వారికి ఆ పరమార్థ మొసగడు; మరియొక తెంపు అడిగినను వారికి తెలియడు. అది యెంతటి వాని చిత్త విలాసము.

– "నీ శరీరమును, మనస్సును భగవన్నామ స్మరణచే పరిశుద్ధము లగుగాక"

– భగవన్నామమును జపించి సార్థకము లగుటకై భగవంతుడు మనకు వేళ్ళ నిచ్చియున్నాడు.

శిష్యుడు:– జీవునకు సత్కర్మకు గాని దుష్కర్మకు గాని మొట్ట మొదటి ప్రేరణ యెచ్చటు నుండి వచ్చుచున్నది? ఈ జన్మలోని ప్రేరణలు పూర్వ జన్మలో చేసిన కర్మలే కారణమని, ఆ పూర్వపు జన్మలోని ప్రేరణలకు దానికి ముందుండిన జన్మలోని కర్మములే కారణమని సమాధాన రూపముగా

अगस्त August 3
शुक्रवार Friday

మోక్షము చెప్పవచ్చును. కాని దీనికి మితి ఎక్కడ?

అమ్మగారు: భగవంతుని సంకల్పము లేనిదే యేమియు జరుగదు; గడ్డి పరక కూడ కదలింపబడదు. మంచి కాలము వచ్చినప్పుడు భగవంతుని ప్రార్థించవలెనను కోరిక మనకు కలుగును; చెడ్డకాలము వచ్చినప్పుడు దుష్కర్మలను చేయుటకు తగిన సహాయములన్నియు వానికి లభించును. భగవత్సంకల్పమును బట్టి యే యే పని ఎప్పుడు జరుగవలెనో అది అప్పుడు జరుగుచుండును. మనుష్యుల కర్మలలో దైవసంకల్పము ప్రతిబింబించుచుండును. మన స్వభావములన్నియు మన మన కర్మలచే నిర్ణయింపబడుచున్నందున, మనము సర్వసమాన భావము కలిగియుండవలయును. ఇది యెట్లుండగ, కర్మలను కర్మలే హరించును. మంచి సత్కర్మ చేయుటవలన అది పురాకృత దుష్కర్మను పోనాడును. ధ్యాన, జప, పారమార్థిక చింతనాదుల బలముచే పూర్వ పాపములు నశించును.

– ఆధ్యాత్మికోన్నతి నెక్కువగా గాంచిన జీవులు తప్ప మిగిలిన జనులందరు ప్రేత శరీరములో నొక సంవత్సరము వరకు నుండును. మిన్నంటి ఆ గతించిన జీవుల సంతృప్తి కొరకు గయలో పిండ ప్రదానము చేసి తర్పణము విడుచుదురు. దీని వలన, గతించిన జీవులకు ప్రేత శరీరము నుండి విమోచన కలుగును. తరువాత వారివారి జీవలోకములకు వెళ్లి అచట సుఖమో దుఃఖమో కొంతకాలము అనుభవించి వారి వారి కోరికలకు అనుగుణమైన మనుష్య జన్మ నెత్తుదురు. మరికొందరా లోకములో నుండియే మోక్షము బడయుదురు. ఈ జన్మలో నేదో యొక పుణ్యకార్యము చేసిన మనుష్యునకు ప్రేతావస్థలో పారమార్థిక జ్ఞానము పూర్తిగా నశింపదు.

4
शनिवार Saturday

- గతించిన జన్మలున్నట్లు తరస్థితిని బట్టి
ఇప్పటికి కొంత కాల మునుముందటికి సందేహ
మేమి లేదు. కాని తరువాత వారు తమతమ
పూర్వవాంఛలకు అనుగుణముగా ఈ లోకమున
మరల జన్మింతురు. నరజన్మ నెత్తిన తరువాత వారిలో
కొందరికి ఆ జన్మలోనే ముక్తి లభించును; మరికొందరు
వారి వారి కర్మఫలముల ననుభవించుటకు మరల జన్మ
నెత్తెదరు. ఈ ప్రపంచ మొక చక్రము వలె గిర గిర
తిరుగు చుండును. ఆశలన్నియు ఏ జన్మలో పూర్తిగా
తొలగి పోవునో, అదియే మనుష్యులకు తుది పుట్టుక.
- సూక్ష్మ శరీరము గాలితో చేయబడిన శరీరము వంటిది.
- జనులు బాలా జాగ్రత్తగా జీవింపవలయును. ప్రతి కర్మ
కు ఫలము తప్పక కలుగును. పరుషము లాడి ఇతరుల
నవమాన పరచుట కాని, వారి బాధలకు కారణభూతు
లగుట కాని ఎవరికిని మంచిది కాదు.
- కాలక్రమమున భగవంతుడు ఉన్నట్లు కూడ మనకు
అనిపించదు. జ్ఞాన వికాసము కలిగిన వారి దేవత
లందరును మాయ యని తోచును. సర్వమును కాలము
లో ఉత్పన్నమై, కాలములోనే అంతమొందును.
నిజముగా భగవంతుడు మున్నగు విషయములు
జ్ఞానోదయమైన తోడనే మాయమగును. అప్పుడే
విశ్వమంతట నిండియున్నట్లు సాధకుడప్పుడు
గ్రహించును. ఇది కార్యసిద్ధియే.
- భక్తుల సంతృప్తి కొరకే వారు నైవేద్య మారగింతురు.
ఆ పవిత్ర ప్రసాదము వలన చిత్తశుద్ధి కలుగును.
మొట్ట మొదట భగవంతునకు నైవేద్యము చేయకుండ
నెవరైన భోజనము చేసిన యెడల వారి అంతఃకరణ
అపవిత్రమగును.
భగవంతుని మనమెంత వరకు ప్రేమించుచున్నాము
విషయము కేవలము మన అంతరంగిక భావ తీవ్రత
పై నాధారపడి యుండును. అన్నిటికిని భగవత్ప్రే
మయే ముఖ్యము.

6
सोमवार Monday

- కావలసినది భగవంతుని దయయే.
కనుక జనులు భగవంతుని దయకొరకు
ప్రార్థింపవలెను.
- సాధకులు నవీ భారమున గూర్చి భగవంతుని
ప్రార్థింపవలయును. సముచిత కాలమున వారు
తరింతురు.
- భగవంతుడు కేవలము మనవాడే. ఇదియే శాశ్వత
సంబంధము. మనకు భగవంతుని యందు గల భక్తి
తీవ్రతను బట్టి, మన కాయన సాక్షాత్కారము కలుగు
చుండును.
ఈ జాగ్రదవస్థ కూడా స్వప్నమే.
- 'నా భక్తుల అవసాన కాలమందు వారికి నే నండయై
నిలువవలెను' అని శ్రీ రామకృష్ణులు చెప్పిరి.
ప్రాపంచికముగా తానెంత యభివృద్ధి గాంచె
నో, తన కెంత జ్ఞానమును, భగవద్భక్తియును
కలిగెనో అదే మనుష్యుని నైజము దాని యంతరాత్మ
యే చెప్పును.
- తప్పక క్రమక్రమముగా మాయా బంధములను
త్రెంచి వైచుట కాని, నిరాకారముగా జూడగాని వారు
భగవంతునిలో ఐక్యమగుదురు. ఈ శరీరమున
కు ఆవలి కారణము ఇందుకు సందేహమే
యుండదు. ఆశాతీతము లేనిదే శరీరము
జీవించి యుండ జాలదు. ఆశలు పూర్తిగా నశిం
చిన మానవునకు సర్వము సమాప్తము కాకున్న
దని అర్థము.
దేవతలును, అసురులును ఎంతటి వారైనను
ఈ భూమి పై మరల జన్మించుచున్నారు; సూక్ష్మ
శరీరములతో నాహారమును తినలేరు. మంచి
లాడ లేరు. కనుక ఆ స్థితిలో వారు చాలా కాలము
జీవింపజాలరు.
- పితృలోకము, సత్యలోకము, ధ్రువలోకము
మున్నగు నెన్నియో పరలోకములు కలవు.

7 August अगस्त

मंगलवार Tuesday

- భగవంతుని సేవ చేయుచుండాలి (ఒకేలాగ గలవారు). ఇంతవరకు గలిగినంత యుగము లక్కాలకి త్యాగ నిమగ్నులైయుండవలెను.

9 am - నిర్వాణ సిద్ధియైన తర్వాత కూడా ఈశ్వర కోటి తన మనస్సుని అనిత్య చేతనస్థితి నుండి ఆత్మ క్రిందకు దిగి కొని వచ్చి సామాన్య ప్రపంచ జ్ఞానావస్థలు మెలగింపగలడు.

10 am - ఆసలను విడువగలిగినంతగా ఈ సృష్టియే అంతమొందియుండును. ఆసల నంతయును విడువలేదు కనుకనే, సృష్టి జరుగుచున్నది. ఆసలు కలవారు మరల మరల

11 am జన్మమెత్తు చుందురు.

- జనన మరణముల నుండి ముక్తి, ఆవాగమనము కూడ లేనప్పుడు మాత్రమే, సుసాధ్యము. ఆ సమయ

12 noon మెండైన సుఖము, శాంతి వలనను లాభము లేదు. ఎవరి కైనను భూమిపై పేరు కీర్తి ప్రఖ్యాతి యైనను, అట్టి మానవ వ్యక్తి ఆసలను విడనాడని

1 pm యెడల, యేమి లాభము?

- ఈ మాయా ప్రపంచమున సర్వజ్ఞుడై యుండగల వాడొక్క భగవంతుడే.

2 pm - భగవంతుని కీర్తి స్థానము (?). కొంత మంది అడిగినను వారికీయడు. మరి కొందరడుగక పోయినను తనకు తాను తడవి వారికిచ్చును. ఇట్లిచ్చినవారు బహుశః

3 pm వారి వారి పూర్వ జన్మలలో పుణ్యకార్యము లెన్నియో చేసి యుందురు. అందుచేత వారు భగవదనుగ్రహము నకు పాత్రులైరి. సర్వము మానవుల పురాకృత

4 pm కర్మపై నాధారపడియున్నది. కర్మ అంతమొందిన వారికి భగవత్సాక్షాత్కారము కలుగును. అదియే వారి కడపటి జన్మము.

5 pm - భగవన్నామము స్మరించు వారెన్నటికీ బాధపడరు. భాగ్యమే వారి భూషణము.

- శరీర స్థాపకము (?) పొందుటకు ముఖ్య మనసున

6 pm గల ప్రధాన భావమును బట్టి జన్మ మరణాంతర స్థితి ఏర్పడును.

अगस्त August 8

बुधवार Wednesday

- భక్తులను నేను ముంచి (?) ... చేయుచున్నప్పుడు వారి పాపముల నేను భరించెదను. అట్టి సమయమున, "ఈ శరీర స్థితి నను పోనీ కలిగినదే; నాలు

9 am సర్వమునకు గ్రహించుచున్నాను!" అని చెప్పుచుండును.

- పారమార్థిక విషయములలో సాధకుడు విశ్వాసము కలిగి యుండవలెను.

10 am - దైవము వస్తువొకటి యున్నదను దృఢవిశ్వాసము మానవునకున్నచో, అటువంటి సంసారముల మునుగగలడా?"

11 am - కర్మఫల మనుభవింపక తప్పదు. కాని భగవన్నామ స్మరణ వలన నా యా దుష్ఫలముల తీవ్రతను తగ్గించుకొనవచ్చును. నాగలి చాలంత పెద్ద పుండు నేను కలుగ

12 noon వలసి యుండిన యెడల అది ఒక సూది గుచ్చినంత బాధపడవచ్చు. జపతపములచే కర్మ ఫలములను చాలవరకు నివారించవచ్చును.

1 pm పావన భగవన్నామ స్మరణ కర్మఫలముల తీవ్రతను తగ్గించును.

- మనస్సు బహు చంచలము. సుఖ దుఃఖములు కాని,

2 pm ఆశలు కాని దుఃఖములు కాని ఎవరికైనా మనస్సు నందే తోచుచుండును. దోషపూరితమైన మనస్సు కలవాడే యితరుల దోషములను చూడగలుగును.

3 pm ఇతరుల దోషము లెన్నుట వలన వారికి కలిగిన దేమైనా సంభవించునా?

- నిర్మల మగు మనస్సు గల వారికి సర్వమును

4 pm నిర్మలముగనే కనపడును. పూర్వజన్మమందు పారమార్థిక సాధనలను చాల కఠిన నియమముల నాచరించిన వారికి మాత్రమే పుట్టుకతో

5 pm పవిత్రమైన అంతఃకరణ కలుగును.

- "తన కామమును తొలగించు కొనువాడే నిజముగ స్వతంత్రుడు. ధనము పోయిన తర్వాత

6 pm యేమి యెంత విలపించిన నేమి లాభము.

-"భగవంతుని విషయమై యథార్థము
ను తెలిసికొనినచో తప్ప, పరమసత్య
ము గురించిన జ్ఞానమును పడయుట
ఎవరికైనా సాధ్యమగునా?

9 am - భగవంతుని పాద పద్మములకు శరణాగతులైన
వారికి ముక్తి లభించునను మాట నిజమే. కాని
జగదీశ్వరునకు అర్పితము చేసికొనిన వారి
10 am విషయమును, ముముక్షువుల విషయమును
తెలిసికొనుడు. వారికి నరకమంటయు పరంజ్యోతి
దర్శనము. ఇప్పుడు తెలిపిన సమస్త జంతువులకును
11 am పురుగులకు కూడా దివ్యప్రత్యక్షము. భక్తుడైనను,
నాస్తికుడైనను, మహాంతరుడైనను, చివరకు కీటకమైన
నను సరే, ఇప్పుడు మరణించిన ప్రతి జీవికి తప్పక
12 noon ముక్తి కలుగును.

- మహోన్నతం మాటలయందు నమ్మకము లేకున్నను,
దీనిని శాయగల దేమున్నది? మహాత్ములు సాక్షి
1 pm సత్పురుషులు నడచిన మార్గము కాకే వేరే మార్గ
మింకేమి కలదు.

- ఈ కలియుగమున కేవలము సత్యము నాశ్ర
2 pm యించినవారికే భగవత్సాక్షాత్కారము లభించును.
"సత్యమును తప్ప వేరే మెన్నడును పలుకని
మానవుడు భగవంతుని ఒడిలో పరుండియున్నాడు".
3 pm - భగవంతుడే మన తల్లియును, తండ్రియును.
"భగవంతుడే మన తల్లియు తండ్రియు నగుచున్నాడు"
గురుదేవులు ప్రార్థించు వారికి సర్వదివ్యానుభూతులు
4 pm కలుగును. నన్ను ప్రేమించువారికి అన్నవస్త్రముల లోటు
ఉండదు. వారికి ఎట్టి లోటుకూడా కలుగదు. వారిని
ప్రేమించువాడు నాకిక్ సమస్త కష్టములను తొలగి
5 pm పోవును. శ్రీవారి భక్తులందరు నెంత సుఖముగా నా
న్నిన్ నీవు చూచుచుంటివిగదా?

- శ్రాద్ధ కర్మ సమయమున పెట్టుచుడు అన్నమును తినుట
6 pm మరదు. పారమార్థిక జీవితమున ఇది హానికరము.
నీవు తినునదెల్ల మొట్టమొదట భగవంతునకు

నివేదన కావలెను. ఇట్లు నివేదనము కాని
అన్నము నెవరును భుజింపకూడదు. మనము
తిను అన్నమును బట్టియే, మన రక్తము
కూడ ఉండును. నిర్మలమైన ఆహారము
9 am నుండి నిర్మలమైన రక్తము, మనస్సు, బలమును
కలుగును. చిత్తశుద్ధి యున్నచో ప్రేమ భక్తి లభించును.
- భగవదర్పితమైన ఆహారమును భక్తులు భుజింపవలెను.
10 am - మెల్ల మెల్లగా మీ తప్పును తెలుసుకొనుడు. ఈ జన్మలో కొంత
మొదలు, రాబోవు జన్మలో కొంత మెరుగవగలదు -
ఈ రీతిని మోక్షప్రాప్తి గాంచుదురు. శరీరము నశ్వ
11 am రమే మాన్యులందరు; ఆత్మ యున్నది, ఎల్లప్పుడు
శాశ్వతమై యుండును.

- ఒకానొక నాయకుడికి అవసరమైన ప్రాయశ్చిత్తము చేసి
12 noon కొనకుండ దాని వలన నే మానవుడైనను మరణించి
నట్లు వానికి రాబోవు జన్మలో అదే వానికి సంప్రాప్త
మగును. చనిపోవు నప్పుడు సదా నీ భగవన్నామము
1 pm ను స్మరించును గనుక, నతనికి మోక్షము లభించును.
- ఒక మనుష్యుడు కుటుంబములో తన కర్మఫల
విశేషము వలన మరల పుట్టి చచ్చుచుండును.
2 pm - మనస్సున్నప్పటికిని నిర్మలము కాదు. అపరిశుద్ధమైన
మనస్సు, సులభముగా నిర్మలము కాదు.
- జ్ఞాని పునర్జన్మ కెప్పుడైనా భయపడునా? అటువంటి
3 pm ప్రాపమును పొందడు. నిరంతరము భయపడు
చుండువాడే అజ్ఞాని. వాడే బంధనములలో చిక్కు
పడి పాప కళంకము నొందును. కోటి కాలపు జన్మల
4 pm వరకు అనంతమైన దుఃఖములను, బాధలను
అనుభవించి, తుట్టతుదకు భగవంతునే కాంక్షించును.
- మానవ జన్మలో నెట్టి సుఖమును లేదు ఈ లోకమం
5 pm దలి నిజమైన దుఃఖమే అయినను ఇట్టి సుఖము
మనకు నామమాత్రమే.
- సర్వ విశ్వాంతరాత్ముడగు భగవంతుని ప్రార్థిం
6 pm పుము. తన యమోఘమైన సౌందర్యము లోకుద్ధ
రింపక నిను గ్రహించును

- అనంతమగు ఈ సృష్టి అంతయు
భగవంతునిది. నేను భగవంతుని బొమ్మను
పనిలో వాని కేమి తెల్సు? భగవంతుని
తలపెట్టినదేని తలపెట్టని వారెందరో
యున్నారు. శివాజునిని స్మరింపనిలో దేవేంద్రుడు
కృష్ణుడు వారి మాయచే జనులు వాని
మరచి యున్నారు. "వారు బాబా గనిపించుచున్నారు; వారి
నిజ రూపముండదు". అని వారిని చూచి భగవంతుని
దయ కారా యుండును.

- జీవునకు ప్రవహించుట నీటి స్వభావము; కాని
సూర్యుని కిరణములు నీటి నాకసము వైపునకు
పైకి తీసుకొని పోవును. ఇట్లే మనస్సు సహజ
ముగా యిష్టవిషయములపై, భోగ్య పదార్థము
లపై పోవుచుండును; కాని భగవంతుని దయ
యున్నచో మనస్సు మహోన్నత విషయములపై
పోగలుగుచుండును."

- "ధైర్యము విడనాడక ప్రార్థించుచుండుము. కాల
క్రమమున సర్వమును ప్రాప్తించును. పూర్వకాలమున
మునులును, ఋషులు పెక్కు యుగములు భగవంతుని
నికొరకు తపస్సు చేసినను, కృతార్థులు కాలేదే!
ఒక క్షణములో నీకు భగవంతుడు ప్రత్యక్షమును
కావలెనని కోరుచున్నావా? ఈ జన్మలో కాకున్న
రాబోవు జన్మలోనో, ఆ జన్మలో కాకున్న దాని
తరువాతి జన్మలోనో నీ మనోరథము ఫలించును.
భగవంతుడు ప్రత్యక్షమగుట అంత సులభమా?
దాని యందు శ్రద్ధ కలిగియుండుట సులభమార్గముగా
కనబడుచుండుటచే, భగవత్సాక్షాత్కారము
బరువుగుటకు అందరకును సాధ్యము?" అని
అమ్మగారు చెప్పిరి.

- "నిరంతరాయంగ కరములు ధ్యానమేల సాధ్యము
కాదు? వారెల భగవంతుని పూజకాలమని?
పరిశుద్ధాలయంలో జపము చేయునప్పుడు,
భగవంతుని పావన నామము తపముగా పలుకుచుండి

దానంతట లేడి పాలాభిషేకం వలె పొంగి
వచ్చుచున్నట్లు వారికి తోచును. వారు
పూజ కొరకు వాకిట్లు ప్రయత్నపూర్వకముగా
పిలుచుట. నియమిత కాలములలో
బద్ధకమును వదలిపెట్టి, అన్నియు ధార్మిక
జపములను చేయవలయును.

- వార్ధక్యములో శరీరము బలహీనమగును.
మనస్సునకు ఏకాగ్రత తప్పును. అట్టి
సమయమున దేనైన చేయుట సాధ్యపడునా?
మన వర్తమానములో నిరాశ సవ్యములు
యవ్వనమున భగవంతుని మనస్సు తెప్పుకని
మరల్చుండుట అంతయు సమంజసము.
అదే సరియైన వారికి సరియైన కాలము.
నాయనా! తపోనిష్ఠ పూర్తి మొదలు వాని
నిప్పుడే యభ్యసించుము. కొంతకాలమైన
తరువాత ఏది సాధ్యమగునా? సాధింపవలెనని
తెల్సి ఇప్పుడే సాధింపుము. ఇదియే సరియైన
కాలము"

- ప్రతి దినము భగవన్నామము పఠనమే లేక
యెరువది వేల సార్లు ఉచ్చరించుచుండవలె
మనస్సు స్థిరముగా నిలుచును.
ఇది సాధన ద్వారా స్థిరపడునని. మొట్టమొ
దట జనులు దానిని సభ్యసింపలేరు
కానితో లాభము కనుపడ లేదని
సభ్యసింపవలయును. కాని వారేమియు చేయలేక
"మేమేల క్రియాకలాపములు

- భగవన్నామమును నియమితముగా తెల్పుగా
జపమాలలతోనో, ప్రేమపూర్వకమో, మానసికముగనో
యుచ్చరించుట వలన మనస్సు భగవంతుని వైపు
నకు మరలును. సహజముగా మనస్సు మలినాలు
వల పరుగు తెత్తుచుండును. అది యీ సాధన

వలన భగవంతుని సేవకు అరుదుడు. భగవన్నామము ఉచ్ఛరించుచుండగా సాధకుడు తన ఇష్ట దైవ స్వరూపము ను ధ్యానించుకొనుచుండగా, నలుగురి జప మొనరించవలెను. ధ్యానమున నందు కృతార్థు లగువారికి సర్వము లభించును. స్థూలదృష్టి గా మనస్సు నిలకడ లేని వస్తువు. అందుకని మనస్సును స్థిరముగా నిలుపుటకై, ఆరంభ మందు కొంచెముగా శ్వాసను నిగ్రహించుచు సాధకుడు ధ్యానము నభ్యసించవలెను. ఇది మనస్సు నిశ్చలముగా నుండుటకు తోడ్పడును. తాగి తిరిగి వెదకిన మిలమిలలు లేక చెదిరిన ఎద్దుల మెదడునకు వేడి పెరుగును. భగవద్దర్శన మును గూర్చి కాని, ధ్యానమును గూర్చి గాని నీవు సంభాషించవచ్చును గాని, మనస్సు సర్వము అను విషయమును మరువకుము. మనస్సు స్థిరముగా నిలుచుచో, సాధకునకు సర్వము లభించును.

"మానవులు భగవంతుని మహిమ తెలియని సమాజము కనుక, అవసరము కలిగినప్పుడెల్ల భగవంతుడే భూమిపై అవతరించి, తానే సాధన చేసి ముక్తి మార్గమును తను బోధించును. భగవంతుడే సాక్షాత్కారమును, లోకము నకు ప్రదర్శించెను"

అపూర్వ మాతృభక్తి:-

ఆ స్వామి తల్లి పోయిన తరువాత, పెంచిన తల్లిని పోషించి, సేవించు దుము వృద్ధురాలి బాధ్యత. జీవితమున శిఖరమునందు పొందుటకు దైవభక్తి, గురుభక్తి, మాతృభక్తి, పితృభక్తి కలిగియుండవలెను.

April '99.
శ్రీరామకృష్ణప్రభ

ఓం నమో భగవతే వాసుదేవాయ

ధ్యానం చేయడం ఎలా?

ఆంగ్లం: స్వామి యతీశ్వరానంద
తెలుగు అనువాదం: DR. వు. శివరామకృష్ణ

నిశ్చలంగా కూర్చొని, ఏదో రూపంగా మానసిక పూజ కాని, జపాన్ని గాని, ధ్యానాన్ని గాని మనం చేసుకుంటాము అని అనుకుంటే ప్రాథమిక దశలో మనం ఎన్నో ఇబ్బందుల్ని ఎదుర్కొంటాము. బ్రహ్మానంద స్వామి చెప్పినట్లుగా, ఇది సహజమే. "బ్రహ్మానంద స్వామి బోధనలు" అన్న గ్రంథంలో ఆయన ఇలా అంటారు 'క్రమం తప్పకుండా జపం, ధ్యానం అభ్యసించు. ఒక్క రోజు కూడా మానవద్దు. మనస్సు మారాం చేసే శిశువు లాంటిది. ఎప్పుడూ చపలంగానే ఉంటుంది. ఇష్టదైవం మీద లేక నీవు ఎనుకున్న ఆదర్శం మీద తిరిగి తిరిగి నీ మనస్సు ఏకాగ్రంగా ఉండేటట్లు ప్రయత్నం చేయి. చివరకు ఆ పరమాత్మలో నీవు తప్పక ఆనందిస్తావు. ఈ అభ్యాసాన్ని రెండు, మూడు ఏళ్ళు క్రమం తప్పకుండా చేస్తే అనిర్వచనీయమైన ఆనందాన్ని నీవు అనుభవిస్తావు. మనసు ఏకాగ్రతను పొందుతుంది. ప్రారంభంలో జపం, ధ్యానం యొక్క అభ్యాసం చాలా చప్పగా ఉన్నట్లు అనిపిస్తుంది. చాలా చేదైన మందును తాగుకోవడం లాంటిదే ఇదైనా బలవంతంగా నైనా భగవంతుడనే భావాన్ని మనస్సులో నాటవెయ్యాలి; అభ్యాసాన్ని మానకుండా చేస్తే నీవు అనిర్వచనీయమైన ఆనంద సాగరపు అలలలో మునిగి తేలుతుంటావు. మరెక్కడా కృతార్థుడవ్వాలని విద్యార్థి ఎంత బాధాకరమైన కార్యక్రమాన్ని అవలంబిస్తాడు

అయితే భగవద్దర్శనం అన్నది ఇంతకన్న చాలా సునాయాసమైన పని! ప్రశాంతమైన మనసుతో భగవంతుడ్ని పిలు!

బ్రహ్మానంద స్వామి ఎవరికైతే ఈ విషయాలను చెప్పారో ఆ శిష్యుడు ఇలా అడిగాడు; "చాలా సార్లు ఎంత ప్రయాస పడినా నేను ఏమీ అభివృద్ధిని సాధించడం లేదు అని అనిపిస్తుంది. ఇదంతా మిథ్యగా తోస్తుంది. నిరుత్సాహం, నిర్వేదం నా మనస్సుని ఆవరిస్తాయి ఎందుకని?" దీనికి స్వామి ఇలా చెప్పారు. "అలా కాదు, అలా కాదు. నిస్పృహ చెందడానికి అవకాశం లేదు. ధ్యానం యొక్క ఫలితం అనివార్యం: తప్పక కలిగి తీరుతుంది. భక్తి ఉన్నా లేకపోయినా - ధ్యానాన్ని కొనసాగిస్తే నీవు ఫలితాలను తప్పక పొందుతావు. ఎంతోకొంత తర్వాత భక్తి తప్పక వస్తుంది ఇంకొంత కాలం క్రమం తప్పకుండా నీ అభ్యాసాన్ని కొనసాగించు. శాంతిని పొందగలవు. ధ్యాన అభ్యాసంతో నీ ఆరోగ్యం కూడా మెరుగవుతుంది."

JAN. SUN. 5

ప్రాథమిక దశలో ధ్యానం అన్నది మనస్సుతో యుద్ధం చేయడం లాంటిది. ఎంతో శ్రమతో వ్యాకులమైన మనస్సుని లొంగదీసుకుని, భగవంతుని చరణాల దగ్గర ఉంచాలి. అయితే ప్రారంభ దశలో మనస్సుని ఎక్కువ శ్రమకు గురిచేసి అలసిపోయేటట్లుగా చేయకుండా జాగ్రత్త పడాలి. మందంగా మొదలుపెట్టి క్రమేణా నీ కృషిని పెంపొందించి, తీవ్రం చేయాలి. క్రమమైన అభ్యాసంతో మనస్సు ఏకాగ్రత కుదిరి ధ్యానం సులువవుతుంది. ధ్యానావస్థలో ఎన్నో గంటలు గడిపినా ఏమీ శ్రమ అనిపించదు.

గాఢ నిద్ర తరువాత మనిషి శారీరకంగా, మానసికంగా ఎంత సేద తీరుతాడో ధ్యానం తరువాత అంతకంటే సేద చెం[illegible]ది దాని [illegible] తర్వాత ప్రగాఢమైన ఆనందానుభూతిని పొందుతాడు

శరీరమూ, మనస్సూ సన్నిహిత సంబంధం కలిగి ఉంటాయి. శరీరం వ్యాకులత చెందితే మనసు కూడా కలవరపాటు పడుతుంది. అందుచేత శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి మనం ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి.....

ధ్యానమన్నది అంత సులువైన విషయం కాదు. ఎక్కువగా భుజిస్తే మనస్సు అశాంతిగా ఉంటుంది. ఇదే విధంగా కామం, క్రోధం, లోభం మొదలైన వాటిని బలంగా శాసించకపోతే, మనస్సు చాలా అనిశ్చయంగా ఉంటుంది. వ్యాకులతలో నిండిన మనసుతో ధ్యానం చేయడం ఎలా?

ధ్యానం చేస్తేనే కాని మనసుని లోబరచుకోవడం కుదరదు, అయితే మనస్సుని నిగ్రహిస్తే కాని ధ్యానం కుదరదు. ఇందువల్లనే 'మొదట నన్ను మనసుని నిగ్రహించనీ; తర్వాత ధ్యానం చేస్తాను' అని నీవు అనుకుంటే నీవు ఏనాటికీ కృతార్థుడవు కాలేవు. మనస్సుని నిగ్రహించడం, ధ్యానం చేయడం ఒకే కాలంలో జరగాలి.

ధ్యానానికి కూర్చున్నప్పుడు మనస్సులో కలిగే కోరికలన్నీ కేవలం స్వప్నాలని భావించు. వాటిని మిథ్యగా చూడు. అప్పుడు అవి మనస్సుకి ఏనాడూ తగులుకోలేవు. నేను అతి పవిత్రమూర్తిని అని భావించు. ఈవిధంగా క్రమేణా పవిత్రతా భావం నీ మనస్సుని ఆక్రమిస్తుంది.....

భగవంతుణ్ణి సాక్షాత్కరింప చేసుకోవాలి అన్న ఆకాంక్ష నీకు ఉంటే ఆధ్యాత్మిక సాధనలను ఓర్పుతోనూ, పట్టుదలతోనూ చేయి, కాలక్రమేణా నీకు తప్పక జ్ఞానోదయం అవుతుంది.

ఈ విధంగా పరమాత్మ దర్శనం కలిగిన తరువాత, ఆ జ్ఞానాన్ని పొందిన ఆత్మ, శాంతిని, మోక్ష సిద్ధిని పొంది, వీటిని తన తోటి వారందరితోనూ పంచుకుంటుంది.

ప్రాథమిక దశలు

ధ్యానానికి మనం నిశ్శబ్దంగా కూర్చుంటామని అనుకున్నప్పుడు ఎన్నో అవరోధాలు మనస్సులో ఏర్పడతాయి. ఒకొక్కప్పుడు ధ్యానానికి కూర్చుని కొన్ని సమయాలలో మనం ఎంతో శాంతిని అనుభవిస్తాం; అయితే ఇంకొన్నిసార్లు ధ్యానానికి కూర్చున్న క్షణంలోనే మనస్సు ఎంతో వ్యాకులతకు లోనవుతుంది. అంతే కాదు శరీరం నొప్పులు పెడుతున్నట్లు అనిపిస్తుంది; ఇలాగే మన ఇంద్రియాలు విశృంఖలంగా ప్రవర్తించడం ప్రారంభిస్తాయి. మనస్సులో ఎంతో అశ్లీలమైన భావాలు ఉద్భవించడం ప్రారంభిస్తాయి. ధ్యానం, జపం ఎంతో కఠినమైన పరిశ్రమ క్రింద తయారవుతాయి. అయితే ఈ లాంటి దశను అనుభవించి తీరాలి.

అన్ని మతాలకు చెందిన జ్ఞానులూ కనీస పరిమాణంలో ఎంతో కొంత పవిత్రతనైనా సాధించాలి అన్న ఆదర్శాన్ని మన ముందు ఉంచారు. ప్రథమంగా శారీరకమైన పవిత్రత, దీని తర్వాత ఇంద్రియాల పవిత్రత, చివరకు అహంకారానికి కూడా పవిత్రత. శరీరం ఏదో ఒక జబ్బు వల్ల బాధపడుతూ విభిన్న శరీర అంగాల సమన్వయం కుదరక అది సరిగా పని చేయక పోవచ్చు. మన ఇంద్రియాలన్నీ బాహిరంగా వ్యక్తం కావడానికి, ఇతర వస్తువులతో సంపర్కానికి ఎంతో ఉత్సుకతను చూపి

స్తూ ఉంటాయి. గతానికి చెందిన సంస్కారాలు, అనుభవాలు మన మనస్సును గాఢంగా ప్రజ్వలింప చేస్తాయి. ఇంతే కాకుండా ఇంకొక విశేషమైన సంఘర్షణ కూడా మనం మనస్సులో చూస్తాం. మన ఆలోచన ఒకవైపు వెళుతుంది. మన ఉద్వేగాలు వేరొక వైపు; మన కార్యశక్తి మరొక వైపు; దీనికి తోడు మన అహం మూర్ఖంగా ప్రవర్తిస్తుంది. అహం అన్నది ఒక గాలి బుడగ లాంటిది. నిజమే కాని ఈ బుడగకి స్వాతిశయం చాలా ఎక్కువ. ఇతర బుడగల్తో కాక, సమభావాన్ని మర్చిపోయి, తనంతట తాను - స్వార్థపరంగా ఎదగాలని కాంక్షిస్తుంది. దీన్ని చాలామంది జనుల్లో మనం గమనిస్తాం.

ఈ విధంగా మన ముందర ప్రత్యక్షమయ్యే ఈ అవరోధాల్ని, సమస్యల్ని చూసి మనం అధైర్యపడ కూడదు. భగవద్గీతలో అర్జునుడు శ్రీ కృష్ణ భగవానునితో ఈ విధంగా ఫిర్యాదు చేస్తాడు "మానసిక నిగ్రహాన్ని గురించి, ఆత్మ సాక్షాత్కారాన్ని గురించి నీవు చెబుతున్నావు నిజమే కాని నా మనస్సు ఎంతో వ్యాకులతతో నిండి వున్నది. దాన్ని నేను నిగ్రహించలేను. తన నిస్సహ బాధను, కష్టాన్ని భగవానుడు గ్రహించి, ఎంతో ప్రేమతోనూ, దయతోనూ అంటాడు. "నీవు చెప్పేది యథార్థం, కాని ఉచితమైన సాధనా ప్రక్రియల ద్వారా, నిరంతర ధ్యానం, పరిత్యాగాల అభ్యాసం ద్వారా ఈ అస్థిరమైన, అధీనం కాని అవిధేయించే మనస్సుని, తప్పక నిగ్రహించవచ్చు". ఈ జగదాత్మల ఆత్మ అయిన ఆ పరమాత్మ దర్శనం చివరకు తప్పక కలుగుతుంది.

పరిసరాల్ని గురించి ఎన్నడూ ఫిర్యాదు చేయకు:

ప్రథమంగా పరిసరాల్ని గురించి మనం తరచు

చేస్తుంటాం అన్న విషయాన్ని గ్రహించాలి. పరిసరాల్ని గురించి విమర్శించటం మనేసి మనం ఇంకేమైనా చేయడానికి ప్రయత్నించం. పరిసరాలలో మార్పు తెస్తామనే అనుకుంటాం. అయినా పరిసరాలను గురించి విమర్శించటం సాధ్యమౌతూనే ఉంటుంది. ఆదర్శవంతమైన పరిస్థితులు, పరిసరాలు అన్నవి ఎక్కడా, ఎప్పుడూ ఉండవు. "సాధారణంగా మనం ఇలా అంటాం" పరిసరాలు అనుకూలంగా లేవు. నేను ధ్యానం చేసేది ఎలా? నిజమే, కాని ఈ పరిస్థితులలోనే మనం ధ్యానానికి ఉపక్రమించాలి. ఎంతో గందరగోళ పరిస్థితుల మధ్య కూడా మనం పడుకోవడానికి ప్రయత్నించేమా? ఇలానే పరిస్థితులు ఏ రకంగా ఉన్నా మనం ధ్యానం చేయడానికి ప్రయత్నించాలి, దాన్ని అభ్యసించాలి. ఇది ఎలా సాధ్యం? నిద్రపోవడాన్ని మనం చేసేటట్లు. మన మనస్సుని పరిసరాల నుంచి వేరుపరచాలి; అభ్యాసం వల్ల ఇది సాధ్యపడుతుంది. ఇంతే కాదు, మనకు శారీరకమైన కేసాలు కూడా ఉంటాయి. బహుశా మనకు ఏదో ఒక రోగం ఉండవచ్చు. చాలాసార్లు మేం ఫిర్యాదులు వింటూ ఉంటాం: "స్వామీ ధ్యానానికి కూర్చుంటే నాకు తలనొప్పి వస్తుంది". నిజమే, కొంతమందికి ధ్యానమే ఒక పెద్ద తలనొప్పి! ఏమైనా, ఆరోగ్యంగా ఉండటానికి ప్రయత్నించాలి.

(x) ఇందువల్లనే శ్రీకృష్ణ భగవానుడు ధ్యాన యోగ అధ్యాయంలో ఇలా అంటాడు. "ఆహార విహారాల్లోనూ, కర్మల్లోనూ, నిద్రలోనూ, జాగ్రదావస్థలోనూ నియమ నిష్ఠలతో ఉండేవాడికి యోగం చాలా సులభం. అది అటువంటివాడి శోకాన్ని అంతం చేస్తుంది". ఎక్కువ తక్కువలకు తావ్వలేని మధ్యేమార్గాన్ని అనుసరించాలి. ఆధ్యాత్మికపథం

వైపు పయనించే సాధకుడికి ఇది శక్తిని, బలాన్ని ఇస్తుంది.

మొదట శరీరానికి శిక్షణ ఇవ్వాలి

శరీరానికి సుశిక్షణ ఇవ్వడానికి ఏదో ఒక నియమావళిని అభ్యసించాలి కొంతవరకు. ఇలానే మన ఇంద్రియాలకు, మనస్సుకు, ఆహారానికి కూడా శిక్షణ ఇవ్వాలి.

శరీరానికి ఏ విధంగా శిక్షణ ఇవ్వాలి? మీ ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండు. అతిగా తినడం వర్జించు. మీ శరీర ఆరోగ్యానికి సరిపడే దానిని చక్కటి స్థితిలో ఉంచే ఆహారాన్నే తీసుకో. చాలా మంది ఆహారం "తినటమే కడుపుకి సరిపడ వ్యాయామం అని అనుకుంటారు". ఇది చాలదు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని భుజించడంతో పాటు, జీర్ణించుకోవటం, అరిగించుకోవటం, విసర్జించటం మొదలైన ప్రక్రియ లన్నిటికి మూలాధారమైన కడుపుకి ప్రత్యేకంగా, అన్ని అంగాలకు సమానంగానూ వ్యాయామం కావాలి, అనివార్యం. ఇవి తప్పక పాటించవలసిన ప్రాథమిక సూత్రాలు. మన ప్రాచీన గురువులందరూ అంటారు: "ఆధ్యాత్మిక జీవితానికి సాధనమైన శరీరాన్ని సంరక్షించుకోవటం మన ప్రథమ కర్తవ్యం." చాలామంది బలహీనులు నా దగ్గరకు వచ్చి "స్వామీ! నా శరీరాన్ని నేను మరచిపోదలుచాను" అని అనడం నేను చాలాసార్లు విన్నాను. అయితే మరచిపోవటానికి వారి శరీరం ఏపాటిది: కేవలం ఎముకలు, చర్మం కలిపిన గూళ్ళు! శరీరాన్ని పక్రమంగా వికాస పరచాలి. ఆరోగ్యకరంగా ఉన్న శరీరాన్ని మనం మరచిపోవటం సాధ్యపడుతుంది.

SATURDAY

JANUARY

నైతికమైన క్రమశిక్షణ

యమ నియమాలలో ఎంతో కొంత అభివృద్ధి సాధించిన తర్వాతగాని ఆసన నియమాలను గురించి శిక్షణ ఇవ్వడానికి యోగాచార్యుడైన పతంజలి మహర్షి అంగీకరించడు. ఆధ్యాత్మిక సాధకుడు అహింసను పాటించాలి. సత్యాన్నే వచించాలి; లోభాన్ని విడనాడాలి; సాధ్యమైనంత వరకూ బ్రహ్మచర్యాన్ని పాటించాలి; ఇతరుల మీద విపరీతంగా ఆధారపడరాదు. దీనిని యమ అని పిలుస్తారు. అయితే ఇది కూడా చాలదు. ఎంతో కొంత మానసిక శారీరక పవిత్రతను సంపాదించుకోవాలి. సాధ్యమైనంత వరకు తృప్తిలో ఉండాలి; పరిసరాలకు అనువుగా ప్రవర్తించడం నేర్చుకోవాలి. మనో, వాక్కాయ, కర్మలను సుశిక్షణకు గురిచేయాలి. పైగా ఆధ్యాత్మిక గ్రంథాలను చదివి, ఆ భావాలను జీర్ణించుకోవాలి.

JAN. SUN. 12

ఇది కూడా చాలదు. అహంకార రహితమైన కర్మలన్నిటినీ ఆచరించాలి. సాధకుడు తన కర్మలన్నింటినీ ఆ పరమాత్మకే సమర్పించాలి. తన ఆత్మ ఆ పరమాత్మ అని తరువాత భక్తుడు తెలుసుకొంటాడు. ఇవన్నీ "నియమ" విధానాల కింద వస్తాయి.

S.B.H. శ్రీ రామకృష్ణప్రభ. May '99. 13 MONDAY JANUARY

బ్రహ్మానంద స్వామి ఈ విధంగా మాకు చెప్పేవారు. "కామాన్ని నేను జయిస్తాను' క్రోధాన్ని నేను జయిస్తాను' లోభాన్ని నేను జయిస్తాను' అన్న దృక్పథం నేడున్నంత కాలం నువ్వు వాటిని జయించలేవు. కాని నీ మనస్సు భగవంతుని మీద లగ్నమయినప్పుడు ఈ ఉద్వేగాలన్నీ వాటంతటవే రాలిపోతాయి. భగవంతుడిలో నమ్మకం లేనప్పుడు, నైతిక విలువలలో పూర్తిగా నిన్ను నువ్వు స్థిరపరచుకోలేవు!" భగవంతుడంటే ఆయన దృష్టిలో బాహ్యంగా ఎక్కడో ఈ సృష్టికి అవతల ఉన్న వ్యక్తి కాదు. ప్రారంభంలో భగవంతుడంటే ఈ జగత్తుని సృష్టించి, స్థిరంగా ఉంచి, తిరిగి లయం చేసే వ్యక్తి, లేదా శక్తిగా కాని ఊహిస్తాం. అయితే ఆధ్యాత్మిక పథంలో మనం పురోభివృద్ధి సాధించిన కొలదీ బాహ్యంగా ఉందని మనం ఊహించిన ఆ శక్తి, శక్తియే కాక అంతరంగంలో అన్నిటికీ పైన ఉన్న చైతన్యముగా గ్రహిస్తాం. ఇంకా ముందుకి సాగిన కొలదీ ఆధ్యాత్మిక సాధకుడు అంతటా, అన్నిటిలోనూ ఆ దివ్య తేజాన్ని చూస్తాడు.

మానసిక సమత్వాన్ని (Harmony) సంపాదించుకోండి.

చాలాసార్లు సాధకులు నా దగ్గరకు వచ్చి ఇలా అంటారు! "స్వామీ! అన్ని విషయాలకు నా మనస్సుతో సహా నేను మరచిపోవాలని కాంక్షిస్తున్నాను." అయితే వీరికి ఉన్న ఆ మనసు ఏ రకానికి చెందినది? వివేకానంద స్వామి ఈ 'మనస్సు' అన్న పదాన్ని శ్లేషార్థంతో వాడేవారు. బెంగాలీ భాషలో దీనిని 'మోన్' అని అంటారు. 'మోన్' అంటే ఒక మణుగు (80 pounds)

అని కూడా అర్థం. ఇందువల్లనే స్వామీజీ తన దగ్గరకు వచ్చిన యువకులందర్నీ ఇలా అడిగేవారు "నీ మనస్సుకి 80 పౌన్ల బరువుందా లేకపోతే ఒక చటాకు (2 ఔన్సులు) ఉందా? నీకు ఏ తరహా మనసు ఉంది. మనసుని విస్తృత పరుచుకోవాలి. మన సంకల్ప శక్తి (will) ని కూడా అభివృద్ధి పరుచుకోవాలి. భావాలనీ, ఉద్వేగాన్నీ కూడా పెంపొందించుకోవాలి. అప్పుడే మనసుని అధిగమించటం అన్న ప్రశ్న ఉదయిస్తుంది. ఇది బాలా కఠినమైన పని. నిజమే కాని ఆధ్యాత్మికమైన ఆర్తి ఉంటే ఇది బాలా సులభమౌతుంది. ఎక్కడ మనసుంటే అక్కడ మార్గం కూడా ఉంటుంది.

మనిష్య ఒక పరిపూర్ణ వ్యక్తులవ్వాలంటే ఎంత శ్రమ పడటాన్కి (ప్రత్యేకించి జ్ఞానం కోసం కాక ఏదో ఒక బతుకు తెరువు కోసమే వెంపర్లాడే భారతదేశం లాటి యువకులలో: శ్రమ పడటానికి అవసరమైనదినా నీ ముందు ఒక ఆదర్శం ఉంది. ఆధ్యాత్మిక జీవనంలో కూడా ఆధ్యాత్మిక ఆదర్శాన్ని సజీవంగా, జాజ్వల్యమానంగా మన ఎదుట ఉంచుకుంటే అన్నీ సునాయాస మవుతాయి. మనం తీసుకున్న శ్రమ అంతా అప్పుడు విలువైన దవుతుంది. విలువను సంతరించుకుంటుంది.

కఠోపనిషత్ లోని ఈ అద్భుతమైన ఉపమానాన్ని తిరిగి జ్ఞప్తికి తెచ్చుకుందాము: ఆ ఉపనిషద్ ఇలా అంటుంది, " మన శరీరం ఒక రథం లాంటిది మన ఇంద్రియాలు గుర్రాలు; మనస్సు కళ్ళెం లాంటిది. బుద్ధి సారథి లాంటివాడు. మన ఆ ఆత్మ ఆ రథాధి [illegible]: ఆ శకటం నడుస్తున్నప్పుడు కొన్ని బజార్లు తిరి

వచ్చేసాయనుకుందాం' అప్పుడు ఆ రథం సరిగ్గా నడుస్తుందా? అశ్వాలు బాలా పొగరుబోతుగానూ, గందరగోళంగానూ, (restive) ఉన్నాయి. ఆ గుర్రాల్ని అదుపులో ఉంచడానికి కళ్ళాన్ని నువ్వు బాలా గట్టిగా పట్టుకోవాలి. ఆ శకటాధిపతి ఆ సారథిని మేలకువగా ఉండమని హెచ్చరించాలి కాని సాధారణంగా జరిగేదేమిటంటే యజమాని నిద్రపోతాడు; రథసారథి లాగి స్పృహ కోల్పోతాడు. కళ్ళెలు వదులు అవుతాయి. గుర్రాలు పిచ్చిగా పరిగెట్టటం మొదలెడతాయి. అయితే అదృష్టవశాత్తూ ఏమీ ప్రమాదం జరుగదు. అందువల్ల ఏదో ఒక ప్రమాదం జరగక మునుపే జాగ్రత్త పడదాం, ~~సారా~~ పూర్తిగా మెలకువ తెచ్చుకొందాం. ఆ రథాధిపతి ఎల్లప్పుడూ మెలకువగా ఉండాలి. సారథిని జాగ్రత్తగా ఉండమని చెప్పాలి. మనసు సహాయంతో ఇంద్రియాలను అదుపులో ఉంచి వాటిని సన్మార్గంలో నడిపించాలి. అప్పుడే రథం సరియైన మార్గంలో పయనిస్తుంది.

అయితే మనం ఒక విషయం జ్ఞాపకం పెట్టుకోవాలి. ఆధ్యాత్మిక సాధనా ప్రక్రియలలో మనం ఎవ్వరం అకస్మాత్తుగా పరిపూర్ణతని సాధించలేం. మనం శరీరం, మనసు, ఇంద్రియాలు సమన్వయ స్థితిలో ఉంచటానికి కొంత అభివృద్ధిని మనం సాధించాలి. వక్రమై మన అంతరంగం మన వ్యక్తిగతమైన చైతన్య శక్తి వెనక ఉన్న ఆ మహోత్తర చైతన్య శక్తితో సంపర్కాన్ని సాధించడానికి అనుకూలమై ఉండాలి. దీని కోసం కావలసిన మానసిక స్థితిని తెలిసి ఉండాలి. మొదట శరీరంలోనూ, ఆ తరువాత ఇంద్రియాలలోనూ

మనసులోనూ సమన్వయాన్ని సాధించడం జరిగిన
తర్వాత - ఎంతో కొంత సమన్వయం - చేసిన తర్వాతనే
ధ్యాన మార్గంలో మొదటి మెట్టు - అయిన 'ఆసనం'
అన్న విషయానికి రాగలం.

ఆసనం

యమ నియమాలకు సంబంధించిన సూత్రాలను
కొన్ని అభ్యసించి, పాటించిన తర్వాతనే మనని
ఉచితమైన ఆసన స్థితిలో కూర్చోమని యోగాచార్యు
డైన పతంజలి చెబుతాడు. "అయితే ఏ రకమైన
ఆసనాన్ని మనం ఎన్నుకోవాలి?" ఏదైతే స్థిరంగానూ
సౌఖ్యంగానూ ఉంటుందో అదే ఉచితమైన 'ఆసనం'
అని నిర్వచనం. ఏ స్థితిలో మనం స్థిరంగానూ,
సుఖంగానూ ఉండగలమో ఆ ఆసనాన్నే ఎన్నుకో. అయితే
కొందరు ఇలా అడగవచ్చు "నేను పడుకోవచ్చా?"
పడుకుని అదే ఆసనంగా స్వీకరించి ధ్యానాన్ని
కొంత అభ్యాసం చెయ్యగలనేమో! నిజమే!
కాని దీనిలో ఒక ప్రమాదం ఉంది: ఆ భంగిమ
సాధారణంగా నిద్రకు సంబంధించింది. ఇందువల్ల
పడుకుని ధ్యానాన్ని అభ్యసించడంలో ఏ మాత్రం
అభివృద్ధిని నీవు సాధించలేవు. బహుశః భక్తిగా
నిద్రపట్టే వేదాంతినని నీకు అనిపించవచ్చు. కాని
ఆధ్యాత్మికంగా నిన్ను అది చాలా అధ్వాన్నంగా
చేస్తుంది. (నిర్వేదపరుస్తుంది). "కూర్చున్న ఆసన
స్థితిలోనే అర్థవంతమైన ధ్యానం సంభవం" అని వ్యాస
మహర్షి అంటారు. కూర్చుని ఉన్న ఆసనం మంచిదే
కాని ఆ ఆసనం శారీరకంగా, మానసికంగా
సౌఖ్యంగా హాయిగా ఉండేలా మాత్రం జాగ్రత్తపడు.

యోగాసనాలు, అభ్యాసం చేద్దామని ఈ స్థితులు
అనుకోవద్దు. వాటిని తరువాత ఎప్పుడో అప్పుడు
చెయ్యవచ్చు. ధ్యానానికి కూర్చున్నప్పుడు మనస్సూ శరీ
రాలు సుఖంగా స్థిరంగా ఉండాలి.

* అందరి గురించి ప్రార్థించు *

ఆసీనుడు అయిన తరువాత పరమాత్మని
స్మరించు. అతడే మన ఆదర్శం. మనలో నిక్షిప్త
మైన ఆత్మ. అతడు బాహ్య అంతరంగాల రెండిం
టిలో ఉన్నాడు. ఏదైనా ప్రార్థనా గీతం లేక భజన
సాహిత్య మనంత లయాత్మకంగా ఆలాపించు, నీ మనస్సు,
శరీరమూ, ఇంద్రియాలూ స్వల్పంగానైనా ఆధ్యాత్మి
క తరంగాల చేత పవిత్రమవ్వాలి. దీని
తర్వాత ఆ పరమాత్మకు వందనం చెయ్యి.
అయితే ఆధ్యాత్మిక జీవితంలో ఏదో ఒక ప్రత్యేక
మైన మార్గాన్ని అనుసరించేటప్పుడు చాలా మూర్ఖంగా,
మొండిగా తయారయ్యే ప్రమాదం ఉన్నది. దీనివల్ల
ఆ పరమాత్మకే గాక, నీ దేశానికే గాక, ప్రపంచం
లోని సమస్త దేశాలకు చెందిన మహాత్ములకు నివాళు
లర్పించాలి. దీని వల్ల మన మనోదృక్పథం విస్తృత
మవుతుంది.

ఆధ్యాత్మిక జీవితంలో ఇంకొక ప్రమాదం
ఏమిటంటే చాలా స్వార్థపరంగా ఉండటం.
ఆధ్యాత్మిక జీవిత ఆరంభంలో చాలా మంది
సాధకులు ఎంతో స్వార్థపరంగా, కేవలం తమను
గురించే ఆలోచిస్తూ ఉండటం నేను చాలా సార్లు
గమనించాను. మిగతా వాళ్ళను వారు మరిచిపోతారు.
అందుచేత మన క్షేమానికే కాక ఇతరులందరి

క్షేమాన్ని కాంక్షిస్తూ ప్రార్థించటం చాలా అవసరం. చాలా శ్రేయస్కరం. నీకు శాంతి, పవిత్రత, జ్ఞానోదయం కావాలని నీవు ఎలా భావిస్తావో, ఇతరులందరికీ కూడా ఇవి కలగాలని ప్రార్థించు. "మానవులందరూ ఆ పరమాత్మ వైపు పయనించెదరు గాక! మానవులందరూ పవిత్రులగుదురు గాక! అందరూ జ్ఞానాన్ని పొందెదరు గాక" మనస్సును విశాల పరచే శక్తి ఉంది ఇలాంటి ప్రార్థనకు, ఈలాంటి ప్రార్థన చేసిన తరువాత, మనస్సుకెంత ప్రశాంతత చేకూరుస్తుందో గమనిస్తే మీకు ఆశ్చర్యం కలుగుతుంది. మన చేతనాన్ని విస్తరించటమే కాదు. ఇలాంటి ప్రార్థన, వందనం మన ధ్యాన అభ్యాసానికి కూడా మరింత సహాయకారి అవుతుంది.

ప్రాణాయామం యొక్క విలువ

ఈ స్థితిలో ఒక క్రమం ప్రకారం ఉచ్ఛ్వాస, నిశ్వాసాల్ని క్రమబద్ధం చేసుకోవటం చాలా సహాయకారి అవుతుంది. ఒకసారి గాలిని గాఢంగా పీల్చి మెల్లగా దానిని వదలండి. అయితే బలవంతంగా గాలిని ఉంచటం కాని, నాసిక పుటాల్ని మూయటం కాని చేయకండి. రెండు ముక్కు పుటాల్నుంచి సాధారణంగా మనం గాలిని ఎలా పీల్చుకుంటామో అలానే పీల్చుకొని, స్వేచ్ఛగా దానిని వదలండి. అయితే గాలిని లోపలికి తీసుకునేప్పుడు "నేను పవిత్రతను, బలాన్ని, శాంతిని లోపలికి గ్రహిస్తున్నాను" అన్న భావాన్ని మనసుకి స్ఫురింప చేయండి. పరిపూర్ణ స్వరూపమైన ఆ పూర్ణపురుషుడే శాంతికి మూలం. ఆధ్యాత్మిక

జీవితంలో పవిత్రతా, శాంతి, బలమూ ఎంత ఉంటే అంత మంచిది. అవి ఎక్కువ అని అనుకోవడానికి ఎప్పుడూ లేదు. అవి మనలో ఎంతగా అభివృద్ధి అయితే అంత మంచిది. దివ్యమైన శక్తిని, శాంతిని, బలాన్ని మీ వ్యక్తిత్వాలలో పరిపూర్ణంగా పెంచండి. పవిత్రతా వాయువును పీల్చండి, వదలండి. పవిత్రతా, శాంతిపూరితమైన ప్రేరణలను ప్రతివారికీ పంపించండి. అందరి ఎడల ఆర్ద్రతను, స్నేహభావాన్ని చూపండి. ఉన్నతమైన ఈ చైతన్య స్థితులను చేరుకోటానికి ఇలాంటి భావాలు పెంపొందించుకోవటం ఎంత దోహదం చేస్తాయో చూస్తే మీకే ఆశ్చర్యం కలుగుతుంది. ఈ విధంగా ఈ భావాలను సంస్కరించుకుంటే, మీరు ఆ భావస్థితిలో ఇంద్రియాలన్నిటినీ, వాటి వాటి ఆకర్షణీయమైన వస్తువుల నుంచి ఉపసంహరించగలుగుతారు.

కోరికల నన్నిటినీ ఆధ్యాత్మికంగా సంస్కరించండి

బాహ్య ప్రపంచ సంపర్కం కోసం మన ఇంద్రియాలన్నీ క్షోభిస్తాయి. అయితే ఈ ఇంద్రియాలని నిగ్రహించండి. ఉపనిషద్ ద్రష్టలు చెప్పినట్లుగా ఇంద్రియాలను అంతర్ముఖం చేయండి. ఇంద్రియ వ్యాపారాల నన్నిటినీ ఆధ్యాత్మిక పరం చేయండి. వైదిక ప్రార్థన ఇలా ఉంటుంది. "ఓ! దేవతలారా! ఏది శ్రేయమైనదో దానిని మా చెవులతో విననివ్వండి. మా కళ్ళతో శ్రేయస్కరమైనదీ, శుభప్రదమైన దానినే దర్శించనీ, మాట్లాడనీ, విననీ: ఇంద్రియాలన్నిటినీ శుభమూ, శ్రేయస్కరమూ అయిన ఆదర్శాల వైపు పయనింప చేయండి. ఆధ్యాత్మిక ఉన్నతి కోసం వాటి నన్నిటినీ శ్రమింప చేయండి.

దీని తర్వాత ఎప్పుడూ చంచలంగా వికటంగా ఉండే మనసును ఎలా నిగ్రహించాలి, ఎలా నిరోధించాలి అన్న ప్రశ్న వేస్తుంది. ఎన్నో విధాలైన కోరికలు, ఉద్రేకాలూ మనసును చికాకు పరుస్తాయి. ఆధ్యాత్మికమైన భావాన్ని విశాలమైన, విస్తృతమైన చైతన్య స్థితిని క్రమేణా కలిగించుకోవాలి. ఈ పనికి ఎదురయ్యే అవరోధాల్ని భ్రమలని, స్వప్న సామ్యమైనవని తలచాలి. నీకు నీవు ఈ విధంగా ప్రబోధించుకోవాలి. "కామం, క్రోధం, లోభం, తృష్ణ, అహంకారం, ద్వేషం వీటిని గురించి చింత చెందను". వీటన్నిటినీ ఆధ్యాత్మికంగా మలచుకోవాలి. దివ్య చైతన్య స్థితి కోసం పరితపించాలి. మనుష్యులతో కాక, నీ ఆధ్యాత్మిక జీవన పథానికి అడ్డు వచ్చే నీ లోపం పట్ల ఆగ్రహం చెందు. ఏ సత్యాలన్నిటికీ తలమానికమూ, మూలమూ అయిన ఆ పరమ తత్వాన్ని కాంక్షించు. గర్వపడదలిస్తే నేను ఆ భగవంతుని శిశువుని అన్న ప్రగాఢమైన విశ్వాసంతో గర్వపడు. ఈ రకంగా చేస్తే ఏం జరుగుతుందో స్పష్టమే. మన కోరికలన్నిటికీ ఆధ్యాత్మికమైన మలుపు వస్తుంది. అవి ఇక ఎప్పటికీ మనల్ని బాధించక పోవటమే కాదు, మన ఆధ్యాత్మిక జీవితానికి ఎంతో సహాయకారులవుతాయి. కొంతమందిలో ఒక అపోహ కనిపిస్తుంది. మిడి మిడి జ్ఞానం ఉన్న కొంతమంది మానసిక శాస్త్రవేత్తలు ఆధ్యాత్మిక జిజ్ఞాసువులతో ఇలా అంటూ ఉంటారు: "మీరందరూ మీ భావాలను ఉద్రేకాలను (బలవంతంగా) అణగ ద్రొక్కుతున్నారు!". అయితే ఆధ్యాత్మిక పథం వైపు పయనించే వాళ్ళు చేసేది ఇది కాదు. మన ఇంద్రియాలకు, మనసుకూ సంబంధించిన శక్తులను మనం సమీకరించుకొని పదిలపరచుకొంటున్నాం.

ఈ రకంగా సమీకరించుకొన్న శక్తిని ఆధ్యాత్మిక పథం వైపు మళ్ళిస్తాం. భగవంతుడి విభూతిని గురించి మనం పాడతాం. ఆ పరమాత్మ యొక్క రూపాన్ని మానసికంగా ఊహించుకోవాలని మనం కాంక్షిస్తాం. మన ఇంద్రియాలన్నిటినీ అంతర్ముఖంగా తిప్పటం ద్వారా అవాఙ్మానసగోచరమైన ఆ పరమ సత్యాన్ని చూడటానికి అవసరమైన 'కొత్త' కళ్ళను, ఆ పరమ సత్యం యొక్క దివ్య నాదాన్ని వినగలిగే 'కొత్త' చెవులను నిర్విరామంగా జరిగే ఈ ప్రపంచ లీలలన్నింటినీ ఆనందంగా ఆస్వాదించగలిగే శక్తిని పొందే స్థితిలో ప్రతి ముముక్షువు జీవితంలోనూ వస్తుంది. అయితే ఇవన్నీ మనకి మార్గంలో ఎదురయ్యేవి. మనం ఇంకా దూరం పయనించాలి.

దేహం ఒక దివ్యాలయం

కఠోపనిషత్ లోని ఉదాహరణ ననుసరించి మన శరీరం ఒక రథంతో పోల్చబడింది. మన దేహమే ఒక దేవాలయం అనీ, మన హృదయమే గర్భగుడి అని ఇంకొక ఉపమానం. ఇది చాలా ఉదాత్తమైన ఉపమానం. ఈ రకంగా వ్యవస్థితమైన ఆలయంలో దైవమే కాదు భక్తుడు కూడా ఉన్నాడు. ఈ ఇద్దరి మధ్య కలయికను నీవు తీసుకురావాలి. అయితే ఈ మందిరం చాలా చిత్రమైన మందిరం. మన స్థూల శరీరాన్ని, సూక్ష్మమూ, మానసికమూ అయిన శరీరం ఆవరించి ఉన్నది. ఈ సూక్ష్మమైన శరీరాన్ని తిరిగి జీవాత్మ ఆవరించి ఉన్నది. ఈ జీవాత్మ, ఆ పరమాత్మ యొక్క అంతర్భాగం. శరీరాన్ని, సూక్ష్మ శరీరాన్ని, ఇంద్రియాల్ని, మనస్సునూ సమన్వయం చేసినప్పుడు క్రమేణా మనలో అంతర్గతంగా ప్రజ్వలించే ఆ దివ్య కాంతిని గురించి మనం మరింత

చైతన్య నందులు అవుతాం. ఈ విధంగా ఆ హృదయ
కుహరాన్ని చేరగలిగి, ఆ హృదయం ఆత్మ యొక్క
దివ్య తేజస్సులతో నిండి ఉందని, ఈ తేజస్సు పరమాత్మ
లో ఒక భాగమని మనం చూస్తాం.

ధ్యానం చేయటం ఎలా?

నిరాకారమైన ధ్యాన పద్ధతిని నీవు అనుసరించ
దలిస్తే శరీరాన్ని, మనస్సుని, సమస్త ప్రపంచాన్ని,
అన్నిటినీ ఆ భగవంతుడిలో ఐక్యం చేయి. "నేను
స్వల్పమైన కాంతి వలయాన్ని, అపరిమితమైన,
(మిలమిలా) ప్రజ్వలించే అఖండ కాంతి మండలం
ఆ పరమాత్మ" అని భావించు. అయితే మనమే
శారీరకమైన స్పృహ ఉన్నంత వరకు, మనం ప్రత్యే
కమైన వ్యక్తిత్వం ఉన్నవాళ్ళం అనే భావన ఉన్నంత
వరకూ ఈ విధమైన ధ్యాన పద్ధతి మనం ఆచరించలేం.
అందువల్ల నీ ఆత్మ పవిత్రమూ, సూక్ష్మమూ అయిన
శరీరాన్ని (అంటే మానసిక శరీరాన్ని) పవిత్రమైన
భౌతిక రూపాన్ని పొందుతోందని భావించు. ఈ రకమైన
భావన ద్వారా ఆ అఖండ సచ్చిదానందమైన పరమాత్మ
మనం అర్పించే దివ్య ఆదర్శం, మన ఇష్టదేవతా
రూపం పొందుతుంది.

ఇప్పుడు ఈ విధంగా ఊహించు; అపరిమిత
మైన ప్రేమ, ఆనందమూ అయిన ఆ అఖండ సచ్చిదా
నంద దివ్యజ్యోతిలో అపరిమితమైన ఆ దివ్యప్రకాశ
రూపమైన దేహాన్ని, భక్తుల్లో కూడా దర్శించు. ఉచిత
మైన మంత్రాన్ని - జపిస్తూ ఆ దివ్యపురుషుణ్ణి ధ్యానించు.

ఆనంద నిమయమూ, కాంతి వంతమూ అయిన
నీ ఇష్టదేవతా రూపాన్ని ప్రసన్నంగా ధ్యానించు. [illegible]
[illegible]

ఆ దివ్య పురుషుని యొక్క పరిపూర్ణమైన పవిత్రత,
ప్రేమ, కరుణల మీద ధ్యానం చేయి. చివరకు అఖండమైన
చైతన్య సాగరంలో మునిగినట్లుగా తోచే ఆ ఇష్టదేవతా
ధ్యానం చేయి.

ఇలా చేస్తే ఏం జరుగుతుందో గమనిద్దాం. దివ్య
నామాన్ని పునశ్చరణ చేస్తూ, ఆ దివ్య విగ్రహాన్ని
ధ్యానిస్తూ ఒక దిశ నుంచి మరొక దిశకు వెళుతుండగా
(కాలం) చాలా విశిష్టమైన మార్పు సంభవిస్తుంది. నైతిక
మైన మన ప్రవర్తన ద్వారా ఎంతో కొంత సమన్వయాన్ని
(harmony) మనం సాధించ గలుగుతాం. అయితే భగ
వంతుని ధ్యానించడం ద్వారా మనం సాధించే సమన్వయం
దీనికంటే ఉత్తమమైనది. మన మానసికాలను, ఆత్మీకర
ణాలను స్థిరమైన సమన్వయాన్ని సహజంగా సాధించ
కలిగితే, విశ్వాంతర్గతమైన సమన్వయంతో సంపర్కం
ఏర్పరచుకొన్నాం అన్న భావన మనకు కలుగుతుంది.
విరాట్ పురుష రూపమైన ఈ విశ్వం - అనే విరాట్
శరీరంలో మన శరీరం అంతర్గతమైన భాగం అవుతుంది.
హిరణ్యగర్భ అయిన విశ్వాత్మలో, విరాట్ రూపమైన
మనస్సులో మన వైయక్తికమైన మనసు ఒక భాగ
మవుతుంది. విశ్వవ్యాప్తమైన ఆ ఈశ్వర తత్త్వంలో
మన ఆత్మ ఒక భాగం. ఆధ్యాత్మిక నిబంధనలను,
ధ్యానాన్ని పాటించే చాలామంది ఈ చైతన్య స్థితిని
అందుకుంటారు. జపం, ధ్యానం ఉచిత రీతిలో
మనం చేయగలిగితే ఏదో ఒక రూపంలో దివ్యఅను
భూతి, దర్శనం మనకు తప్పక కలిగి తీరుతుంది.
ఈ అనుభూతి మన నమ్మకాన్ని శ్రద్ధను పెంచి
ధ్యాన మార్గంలో మన మనస్సు స్థిరంగా ఉండేలా చేస్తుంది.

సాధారణంగా మన ధ్యానానికి ప్రతీక అయిన వస్తువు నుంచి మనసు తొలగిపోవాలని కాంక్షిస్తుంది. అయితే దైవికమైన నిబంధనలు అనుసరించి మన మనస్సుకి సాధారణంగా కలిగే విఘ్నాలను, విక్షేపాలను తొలగించుకోగలగాలి. పైగా మనం జపం, ధ్యానమూ చెయటం ద్వారా మనస్సుకి మనం ఉచ్చరించే దివ్య నామం దర్శించే దివ్యరూపాలను చెందిన విషయాన్ని అందిస్తాం. ఇవన్నీ మన మనస్సుని ఏకోన్ముఖం చేస్తాయి. మనకి అంతర్గతంగా ఉపమత్తతను కలుగజేస్తాయి. అయితే ఆ దివ్య చైతన్య మూర్తిని స్వల్పంగానైనా మనం ప్రేమించగలగాలి. మన ఇష్ట దైవం పట్ల హృదయంలో ప్రేమ, భక్తి ఉన్నప్పుడు జప, ధ్యాన మార్గాన్ని మనం అనాయాసంగా అనుసరించగలం.

జపమూ, ధ్యానమూ, మన మనస్సుని ఏదో ఒక విధంగా ఆకట్టుకుంటాయి. అవి మనస్సుని అంతర్ముఖంగా లోబరచుకుంటాయి. దివ్యనామం, దివ్యరూపానికి సంబంధించిన భావంతో పాటు భగవంతుని పట్ల ప్రేమ మన మనస్సుని అంతర్ముఖమయ్యేటట్లుగా చేస్తాయి. బాహ్యవస్తువుల పట్ల ఉత్సుకత తగ్గి మనం ధ్యానించే వస్తువు పట్ల ఏకాగ్రత పెరుగుతుంది. పైగా క్రమేణా మనం ధ్యానించే వస్తువు పట్ల ఏకాగ్రత పెరుగుతుంది. క్రమేణా మన ధ్యాన వస్తువే మరింత నిజమవుతుంది. కొంతకాలమైనా ఆ దివ్యాత్మ మీద లగ్నమౌతుంది.

గురువు (నా) లోపలే ఉన్నాడు.

మన అంతరంగంలోనే గురువు ఉన్నాడని

ఆ శాస్త్రాలు చెబుతాయి. సాధన ప్రారంభ దశలో మనం బాహిరమైన గురువు సహాయం పొందవచ్చు. కాని క్రమంగా సాధించిన కొద్దీ అంతరంగంలోనే నిజమైన గురువు ఉన్నాడని గ్రహించి, ఆ అంతరంగ గురువు పాదాల దగ్గర మనల్ని మనం ఉంచుకోవాలి. కింది మెట్టు నుంచి పై మెట్టుకి ఆయన క్రమేణా తీసుకు వెళ్తాడు. మేము సందర్శించిన సాధువుల విషయంలో జరిగినది ఇదే. మన మనస్సులను పరిశుభ్రం చేసుకోగలిగితే, ఈ మహాత్ముల కీర్తనలూ, హృదయవేదనలనీ, ఆధ్యాత్మిక అనుభవాల వ్యక్తీకరణాన్నీ, బోధనలనీ వినగలం. ఈ అనుభవాలు యదార్థంగా కలుగుతాయి. కొన్ని నియమ నిబంధనలను పాటిస్తూ, ఆధ్యాత్మిక ఫలితాల్ని మనం తప్పక సాధిస్తాం.

భగవంతుడికి ఆత్మార్పణ, శరణాగతి

ధ్యాన ఫలితాలు తప్పక కలుగుతాయి. అయితే మనం జప, ధ్యానాలు అనుసరిస్తూ అలాంటి ఫలితాలను ఎక్కువగా ఆశించకుండా ఉండాలి. ఫలితాలు వాటంతట అవే కలుగుతాయి. ఫలితాల గురించి అనుచితమైన ఆదుర్దా వల్ల మనం సాధనలను సక్రమంగా చెయ్యలేకపోవచ్చు. ఈ సందర్భంలోనే శరణాగతి - ఆత్మార్పణ - విషయం వస్తుంది. యోగాచార్యుడైన పతంజలి అన్నాడు. "ఈశ్వర ప్రణిధానమ్ (సమర్పణ) వల్ల సమాధి లభిస్తుంది." నీ సాధన పరిశ్రమ ఫలితాలన్నిటికీ పరమాత్ముడికి అర్పించు: నిన్ను నీవే ఆత్మార్పణ చేసుకో. నీ స్వల్పమైన ఇచ్ఛాశక్తిని దివ్యేచ్ఛతో మమేకం చెయ్యి. అప్పుడు అద్భుతం ~~[illegible]~~ జరగటం గమనిస్తావు. నీ అంతరంగంలో బాహ్యంలో అందరి

లోనూ అన్నిటా వ్యాపించి ఉన్న దివ్యాంశగ భాసిస్తుంది. ఒక పరిపూర్ణ విభూతిలో ఆదిశక్తి సాక్షాత్కరిస్తుంది. అప్పుడు జీవాత్మ పరమాత్మల సంయోగం తెలుసుకుంటుంది. వివేకానందస్వామి మతానికి నిర్వచనం ఇలా చెప్పారు.

"నిత్యమైన ఆత్మ పరమాత్మల సనాతన సంబంధమే మతం"

అయితే ఈ విషయాన్ని అనుభవంలోకి తెచ్చుకోటానికి, అకుంఠిత, ఏకాగ్ర మానసిక భక్తిలో, దీక్షలో ఆధ్యాత్మిక సాధన చేయాలి. —

నిశ్చయమైన ఒక దృక్పథాన్ని అవలంబించడం

మనం ఏ స్థితిలో ఉన్నామో తెలుసుకునే అతి ముఖ్యమైన ప్రశ్న ఉత్పన్నమయ్యేది ఈ సందర్భంలోనే. పరమాత్మని ఏ భావంలో, ఏ దృక్పథంలో సమీపించి, ఆరాధించాలో అవగాహన చేసుకో. ఈ స్వరూపమే మన అభిరుచికి పరమాత్మని సమీపించి ఆరాధించటానికి. మనలో చాలా తక్కువ మందికి శక్తి, సామర్థ్యాలు ఉన్నాయి. మనందరం చిన్న పిల్లల లాంటి వాళ్ళం. తల్లి లేక తండ్రి పైన శిశువు ఆధారపడినట్లుగా మనం భగవంతుడి పైన ఆధారపడాలని కోరతాం. మనకి ఒక స్నేహితుడు అవసరం; జీవిత భాగస్వామి కావాలి; మన భావనలకి ఆలంబన కావాలి. మనల్ని ప్రేమించే వ్యక్తి మనకి కావాలి. ఈశ్వరుడు ఉండనే ఉన్నాడు. అసంఖ్యాకమైన ఈ దేవతా రూపాలలో, సంబంధాలలో అనేక రూపాలలో ఉన్నాడు. ఆ రూపాలలో, సంబంధాలలో ఏదో ఒక దాని ఎంచుకొని, సనాతన మతానికి చెందిన విభిన్నమైన శాఖలలో, భగవంతుణ్ణి ప్రభువు గానో, తండ్రి

గానో, మాతగానో, చివరికి చిన్నశిశువు రూపంలోనో భావన చేస్తూ సాధకులు ఒక ఆధ్యాత్మిక అనుభూతిక జీవితాన్ని ప్రారంభిస్తారు. బాలకృష్ణుని లేక బాలరాముడి రూపంలో భగవంతుణ్ణి ప్రేమించే లక్ష మనస్తత్వం ఉన్న భక్తులూ ఉన్నారు.

జగన్మాతని అనేక వివిధ రూపాలయిన దుర్గ, కాళీ, కుమారి, ఉమ లలో ఏదో ఒక రూపంలో ఆరాధించాలని మరి కొందరి భక్తుల అభిమతం. పూజ, ధ్యాన రూపాలయిన పాటు ద్వారా మానసిక పవిత్రత చేకూరుతుంది. నైతికమైన శుద్ధత ఒకటే చాలదు. ఈ విషయం ఇదివరలో మనం చెప్పుకున్నదే. శరీరం, ఇంద్రియాలు, మనస్సు, అంతఃకరణం నుంచే కాకుండా, ఆధ్యాత్మిక చివరి బంధం అయిన మన అల్పమైన అహంకారం నుంచి కూడా మనల్ని విముక్తుల్ని చేయగలదిక ఉన్నతమైన పవిత్రత మనకి అవసరం. పైన వివరించబడిన ఉన్నతమైన పూజ, ధ్యానం ద్వారానే ఇది సాధ్యం.

అందరిలోనూ, అంతటా ఒకడే

జీవాత్మ, పరమాత్మల సంయోగం సాధించాలి. ఆ పరమాత్మ, తన విభూతి ప్రకాశింప చేసినప్పుడు, తాను ఆరాధిస్తున్న ఈశ్వరుడు అంతరంగంలోనే కాక, సర్వత్రా వ్యాపించి, అందరిలోనూ వ్యక్తమై ఉన్నాడని భక్తుడు అవగాహన చేసుకుంటాడు. అప్పుడు కొత్త జీవితం ప్రారంభమవుతుంది. శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీత (అధ్యాయం 6.29) శ్లోకంలో చెప్పినట్లు "యోగం ద్వారా ఏకాగ్రత సాధించిన వ్యక్తి యోగంలో, అన్ని జీవుల పట్ల సమదృష్టితో

(ఆ సాధకుడు) సమస్త జీవరాశులలో ఆత్మని ఆత్మలలో
ఆ జీవరాశులలో ఆత్మని, ఆత్మలో ఆ జీవరాశులని
దర్శిస్తాడు". అంతర్గతంగా ఉన్న ఆత్మ బాహ్యంగా
ఉన్న జీవుల లోనూ వ్యక్తమై ఉన్నదని అప్పుడు భక్తుడు
గ్రహిస్తాడు. ప్రతి జీవిలోనూ ఉన్న భగవంతుణ్ణి దర్శిస్తాడు.

స్వీయ మోక్షం కోసం, జగత్ హితం కోసం

మనం అవగాహన చేసుకోవలసిన అంశం ఇదే. ఉన్నత మైన ఆధ్యాత్మిక అనుభవం మనకి కలుగక ముందు, కేవలం పుస్తకాత్మకమైన శ్వాసలతో ఆరాధిస్తున్నప్పటికీ ఈ విశిష్టమైన విశ్వవ్యాప్త పరమాత్మ యొక్క దృష్టిని కొంత అలవరుచుకోవాలి. భగవంతుణ్ణి, ప్రభువుగా భావన చేసి సేవ అందించే సేవకుడిగా పరిపాలించేవాడిగా, తోటి వారిని సేవ మరువకూడదు. మనందరం ఆ పరమాత్మ యొక్క సేవకులం. మా భగవంతుణ్ణి మన తల్లి తండ్రులుగా భావన చేస్తే, తోటి మనుషులం అందరం ఆ భగవంతునికి శిశువులుగా భావించాలి. భగవంతుడిని పరమాత్మ అని భావించగలిగిన స్థైర్యం మనకు ఉంటే మనందరం ఆ పరమాత్మ సంబంధీకులమని, ఆ సంబంధం ద్వారా ఒకరితో ఒకరం సంబంధాలు కలిగి ఉన్నవాళ్ళమని గ్రహించాలి. (మనిద్దరి మధ్య సంబంధ బాంధవ్యాలు ఆధ్యాత్మిక సత్యం అయిన ఆ పరమాత్మ ద్వారా ఏర్పడినవి అని గ్రహించాలి) అప్పుడు మన జీవితం ఒక మలుపు కొత్త దిశ మళ్ళుతుంది. "భగవదారాధన, సేవ - రెండూ సమంగా ఒకదానితో మరొకటి పెనవేసుకుని ఉండాలి." అని మాకు ఉపదేశించిన ప్రముఖ ఆచార్యులు "ఆత్మనో మోక్షార్థం జగద్ హితాయ చ"

అనే ఆదర్శాన్ని మా అందరి ముందు ఉంచుకోమని కోరి ఉపదేశించారు. నీ ఆధ్యాత్మిక సౌఖ్యాల కోసం లేక ముక్తి కోసం మనం పాటుపడాలి. ఆత్మానుభూతి పొందిన వ్యక్తి మాత్రమే అందరిలోనూ భగవంతుణ్ణి దర్శించగలడు. అటువంటి సేవ స్వచ్ఛందంగా, ఆనందంగా ఉంటుంది. అయితే ఆ స్థాయిలో, ఉన్న మనందరం భగవంతునికి దాసానుదాసులుగా ఒకరితో ఒకరు సంబంధం కలిగి ఉన్నామన్న విషయాన్ని మనమనస్సులో బలంగా నాటుకోవాలి. మన సంక్షేమాన్ని మనం సాధించుకోవాలనుకున్నట్లే, తోటివారి సంక్షేమానికి కూడా మనం పాటుపడాలి.

ఈ సందర్భంలో "స్వీయ మోక్షం కోసం, జగత్ హితం కోసం" అన్న సూత్రం కొత్త అర్థాన్ని సంతరించుకుంటుంది. ధ్యానంలో, మనం అభివృద్ధి సాధించిన కొద్దీ, కేవలం మన కుటుంబ సభ్యుల కోసమే కాక, ఇతరుల సంక్షేమం కోసం కూడా పాటుపడాలి. ఈ ఆదర్శాన్ని సరిగా అనుసరించ గలిగితే ప్రపంచంలో ఎంత సుందరమైన వ్యవస్థ ఉండేది! మన గురించి మనకున్న భావనతో ఇతరుల గురించి కూడా ఉంటే, మనకి మరింత లాభం చేకూరేది. స్వార్థంతో కూడిన దృక్పథంలో సాధారణంగా "నాకు నాదైన సౌఖ్యం. నా అభివృద్ధి నాకు ముఖ్యం." అని భావిస్తూ ఉంటాం. కానీ మన దృక్పథం విశాలం, విస్తృతమయినప్పుడు మనందరం, పరస్పరం ఎంతో అంతర్లీనమని గ్రహిస్తాం. అప్పుడు ప్రతి ఒక్కరి లోనూ మనకి సౌభ్రాతృత్వ భావం కలుగుతుంది. గాఢమైన బాంధవ్యాలు మనందరిలోనూ కలుగుతాయి. ఈ "ఆరాధన, సేవ" అన్న ఆదర్శాన్ని

ప్రతి ఒక్కరూ, ఈ దృక్పథంతో నిత్య జీవితంలో ఆచరిస్తే, మన జీవితాలు మరింత ఆనంద కరం, ఫలవంతం అవుతాయి. ఆధ్యాత్మిక స్పృహ, చైతన్యం ప్రస్ఫుటితం అయి యథార్థం అవుతాయి. అయితే ఈ ఆధ్యాత్మిక సాధన, సేవ చేస్తూ అహం భావంతో నిండి ఉండ కూడదు. ఆ మన కర్మ ఫలాల నన్నిటినీ పరమాత్మకే సమర్పించాలి. "భగవంతుడి దిశగా మనం ఒక అడుగు వేస్తే ఆయన మనవైపు పది అడుగులు వేస్తారు" అని శ్రీరామకృష్ణులు అన్నారు. ఆధ్యాత్మిక జీవితంలో ఈ సత్యాన్ని మనం అనుభవం లోకి తెచ్చుకోవాలి. అందువల్ల, ముందుకు సాగండి! ఆ పరమాత్మ సర్వదా మిమ్మల్ని రక్షించుగాక! మీ హృదయాన్ని దివ్య చైతన్యంతో, పవిత్రతతో, ప్రేమతో, ఆనందంతో నింపుగాక! (సమాప్తం)

గురువంటే ఎవరు? (శ్రీరామకృష్ణ ప్రభ ఆగస్టు 1999)

గురువు శిష్యునికి రెండు పద్ధతులలో బో
FEB. SUN. 2
ధన చేయవచ్చు. మొదటిది ఆత్మకేంద్ర పద్ధతి అంటే - ఆత్మను గురించి విచారించడం. రెండవ పద్ధతి - జగత్తును గురించి విచారణ. మొదటిది సబ్జెక్టివ్, రెండవది ఆబ్జెక్టివ్. సబ్జెక్టివ్ లేదా ఆత్మను గురించి విచారణ "నేను ఎవరిని, నా స్వరూపం ఏమిటి?" అని విచారణ చేయడం. ఏదైతే మార్పు చెందుతుందో ఆ ప్రాకృతం నేను కాను.

ఎందుకంటే ఈ పరివర్తన శీలమైన దానికి 'సాక్షిని' అయివుండే వాడను నేను. ఈ పరివర్తనశీలమైన దానికి సాక్షి అయినప్పుడు నా 'సత్యం' పరివర్తనశీలమైన

దానికంటే భిన్నమైనది, పరిణామ రహితమైనదై ఉండాలి. ఈ పరిణామ శీలమైన దానికి వెనుక ఏ అపరిణామి వస్తువు వుందో అదే పరిణామశీలానికి సాక్షి అవుతుంది. విచారణ ద్వారా దాన్ని మనం పట్టుకోవాలి. అప్పుడు క్రమంగా నాపై ఆరోపించబడ్డ గుణాలు దూరమవుతాయి. శుద్ధమైన 'నేను' ఒక్కటే మిగులుతుంది.

రెండో పద్ధతిలో జగత్ విచారణ చేస్తూ చేస్తూ సద్వస్తువును చేరుకోవాలి. ఇక్కడ జగత్తు అంటే - జ్ఞానేంద్రియాల యొక్క విషయ పదార్థాలు.

ఎప్పుడు వాటిని మనం అనుభవిస్తామో అప్పుడు అనుభవాల కలయిక ద్వారా విషయ పదార్థాలు (వస్తువులు) ఏర్పడుతాయని మనకు తెలుస్తుంది. ఈ కలయికలను మనం ఎలా తెలుసుకోవాలి అంటే బుద్ధి ద్వారానే తెలుసుకోవాలి. బుద్ధిని ఏవిధంగా తెలుసుకోవాలి అంటే ఆత్మ ద్వారా. ఆ ఆత్మ స్వయం ప్రకాశం. ఈ విధంగా వస్తు విచారణ చేస్తే ఆత్మను చేరుకోవచ్చు.

శిష్యుని లక్షణాలు:- గురువుకు ఏ విధమైన లక్షణాలు అవసరమో అలాగే శిష్యునికి కూడా కొన్ని అర్హతలు అవసరం. అప్పుడే గురువు ఉపదేశం ఫలవంతమవుతుంది. అవి పవిత్రత, గురువు పట్ల వినేయత, ఆయన బోధలయందు ప్రగాఢ విశ్వాసం - ఈ మూడు ప్రధాన గుణాలు శిష్యునిలో ఉండాలి.

దుర్లభం త్రయమేవైతద్ దైవానుగ్ర హేతుకమ్।
మనుష్యత్వం ముముక్షుత్వం మహాపురుష సంశ్రయః॥
వివేకచూడామణి 3

మనుష్యత్వం, మోక్షం పొందాలనే కోరిక, మహాత్ము
లతో(సజ్జనులతో) సాంగత్యం అనే మూడూ భగవదను
గ్రహం వల్ల మాత్రమే లభ్యమవుతాయి.
మొదటిది నరజన్మ "జంతూనాం నరజన్మ
దుర్లభం" (వివేక చూడామణి,2) మన ధార్మిక శాస్త్రాల
ప్రకారం నరజన్మ దుర్లభం. అనేక జన్మల తరువాత
మనుష్య జన్మ ప్రాప్తిస్తుంది. మరలా మనుషులుగా
జన్మించిన అందరూ తత్త్వం (తమ నిజస్వరూపం)
తెలుసుకోవడానికి ఉత్సాహం చూపించరు. వారు
మోక్షాన్ని కోరుకోరు. మోక్షేచ్ఛ ఉంటే వారు ఒక
అడుగు ముందుకు వేసినట్లవుతుంది. తరువాత
మహాత్ముల సాంగత్యం గురించి. ఎవరైతే ముక్తి
మార్గాన్ని తెల్పగలరో వారే మహాత్ములు, పవిత్ర
పురుషులు. మహాత్ముల సాంగత్యం అంటే కేవలం
వారి దగ్గర నివసించడం కాదు. వారి ఆదర్శాలను నిజజీవి
తంలో ఆచరించడానికి ప్రయత్నించడమే. పూజ్య
శారదానంద మహారాజ్ (శ్రీరామకృష్ణుల ప్రత్యక్ష
శిష్యులు) మాటల సందర్భంలో ఒకసారి ఇలా అన్నారు.
"ఠాకూర్ (శ్రీరామకృష్ణులు) దక్షిణేశ్వరంలో ఉన్నప్పుడు
ఇరుగు పొరుగువారు తరచూ ఆయన సాంగత్య
భాగ్యాన్ని పొందేవారు. అంతేకాదు భవతారిణీ
కాళికాదేవి ఆలయం పని మనుషులు నిత్యమూ
ఆయనను చూస్తూ ఉండేవారు. అయినా వారి జీవితా
లలో ఏ విధమైన మార్పులు కలిగినట్లు మేము
వినలేదు. "సాంగత్యం అంటే కేవలం దగ్గరగా
నివసించడం కాదు. గురువు ఆదర్శాలను హృదయ
పూర్వకంగా స్వీకరించి వాటిని ఆచరణలో

పెట్టే సామర్థ్యం అవసరం; అలా చేయకపోతే
మనం చేసింది వ్యర్థమే. అందుచేత అతడు
(శిష్యుడు) సాధన చతుష్టయ సంపన్నుడు, శ్రద్ధ
ఆసక్తి బుద్ధి గలవాడై ఉండాలి.
గురువు ఎవరికి బ్రహ్మవిద్య ఉపదేశిస్తారు?
శ్రీ శంకరుల ఉవాచ
'ప్రశాంత చిత్తాయ జితేంద్రియాయ చ
ప్రహీణ దోషాయ యథోక్త కారిణే।
గుణాన్వితాయానుగతాయ సర్వదా ప్రదేయమేతత్
సతతం ముముక్షవే॥'
(ఉపదేశ సాహస్రి), పార్థివ ప్రకరణం,72)

(ప్రశాంత చిత్తుడు, జితేంద్రియుడు) యుక్త, కామక్రోధాది
దోష రహితుడు, ఏకాగ్ర మనస్సుతో ముక్తిని
కోరుకునే వాడూ అయిన వ్యక్తికే గురువు బ్రహ్మ
విద్యను ఉపదేశించాలి.

గురువు అర్హతలు :-

మరి ఇంతకీ గురువంటే ఎవరు? ఆయనకు
ఉండవలసిన లక్షణాలు ఏమిటనే సందేహం మనకు
కలగవచ్చు. ఆయన ధర్మశాస్త్రాలు తెలిసినవాడూ,
బ్రహ్మనిష్ఠుడూ అయివుండాలి. ఆయన ఆచరణ శాస్త్ర
సమ్మతంగా ఉండాలి. నిస్వార్థపరుడై శిష్యుని పట్ల
కేవలం కరుణా దృష్టితో అతని అజ్ఞాన తిమిరాన్ని
తొలగించే ఉపాయాన్ని బోధించాలి. 'శ్రోత్రియ' 'బ్రహ్మ
నిష్ఠ' ఈ రెండూ పదాలనూ గురువును గురించి చెబుతారు.
'శ్రోత్రియుండు' అంటే శాస్త్రజ్ఞానం కలవాడు.
శాస్త్రజ్ఞానం లేకపోతే అతనికి స్పష్టం బోధపడదు.

ఇక 'బ్రహ్మనిష్ఠుడు' కాకపోతే సంశయం తొలగదు. మానవ లౌకిక జీవనంలో అధ్యాపకునికి, ఆధ్యాత్మిక జీవితంలో గురువుకూ చాలా వ్యత్యాసం ఉంది. మానవ లౌకిక జీవనంలో అధ్యాపకుని నడవడి ఎటు వంటిది అనేది పట్టించుకోక పోయినా ఫరవాలేదు. అయితే ఆధ్యాత్మిక జీవితంలో గురువు తప్పక "శ్రోత్రియో అవృజినో అకామహతః (వివేక చూడామణి, 33) అయివుండాలి. అంటే పండితుడు (విద్వాంసుడు) పాపరహితుడు, కోరికలు లేనివాడు, నిస్వార్థ పరుడైన వ్యక్తే గురువు లేక సద్గురువు అవ్వడా నికి అర్హుడు. పవిత్ర జీవనమే ఆధ్యాత్మిక జీవితానికి ముఖ్యమైన లక్షణం.

సాధన పథంలో వెళ్ళడానికి ఎవరి నుంచి సహాయాన్ని పొందగలమో ఆయననే గురువు అని పిలవవచ్చు. సామాన్య గురువు, మరియు బ్రహ్మ జ్ఞాని అయిన గురువు ఒకే విధంగా ఉపయోగపడ తారా? లేదు. అది సాధ్యం కాదు. ఎవరయితే తన అంతర్ హృదయం నుంచి అందరికి ప్రేరణ ఇస్తారో ఆయనే నిజమైన గురువు.

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరం బ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః ||
(గురుగీత, 6)

ఇక్కడ గురు శబ్దం - తాత్పర్యం ఎవరు ఈశ్వరుడో ఆయనే గురువని. శ్రీరామకృష్ణ దేవులు ఈ విధంగా చెప్పేవారు: "సచ్చిదానందమే గురు రూపంలో ఉంది. మానవ గురువు నుంచి ఎవరైనా దీక్ష తీసు కుంటే ఆయనను మానవునిగా భావిస్తే పని

అవ్వదు. ఆయనను సాక్షాత్తు ఈశ్వరుడుగా భావిం చాలి. అప్పుడే మంత్రం పై విశ్వాసం ఏర్పడుతుంది." (శ్రీ రామకృష్ణ కథామృతం)

ఇష్టదైవంపై ఏ విధమైన భక్తి ఉందో అదే విధమైన భక్తిని గురువుపై నెలకొల్పాలి. ఉపనిష త్తులలో ఈ విధంగా చెప్పబడింది.

'యస్య దేవే పరా భక్తిః యథా దేవే తథా గురౌ,
తస్యైతే కథితా హ్యర్థాః ప్రకాశంతే మహాత్మనః ||
(శ్వేతాశ్వతరోపనిషత్, 6.23)

ఎవరికి ఇష్టదైవం పై పరాభక్తి ఉందో, అదేవిధ మైన భక్తి గురువు పైనా ఉందో, ఆయనకే లక్ష్యం బోధపడుతుంది.

సాధారణంగా మనకు ఇష్టదేవతపై సరైన అవగాహన ఉండదని కారణంగానే ఒక బ్రహ్మజ్ఞ గురువు సహాయం ద్వారా ఇష్ట దేవతను ప్రత్యక్షంగా తెలుసు కోవాలి. ఏ విధమైన మార్గంలో సాధన చేయాలో ఏ గమ్యానికి ఎలా చేరాలో గురువుకు తెలుసు. అందు వల్లే సహాయకునిగా గురువు అవసరం ఉంది. 'ఒకసారి గురువును ఎన్నుకున్న తరువాత ఆయనను హృదయ పూర్వకంగా అంగీకరించాలి. ఆయనపై గాఢ నమ్మకం ఉండాలి. శ్రద్ధా సంపన్నుడై ఉండాలి. లేకపోతే మనస్సు స్థిరంగా ఉండదు. చంచలం, సం శయగ్రస్తం అవుతుంది' అని శ్రీ రామకృష్ణులు చెప్పేవారు.

బంధన భావన లేనప్పుడు మోక్ష ఆకాంక్ష ఉదయించదు. అందుకే మనం బంధంలో ఉన్నామనే భావన అవసరం. ప్రపంచంలో చాలామంది జనులకు

ఈ విధమైన భావన లేదు. 'భగవద్గీత'లో భగవాను
డు చెప్పినట్లు

మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్ యతతి సిద్ధయే ।
యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః ॥

వేల మనుష్యుల్లో ఎవరో ఒక్కరు మోక్షం కోసం ప్రయత్నిస్తారు. మరలా వేలాది జిజ్ఞాసువుల్లో అయినా ఎవరో ఒక దైవ సాక్షాత్కారం పొందవచ్చు.

సామాన్యులు ప్రపంచంలో సుఖ, సంతోషాలు కాంక్షిస్తారు. కృష్ణ భగవానుడు 'అనిత్యం అసుఖం లోకం' (గీత-9.33) - ఈ ప్రపంచం అనిత్యం, దుఃఖమయం అని చెప్పాడు. అయినప్పటికీ మనకు ఈ అవగాహన ఉండదు. మనం బాగానే ఉన్నామనుకుంటాం. 'మన దుఃఖం గురించి మనకు అవగాహన లేదు. " చెరువులో జాలరి వలను వేశాడు. ఆ వలలో చిక్కుకున్న చేపలలో కొన్నిటికి తాము బద్ధులమైనట్లు తెలియదు.

FEB. SUN. 9 అవి వలలో వల బురదలో పడి ఉండి, మేము బాగానే ఉన్నామనుకుంటాయి. కొన్ని క్షణాల తరువాత జాలరి వచ్చి వలను లాగినప్పుడు తాము మరణిస్తామన్న అవగాహన కూడా లేదు. మోక్షం గురించి ఏ విధమైన ఆకాంక్ష లేదు. ఉండినా తీవ్ర ముముక్షుత్వం లేకపోతే గురువు అవసరం ప్రయోజనం ఉండదు. బంధంలో ఉన్న అవగాహన రావాలి. 'ముముక్షుత్వం' పొందటానికి ఆతురత చూపించాలి. వినయ భావంతో గురువు దగ్గరకు వెళ్ళాలి. భగవద్గీతలో ఈ విధంగా చెప్పబడింది:

తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా ।
ఉపదేక్ష్యన్తి తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వదర్శినః ॥
(గీత 4.34)

తత్త్వజ్ఞాని అయిన గురువు వద్దే ఈ జ్ఞానాన్ని సముపార్జించాలి. గురువు పాదాలకు ప్రణామం చేయడం, పరిప్రశ్న, శుశ్రూషల ద్వారా జ్ఞానాన్ని పొందవచ్చు. గురువు సహాయం లేకుండా కూడా తత్త్వజ్ఞానం గడించవచ్చు. అయితే సాధారణ నియమానుసారం గురువు ద్వారా శిక్షణ పొందడమే సాధకునికి శ్రేయస్కరం. లేకపోతే అనేక సమయాలలో మార్గాన్ని మరచిపోయే ప్రమాదం ఉంది. ఈ ప్రమాదం నుండి తనను తాను రక్షించుకోవడం కోసమే అనుభవజ్ఞుడైన గురువు కావాలి. గురువు ప్రవర్తనను విమర్శించకుండా, గురువు ఉపదేశానుసారం వ్యవహరిస్తూ ఆయన ఆదర్శంలో నిజ జీవితాన్ని నియంత్రించుకోవటమే శిష్యుని మోక్షానికి ఉపాయం.

ఆంతరిక గురువు:- సాధనా స్థానంలో గురువు ఏ విధంగా ఉపదేశిస్తాడో అదే విధంగా మెల్లగా ఆయనకు సేవ చేస్తూ, క్రమంగా తన లక్ష్యం వైపు పురోగామి అవ్వాలి. ఈ విధంగా చేయటం వల్ల మనస్సులో ఉన్న మురికి చెడు అపవిత్ర భావాలు క్రమంగా తొలగిపోతాయి. ఈ విధంగా వెళుతూ శిష్యుడు మనస్సు సంపూర్ణంగా శుద్ధం, పవిత్రం అవుతుంది. అప్పుడే ఆ మనస్సు ఇష్టదేవత రూపంగా పరిణతి చెందుతుంది: బాహ్య గురువు యొక్క సహాయం అప్పుడు అవసరముండదు. అంతరంగం నుండే దయాతత్త్వ ప్రేరణ లభిస్తుంది. ఉన్నత స్థితి

లక్షణాలు తెలుసుకుందాం. తిన్నె 'మనస్సే గురువు అవటం' అంటారు. అప్పుడే గురువు, కృష్ణుడు, వైష్ణవుడు ఒక్కరే అవుతారు. శ్రీకృష్ణుడు అంటే ఇష్టదేవత. గురువంటే ఇష్టదేవతను పొందే మార్గంలో సహాయపడుతూ తగిన ఉపదేశించేవాడు. వైష్ణవుడు అంటే సాధకుడు - అంటే ఉపదేశ ఆచరణకు ప్రయత్నిస్తున్నవాడు. సాధనా మార్గంలో పురోగమిస్తున్నప్పుడు, మనస్సు శుద్ధమై, ఎవరైతే సాధకుడో అతనే ఉపదేశించేవాడు (గురువు), ఇష్టదేవత - అనే అవగాహన ఏర్పడుతుంది. ప్రతి ఒక్కరిలోనూ ఈ గురుభావం సుప్తావస్థలో ఉంది. "అజ్ఞానేనావృతం జ్ఞానం" (గీత 5-15). మనస్సులోని మాలిన్యం వల్లనే ఆయన కప్పబడి ఉన్నాడు. మనస్సు శుద్ధమైనప్పుడు ఆయన (దైవం) ప్రకాశించగలడు. అందుచేత విమర్శనాత్మకమైన మనస్సు కావాలి. కాబట్టి విషయ పదార్థాల వైపు ఇంద్రియాలు ఆకర్షింపబడటం స్వాభావికం. ఈ విషయ పదార్థాలు (భోగవస్తువులు) అనిత్యం. వాటి ద్వారా మనకు శాశ్వతమైన ఉన్నతి జరుగదు చాలా ఉన్నతికి అవి అడ్డంకులుగా ఉన్నాయి అని మనం విచారణ చేస్తే అప్పుడు వాటిపై ఆసక్తి క్రమంగా తగ్గుతుంది. ఆ ఆసక్తి పోతే జ్ఞానలాభానికై, ఆతురత ఎక్కువైతే అప్పుడు గురుదేవ దయ వస్తుంది.

కొంతమంది నన్ను 'మీరే మా కోసం చేయండి' అని అడుగుతూ ఉంటారు. ఎవరూ మరొకరి కోసం ఏమీ చేయలేరు. తన సాధన తానే చేయాలి. 'ఉద్ధరేదాత్మనాత్మానమ్' (గీత 6-5) అని గీతలో చెప్పబడినది. తన ఉద్ధరణ తానే చేసుకోవాలి.

చిత్తం పవిత్రం కానంత వరకే గురువు సహాయం అవసరం వస్తుంది. చిత్తం పవిత్రం అయిన వెంటనే ఆంతరిక గురువు నెమ్మది నెమ్మదిగా ప్రకాశింప మొదలుపెడతాడు. అప్పుడు అన్ని సంశయాలు తీరి మన అజ్ఞానగ్రంథి పటాపంచలు అవుతుంది.

"భిద్యతే హృదయగ్రంథిః ఛిద్యంతే సర్వసంశయాః"
(ముండకోపనిషత్. 2:2,8)

నేను తరచుగా స్వామి శారదానందజీ మహరాజ్‌ని నా సందేహాలను వ్యక్తం చేసేవాడిని. ఒకసారి నేను అడిగినప్పుడు ఆయన ఇలా సమాధానం చెప్పారు. 'అన్ని విషయాలూ నన్ను అడగాలా? నీలోపల ఉండే వారికి సమాధానం తెలుసుకుంటుంది' శ్రీరామకృష్ణులు అనేవారు: "గురు, కృష్ణ, వైష్ణవ, తీనేర్ దయా హోలో, ఏకేర్ దయా బినా జీవ్ ఛారే ఖారే గేలో." (గురువు, కృష్ణుడు, వైష్ణవుల దయ వుంది. ఒకరి దయలేక జీవుడు నాశనం అయ్యాడు) ఒకరు అంటే మనస్సు. మనస్సు శాంతించక పోతే అపరిశుద్ధ భావాలు తొలగకపోతే వెయ్యి ఉపదేశాలు పొందినా ఏమి ప్రయోజనం ఉండదు.

మరలా ఒకరి గురువు కంటె ఇతర గురువులను భిన్నంగా చూడకూడదు, "ఎవరయితే నాకు గురువో ఆయన అందరికీ గురువు" ఈ విశాల దృక్పథం ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలి. సామాన్య మానవుడు గురువు కాలేడు. ఈశ్వరుని సంకల్పాను సారమే అన్నీ జరుగుతాయని శ్రీరామకృష్ణులు అనేవారు. అయితే మరలా కేవలం పుస్తకజ్ఞానం

సద్గురువు. వేరే గురువు లేడు. ఆయన లేకపోతే వేరే ఉపాయం లేదని ఆయనే భవసాగరాన్ని దాటించగల నావ అనేవారు.

అయితే మానవ గురువు జన్మ జన్మాంతరాలలో ఒకే వ్యక్తి ఉండాలని ఏ నియమమూ లేదు. కారణం ఆయనకు జనన, మరణాలు ఉన్నాయి. అయితే సాధకునిలో సాధన సంస్కారాలు ఉంటాయి. అంటే గురూపదేశానుసారం సాధన చేస్తే సాధకుడు ఏ జన్మలో కొనసాగించాడో ఆ సంస్కారాలు అలాగే ఉండిపోతాయి. భవిష్యత్ జన్మలో ఆ సంస్కారాలతో అతడు జన్మిస్తాడు. ఈ విధంగా సాధకుడు క్రమంగా ఆధ్యాత్మిక జీవితంలో పురోగమిస్తాడు.

"బహూనాం జన్మనామంతే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే" అని గీతలో చెప్పబడినది. (గీత 7.19)

జ్ఞానప్రాప్తి: — అనేక జన్మలలో చేసిన సాధనలో సాధకుడు భగవంతుని శరణాగతి పొందుతాడు. భగవత్ విషయాలను తెలిసిన సద్గురువు ద్వారా కాని సాధకుడు సాధన విషయంలో ఉత్సాహం చూపించక పోతే అతను సద్గురువును పొందిన ప్రయోజనం లేదు. ఉపనిషత్తులలో ఈ విధంగా చెప్పబడింది.

ఆశ్చర్యో వక్తా కుశలోఽస్య లబ్ధా ఆశ్చర్యో జ్ఞాతా కుశలానుశిష్టః (కఠోపనిషత్ 1.2.7)

శిష్యాచార్యుల విషయంలో ఇలా చెప్పారు, ఆచార్యుడు "ఆశ్చర్యవక్త" అయిన బ్రహ్మ విషయం

లో ఉపదేశిస్తాడు. ఆయన ఆశ్చర్యుడు అంటే అసాధారణ వ్యక్తి, సామాన్యుడు కాడు, దుర్లభుడు. ఆయన బ్రహ్మజ్ఞాన ఉపదేశాన్ని విని ఎవరయితే లక్ష్యజ్ఞానాన్ని పొందుతారో ఆ శిష్యుడు 'కుశలుడై' ఉండాలి. 'కుశలుడు' అంటే (పారదర్శి) - వస్తుత అంటే బ్రహ్మజ్ఞాన లాభాన్ని పొందగలిగే వ్యక్తి, గురూపదేశాన్ని హృదయపూర్వకంగా ఆచరించే ధారణశక్తి కలిగి ఉంది. ధారణాశక్తి కల్గిన వంటి వ్యక్తి అయి ఉండాలి. మరలా 'ఆశ్చర్యో జ్ఞాతా' కుశలుడైన గురువు ద్వారా శిక్షితుడై లక్ష్యజ్ఞానాన్ని పొందినవాడు. అటువంటి వ్యక్తి కూడా దుర్లభుడు. 'ఆశ్చర్య' అంటే దుర్లభుడు, 'కుశల' అంటే ఆ ఉపదేశాన్ని స్వీకరించగల సమర్థుడని. లక్ష్యజ్ఞానహీనుడైన వ్యక్తి బోధిస్తే ఆ బోధ "అంధేనైవ నీయమానా యథాంధాః" (కఠోపనిషత్)(1.2.5) ఒక గుడ్డివాడు మరొక గుడ్డివానికి మార్గం చూపిస్తున్నట్లు ఉంటుంది. ఎవరయితే బోధిస్తున్నారో అతను అంధుడు ఎవరయితే ఆ బోధని పొందుతున్నారో అతనూ అంధుడే.

మరలా శిష్యుడు ప్రయోజకుడు కాకపోతే, సద్గురుని ఉపదేశాల్ని సరిగా అవగాహన చేసుకోక పోతే ఆ సదుపదేశం, శుభాలను ఇవ్వకపోగా అశుభాలకు దారితీసే అవకాశం ఉంది. దానికి విరోచనుని విషయమే ఉదాహరణగా తీసుకోవచ్చు.

ఒకసారి ప్రజాపతి ఇలా చెప్పాడు:

"య ఆత్మా అపహతపాప్మా విజరో విమృత్యుర్ విశోకో విజిఘత్సోఽపిపాసః సత్యకామః సత్యసంకల్పః!" (ఛాందోగ్య ఉపనిషత్ 8.7.1)

ఆత్మ పాపరహితం, జరారహితం, మృత్యురహి-
తం, శోకరహితం, క్షుధారహితం, దాహరహితం,
సత్యకామ, సత్యసంకల్పం, - అది సత్యకామం,
సత్యసంకల్పమని ఎవరైతే తెలుసుకుంటారో వారు
సమస్త కామాలను పొందగలరు. ఇంద్ర విరోచనులి-
ద్దరూ దేవదానవులలో ఆత్మజ్ఞాన విద్య కోసం ప్రజా-
పతి వద్దకు వెళ్ళారు. అక్కడ 32 సంవత్సరాలు
బ్రహ్మచర్యాన్ని పాటించిన తరువాత గురువు వారిని
ఇలా అడిగాడు, " కిమిచ్ఛంతా వవాస్తమితి" (ఛాం. ఉ.
8.7.3) వారిద్దరూ ఆత్మవిద్య గురించి ప్రార్థించారు.
ప్రజాపతి ఇలా ఉపదేశించాడు

య ఏషోऽక్షిణి పురుషో దృశ్యత ఏష ఆత్మేతి!

నేత్రాలలో ఏ పురుషుడిని చూస్తున్నారో అదే
ఆత్మ. ఆయనతో మరలా ఇలా చెప్పారు "ఏతదమృతమ-
భయమేతద్ బ్రహ్మేతి"! (ఛాం. ఉ. 8.7.4.) అది
అమృతం, అభయమైంది. అదే బ్రహ్మం. ప్రజాపతి
ఒక పాత్రను తీసుకొని దానిని నీటితో నింపి ఇందు-
FEB. SUN. 16 లో ఏమి చూస్తున్నారని వాళ్ళను అడిగారు
- లోమాలు, గోళ్ళు అంతటా చూస్తున్నాం' అన్నారు.
'లోమాలు, గోళ్ళు కత్తిరించుకొని మంచి వస్త్రాలు ధరించి
మరలా చూడండి', అన్నాడు బ్రహ్మ. వారు అదే
విధంగా చేసి ఇలా అన్నారు. 'సుందరం, పరిశుద్ధమైన
మా దేహ బింబాలు చూస్తున్నాం'.

ప్రజాపతి అన్నాడు " ఇదే అమృతం, అభయ-
మైన ఆత్మ, ఇదే బ్రహ్మ" అర్థం చేసుకున్నామని
అనుకొని ఇద్దరూ అనుకొని వెళ్ళిపోయారు. కళ్ళల్లో
ఏ పురుషుడు ఉన్నాడో - అంటే చైతన్యమైన పురుషుడు

ఉన్నాడని చెప్పాలనుకున్నాడు ప్రజాపతి. అయితే
ఇంద్ర విరోచనులకు ఆయన పరమార్థం బోధపడ-
లేదు. అర్థం చేసుకోలేదని గ్రహించిన ప్రజాపతి
తనలో తాను నవ్వుకొన్నాడు. విరోచనుడు వెళ్ళిన
వెంటనే 'కళ్ళల్లో మానవ దేహ బింబమే పడింది.
మరలా శిష్యులతో ఇలా అంది. అందువలన ఈ
భౌతిక దేహమే ఆత్మ' అని నిర్ధారణకు వచ్చాడు
ఇహలోకంలో దేహరూపమైన ఆత్మను తృప్తి పరచి
సుఖంగా ఉంచితే స్వర్గలోక దేహం పొందవచ్చు అను-
కున్నాడు. ఈ విధంగా విరోచనుడు తిరిగి వచ్చి మీ
స్వంత దేహాలను సౌష్టవంగా పుష్టి చేసుకోండి. రోగాలను
రానీయకండి. అప్పుడు మీరు అమృతులు, అభయులు
అవుతారు' అని అసురులలో ప్రచారం చేశాడు. అయితే
ఇంద్రుడు మరో విధంగా విచారణ చేశాడు.
"దేహం పరివర్తనం చెందిన వెంట వెంటనే
ప్రతిబింబం పరివర్తనం చెందుతుంది. అందుచేత దేహం,
ఆత్మ అయ్యే అవకాశం లేదు. ఆత్మ అజరం (ముసలితనం,
మరణం లేనిది) అమరం, పరివర్తన రహితమైనది. ఇంద్రు-
మరలా ప్రజాపతి వద్దకు వెళ్ళి తనకు (తత్త్వం) ఉపదేశించ-
మని ప్రార్థించాడు. ఈ విధంగా ఇంద్రుడు ఆత్మజ్ఞానాన్ని
పొంది దేవతల వద్దకు వెళ్ళాడు. విరోచనుడు ఆత్మజ్ఞాన
లాభాన్ని పొందలేదు. అతడు అసురగణాల ముందు ఉండి
పోయాడు. అంతర్ముఖమైన [illegible] అవస్థ [illegible]
ఏదైనా విద్యాలాభాన్ని పొందాలంటే ఆ విద్యార్థికి
అవసరమైన అర్హత ఉండాలి. గురుశిష్యుల మధ్య
అన్యోన్యత, శ్రద్ధాభావం ఉండాలి, అతడు (గురువు)
కరుణతో శిష్యునికి విద్యను బోధించి, ఉద్ధరించవలసి

ప్రయత్నిస్తాడు. గీతలో
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పరః సంయతేంద్రియః ।
జ్ఞానం లబ్ధ్వా పరాం శాంతిమ్ అచిరేణాధిగచ్ఛతి ॥
శ్రద్ధావాన్ అంటే ఆస్తిక్య బుద్ధి సంపన్నుడు, సాధనా తత్వం తెలిసినవాడు, విశ్వాసంగలవాడు, జితేంద్రియుడైన వ్యక్తి జ్ఞానం పొందటానికి సమర్థుడవుతాడు, ఈ జ్ఞానం పొందితే పరమశాంతి లభిస్తుంది. వీటికి భిన్నమైన వ్యక్తి గురించి కూడా భగవద్గీతలో చెప్పబడింది.
అజ్ఞశ్చాశ్రద్దధానశ్చ సంశయాత్మా వినశ్యతి
నాయం లోకోఽస్తి న పరో న సుఖం సంశయాత్మనః ॥
అజ్ఞానుడు, శ్రద్ధారహితుడూ, సంశయాత్ముడైన వ్యక్తి, వినాశాన్ని పొందుతాడు. సంశయాత్మునికి ఇహలోకం, పరలోకంలో కూడా సుఖం కూడా ఉండదు. శ్రద్ధ లేకుండా కేవలం తర్క విచారణ ద్వారా ఆత్మ జ్ఞానం లభించదు. శ్రుతి ప్రకారం 'నైషా తర్కేణ మతిరాపనేయా' (కఠోపనిషత్తు 1.2.9) వాదం ద్వారా ఈ ఆత్మ జ్ఞానాన్ని పొందలేరు. మరలా న నరేణావరేణ ప్రోక్త ఏష సువిజ్ఞేయో బహుధా చింత్యమానః (కఠోపనిషత్తు 1.2.8) ప్రాపంచిక వాసనలున్న వ్యక్తికి ఉపదేశం ఇవ్వటం వలన ఫలితం ఉండదు. అందుచేత సద్గురువు యొక్క కరుణాపాత్రుడు అవ్వటానికి ముముక్షువు పూర్తిగా యోగ్యతను సంపాదించటానికి ప్రయత్నించాలి.

అన్ని వైపుల నుంచి విచారణ చేసి చూస్తే, ఉపనిషత్తులలోని శ్రోత్రియుడు, బ్రహ్మనిష్ఠుడైన గురువే, ఆధ్యాత్మిక తృష్ణగల శిష్యుల్ని సాధనా పథంలో గమ్యం చేర్చగల సమర్థుడు. ఇలాంటి సామాన్య గురువులు పరిమితంగానే శిష్యులకి సహాయం చేయగలరేమో కాని

శిష్యుని సాధనలో పరిపూర్ణతను పొందింపచేయలేరు.
శ్రీ రామకృష్ణుల ప్రత్యక్ష శిష్యులందరూ ఆయనను గురువుగానూ, ఇష్టదేవతగానూ భావించారు. దాన్ని అనుసరించి ఆయన (రామకృష్ణ) సంప్రదాయంలో 'గురువులు' ఎవరూ తమని గురువులుగా భావించుకోరు. వారు తమను శ్రీ రామకృష్ణుల ఆధ్యాత్మిక ప్రవాహానికి వాహకులుగానే భావిస్తారు. ప్రతి సాధకుడూ స్పష్టంగా గ్రహించవలసింది ఏమిటంటే, అసలైన సాధనా మార్గాన ఉద్దేశం భగవత్ప్రాప్తి! అది ముఖ్యం, అంతేకాని ఆనందం మాత్రం కాదు. ఈ కారణంగా హృదయంలో గురువు ప్రారంభించిన సాధనా మార్గాన్ని తప్పక అనుష్ఠించాలి. ఆంతరిక సాధనల సాఫల్యానికి అనివార్యమైనా అయితే నిర్దిష్ట సమయంలోగా సాధన యొక్క పరిపూర్ణత్వం లభిస్తుందని చెప్పలేం.
సాధకుడు ఆంతరిక సాధనద్వారా నిర్భయం వేసి సాధనలు చేయాలి. ఈ విధంగా ఆంతరికంగా తన సాధకులతో ఉంటూ భగవత్ప్రాప్తిలో ఏదో ఒక రోజున సాధకుడు తప్పక గమ్యాన్ని చేరుకుంటాడు. ఈ ఆంతరిక ప్రయత్నం ఎప్పుడూ నిష్ఫలం అవ్వదు. శ్రీకృష్ణుడు భగవద్గీతలో చెప్పినట్లు:
"కౌంతేయ ప్రతిజానీహి న మే భక్తః ప్రణశ్యతి" (గీత 9.31)
గీతావాక్యంపై ప్రగాఢ విశ్వాసం తో అందరికీ ప్రయత్నిస్తూ ఉండాలి. అప్పుడే గమ్యం (భగవత్ సాక్షాత్కారం) చేరుకోవటం సాధ్యం అవుతుంది.
అనువాదం: శ్రీ సు.

ఓం

"ఆత్మ సాక్షాత్కారానికి షోడశ యోగాలు"

ఆంగ్లమూలం: స్వామి శ్రీ చేతనానంద
తెలుగుసేత: ప్రొఫెసర్ వేదాల శ్రీకమలసుందరమూర్తి

"శ్రీరామకృష్ణులు ఒక అద్భుతమైన తోటమాలి. వైవిధ్యం గల చక్కటి పుష్పాలతో ఆయన ఒక పుష్పగుచ్ఛం తయారు చేసి తన సంప్రదాయాన్ని ఏర్పరచారు. దానికి రకరకాల వారు, వివిధ భావాలతో వచ్చారు. - ఇంకా అనేకులు వస్తారు. ఇక్కడ ఉన్న వారందరూ మహోన్నత ఆధ్యాత్మిక శక్తిమంతులని గుర్తించుకో! అనంతమైన ధార్మిక భావాల స్వరూపమైన శ్రీరామకృష్ణుల శరీరంలో వీరందరూ భాగమని తెలుసుకో! నువ్వు ప్రపంచమంతా తిరగవచ్చు కానీ భగవంతుని యందు ఇంత ప్రగాఢ విశ్వాసం కలవారిని గానీ, ఇంతటి ఆధ్యాత్మిక శక్తిమంతులని గానీ చూడగలవనడం సందేహమే! వీరిలో ప్రతి ఒక్కరూ ఒక్కొక్క ఆధ్యాత్మిక శక్తి కేంద్రం. కాలక్రమేణా ఆ శక్తి ప్రకటితమవుతుంది"

"శ్రీరామకృష్ణులే ఈ భువిపై తన శిష్యుల రూపంలో జన్మించిన మహోన్నత ఆధ్యాత్మిక శక్తి జనక యంత్రాల (డైనమో) గురించి స్వయంగా ప్రశంసించారు. గురుదేవుల శరీరం శుద్ధ సత్వంతో పూర్తిగా నిండి ఉన్నది. కాబట్టి ప్రతి ఒకరి స్పర్శనూ ఆయన భరించ గలిగేవారు కాదు. పవిత్ర హృదయులైన కొద్దిమంది మాత్రమే భావ పారవశ్య స్థితిలో ఉన్న గురుదేవుల శరీరాన్ని స్పృశించ గలిగేవారు.

మానసిక పరిశుద్ధత లేనివారికి గురుదేవులతో ప్రత్యక్షంగా పరిచయం కలిగి ఉండటం, వారికి సన్నిహితంగా మెలగటం సాధ్యమయ్యేది కాదు. బృందావనంలోని గంగామాయి, వారణాసి లోని త్రైలింగస్వామి గురుదేవులను ప్రత్యక్షంగా కలిసిన మహానుభావులు. అంతేగాక గురుదేవులతో నేరుగా పరిచయం గలిగి, పవిత్ర హృదయులైన కొంతమంది సన్యాస, గృహస్థ శిష్యులుగూడ వారి ఆశీస్సులు పొందగలిగారు. గురుదేవులు శిష్యుల కోర్కెలు తీర్చే కల్పతరువుగా వరములిచ్చిన రోజున గూడా అక్కడున్న వారందరినీ ఆశీర్వదించలేదు. కొద్దిమందికి మాత్రమే ఆశీస్సులు లభించాయి.

అందువల్ల, మానసిక పవిత్రత అంతగా లేనివారు, గురుదేవుల్ని వారి శిష్యుల ద్వారా సమీపించడం మంచిది. వారి ద్వారా వెళితే, గురుదేవులు తమ ప్రియతమ శిష్యుల అభ్యర్థనను తిరస్కరించలేరు కనుక తప్పక మనలను అనుగ్రహిస్తారు, స్వీకరిస్తారు. ఇది ఒక ఊహాగానం, అతిశయోక్తి కాదు. యథార్థ విషయం. (మరొ) ఒక ఉదాహరణ!

శ్రీరామకృష్ణుల ప్రత్యక్ష సన్యాస శిష్యుల జీవిత చరిత్రలు, బోధలు చదివి, అవగాహన చేసికొని, వాటిని ఏ కొంతమైనా ఆచరణలో పెడితేనే గురుదేవుల ఆశీస్సులు పొందటానికి అర్హుల మవుతాము.

శ్రీరామకృష్ణులు తన జీవిత ప్రయోగ శాలలో వివిధ పరిశోధనల (సాధనల) ద్వారా మతాలన్నీ, అన్ని మతాల వెనుక గల యథార్థ తత్వాన్ని గ్రహించారు. మానవ జీవితపు చరమ లక్ష్యమైన భగవత్సాక్షాత్కారాన్ని వివిధ మతాల ద్వారా పొందిన తరువాత

"భగవంతుడొక్కడే నిత్యసత్యమైన వాడని, ఆయన సాక్షాత్కారమే మానవ జీవిత లక్ష్యమని ఆయన స్పష్టంగా నిర్ద్వంద్వంగా ప్రకటించారు. భగవత్సాక్షాత్కారం ద్వారా మాత్రమే మానవుడు తన జీవితంలో ఎదురయ్యే అనివార్య సహజ దుఃఖాలైన జనన, మరణ, వ్యాధి, వార్ధక్యాలను అధిగమించి, శాశ్వత శాంతిని, ఆనందాన్ని, అత్యున్నతత్వాన్ని పొందగలడు. అనేకసార్లు తీవ్ర సమయంలో ఆర్తిగా భగవంతుని స్మరిస్తే, ఈ జీవితంలోనే, ఇప్పుడే ఇక్కడే భగవంతుని పొందవచ్చునని, ఆయన తన జీవితంలో నిరూపించారు. ఈ సత్యాన్ని తన జీవితంలో నిరూపించటమే గాక, భగవత్సాక్షాత్కారం ఎలా పొందాలో ప్రజలకు తెలియచెప్పటానికి ఆయన తనతో పాటు పదహారు మంది శిష్యులను తీసుకొని వచ్చారు. ఈ యుగంలో మానవుడెంతగా లౌకికత, ప్రాపంచికతలలో మునిగి ఉన్నాడంటే దాని నుంచి బయటికి లాగటానికి చాలా శక్తివంతమైన ఔషధాలు వాడవలసి ఉంటుంది. ఈ విషయం గురుదేవులకి

బాగా తెలుసు. ఈ ఆధునిక యుగంలో మానవుడు ఒకటి లేక రెండు యోగాలు సాధన చేస్తే సరిపోదని ఆయనకి తెలుసు కాబట్టి, వారికి సహాయం చేయటానికి ఆయన తన 16 మంది శిష్యుల జీవిత చరిత్రల ద్వారా 16 యోగాలను అనుగ్రహించారు. వారి ద్వారా భగవత్సాక్షాత్కార పద్ధతిని ఆయన తెలిపారు. వాటిలో ఏ పద్ధతి ననుసరించాలన్నది ఇక మనకే వదిలేశారు. మన తత్వాన్ని బట్టి, సంస్కారాన్ని బట్టి మనం ఒకటి, లేక రెండు లేక 16 యోగాలూ అనుసరించి

పరమార్థాన్ని పొందవచ్చు.

శ్రీరామకృష్ణుల షోడశ ప్రత్యక్ష శిష్యుల జీవితాలను పరిశీలించి, అవగాహన చేసికొని, వారి జీవితాలలో వారు అనుసరించిన ప్రత్యేక యోగాల ద్వారా భగవంతునితో అత్యంత సన్నిహిత, ఆధ్యాత్మిక సంబంధాలు ఏర్పరచుకునే విధానాల గురించి తెలుసుకుందాం.

1. అనుభవ యోగం

"దైవసాక్షాత్కారం తప్పక సాధ్యమవుతుంది. నేను నిన్ను చూస్తూ, మాట్లాడుతున్న విధంగా నేనతన్ని కూడా మాట్లాడవచ్చు. చూడవచ్చు. కానీ ఎవరికంత శ్రద్ధ, ఆసక్తి ఉన్నాయి? మనుష్యులు తమ భార్యల కోసం, బిడ్డల కోసం, సంపద కోసం, ఆస్తి కోసం అశ్రుధారలు కురిపిస్తారు గానీ, భగవంతుని కొరకెవరైనా ఆవిధంగా ఏడుస్తారా? దైవం కోసం మనస్ఫూర్తిగా విలపిస్తే, ఆయన తప్పక ప్రత్యక్షమవుతాడు.

- నరేంద్రుడు మతం అంటే అనుభూతేనని, మానవునిలో సహజంగా వున్న దివ్యత్వాన్ని ప్రకాశింపచేసేదే మతమని బహిరంగంగా ప్రకటించాడు.

"మానవుల మనస్సు నుండి సంశయ రాక్షస వినాశనం చేసే అస్త్రం వంటి గురుదేవులకి ప్రణామం చేస్తున్నాను"

భగవంతుని ఉనికిలో విశ్వాసం కలిగి ఉండక తను ఉన్నత మేధాశక్తి సంపన్నుడనని భావించేవారి ఉద్ధరణ విచిత్రం. శ్రీరామకృష్ణులు మహోన్నత మేధాశక్తి గల నరేంద్రునికి భువికి తీసుకొచ్చి, మతమంటే పుస్తకాలలో లేదని, మేధాశక్తి యొక్క గారడీ కాదని, అది అనుభూతి చెంద

"నా యందు భక్తిలో నాలో లీనమైన యోగులకు
వేరే జ్ఞాన వైరాగ్యాలతో నిమిత్తం లేదు.
అసలు జ్ఞాన వైరాగ్య సాధనలు వారికి అక్కర
లేదని అర్థం. భక్తి మార్గ గామిని, జ్ఞాన వైరాగ్యాలు
సహజంగా వాటికవే లభిస్తాయి.
- అన్య నిరపేక్షత కలది భక్తి. భగవంతుని యందు నిరం
తర మనస్సు ఉంచడమే శ్రేయ సాధనమని అర్థం.
భక్తి యోగం సర్వ సిద్ధి ప్రదమైనది. అది శ్రేష్ఠమైనది.
నిరతిశయ ప్రేమతో తన చిత్తాన్ని భగవంతుని యందు
లగ్నం చేయాలి యోగులు.
- కర్మయోగ జ్ఞాన యోగాలను సాధించడానికి శ్రద్ధ
ముఖ్యంగా ఉండాలి. శ్రద్ధ లేకుంటే సరియైన నడవడి
కుదరదు.
- భక్తియోగంలో శ్రద్ధ అత్యంత ముఖ్యమవుతుంది.
శ్రద్ధ లేకుంటే సాధకుడు అనన్య భక్తితో ప్రవర్తించడం
అసంభవమవుతుంది. అప్పుడతని భక్తి నామ మాత్రం
అవుతుంది. శ్రద్ధను సంపాదించడం ఎలా? అన్నది
ప్రశ్న?

** "మనస్సును పవిత్రంగాను, సంయతంగాను
ఉంచుకోవడం సఫలమైన భక్తి సాధన. భక్తుల
సాంగత్యంలో ఉండి నిరంతరం భగవంతుని ~~[illegible]~~
మహిమలను, పవిత్ర లీలా కథలను ఆలకిస్తూ
మననం చేస్తూ ఉంటే శ్రద్ధ జనిస్తుంది. అంతే కాదు
సాధకుని గత పాపం ప్రక్షాళనమై మనస్సు నిర్మలమవు
తుంది.

4 pm భగవత్ కథానకములను, లీలలను వినడంవల్ల పాషాణ
హృదయాల కఠోరత కూడా తొలగిపోతుంది. ఆ సాన్నిధ్యం
వల్లనే మనుష్యుని స్వభావంలో విలక్షణమైన పరివర్తన
కలిగి సత్యమైన సాధుత్వం సిద్ధిస్తుంది.

భక్త బృందంలో కూర్చొని భగవంతుని మంగళమయ
మధుర గుణగానం వింటూ ఉండగా సాధకుని చిత్తం
తదాకారాన్ని పొంది శరీరం పులకితమవుతుంది.
కంఠం గద్గదిక మవుతుంది. కన్నుల నుండి

నీటి బాష్ప ధారలు ప్రవహిస్తాయి. ఆ
పురుషుడు ధన్యుడు.

జ్ఞాని తాను మహాజ్ఞానినని అనుకొంటాడు.
అటువంటి అహం పుష్టి చెందుతుంది. జ్ఞాన
మార్గంలో పయనించడం కష్టం.

భగవంతుని ప్రేమించే భక్తుడు తనను
అసంపూర్ణుడనుకొంటాడు. పురోగమిస్తాడు.
ఎంత పురోగమించినప్పటికి యథార్థమైన ప్రేమలో
ఒక్క క్షణం కూడా తనలో లేదనే భావిస్తాడు. తాను
అపూర్ణుడని భావిస్తూనే ప్రాణావసాన పర్యంతమూ
సాధన పథంలోనే పురోగమిస్తాడు.

కర్మయోగి జ్ఞానయోగి సాధనసిద్ధిని కోరతాడు.
కాని, సిద్ధి చూపు చేరలో ఉన్నప్పుడే తమ సాధనను
వదలి పెడతారు. వారికి తమ సాధన భారంగా
తోస్తుంది. భక్తియోగి తాను అపూర్ణుడనే భావనతో
సిద్ధి సంప్రాప్తించినప్పటికి తన సాధనను విరమించడు.

29/5/97* - గీతామృతం.

1 pm

2 pm

3 pm

4 pm

5 pm

6 pm

– అనంతమగు ఈ సృష్టి అంతయు
భగవంతునిదే. నేను భగవంతుని ప్రార్థించి
పనిలో నాకు కావలెనా? భగవంతుని
ఒలపెట్టునైన ఒలపెట్టని వారెందరో
9 am యున్నారు. నేనాతని స్మరింపనిచో నిరంతర
దృష్టవంతుడను. నాకు మాయచే జనులు నాకి
మర్మము యున్నారు. "మీరు బాగుగనే యున్నారు; మీకు
10 am ఏమి యిబ్బంది యున్నది". అని నాకు ఇచ్చి భగవంతుడు
ఇచ్చినాడు ఉండును.

– కిటికీకు ప్రవేశించుట నీటి స్వభావము; కాని
11 am సూర్యుని కిరణములు నీటి నాకేసము వైపునకు
లేక వెనవెత్తుకొని పోవును. ఇట్లే మనస్సు సహజ
ముగా యుక్త విషయము యుండి, భోగ్య పదార్థము
12 noon లపై బోవుచుండును; కాని భగవంతుని దర్శ
నమైనచో మనస్సు మహోన్నత విషయములపై
బోగలుగుచుండును."

1 pm "ధైర్యము విడనాడక ప్రార్థించుచుండుము. కాల
క్రమమున సర్వము ప్రాప్తించును. పూర్వకాలమున
మునులును, ఋషులు ఎన్నియుగములు భగవంతు
2 pm నికొరకు తపస్సు చేసినను, కృతార్థులు కాలేదు!
12 Sun ఒక దేవాలయాన్ నేను భగవంతుని ప్రత్యక్షమును
నను కోరుచున్నావా? ఈ జన్మలో కాకున్న
రాబోవు జన్మలోనో, ఆ జన్మలో కాకున్న నాని
తరువాత జన్మలోనో నీ మనోరథము ఫలించును.
భగవంతుడు ప్రత్యక్షమగుట అంత సులభమా?
కాని యీనాటి క్రొత్త శిష్యులు సులభమార్గములు
కనబడుట యుండుటచే, భగవత్ ప్రాప్తి [illegible]
[illegible] అందరము సాధ్యమగును" అని
ఉన్నారు చెప్పిరి.

– "నిర్మలాంతఃకరణులకు ధ్యానమువలె సాధ్యము
కాదు? వారెల్ల భగవంతుని చూడజాలరు?
పరిశుద్ధాత్మలై జపము చేయునప్పుడు,
భగవంతుని [illegible] నామము ఆ మనస్సులో [illegible]

దానంతటందే సాంబాళ సంకవరె పొంగి
వచ్చుచున్నట్లు నాకు తోచును. నాకు
స్మరణ కొరకు నాకెట్టి ప్రయాస గాని
పడను. నియమిత కాలములందు
9 am బద్ధకము వదలిపెట్టి, యిల్లువాకిలి [illegible]
జపములను చేయవలయును.

– వార్థక్యములో శరీరము బలహీనమగును.
10 am మనస్సునకు ప్రశాంతము లభించును. అట్టి
సమయమున నేనైన చేయుటకు సాధ్యపడునా?
మన మనస్సులోని కాలసహాయము [illegible]
11 am యవ్వనమునందు భగవంతుని మనస్సు వైపునకు
మరల్చుచుండు [illegible] సమయము సంపాదించవలెను.
అందుకే అదియే నాకు సరియైన కాలము ([illegible]
12 noon నాయనా! ఆమోదిస్తే పూర్తి మొదలగునాకి
నిప్పుడే యిబ్బంది కలిగించును. కొంతకాలమైన
తరువాత నిది సాధ్యమగునా? సాధించవలసి
1 pm నిల్ల ఇప్పుడే సాధించవలెను. ఇదియే సరియైన
కాలము"

– ప్రతి దినము భగవన్నామమును పఠించుట వలన
2 pm యిరువది వేల సార్లు ఉచ్ఛరించుట మొదల
మనస్సు స్థిరముగానిలుచును. [struck out]
ఇది సాధనా భక్తి వలన వృద్ధించును. మొట్టమొ
3 pm దట జనులు దీనిని నమ్మలేరు [illegible]
రులు కాని [illegible] లాభము [illegible]
[illegible] భక్తిలో నాకు జపము
4 pm నమ్మకము కలిగెను. కాని నా [illegible]
"నేనేల క్రొత్తవాడను [illegible]
[illegible] యుండును.
5 pm భగవన్నామమును నియమితముగ [illegible]
జపమాలతోనో, వ్రేళ్ళపైననో. మన [illegible]
యుచ్చరించుట వలన మనస్సు భగవంతుని వైపు
6 pm నకు మరలును. సహజముగా మనస్సు [illegible]
వల పరుగులెత్తుచుండును. [illegible] సాధన



- COMPILED BY
- Y.SUDARSHAN REDDY
- ysreddy94hyd@gmail.com
- http://telugudevotionalswaranjali.blogspot.com/
- http://gitamakarandam.blogspot.com/

జ్ఞాన చైతన్యం సుందర మందారాలు



స త్యా న్వే ష ణ

ఓం నమో భగవతే వాసుదేవాయ